శ్రీ శివాయగురవే నమః.

శ్రీ రామకథామృతము

సుందరకాండము.

ఇది

బ్రహ్మశ్రీ తాడేపల్లి వేంకటప్పయ్య శాస్త్రిగారిచే

రచియింపఁబడి



వారిపుత్రుఁడగు

రాఘవనారాయణశాస్త్రిగారిచే

ప్రకటింపఁబడియె.

121/5

నిదుబ్రోలు:

తాతా ముద్రాక్షరశాల యందు

ముద్రితము.

1935

సర్వస్వామ్యసంకలితము.

[వెల రు 3-0-0


राम कथा

Checked 1907

శ్రీశివాయగురవేనమః

విషయసూచిక.

	పుట
హనుమంతుఁడు లంకకేగ నుత్సహించుట	1
హనుమంతుఁడు సాగరముదాఁట నెగయుట	4
సముద్రప్రేరితుఁడై మైనాకుఁడు హనుమంతునికి నతిథిసత్కారము సేయఁబూనుట	7
హనుమంతుఁడు మైనాకుని వీడ్కొనియరుగుట	9
ఇంద్రుఁడు మైనాకునకు వరమొసఁగుట	,,
దేవతాప్రేరితయైనసురస హనుమంతునిఁబరీక్షించుట	10
సురస హనుమంతుని మెచ్చిచీవించుట	11
సింహికానిగ్రహము	12
హనుమంతుఁ డవ్వలితీరముఁజేరి ప్రకృతి ననుగమించుట	14
సూర్యాస్తమయము	19
హనుమంతుఁ డుత్తరద్వారమున లంకఁ బ్రవేశించుచో లంకిని యడ్డుపడుట	20
హనుమంతుని తలపగ్రహారమున లంకిని విశాపయగుట	21
హనుమంతుని లంకాప్రవేశము	22
చంద్రోదయ వర్ణనము	23
హనుమంతుఁడు రావణాంతఃపురమునఁ బ్రవేశించుట	31
హనుమ నిద్రితుఁడైన రావణుని జూచుట	37
హనుమంతుఁడు మందోదరిని జూచి సీతయనుకొని భ్రాంతుఁడగుట	39
పానశాలాగవేషణము	40
కారాగారగవేషణము	41
హనుమఁడు సీతంగానక విషణ్ణుఁడగుట	42
హనుమంతుఁ డశోకవనిఁ బ్రవేశించుట	44
ఆంజనేయుఁడు సీతాదేవిని దర్శించుట	48
రావణుఁడు దుస్స్వప్నముఁ గాంచుట	56
రావణుఁడుఁ దుస్స్వప్నముంగని సీతదరియంజేయుట	,,
రావణునిరాక నెఱిఁగి సీత రామధ్యానమునఁ జలింపకుండుట	57
రావణుఁడు సీతాదేవితోఁ బ్రసంగించుట	60
సీతామహాదేవి రావణుని నిందించుట	62
రావణుఁడు తిరిగి దుర్భాషలాడుట	,,
సీతామహాదేవి రావణు ధిక్కరించుట	63
రావణునిదుండగమును మందోదరి నివారించుట	66
రాక్షసస్త్రీలు సీతాదేవిని నిర్భంధించుట	67
సీతామహాదేవి మనోనిశ్చయము	70
త్రిజట రాక్షసాంగనలకు స్వప్నవృత్తాంతముం జెప్పుట	76
సీతాదేవికి శుభశకునములు తోఁచుట	79
హనుమంతుని విచారము	80
హనుమంతుఁడు రామకథను వినుచుట	82
హనుమత్సీతాప్రసంగోక్తులు	85
హనుమంతుఁడు సీతాదేవికి శ్రీరామచంద్రుని యుదంత మెఱిఁగించుట	87
సీతాదేవి హనుమని రావణునిమాయగాఁదలఁచుట	88
హనుమ పలుకులునమ్మి సీతాదేవి రామలక్ష్మణుల చిహ్నము లడుగుట	90
హనుమ సీతాదేవికి రామ సుగ్రీవ సఖ్యాదుల నెఱిఁగించుట	91
సీతాసందేశము	100
హనుమ సీతాదేవి నాదరించుట	101
సీతాదేవి శ్రీరాముఁడు విశ్వసింపఁ గాకాసురాదికథల హనుమతోఁ జెప్పుట	105
సీతాదేవి హనుమకు శిరోమణి నొసఁగుట	109
హనుమంతుఁడు సీతాదేవి నూఱడించుట	110
హనుమంతుని కార్యాలోచన నైపుణ్యము	114
హనుమంతుఁ డశోకవనమును వెఱుకుట	115
రాక్షసాంగనలు రావణునకు హనుమంతు చర్య లెఱిఁగించుట	117
హనుమంతుఁడు రావణప్రేరితరాక్షసుల సంహరింపఁ గడంగుట	118
చైత్యప్రాసాదనాశనము	120
రావణుఁడు సప్తమంత్రిసుతుల హనుమపైనను చుట	122
మంత్రిసుత సప్తకమహాతివిని రావణుఁడు సేనాధిపతుల నేవురఁ బంచుట	123
హనుమదుర్ధరుఁజంపుట	124
హనుమయయూపాక్షవిరూపాక్షప్రఘసభాసకర్ణులఁ జంపి సేనఁజక్కాడుట	

	పుట
అక్షకుమారుఁడు తండ్రియాజ్ఞఁగొని హనుమపై కేగుట	125
అక్షుఁడు హనుమంతునితో యుద్ధమొనర్చుట	126
అక్షమరణదుఃఖితుఁడైన రావణునూఱడించి యింద్రజిత్తునికి వెడలుట	129
హనుమన్మేఘనాథుల ద్వంద్వయుద్ధము	131
హనుమ పట్టుబడివచ్చి రావణునిఁ దిల కించుట	134
రావణుఁడు హనుమంతునింజూచి యాశ్చర్య పడుట	135
ప్రహస్తుఁడు హనుమంతునితో బ్రబసంగించుట	136
హనుమంతుని వధింపఁజూచు రావణునకు విభీష ణుఁడు నీతి చెప్పుట	140
హనుమంతుని తోఁకను రావణాజ్ఞచే రక్కసులు కాల్చుట	142
సీత యగ్నిదేవుని బ్రార్థించుట	144
హనుమ లంకాదహనమొనరించుట	145
లంకావాసులైన రాక్షసులు తల్లడిల్లుట	147
బ్రహ్మాదిదేవతలు హనుమంతునిశక్తిని మెచ్చుట	149
హనుమంతుని విచారము	,,
సీతామహాదేవి హనుమంతుని మెచ్చుట	152
హనుమాన్ుఁడు లంకనుండి మరలి పర్వతమున కెగయుట	153
హనుమంతునిరాకఁ గని కపు లుప్పొంగుట	156
హతుమంతుం డుత్సాహముతో జాంబవదాదు లకు సీతావృత్తాంతి మెఱిఁగించుట	157
హనుమంతుఁడు జాంబవదాదులకు లంకా వృత్తాంతముఁ జెప్పుట	158
హనుమంతుని రామకార్యాలోచనము	163
వానరులు మధువనమును స్వేచ్ఛగా ననుభ వించుట	165
దధిముఖుఁడు సుగ్రీవునిఁ జేరి మధువనభంగ మెఱిఁగించుట	166
సుగ్రీవుఁడు మధువనభంగమునకు సంతసిల్లుట	167
శ్రీరామచంద్రునకు హనుమంతుఁడు సీతామహా దేవి వృత్తాంతముఁ దెలుపుట	169
శ్రీరామచంద్రుని వివశత్వము	171
హనుమంతుఁడు శ్రీరామచంద్రునితో సీతా సందేశమెఱిఁగించుట	172
హనుమ రామచంద్రునితో లంకలోఁ దానొన ర్చినపనులుచెప్పుట	174
శ్రీరామచంద్రుఁడు హనుమంతుని పన్నిం చుట	175

శ్రీ శివాయగురవే నమః

శ్రీరామకథామృతము.

సుందర కాండము.

ప్రథమాశ్వాసము.

మన్నిజపరిజననిహి
తామేశ్వర్యసత్క- ♦ లాంచితభూమ
స్థేమమహిమాత్తవైరివి
రామాధ్యక్రమణముక్తి ♦ రామారమణా! ౧

తే॥ అవధరింపుము దేవ! క ♦ ల్యాణమూర్తి
గారితో నిట్టు లనియె శం ♦ కరుఁడు ప్రీతి
నంతరంగము రామకా ♦ ర్యపరిసంగ
మట్టు లుప్పొంగ నాపవ ♦ నాత్మజుండు. ౨

తే॥ పరిబలసతోర్మికలతోడఁ♦బలుపుఁగాంచు, కడలిఁ బుట్టువుకడలితోఁగడచి సీత
శోకమాత విలోకింప♦లోఁదలంచి, కసివరేణ్యుల పూజల♦గరిమఁగాంచి. ౩

—♦ హనుమంతుఁడు లంకకేగ నుత్సహించుట. ♦—

సీ॥ పొడవుగాఁ దలయెత్తి♦మెడసాచి లంకకై, నిగుడించుఁ జూడ్కుల♦నిట్టనిలిపి
పసరారు పచ్చిక♦పట్టుల విహరించు, మదవృషం బట్లు స♦మ్మదము పొదల
నెదురుతాఁకున మార్గిఁకు♦లిట్టట్టు లురలించు, వారణేంద్రము లీల♦వలను మెఱయ
పెఱమెకంబుల వీఁకఁ♦బ్రిదిలించు వింత కే, సరి నాఁగ నార్భటిఁ♦జాల నెగడి.

యళులఁ దోలుఁ బూవు ♦ లల్లార్చుఁ బెరలఁ దే
నియలు గోర్చిలుఁ దెరలు ♦ నియతి రామ
గీతు లోలిఁ బాడుఁ ♦ గీర్తించు నర్తించు
నసము వెనుచు కర్జ ♦ మబ్బె ననుచు. ౪

శా॥ ఆనందంబు హృదంతరాళమున నిం ♦ డారంగఁ బొంగారి పర్
స్థానావేశమున న్నిజాంగముల భా ♦ స్వద్బాష్పరోమాంచము
ధ్యానబద్ధస్వరసోదయం బగుచు నొ ♦ య్యం దోఁప నిందర్ధ్వజ
శ్రీ నల్వొందెడు వాల మెత్తి జయల ♦ ఘ్నీ పార్థితాశంసియై. ౫

ఆ॥ ఆకర్మించె జగము ♦ లన్నియు మూఁటఁ దిర్
విక్రమాఖ్య మున్న ♦ విష్ణుఁ డనుచుఁ
దానుఁ బెక్కగె నొకటఁ ♦ దద్దయు నాహారి
కీర్తిఁ బెనుతు ననుచుఁ ♦ గీశవిభుఁడు. ౬

ఆ॥ అమ్మహేంద్రశిఖరి ♦ యం దర్కుఁ డుదయాద్రి
యందుఁ బోలె నుదయ ♦ మందువేళఁ
జాల మెఱుసెఁ గపి వి ♦ శాలయశోర్థియై
యెల్లవాఁడు జేతు ♦ లెత్తి పొగడ. ౭

సీ॥ కాళ్లఁ జేతుల నూఁది ♦ కాతెంప గజ మట్టు, లొలయుచు రసధార ♦ లోలి నెఱుపుఁ
దోఁకతోఁ దాటింపఁ ♦ దోఁగాడుచు వణిక్కఁ, కరణిఁ దా రతనాల ♦ గనులు సూపు
మార్కిఁకులు గదలింప ♦ మహితద్రైవతలీల, సూనవర్ణమున ♦ సొగియఁ జేయు
నల్లాటలాడింప ♦ నలరి యంబుదవృత్తి గర్జిల్లు నుత్సాహ ♦ కలన మెఱయఁ
దన్మహేంద్రపదంబునఁ ♦ దనరు నెఱియ, కాని చుట్టటీకం బొండు ♦ గానఁబడదు
కులగిరి భరించె నమ్మేటి ♦ కోర్కిఁ చేష్ట, లెవ్వారు జగద్ధితుని మెచ్చ ♦ రిందువదన! ౮

ఆ॥ పూవు లెల్ల డుల్చి ♦ పూజించేఁ గాకేమి
కొండఁ బెద్ద సేసి ♦ కోర్కితివాఁడు
దాన నయ్యోఁ బర్వ ♦ తము సుమనోమయ
మతఁడు నయ్యె వైష్ణ ♦ వాగ్రిసరుఁడు. ౯

తే॥ చుట్టు గుండులఁ దెరలింప ♦ నట్టనడుమ
ధాతురాగచ్ఛురితములు ♦ తద్ద మెఱుసెఁ
గపివరేణ్యు పరితాపాగ్ని ♦ కణము లట్లు
నిండ గండోపలము లవి ♦ నీరజాక్షి! ౧౦

తే॥ హూమ మొనరింపఁ గపివరుం ♦ డూఁదఁ బ్రజ్వ
లించు జ్వాలనుని జ్వాలల ♦ లీల మెఱసె
నీలపుం గుండలఁ గదల్ప ♦ నెలవుకొను మ
నశ్నిలాశిల లొండొండ ♦ నగతనూజ! ౧౧

క॥ తలఁకి మహానాగము లి, మ్ములు నుమియ విషాగ్ను లెగిచి♦మోసల జ్వాలా
వలయము రచించెఁ గపిజయ, కలనాసీరాజనాపగ్ని♦కారాధ్యముగన్. ౧౨

తే॥ ధరగుహావిష్టము లగు భూ ♦ తములు దెరలి
పుడమి యాకస మొకఁడుగా ♦ భోరుమొలుపు
శబ్దములు హరివీరు పగ్ని ♦ స్థానమునఁ బొ
సంగెఁ బరిజనకృతజయా ♦ శంస లనఁగ. ౧౩

ఆ॥ ఆవ్వు డచట నెగడు♦నౌషధజాలంబు, లవ్విషాగ్ను లెగువ♦నార్పలేమి
కలికి పగులు శైల♦మను శంకఁ దత్కృత్య, భూతరాజి దాని♦పొరుగుబాసె ౧౪

వ॥ సాధ్యచారణ గంధర్వ కిన్నర విద్యాధరపరిముఖులు తమతమ ప్రియురాండ్రతో
నచటువాసి చదల నిలిచి యమ్మహౌషధపర్వముంగూర్చి శంకించుచుండ నందుఁ
గొందఱు సిద్ధమునివరేణ్యు లవ్వారలు విన నిట్లనిరి. ౧౫

చ॥ జగదుపకారి మారుతి వి ♦ శంకటతేజుఁడు వార్ధి దాఁటి లం
కఁ గలయఁ జొచ్చి రామవిభు ♦ కర్జము మేకొనఁ జేయఁ బోవువాఁ
డగవరధైర్యశాలి యతఁ ♦ డాఁగఁ గలంగెడు శైల మింతె పొం
డగణితతచ్చరిత్రమహి ♦ మాతిశయం బటఁ దోఁపనయ్యెడున్. ౧౬

ఆ॥ అనిన సంతసించి ♦ యవ్వార లాహాద్రిఁ
గాంచి పులక లంగ ♦ కముల నెఱయఁ
బొగడి రతనిఁ గల్ప ♦ భూరుహమ్మున భంగిఁ
జొక్కఁ జేఁటు లట్లు ♦ చూడ్కు లలర. ౧౭

వ॥ ఆసమయంబున. ౧౮

సీ॥ వందనమ్ములు సేసె♦వానరశ్రేష్ఠుండు, గురుఁ డంచు భాస్కరుఁ♦గూర్చి భక్తిఁ
గైవార మొనరించెఁ♦గర మెత్తి కపిహస్తి, హితబుద్ధిఁ దిగ్దశాల♦యేంద్రునకును
బరిచర్య లొనరించెఁ♦భావించి హరిమూర్తి, కన్నతండ్రికి సదా♦గతికిఁ బ్రీతిఁ
బార్థ్డించెఁ దాదాత్మ్య♦పరత వలీముఖ, హంసంబు హంసవా ♦ హనుని మదినిఁ
బొసఁగ భూతములకు♦భూతనాథున కాది, విష్ణువునకు రామ♦విభున కెలమి
వెలయఁ గేలు మోడ్చి♦వివిధోపచారము, ల్నెఱపె హనుమ ధృతి వి♦నిద్రుఁ డగుచు.

క॥ అసహాయశూరుఁ డఖిలై, కసహాయుం డతఁడు రామ ♦ కార్యపరతో
ల్లసన మొలసె నైనను శ్వాస, నసహాయం బగ్ని కటు ద ♦ నకుఁదాఁ బెరసెఁ.

మ॥ ద్విగుణా బయ్యె బలంబు వేగము మహ ♦ తేజంబు పెంపొందె భా
వగతు ల్బారులు దీర్చె సం సహనము ♦ న్వాకుర్చె స త్త్వంబు వ్యో
వగతస్తోత్రిము లందె గాత్రిము హనూ ♦ మంతుఁడు దా వార్థి దా
టఁ గ నుంకించిన యంత మాత్రిన నిశా ♦ టస్తోమభీమంబుగఁ. ౨౧

ఆ॥ తఁచిన యవి కొన్ని♦తలఁపని యవి కొన్ని,కడలి దాఁటి లంకఁ♦గలయఁ జొచ్చె
హనుమ తలఁపు లింత♦యనఁగ నేల పరోప, కారి వేడ్క కిదియ♦దారి నగజ.

సీ॥ విదలించె బలురోమ♦వితతి మోఁకలగుమిఁ, బర్వతంబున గాలి♦భంగిఁ బొదలి
గర్జిల్లెఁ దోయద♦కలన దిశాచక్రి, మునఁ బ్రతిధ్వానంబు♦మొనయ నడరి
యాడించె లాంగూల♦మది సుపర్ణాకాంతి, గతమహానాగంబు♦గాఁగ నెగచి
కట్టె బాహాపరి♦ఘములఁ దోరణజయ, శ్రీపరివేశకశుభ♦స్థితికిఁ గూర్చి

దూరమార్గపరిసారమ్ము ♦ తోరముగను
సునిశితము లగు దృష్టులఁ ♦ జూనిపి యుత్స
హనము తోడ్తోడఁ ♦ బెనుగ నె య్యమునఁ దోడి
వారితో నిట్టు లనియె న ♦ వ్వాయుసుతుఁడు. ౨౩

మ॥ ఇదె రామాస్త్రము పోలె లంక పస మా ♦ యింపం బ్రవేశింపఁ బో
యెద సీతం గని కాని నాఁ డసురతో ♦ నే తెంతుఁ దద్వాసభూ
పద మెం బెకలించి మోచికొని సం ♦ పల్లీల కైకోలు గాం
చెద మీ కెల్లరకుం బ్రియంబుగ యశ ♦ శ్శ్రీలాల నోత్సాహినై. ౨౪

ఆ॥ మేలి వార్ధఁ దెత్తు ♦ జాలింబడకుఁ డింక, రిత్తవోవుదు నె మ ♦ రు త్తనయుఁడ
ననిన వారు జయజ♦యధ్వానములు నింగి, ముట్ట సంతసమున ♦ మొనసి రంత.

తే॥ తేజు స త్త్వంబు వీర్యంబు♦ధృతిసమున్న, తత్వమును నంత కంతకుఁ♦దనుపు గూర్ప
ధీరుఁ డాతని పై దృష్టి♦దెరలనీక, గాంచుచుండిరి వానను♦ల్కాంజనేత్రి. ౨౫

—♦ హనుమంతుఁడు సాగరముదాఁట నెగయుట ♦—

సీ॥ కెలదట్టిపై బాహు♦వులు మోపి పాదము, లించుక గుడియించి ♦ యెరపు నేసి
యిలఁ ద్రొక్కి యిమ్మున♦నిలిచి కంఠమ్మును, మూఁపులుఁ గర్ణము♦ల్మానయఁ దిగిచి
యెడఁ ఘ్రాణధారణం♦బొదవించి నికొ్కని, నింగిపై దృష్టులు♦నెలవు కొలిపి
పులకలు నెమ్మేనఁ♦బొదల నూష్మలభావ, మునఁ నొప్పి శరవేగ♦మునఁ దనర్చి

యెగసెఁ గుప్పింపఁ గ్రింగి తో ♦ నెగసి యమ్మ్మ
హేంద్రిధర మనుయాయిత్వ ♦ మెఱుక నేయ
నెదిరి భంగంబు స్వీయస ♦ మృద్ధి నోటఁ
దెలుపకయ తెల్పుచును వాయు ♦ దేవసుతుఁడు. ౨౭

ఉ॥ లేదు విచార మింతయును ♦ లేదు తలంకు మనోజవంబు సం
మోదము నొక్కఁ డై తదను ♦ మోదనవశ్యముఁ బారవశ్యముఁ
బాదుకొనంగఁ జేయ నొక ♦ పట్టునఁ బోవఁదొడంగె రామకా
ర్యోదితసంప్రసాదన మ ♦ నుత్తమసాహ్య మొనర్చుచుండగన్, ౨౮

ఆ॥ ఆర్జవమ్మ్మి జవము ♦ నసదృశములు గాఁగ
మానధనుఁడు వాఁడు ♦ మానసమున
గరుడుఁ డనఁగ నేనె ♦ కాని వే ఱొండు లేఁ
డనుచు నుప్పరమ్మ్మి ♦ నంటఁ గదిసె. ౨౯

ఆ॥ కూడముట్టి తిరిగెఁ♦గొన్ని బంధువు లట్లు, గొన్ని సేన లట్లు♦గూడఁ బాఱెఁ
గొన్ని వానిఁ బుట్టి♦కొలిచె వేగాహృత, వృక్షరాజి రాజ♦వృత్తి దోఁప. ౩౦

క॥ పెనుగొండ లోలెఁ దరువుల, పెనఁకువ నతఁ డొప్పె మేలి♦విరు లిగురులు నె
ట్టన శోభిల నద్భుతద, ర్శనుఁ డై యాకసమున♦ రాధరతనయా. ౩౧

ఆ॥ పెద్దమ్రాఁకు లబ్ధిఁ♦బెరసి డాగిన కొండ, లయ్యెఁ దేలి కొన్ని♦యలరుగములఁ
దారకాపథమ్మ్మి♦తరమున దాని న, లంకరించె హనుమ♦లాఁగి విడువ. ౩౨

క॥ నానావర్ణసుమోత్కర, మానీతము గాఁగ నాతఁ♦డంబరవీథిన్
దా నింద్రిచాపకలితా, నూనతటిత్వద్విలాస♦మొప్ప దనర్చెన్. ౩౩

ఆ॥ హనుమ నీడ నీటి♦యం దవగాఢమై, యోడ పోలెఁ బాఱు♦చుండె వాని
వేగమున హతప్ర్రి♦వృత్తి యై వార్ధి యు, న్మత్తు లీలఁ దెఱఁగు♦మాలి తెరలె. ౩౪

తే॥ ప్ర్రిజల కిందిధ్వజమ్మ్మి రా ♦ వణునిపాలి
ధూమకేతువు రాక్షస ♦ స్తోమదావ
పావకజ్వాల రాము మ ♦ హావిజయప
తాక తోఁకొని హనుమని ♦ తోఁక మెఱసె. ౩౫

క॥ ఆతని యురువేగంబున, నాతతపాతాళకుహర♦మగపడ దోర్ణీ
భూత మయి సంద్ర్రి మొదికిలె, వీతస్థితి నడుమఁ బాయ♦విచ్చి మృగాక్షీ! ౩౬

సీ॥ దూదిపింజెలు వోలెఁదూలి మొగిళ్లు తో, నేగమిన్నున వేగ♦మెగువ నెగసి
మారుతస్కంధంబు♦మలసి చయ్యన డిగ్గి, మున్నీటి తరగల♦ముట్టరాచి
నీరు పాయలు విచ్చ♦నెఱిఁ దోఁచు ఘాతుక, సత్త్వమ్ములకు భీతి♦సంతరించి
తెక్కలకొండ పే♦రుక్కున నడిచక్కఁ, దారిఁ బేరెమువాఁఱు♦తరము మీఱి

యరుగుచుండెఁ దటిమి ♦ యమ్మహాబలసూనుఁ
డట్లు ముందు వెనుక ♦ యనక యుత్త
రముననుండి దక్షి ♦ ణమునకుఁ జొరఁబాఱి
నురవడించి చను మ ♦ హోగ్రవోలె. 32

ఆ॥ తిరిగిచూడఁ డెలమిఁ ♦ దేఁకువ నడలింపఁ
డాఁకలి యని డప్పి ♦ యని తలఁపఁడు
విభుని కర్జ మూని ♦ వెరవొందు కృతికి వే
ఱొండు సహ్య మగునె ♦ యుత్పలాక్షి ! 33

కం॥ పదియామడ వెడలుపు ము,ప్పదియామడ పొడవు పవను♦పట్టి తనుచ్ఛా
యఁ దనికె వార్నిధి నప్పటి, కడె యబ్ధిం బనుచుఁ బొగడి♦రమరులు ప్రీతి. 34

వ॥ వెండియు నాపర్వతాండవికర్వితుండు మహావేగంబున నంబరంబునఁ బఱతెంచు
నత్తఱిఁ బురఃపర్వసారితం బగు బాహుయుగళంబు పంచాస్యపన్నగయుగంబును
బర్వతాభోగోల్లసితం బగు లాంగూలంబు మహాభోగిభోగాభోగంబునుననుకరింప
భూభారహరణదక్షుం డయ్యును భూభారభరణశీలుం డగు పాఁపఱేని లీలాకృతికిం
బాసట యగు మూర్తివిశేషంబున నొప్పారి రంగుమీఱు కడానిబంగరుమెఱుంగు
లీను నెమ్మేని పేరిటి పసిండికొండ నుండి వింత విద్యుద్వల్లికలు పొడసూపి
యాకసంబు తలంబు నాకర్వించి యల్లిబిల్లిగా నల్లుచున్నవో యనఁ గొత్త
కాంతులు చూచువారల కన్నులకు మిఱుమిట్లు గొలుప మహాతేజస్స్ఫురితంబు
లగు నేత్రంబు లుదితంబు లగు చంద్రసూర్యబింబంబుల డంబు విడంబింప నెఱ్ఱని
నెమ్మొగంబు సంధ్యారాగరసరంజితం బగు భానుమండలంబునకుం దోడు నిడ
నై కనుపట్టఁ దెల్లని దంతముక్తాఫలపంక్తికి జన్మభూమి యగు వదనశక్తిక
విద్రుమఫలం బెట్లు కనియెనో యన రుచి మీఱు రదనచ్ఛదంబు విష్ణుపదంబు
నకుం గూడఁ గొండొక కౌస్తుభమణిరత్నంబు సంపాదింప నైరికధాతురాగచ్ఛ
రితం బగుట నితంబపర్వదేశంబు మహాశైలంబునకుం దనకును నభితామ్రాంతరంబ
నై యుండు నని లక్షణపరిష్కారం బొనరించువిధంబు దోఁపఁ బుచ్ఛం బల్లా
ర్చుచు నీరేడులోకంబుల నెందునేనిఁ దన్నెదిర్చి పోరున విజయం బందు వీరుండు
కాన్పింపం బోవం డనియో యాచకర్వాళ శైలంబుగాఁ గడ లెల్లం దడవి తడవి

పుడమికన్నియ సందర్శించి యమ్మేలివార్త రామమహీజానికిం దెలుప వత్తున కాని రిత్తకురిత్తగా రానేర ననియో రాక్షసనిలయంబుఁ బ్రివేశించి యమ్మెయిన కొఱవిం దిప్పిన త్రెఱంగునఁ బ్రివర్తిల్లుదు ననియో సన్నసేయు వడువున వాలంబు చక్రాకారంబుగాఁ బరిభ్రమింపఁజేయుచుం బరివేషమధ్యగతుం డగు నంశుమంతుని కరణి వారాంనిధి గర్భంబు వెలువడి దిగ్మ్మరుచున్న బొడబవీతి హేతుని పగిది మకరిఁ ద్రుంచి కరిణీనాథునిం దేర్పఁ దోఁతెంచు సుదర్శనాయుధంబు భాతిఁ దిగ్పురంబులపై నుఱుకు మదీయం బగు నాగ్నేయశరంబు గైవడి రోదసీకుహరంబు మాయించునో బ్రిహ్మాండకర్పరం బగల్చునో దిక్కులు వ్రక్కలించునో యంతరిక్షం బప్పళించునో పారావారపూరంబు గ్రోలునో వారి వాహసమూహంబు విదారించునో యని వియచ్చరభూతంబులు పిచ్చలించి యెదుఁగంబాఱ ననివార్యశౌర్యవిజృంభణంబునం బోవుచున్న సమయంబున.

క॥ అనుకూలుఁ డగుచుఁ బవనుఁడు, తనసుతునకుఁ దోడు సూపెఁ♦దపనుఁడు తాపం
బొనరింపకుండెఁ బేరిమి, వినమ్రి యై నిఖిలభూత ♦ వితతియుఁ బొగడెన్. ౪౧

క॥ అచ్చర లాడిరి హెచ్చి వి, యచ్చరు లలరుజడిఁ గురిసి ♦ రమ్మహితు కథల్
మెచ్చుగఁ బాడిరి కిన్నరు, లచ్చపుదీవెన లొసంగి ♦ రఖిలమునీంద్రుల్. ౪౨

ఆ॥ అట్టు లేగుదెంచు ♦ నతని నాలోకించి, యంబునిధి పరార్ధ్య ♦ మైన యర్థ
మంతరాత్మ నునిచి ♦ యర్థి మై నంతస్థు న్నఁ, డగు గిరీంద్రసుతున ♦కనియె నిట్లు.

—♦ సముద్రప్రేరితుఁడై మైనాకుఁడు హనుమనికి నతిథిసత్కారము సేయబూనుట. ♦—

క॥ నాకును నీకును హిత మిది, నాకౌకసులకుఁ బ్రియంబు♦నందితగుణ మై
నాక! యెయిదు మనిలజుఁ డొక, శ్రీకర మగు కర్జ మూని♦చేరఁగవచ్చెన్. ౪౪

తే॥ ఆప్తియాతిథి సత్కార ♦ మాచరింపు
మపగతక్లముఁ జేసిత ♦ దాదృతిఁ గను
మన్నిఁటికిఁ జాలు దీ వన ♦ నతిఁడు పొంగి
యఖిలవృత్తాంత మెఱిఁగి చ ♦ య్యనఁ గడంగి. ౪౫

క॥ అంబునిధి గర్భగతుఁ డుద, కంబులఁ దెరలించి పై కె♦గసె నబ్జపిధా
నం బెడసి భాసురం బగు, నంబరమణిబింబమునకు♦ననుగుంజెలి యై ౪౬

సీ॥ చొక్కంపుఁ బసిఁడి ర♦శ్ములు దిక్కులం బ్రాఁకి, విద్యుల్లతల సొంపు♦వెల్లడింపఁ
బవడపుం దీవెలు♦బయలఁ గ్రిక్కటిసి బ, ల్సాంధ్యరాగశ్రీల♦సంతరింపఁ
బచ్చలమొలకలు♦బాఱు తళ్కులు మేఘ, మండలిఁ బచ్చిక♦ల్మెండుకొలుప
మగఱాల దీప్తులు♦మలసి రోదసి నిండ, భానుకోటిస్ఫుర♦ల్ప్రిస్తరింపఁ

బరిపరిపరశ్శతంబు లై ♦ పరఁగు శిఖర, కటక పాదము లెల్ల జ♦గమ్ము లొడియఁ
జాలఁగ హిరణ్యనాభసం♦జ్ఞం దనర్చు, నతఁడు హనుమని కెదుటఁ♦బ్రత్యక్షమయ్యె.

క॥ ఫలభారనమ్రములు తరు, వులుఁ బూఁబొదల మృతసార♦పూర్ణములు సర
స్సులు దివ్యౌషధులును స్ఫుర, దళిముఖనాదములతోడ♦నగ్గిరి నొప్పెఁ. ౪౮

క॥ కిన్నరగీతంబులు విల, సన్నగబంధుస్తుతిప్ర♦చారంబులు సం
పన్నతఁ జెలుప గిరీట్సుతు, సన్నాహ మనీదృశప్ర♦కృతిఁ దలిర్పఁ. ౪౯

తే॥ అతని జెఱుఁ గంత కంతకు ♦ నగ్గలముగఁ
దోఁపఁ బెను విఘ్న మిత్యోర్వ ♦ దొరసె ననుచు
నొమ్ము తాఁకునఁ దాటించె ♦ నిమ్ము లెడలి
పర్వతాధిపాపత్యమ్ము ♦ బమ్మెరిల్ల. ౫౦

క॥ తెప్పిఱిలి ముప్పునం బడ, కప్పాటనె దివ్యరూప♦మంది శిఖరమం
బొప్పుగ నిలిచి యతం డెద, మెప్పు గదుర సమ్మదమ్ము♦మెయికొనఁ బలికెఁ.

సీ॥ నీకు విఘ్న మొనర్చు♦నెఱి గాదు మాయింటి, బంధు వై తివి నీవు♦పవనతనయ!
రాచవారికి విందు♦రాణించు సంద్రి మే, మిరువురమును నీదు♦హితము మదిని
భావించి నినుఁ గాంచి♦సేవింపఁగా నాతఁ, డనుప వచ్చితి నింత♦యనుమతించి
సత్కారము ల్గొనఁ♦జను దెమ్మనుచనవుమా, కింతమాత్ర మొసంగి♦యెలమిఁగూర్పు

మిందు ఫలకందమూలము ♦ లించుగడలుఁ
బుట్ట తేనియ లమృతమ్ము ♦ గుట్టు వాపఁ
జాలు సరసీరసమ్ములు ♦ జాల నెగడు
నింపు మై నారగించి సు ♦ ఖింపు మయ్య! ౫౩

క॥ మందారతరుచ్ఛాయల, నిందలి పవనాంకురమ్ము♦లెలయింపఁగ శ్రాం
తిం దలఁగి యవలఁ గర్జము, పొం దరయుము మామనంబు♦పొంగారంగన్.

తే॥ తెక్క లెగువ గిరు ల్చెల ♦ రేగి యెల్ల
జగముఁ బీడింప నిందుర్యుండు ♦ చాలివాని
బట్టుప ట్టెగఁ జూచె వ ♦ జ్రింబు సాఁచి
యవి విపక్షంబు లయ్యె న ♦ య్యదనునందు. ౫౫

క॥ నాపై నాతం డుఱికినఁ, బ్రాపై నీతండి పవన♦భట్టారకుఁ డే
నాపదలఁ బొరయకుండఁగఁ, గాపాడెను వార్ధి సఖునిఁ♦గావించి దయన్.

తే॥ సగరసంతతి పెనుపున♦సాగరంబు, నాఁగ వర్ధిల్లుటనుఁ దద♦న్వయమువారి
కర్జ మీ వ్రూని వచ్చిన♦కారణమున, నబ్ధి నాతోడి బందుగుఁ♦డనఁగ నయ్యె. ౫౬

క॥ ఎలమి నుపకారి కుపకృతిఁ, దలఁపని వాఁ డెనయు నంధ♦తామిస్రమనఁ
గలవె జగ మెల్ల మనుపం, గల నినుఁ బూజింపకున్న♦గతు లిఁక మాకున్. ౫౭

శా॥ ఆనృణ్యంబునఁ దేర్పు మయ్య! మము ని ♦ య్యుర్ధమ్ము కైకోలునం
దా నింద్రాదులతోడ మెచ్చును జగ ♦ త్ప్రాణిసుండు మత్ప్రార్థితం
బూనత్వం బెనయంగఁ జూడకుము ని ♦ తోల్లాసి! నీసేవఁ దో
డ్తో నీరేడుజగమ్ము లేకధృతిమై ♦ దోఁగాడు హర్షాంబుధిన్. ౫౮

క॥ అని వేఁడెడు నాతనిఁ గని, యనిలసుతుం డనియె నట్టు♦లౌఁగా కెలమిన్
మొనయించితి వాతిథ్యము, వినిర్మలము నీదు తలఁపు♦విశ్రుత మయ్యెన్. ౫౯

—♦ హనుమంతుఁడు మైనాకుని వీడ్కొని యరుగుట. ♦—

చ॥ మసలఁగఁ గాదు నా కిట ని ♦ మంత్రితుఁడ నర్హురాము కార్యమున్
బొసఁగ ఘటింపఁ జేయ నెడఁ ♦ బ్రోద్దు గ్రమింపక మున్నె వ్రూని యు
ద్దెసఁ గని కాని యొండు గనఁ ♦ దిగ్రొక్కిన నాకలిడప్పి యంచు ని
య్యసదృశ మైన సంగరము ♦ నాఁగ గుణాకర! యెట్టు లేనియున్. ౬౦

క॥ నెన రుంచుము గిరివరనం, దన! సంతోషించినాడఁ♦దలఁగు మెఱుఁగ కేఁ
బొనరించిన యపరాధము, ఘనుఁ డగు సాగరున కిట్లు♦గాఁగఁ దెలుపుమీ. ౬౧

మ॥ అని కేల్నాఁచి కవుంగిలించుకొని యు ♦ న్నా పోయి వత్తుం దలం
పున మే లుంచు మటంచు నెమ్మనమున ♦ న్బొబ్బల్వారు హర్షంబు పెం
పునఁ గన్ను ల్వికసింప వాని నెలమిం ♦ బొందించి వీడ్కొల్పుచున్
ఘనమార్గంబుఁ గ్రమించెఁ దద్విభవము ♦ న్గన్గంట వీక్షింపుచున్. ౬౨

క॥ దానికి వాఁడును గడలియు, మే నెఱుఁగగనీని ధృతిని♦మించి ప్రశంసా
ఖ్యానముఖరు లై రమ్మయి, నానందంబున నుతించి♦రంబరచరులున్. ౬౩

—♦ ఇంద్రుఁడు మైనాకునకు వరము లిచ్చుట. ♦—

ఉ॥ మెచ్చి సురేంద్రుఁ డదిగ్రి ధృతి ♦ మేకొనఁ గాంచి హిరణ్యనాభ! నీ
సచ్చరితంబు పెంపుమెయిఁ ♦ జాలితి విట్లు శుభంబుఁ గూర్పఁగన్
బొచ్చెములేని యీకృతినిఁ ♦ బొం దొనఁగూడెను నీకు నాకు నీ
యిచ్చఁ జరింపు మెట్లయిన ♦ నేమెడఁ గీడు వొసంగ దెద్దియున్. ౬౪

క॥ అని వర మొసంగి నెమ్మిం, జనేఁ బర్వతభేది ముదము♦జాల్కొన గిరిరా
ట్తనయుఁడు నమ్మొయిఁ దిరమా, మనమునకొవ్వారె సుకృత♦మహితుం డగుచున్.

ఉ॥ అంతట శైలవార్నిధి స ♦ మాదృతుఁ డై జవ మొప్ప నాహనూ
మంతుఁడు పోవుచుండె ఘన ♦ మార్గము వట్టి పరిస్ఫుటమై సుర
ల్మంతన మొప్ప వాని గరి ♦ మం బరికింపఁగ సర్వశక్తుల
న్మంతున కెక్కు నయ్యురగ ♦ మాతను గాంచి వచించి రిమ్మొయిన్. ౬౬

ఉ॥ మాయికు లెల్లరక్కసు ల ♦ మాయికుఁ డొంటిఁ జరింప నెప్పు డె
ట్లేయవలేప మేయుపధి ♦ నెంచి యలంతుగొ లోకబంధుఁ డి
వ్వాయుజుఁ డబ్ధి దాఁటి యని ♦ వార్యత లంకకుఁ బోవఁ జూచెడుం
బోయి పరీక్ష సేయు మెడ ♦ ల్లోవక మున్నె పరిభూతమూర్తివై. ౬౭

క॥ రక్షోరూపంబున నీ, వక్షోభ్యతఁ గానిపింప ♦ నలమటపడునో
దక్షతనైఁ గ్రమియించునొ, లక్ష్మణ మెఱుగంగ నగుఁ గ ♦ లానిధి! నీకున్.

క॥ ఆతతజవసత్త్వంబుల, నాతం డుడివోనివాఁడ ♦ యగు బుద్ధిబలం
బేతెఱఁగు గలదొ చూతము, మాతలఁపునఁ దలఁకు మాన్ప ♦ మిలయుము తల్లీ!

మ॥ అని యద్దేవిఁ బురస్కరించి యనుపఁ ♦ హర్షించుచుం బోయి గ
ద్దన ముప్పట్టులు మిగ్గిఁ జూచు పెనుభూ ♦ తం బట్టు లవ్వాయుసూ
నుని మార్గం బరికట్టె మిత్తి కడఁక ♦ న్నోనాఁడు నమ్మోని పెం
పున దంష్ట్రీ ల్వికృతాస్యము న్భయ మెద ♦ న్బట్టింప దట్టింపుచున్. ౭౦

వ॥ అట్లు విజృంభించి యన్నెఅవాది నెమకొన్కొని. ౭౧

—♦ దేవతాప్రేరిత యైన సురస హనుమనిఁబరీక్షించుట ♦—

ఆ॥ సురస నాగమాతఁ ♦ జూవె యే వానర, కామరూపసత్త్వ ♦ కలిత నన్నుఁ
గడచువారు లేరు ♦ గ్రసియింతు నాకలి, పెనుపు దనుక నెదియుఁ ♦ బెర సెనేని.

క॥ చిక్కితి నా కీయెడ నీ, కెక్కడఁ బోవనగు నింక ♦ నిమ్మొయి భక్ష్యం
బెక్కరణి విడువనోపుదు, నిక్కాలము దైవ మిట్టు ♦ లేర్పడఁ జేయన్ ౭౩

క॥ నాయాస్యగహ్వరం బెడఁ, బాయక చొరఁబాటి కనుము ♦ పరలోకసుఖం
బీయెడ నే మన నే మా, నాయాసమె కాని పిదప ♦ నదియవ్వలెయగున్. ౭౪

క॥ అని యడరిన నతఁ డిట్లనె, ననిలసుతుఁడ హనుమ నెలమి ♦ నమ్మరొ నీ కే
నొనరింతు వినతి రాముని, పనుపున సీత నెల వరయు ♦ పని నా కొదవే.

Acc. No. 6554

ఆ॥ అతఁడు దాశరథి యఁ ♦ నంతసత్త్వుఁడు తండ్రి
వనుప సాధ్వి దాను ♦ ననుజుఁడునుఁ బ
రార్ధ మొలసి దండ ♦ కాటవిఁ జరియించు
చుండ వారు లేని ♦ యొక్కతఱిని. ౭౬

ఆ॥ రావణుఁడు మొఱంగి♦రాణివానము గొని, చనియె దూతకృత్య♦మున మెలంగఁ
బోవుచున్నవాఁడఁ♦బున్నెంబు నీ కగు, నన్ను విడువు మేను♦నయ మెఱింగి. ౭౭

క॥ వార్త నెఱిఁగించి తుది మది, నార్తిపడక యొడలు నీక ♦ యర్పించెద స
తీక్ష్ణ గనుము శపథమ్మున, వ్రతులుదుఁ దలంపుమింత ♦ వట్టు నిజముగఁ. ౭౮

ఆ॥ అనినఁ బొల్లుమాట ♦ లవి యేల యే నిన్ను, దదలి వ్రేలు నోట ♦ వైచికొనఁగ
నీవు వత్తు గాక ♦ నేమమ్మున నటంచు, నలఁతి గాని రభస ♦ మందుటయును. ౭౯

క॥ నీచాలినయంతలుగా, నాఁచికొనం దగు నటంచు ♦ నాయమ మోముం
దోఁచికొనఁగఁ బదియామడ, లై చాల్పు వెడల్పు నొప్ప♦నై మై బెనిచెఁ.

సీ॥ సురస యాతనిపెంపు♦జూచి వింశతియోజనా, క్రాంతవక్త్రాధ్య♦యగుడుహానుమ
ముప్పదియోజన♦మ్ములుగ వర్ధిల్లిన, నలువది యామడ♦ల్నాఁతి గర్వమ్మి
నోరెత్తి యిమ్మొయి♦నూఱామడలు గాఁగ, నై నంతకును మారు♦తాత్మజుండు
పెనుచుచుండెను మేను♦పిఱు తివియక యప్పు, డంగుష్ఠమాత్రుఁ డై♦యాపె గర్భ

ముందుఁ జొరఁబాఱి వెలువడి ♦ యతివఁ గాంచి
యంబ ! నీయుదరంబున ♦ ముందు నలఁతి
జొచ్చి వచ్చితిఁ జెల్లె నీ ♦ యిచ్చ యింక
సెల వొసఁగుమే నమస్కృతు ♦ ల్సేయువాఁడ. ౮౧

క॥ అన మెచ్చుచు దాక్షాయణి, తన నిజరూపంబు దాల్చి♦తనయా! నినుఁ బో
లినవానిఁ గాన మెందును, జను మింక జయించి తెల్ల♦జగముల నొకటఁ. ౮౨

తే॥ సురలు నీబుద్ధిబలమున ♦ చొ ప్పరయఁగ
వేఁడి ననుఁ బంప వచ్చితి ♦ వెఱపు మాపఁ
దలఁపు మెలఁతువ దాక్ష్యంబు ♦ ధైర్యసార
బలము లనువొందు నీయందుఁ ♦ బవనునందు. ౮౩

—♦ సురస హనుమని మెచ్చి దీవించుట. ♦—

క॥ నీకీర్తి నెగడుఁగావుత, మీకువలయ మెల్ల ననుప♦నిదె తఱి పార్శ్వ
శ్రీకారి రాము కార్యము, చేకొని ఘటియించి మనెదు♦చిరకాలంబున్. ౮౪

ఆ॥ అనుచు వర్ధిలంగ♦నాతని దీవించి, యరిగె సురస యంత♦రంగ మలర
సురలు హర్ష మంది♦సూనము ల్వర్షించి, రుదయ మెనసి హానుమ♦యుత్సహించె.

సీ॥ మెఱుఁగుఁదీఁగెలు ప్రోల♦మెలఁగ నభ్రగజంబు, నందును బర్జన్యుఁ♦డమరుచోటు
ద్యోగంగ తరగల♦దోఁగి కమ్మనిగాడ్పు, లెలయింప సుకృతుల♦నెనయుచోటు
వ్యోమయానము లెక్కి♦యువతులతో స్వర్గ, లింపు మై కొనఁ జరి♦యించుచోటు
క్రతుహవ్యములు మోచి♦క్రతుభుక్కులకు హవ్య, వాహుఁడర్థినొసంగ♦వచ్చుచోటు
తారకాలింగమూర్తికిఁ ♦ దపసు లెల్ల
సారసగసీరుహార్చన ♦ లరుపు చోటు
గాన నౌ మింటిమార్గంబు ♦ గవియఁ జొచ్చి
యరుగుచుండెను వాఁడు ప ♦ ద్మాయతాక్షి ! ౮౬

ఉ॥ చుక్కలఁజేని యిక్క నెఱి ♦ సొం పల రిక్కలరాణి వాసపుం
జక్కఁదనంబు డంబు గ్రిహా ♦ సద్మవినిద్రవిలాస వైఖరుల్
మొగ్గికుక్కలవేల్పు మండలము ♦ ముంగిటి తేజము దేవతామృగీ
దృక్కలనాథ్యధామమున ♦ తీరును గాంచె హరీందుఁడద్రిజా! ౮౭

చ॥ అసమము పొంగువాఱి నటు ♦ లంబరవీథినిఁ బాఱుతెంచు న
ప్పురుషవరేణ్యునిం బవన ♦ పుత్త్రునిఁ బావనమూర్తిఁ గానవ
త్తురు సురసిద్ధముఖ్యు లగు ♦ ద్యోసదు లిమ్మల నిల్చి స్వీయసుం
దరులకుఁ దచ్చరిత్రములఁ ♦ దత్పరతం దనుపారఁ దెల్పుచున్. ౮౮

ఆ॥ ఱెక్క లున్న పులుఁగు ♦ జేనికిఁ బఱపున
సిగ్గు గూర్పఁ బ్లవగ ♦ సింహ మబ్ధి
గడవఁ బెట్ట నట్లు ♦ గగనవీథి మహోజ్జ్వ
లాంగుఁ డై క్రమించు ♦ నవసరమున. ౮౯

—♦ సింహికానిగ్రహము. ♦—

ఆ॥ అతని చాయ సింహి ♦ కాఖ్య మా ఛాయాగ్రి
హము గ్రసించె నాగ్రి ♦ హంబు దనుకఁ
బెద్దకాలమునకుఁ ♦ బేరు మాలిన క్షుధా
వ్యథఁ దొలంచు తరుణ ♦ మబ్బె ననుచు. ౯౦

క॥ అవకుంఠితుఁ డై లోఁబడి, పవనజుఁ డెదఁ దలఁచె నసుర♦పాగ్రిబల్యము ము
న్నివరించెఁ బ్లవగనాథుఁడు, జవదాటఁగలేరు దీని♦జవనులయేనిన్. ౯౧

క॥ కాని మ్మని మే నమ్మెయిఁ, బూని పెనుప నదియు నోరు♦భూమికి దివికిం
దా నొకఁడుగఁ డెఱుచినఁ గని, వానరపతిమంత్రి పిన్న♦వాఁడై తోడ్తోఁ. ౯–౮

తే॥ కదిసి యా పెనుభూతంబు ♦ గర్భగోళ
మెనయఁ బరికించి యొక్కింత ♦ యేనిఁ దడయఁ
బోక హృతోత్క్రీడ మాంత్రిము ♦ ల్వాలసు వజ్ర
నఖములఁ బెకల్చికొని గగ ♦ నమున కుఱికెఁ. ౯3

ఆ॥ అనిలతనయుఁ డట్టు♦లకూఁళ బలుకుఱ్ఱి, లోయఁ బెరసి యంత♦లోన కెడసి
రాహువదనగహ్వ♦రము సొచ్చి వెలువడు, పూర్ణచంద్రు లీలఁ♦బొలుపుఁ గాంచె.

క॥ ఏచాయఁ గ్రసియించెనో, యీచాయ నె గ్రాస మయ్యె ♦ నది మిత్తికి సం
కోచ మెడలి వేల్పులు వ్యా, కోచముఖు ల్గాఁగఁ దుహిన ♦ కుధరతనూజా!

ఆ॥ తెఱచి నట్టి నోరు ♦ తెఱచి నట్టులె యుండఁ
దెఱవ యుసురు తెడల ♦ దిటవుపడియె
నది యెఱుకొండు కొండ ♦ యన మేను వైచి యు
దరము కందరమ్ము ♦ దారి సూప. ౯౬

క॥ హనుమని దాక్ష్యముఁ గని యూ, హను మనిచెం గాక మనల♦నందఱి మతియే
మని తరము మీఱు ధృతి క్షణ, మనితరవాగ్గుంభనముల♦నమరిరి దివిజుల్. ౯౭

క॥ అంబరతలముం బెరసి తి, రం బగు నుల్లాసమునఁ బ ♦ రం బంబుధిపా
రంబు గనె ద్మక్పీసంగం, బింబుగఁ దనకన్న మున్నె ♦ యెయిది మెలంగన్.

చ॥ పెరిగెను మేనుఁ దేజ మటు ♦ పెంపు వహించెను వేగ మెక్కుడై
పెరసెను సత్త్వసారములు ♦ పిక్కటిలె న్మనహర్ష పూర మ
ప్పురుసున మీఱె నత్తోడసు ♦ వాసిసముత్సహానంబున న్గుణో
త్తరుఁ డట గోష్పదం బెడయు ♦ దారి సముద్రము దాఁటు నత్తఱిన్. ౯౯

ఆ॥ ఆతఁ డూర్పు వుచ్చఁ ♦ డలమట నొందఁ డ,
య్యబ్ధి దాఁటు నెక్కుఁ ♦ డని తలపఁడు
పెక్కు లామడలునుఁ ♦ బేరొక్కనిది యేటి
లెక్క నాకు నూటి ♦ లెక్క యనుచు. ౧౦౦

ఆ॥ ఎవని నంతకాల ♦ మెనయుచో నొకపరిఁ యేనిఁ దలఁచి మనుజు ♦ లీఁదువార
లలభవాబ్ధి నతని♦యలఘుకింకరున కి, క్కడలిఁ గడచు నెంత♦కమలనయన.

క॥ తొలుదొల్తఁ దోఁచె ద్వీపం, బలఘుతరంబవల గిరి వ ♦ నాంతతరులతా
ఫలపుష్పమంజరీశ్రీ, విలసనరేఖాపరిస్ఫ్తి ♦ విశ్రుత మగుచున్. ౧౦౧

వ॥ పదంపడి ఁమయ్యంజనానందకందళంబు. ౧౦3

—-♦ హనుమంతుఁ డవ్వలితీరముఁ జేరి ప్రకృతి ననుగమించుట ♦—

క॥ ఇలఁ ద్రొక్కి నను వాహినులి, మ్మ్రొల నంబుధిఁ దేర్చు హయములు♦మొగకొను తెరలం
గల సౌభా ము మలయా, చలోపవనవిలసనములు♦చాల్పుగఁ గనుచుఁ.

ఆ॥ బలి వినిగ్ర ంచి♦ప్రకృతి నందిన విష్ణు, నట్లు మోహా మెడలి♦యాత్మరూప
మెనయఁ గ ాయోగి♦పొనరిక వాఁ డబ్ధిఁ, గడచి సహజమూ ర్తి♦కలన మెఱసె

ఉ॥ ఆపవనాత్మజుఁ ం కనె ♦ నంబుధి వేల సువేల మెక్కి లం
కాపురి నాత్రికూటమునఁ ♦ గాంచనకూటవదంచలాంచిత
ద్వ్యాపురి నట్లు పుణ్యాజన ♦ యోగనియోగవదర్థనిత్యభో
గోపచితప్రభావవిభ ♦ వోచితవిభ్రమసీమ నయ్యెడఁ.

సీ॥ తనవారిదళముతోఁ♦దనుఁ జుట్టి మున్నీరు, గొలువ నార్భటి నొడ్లఁ♦గలఁచుదాని
గిరుల మొత్తమ్ములతో♦గీల్కొన్న పెనుగొండ, పై నెక్కి పరులఁ జే♦డ్పఱుచుదాని
వజ్రసాలముతోడి♦వరసాలములు గొంచు, నాకసం బెగయింప♦నఱుముదాని
గోపురాట్టాలకి♦గుంభితయంత్రాస్త్ర, తతి వ్యోమచరుల న♦దల్చుదాని
నసురకల్పమహాభైర♦వాట్టహాస, చకితయమపరిహసప్ర♦సక్తిదాని
లంక గతశంకఁ గని రామ♦కింకరుండు, విస్మయాంబుధిఁ దోఁగె ను♦ద్ధ్వాక్షతనయ!

క॥ కన్నులపండు వగుచు విభ, వోన్నతిఁ దనరారు దాని♦యెఱుపు ప్రసక్తి
న్గన్నది కన్నట్లుగఁ దా, నెన్నఁదొడరె నతఁడు హిమమ♦హీధరపుత్రీ! ౧౦౪

సీ॥ ఇది చొక్కటమ్ముల♦కిక్కగా సంద్రమ్ము, సార మై పొడమిన♦స్వర్గలోక
మిది యెల్లగట్టుల♦కెర వై త్రికూటమ్ము, దాఁచికొన్న మహాని♦ధానము తల
మిది దేవశిల్పి వే♦రెనయ నెక్కటి వింత, లుంచిన శిల్పప్ర♦పంచశాల
యిది సుప్రసన్నస♦ర్వేశ్వరవిస్తార్య, మాణాఖిలైశ్వర్య♦మహితశక్తి
యిది యసురజీవనాళ మి ♦ య్యది సురౌఘ
పాశబంధమ్ము సుకృతసా ♦ భాగ్యసీమ
దీనిఁ బోలంగఁ జాలునే ♦ దివిజపురియు
గిరియు నిద్దాని వర్ణన ♦ కేవలంబె.

తే॥ నాఁటి దుర్వాసు తిట్టున ♦ నాకలక్ష్మి
యుదధిఁ జొర బాతి యిమ్మెయి ♦ నుండనోపు
మంథగిరి యెఱ యిక రాలి ♦ మలసినట్టి
త్రుప్పు డల సౌరసంపదాం ♦ దోళనంబు.

క॥ దనుజగురుఁడు మృతసం జీ, వని విద్యం గొనియె హరుని♦వలన నదె పురం
బున రూపు దాల్పఁ జనుఁ గా, దన మిత్తికిఁ జేరఁ రానిఁ♦దై మనఁగలదే. ౧౧౧

తే॥ డెందములు దేవళమ్ములుఁ♦బొందుపఱచి, కాలకాలునిఁ బూజించు♦కలన లెంచి
రక్కసులజోలి కెన్నఁడు♦రాదు మిత్తి, పగఱమాటకు నింకేమి♦బాట గలదు.

ఆ॥ ఎతిఁగి యెతిఁగి మున్నె ♦ యెల్లగట్టుల చట్టు
పలు దెరల్చి వజ్రి ♦ నిలువరించెఁ
గాక యున్నఁ గొండ ♦ కాణాచి యిది పుర
మ్ములను మూఁటి నెగసి ♦ మొత్తకున్నె. ౧౧౩

చ॥ తొలుతనె దీనికై యెగచి ♦ తోఁచెను వైశ్రవణు న్నిజాగ్రజుఁ
గెలిచెను గాక లోకములఁ ♦ గీర్తికి నై యిటు నాదరింపఁ డ
య్యలకను నైంద్రి భోగవతి ♦ నబ్రమె రక్కసిమున్నె తేని మే
ల్వాలపుల కుప్ప యిప్పురికి ♦ వచ్చునె సాటికి నెద్దియేనియున్. ౧౧౪

తే॥ విశ్వరూపుఁడు త్వాష్ట్రుఁడ♦విధము సేసె, నసురపక్షమ్మువార పో♦యమరశిల్పి
లెన్ని పురముల నిర్మింప♦రి ట్లటంచు, దీని యసమానగుంభన♦ తెలుపకున్నె. ౧౧౫

తే॥ వార్ధి నడిగట్టుపై నిది♦వఱలుచుంట, మూఁటి కూటమి నద్రి త్రి♦కూట మయ్యె
తనకనకకూటకోటులుఁ దవుల గగన, మేల బహుకూటసంజ్ఞ వ♦హింప దొకొ్క.

క॥ అసురపురమ్ముల మూఁటిం, గసి దీనం గాల్చె నాఁడు ♦ కామహరుం డీ
యసురపురిఁ గాచు మఱవఁడొ, యసిపదనున నెఱపినట్టి ♦ యాతప మెదలో్.

క॥ అని యెన్నుచునె త్రికూట, మ్మున కూటము మొనసి వీఁడు ♦ మొగకొని సౌభా
గ్యనవోదయ మునఁ దోఁచిన, గని యిట్లని పొగడె మేన ♦ కాసుకృతశ్రీ!

సీ॥ ఇది కల్మిచెలి పుట్టి ♦ నిల్లు గాదన నబ్ధి, నాకధునీలాల ♦ నము లమరునె
యిది గౌరి కైశోర ♦ కేప్సితం బనకున్న, గిరి యెత్తి ముద్దాడు ♦ గరిమఁ గనునె
యిది భారతీకలా ♦ సదనంబుగాక హి, రణ్యగర్భవిలాస ♦ రక్తి మనునె
యిది శచీరూపసం ♦ పదపెంపు గాకున్న, నైంద్రిసామ్రాజ్యంబు ♦ నాచికొనునె
యిదియె రాక్షసరాజస ♦ మోహితార్థ, సిద్ధి గాదేని నవిహత ♦ సిత్తిఁ దనరునె
యిది సపత్నదురాసద♦మిది యసాధ్య, మిది యనన్యాదృశము దీని♦నెన్నఁదరమె.

ఉ॥ నిచ్చలు బచ్చతోరణల ♦ నిద్దపుబంగరుగోడలఁ బ్రిభా
త్యుచ్చపతాకలఁ శశధ ♦ రోపలవేదులఁ బద్మరాగసం
పచ్చయ యోగివజ్రిమణి ♦ వప్రిసుధారవితానలక్ష్ములఁ
మచ్చిక గూర్చు నిన్నగరి ♦ మారవిరోధికి శంబరారికిఁ. ౧-౨౦

తే॥ గోపురమ్ము లనుస్యూత♦గోపురములు, వైజయంతిక లాకాంత♦వైజయంత
వైభవాంచిత శిప్పరి♦వైభవంబు, గలయఁ గాంచుట కన్నులు♦గల ఫలంబు.

తే॥ ఇచటి దనుజుల నెనసి మం ♦ దేహు లెట్లు
తన్ను బాధింతురో యని ♦ తలఁచియేమొ
చేరఁ డిప్పరి దరి నొంటఁ ♦ జేరు ప్రతిఫ
లించు రవికోటి సాహాయ్య ♦ మెంచియినుఁడు. ౧-౨౨

సీ॥ వప్రంబు ప్రాకార♦వలయంబు బిరుదు లౌ, పిఱుదుల చక్కటిఁ♦బెరయఁజేయ
బటువు లౌ జంత్రింపుఁ♦బని మెచ్చుమేడలఁ, బాలిండ్లు నెలవునఁ♦బాదుకొలుపఁ
జందశాలాసుథా♦చాకచక్యంబున, నెమ్మోముతలమున ♦ నెమ్మినూప
వివిధరత్నప్రభా ♦ వేల్లితరసపూర, మంబరంబునయందు ♦ ననుపుపఱుప
నీలపుంగొప్పరమ్ముల♦నెఱుల యొప్పు, కొప్పు గీలింపఁ గొనచెవి♦కువలయముగ
గోష్ఠపాళి నమర్పఁ దాఁ గూర్చె నసుర, శిల్పి తలఁపున దీని సృ ♦జించునపుడె.

తే॥ సప్తభౌమాష్టభౌమవా♦క్సలలితముగ, నొండెడల హర్మ్యమాలిక♦లుండవొకొ్క-
యన్నియుఁ బసిండికొండలే♦యన్ని జీవ, రత్నరాసులె యన విన♦రాదుకాని.

తే॥ మేరుకైలాసశిఖరాళి ♦ మేలుకొలుపఁ, జాలెడు విమానతతుల నీ ♦ జంత విష్ణు
పదము చిత్రపటమ్మున ♦ భంగి నొరసి, వ్రాయుచున్నది తనభర్త ♦ వైభవంబు.

తే॥ చందికాధవళప్రభ ♦ లన్వర్ణకాంతు, లిందనీలద్యుతులు హీర ♦ సాందరోచు
లబ్జరాగరుచు లొ్కొక్కి ♦ కాంశుకములుఁ, దీయరాని యలంకృతు ♦ ల్దీని కెపుడు.

తే॥ ఏల చతురంగసైన్యంబు ♦ లేల పగఱు, జాల మేలికయే వంపఁ ♦ జాలియుండ
నదియు నగరి కలంకార♦మనఁగ నొప్పుఁ, బ్రభవాంచితు నాతని♦బలసి కొలిచి.

ఉ॥ ఇందలి సుందరీమణుల ♦ నెన్నఁగ నౌనె జగత్త్రయిం బురీ
సుందరి తా జయించెఁ బ్రతి ♦ శూరుల గెల్చె విభుండు తజ్జయా
ప్తేందిరలో స్వయంవరలొ ♦ యెట్లును బందులు గాక పోరు సం
క్రందనుఁ డట్లుగాక కల ♦ కాలముఁగింకరుఁడై మెలంగునే. ౧-౨౮

ఆ॥ కోడెకాండ్ర నిచటి ♦ కోమలాంగుల కను, సన్నలను మెలంగఁ ♦ జాలుకొలుపు
లాతివాఁడె మరుఁడు ♦ నీతిఁ బాయునె రతి, వారి కిదియె నిత్య ♦ వైభవంబు.

సీ॥ నిట్టనిల్వ్నిన గండ్లు ♦ నిలువఁబెట్టదె వీరి, సోగకన్నులచూడ్కి ♦ సోయగంబె
పలుకనేరని గొడ్లఁ ♦ బలికింపదే వీరి, కప్రంపుఁబలుకుల ♦ కమ్మదనమె

కళ్ళు కెఱుంగని బాలఁ ♦ గరఁగింపదే వీరి, నగుమోము వెన్నెల ♦ నాయికంబె
బాఱుతీర్చిన గొంట్లఁ ♦ గాఱింపదే వీరి, నెఱిమచ్చుఁదీవెల ♦ నేవళంబె
యింక నచ్చర లెవ్వరీ ♦ యిందుముఖుల, బానిసల కాకకాదన్నఁ ♦ బట్టి తెచ్చి
యిచట నిలిపెనో యేమన్న ♦నేమి దీని, రమణుఁ డెట్లును లోకవి♦ద్రావణుండు.

చ॥ లలితవిపంచికాసముప ♦ లాలితమర్దల వేణునాద సం
వలితకలావిలాసములఁ ♦ బాటిలు నిచ్చటి గానవైఖరిం
దలఁపునఁ బెట్టి వేడ్కమెయిఁ ♦ దాఁ దలఁగండు నటేశ్వరుండు నే
వలనుననేనిఁ దత్ప్రసిత ♦ వాంఛితము ల్సమకూర్చుచుం బురిఁ. ౧౩౧

తే॥ ఏమి నందనవనములో ♦ యేమిచైత్ర
రథములో యెవ్వ రేమనో ♦ రథములు ఫల
వంతము లనంగ మఱి పుష్ప ♦ వంతము లన
వింటిమె యదృష్టవంతు లి ♦ వ్వీటి ప్రజలు. ౧౩౨

సీ॥ కలకాల మొకకీర్తి♦ఫలభారనమ్రింబు, లై యుండు గద నిఖి♦లాగమములు
జిగిపూవుగుత్తుల♦సిరి యెమ్మె లెలయించు, లేదీవెలకు లేదు♦పేదతికము
రత్రిఁ గూడి వలరాజు♦రహిమించు పొదరిండ్ల, పడిగాపు లిమ్మేటి♦బంభరములు
చిలుకుఁ దామరకొలం♦కులఁ దోఁగి చన్నీరు, మోకలపై గాడ్పు♦మొలక లెలమిఁ
దోఁటమాలి వసంతుండు ♦ తోడి ఋతువు
లొలసి యానతి మెలఁగ ని ♦ య్యుపవనములఁ
బాలనము సేయుచున్నాఁడు ♦ పదిలముగను
మించు పొలదిండి యొడయని ♦ మెప్పు గోరి. ౧౩౩

తే॥ అఖిలసౌభాగ్యనిధి సీత♦నపహరింప, నెంచి పురి కిట్టి గుప్తిఁ గా♦వించె నొక్కొ
రక్కసులదొర కాకున్న♦నిక్క లెన్ని, లేవు మెలఁకువ కలదె యీ♦లీల నొకట.

తే॥ కాచియున్నారు దీని ర ♦ క్కసులు ప్రిలయ
భైరవుల యట్లు వివిధాస్త్ర ♦ పాణు లగుచు
మిత్తికోఱలఁ జొరఁబాఱి ♦ మెలఁగవచ్చుఁ
గాని యిటఁ జొచ్చి మన నొండు ♦ గలదె తెరువు. ౧౩౪

ఉ॥ విద్య లుపాసనావిధులు ♦ విశ్వజనీనము లిందును న్బరా
భేద్యులు బ్రిహ్మరాక్షసు ల ♦ వేద్యగుణం బిది బ్రిహ్మ కేనిఁయిఁ
వేద్యవవేదివేదధృతి ♦ వి త్తము దీని జయింప నేరి కే
పద్య ఘటిల్లు మొక్కలపుఁ ♦ బాటన వచ్చుట కాక యెమ్మెయిఁ. ౧౩౫

తే॥ ఏమి సేయఁగఁ గలఁ డొంటి ♦ నేగుదెంచి
రాముఁడేనిఁ బ్రిలయకాల ♦ భీముఁడేని
నె ట్లొనర్పంగవలయునో ♦ యెఱుకపడదు
చిత్తము విచారమూఢ మై ♦ చిక్కుపడఁగ. ౧౩౭

ఉ॥ రాజును రాజనందనుఁడు ♦ రామవిభుండును లక్ష్మణుండు సం
పూజితు లందుఁ గొందఱు క ♦ ఫు ల్బలుబాముల కోర్చి యిందు రా
నోఁడఁ గడంగువార లట ♦ నుందురుకా కెటు దక్కువార లె
ట్టీజగజ్జెట్టిపోరి లెనయ ♦ నెంతురో యెయ్యది గాఁగ నుండెనో. ౧౩౮

క॥ ఎది యెట్టు లైన నిందున, దుది మొదలుం గాన కెట్లు♦తూఁగుదు సీత
స్వాదితాత్మకఁ గనఁ గని య, య్యదనున యోజింతుఁగాక♦యవ్వలివిధమున్.

తే॥ పోఁతుటీఁగకు నిటఁ జొరఁ ♦ బోల దనిన
నలఁతిమెయి నాకుఁ జొరఁబాఱి ♦ నలపి యగునె
ప్రొద్దు గ్రుంకిన పిమ్మటఁ ♦ బొడవు దక్కి
సూక్ష్మరూపంబుఁ గొని యిందుఁ ♦ జొత్తుఁగాక. ౧౪౦

ఉ॥ ఏమనువాఁడ నివ్వలి ♦ కే నరుదెంచిన వేళ యెట్టిదో
భూమిజఁ గాంతునొక్కొ కనఁ ♦ బోలున పో యెటు లొంటి నొడ్లఁ గ
న్బ్రిమి వచింపనేర్తునొ త ♦ పస్విని యాయము పల్కుపల్కులన్
రామున కెట్లు తెల్పుదునొ ♦ రక్కసు లాసతి నెట్లు చూతురో. ౧౪౧

తే॥ సంకటం బిట్టి కర్జంబు♦చక్కపఱుపఁ, జాలుదున కాక దైవప్ర♦సాదకలనఁ
గూళ లీయసర్పులు కనుం♦గొనకమున్న, యప్పతివ్రత దర్శనం♦బబ్బెనేని. ౧౪౨

క॥ నా కేమి భయము దితిసుతు, లే కా కట్టు ముజ్జగంబు♦లేకం బైనన్
డీకొని మోకా లొడ్డెద, నాకస మగలింతు మిత్తి♦నైనఁ దెరల్తున్.

ఆ॥ ఏలువాని కర్జ♦మే నంచుఁ దొలుదొల్తఁ, బూని కడఁగి సడలి ♦ పోవఁ జూచు
వానికన్న దుష్ట♦వర్తనుఁ డెందును, గానఁబడఁడు భవముఁ♦గడవఁ డతఁడు.

క॥ మంత్రిముగు ప్తియుఁ గార్యము, తంత్రిమ్మున నేర్మి దక్ష♦తయుఁ దనరారన్
యంత్రణఁబొరయని తెలివి ని, యంత్రధికృతి మెలఁగునతఁడె♦యగు సుకృతియనన్

ఆ॥ దూతకృత్యమునకు ♦ దొరకొనె నేనియు
నేల పొ ద్దెఱిఁగి ♦ చాలి నేమ
మొలయఁ దమము డుల్చి ♦ వెలయించు విభు ధన్యుఁ
డరుణుఁ డినుని నెట్టు ♦ లట్లుగాఁగ. ౧౪౬

క॥ తనరూపు జూపి మెలఁగిన, ననిలునయిన నిలువరింతు ♦ రన నొడ్లకు నె
ట్లనఁ దగు గతి దైత్యు లిట, నొ్మినసినఁ గలవరము దొలుత♦మొనకొనునేనిఁ.

ఉ॥ ఆయమ నేమి సేయుదురొ ♦యాదట నే జయ మబ్బె నేనియుఁ
బాయునె గాయ మట్లగుటఁ ♦ బాపులఁ గన్ను మొఱంగి నేఁటి యా
రేయి నలక్ష్య లక్ష్య మగు ♦ రీతిని మైకొని తెప్పఁ గంటిపై
వేయక వీటి నల్దెసలు ♦ విచ్చి కనుంగొనుచు న్మెలంగెదఁ. ౧౭౮

క॥ కనుఁగొనియెద మాతల్లిం, గనుఁగొనల ముదశ్రుజలము ♦ గడలుకొనంగఁ
దన కీశ్వరసాహాయ్యం, బనయముఁ బొడకట్టుచుండ ♦ నడ రేమిటికిఁ. ౧౭౯

ఆ॥ అనుచుఁ గలఁగఁబాటి ♦ యాదటఁ దేటి య, క్కర్జమున తెఱంగు ♦ గడనసేసి
యిష్టమైన మెడ ని♦విష్టంబు గావించి, యాతఁ డొదిఁగి యుండెఁ♦నబ్జవదన !౧౫౦

—♦ నూ ర్యా స్త మ య ము ♦—

క॥ తన వంగడమున మేలున, కిను వగు పనిఁబూని తటికి ♦ నటిమెడు శిష్యుం
డనఘుఁడు వీఁ డిట మసలం, జన దిఁక నా కనుచుఁ బ్రొద్దు♦చయ్యనఁ గ్రుంకెఁ.

సీ॥ పఱఁ బాసి యొంటిమై♦బడలు సాధ్వుల మోము, లట్లు తామరపూవు♦లంద మెడలె
వెడఁగు నేస్తముల కు♦ల్లోరు నువిదల, కనులట్లు తొవలు వి♦కాస మెనసెఁ
గైసేసి మగని రా♦కకు వేచు నెలనాగ, లట్లు తారలు బయ♦లంది మెఱసె
. గడన చొప్పడ నింటి♦కై మరుల్కొ్నను గేస్తు, లట్లు పుల్లులు గూండ్ల♦కరుగుదెంచె
సందు గని యొడ్లఁ గాటింప ♦ సంభ్రమించు
చొంగ లట్టులు తొలుదొల్తఁ ♦ దోఁచి నిలిచి
కర్వెల్రఁ గడ లెల్లఁ గటికి చీఁ ♦ కటులు కడఁగి
సవిత్రఁ డొండెడ కేగిన ♦ సమయమునను. ౧౫౨

తే॥ మిట్టు పల్లమ్ము నవరాక ♦ మేలి రంగు
కప్పు నను భిద లేక యొ ♦ కండుగాఁగ
భ్రాంతులకుఁ బుట్టినిల్లయి ♦ పరఁగు నంధ
కార మమ్మొయిఁ బెనుచు న ♦ క్కొలమునను. ౧౫3

ఉ॥ నీడలు లేని దీపికల ♦ నిగ్గులు సూపెడు రత్నదీధితు
ల్వీడని పండువెన్నెలలు ♦ వీటికి మా రెడలింపఁ జూడ నే
జాడనునేని నన్యజన ♦ సంగతికి న్వెలి యైన దాని పొం
దోడక వాఁడు గైకొనఁగ ♦ నల్లము నద్దలపెట్టె నెట్టనఁ. ౧౫౪

ఉ॥ ఒండెడ కేగి నట్టి జన ♦ మోలిమిక న్నదనంబు సేర నొం
డొండెదు రైన చొప్పు గని ♦ యుద్ధవిడి న్బరికించి పిల్వ ధీ
రుండు కపీందుఁ డట్టియెడ ♦ రూఢికిఁ దాఁ బృషదంశకంబు న
ట్లుండి చొరంబడం గవిసె ♦ నుత్తరపుం గవిణి న్మనస్వినీ ! ౧౫౫

ఆ॥ పిన్నవాఁడె వీఁడు ♦ పెద్దల కెల్లనుఁ, బెద్ద యనుచు వాని ♦ పెంపు నొడునఁ
గడఁగి తేఁట తెలివి ♦ కలిమి తేజమ్మున, బలువు నడర ముట్టఁ♦ బాఱుటయును.

—♦ హనుమంతుఁ డుత్తరద్వారమున లంకఁ బ్రవేశించుచో లంకిని యడ్డుపడుట ♦

ఉ॥ ఓపిక వాణి! యప్డు విక్ర ♦ తోజ్జ్వలవేషముఁ దాల్చి నిల్చె లం
కాపురి వాని కట్టెదుటఁ♦ గన్నన నెవ్వఁడ వోరి ! దొంగ వై
యేపనివెంట నిందుఁ జొర ♦ నెంచెదు నన్ను జయింప కెట్లు పో
నోపుదు నిల్వు మీ ఫలిత ♦ మొందెదు కా కనుచు న్మహోగ్రు డై ౧౫౬

తే॥ అట్టు లడరెడు దాని ప ♦ ల్కాలకించి
యింతలో నింత వేగిరం ♦ బేల యేమి
చెడియె నీ వెవ్వ తెవొ సుంత ♦ నొడువు మవలఁ
దెలుపుదును నాయుదంతంబు ♦ పాటపడఁగ. ౧౫౭

క॥ అను హనుమని పలుకుల కది, కనలుచు నివ్వీటికాఁపు♦గలదానను లం
కిని యందురు నను మన్మో, హనరూపమె లంక యనఁగ♦నను వై యుండున్.

ఆ॥ దోమకేనిఁ గాదు ♦ దొరయ నాయాన లే
కెట్టిఁగి మెట్టిఁగి యిట్టు ♦ లేల చెడెదు
తీపు లేదె యసురుఁ ♦ డీఁగలపై నీకు
జనుని పోఁపు నమ్మి ♦ చనియె దెట్లు. ౧౬౦

క॥ కాలము మూఁడెను గా కిటు, లాలము సేయంగఁ బలిత♦మంతలు గలదే
వేలుప్రులేనియుఁ దలఁకుదు, రాలోలత నాయనుజ్ఞ♦నందెడుదనుక. ౧౬౧

ఆ॥ కడఁగి దైత్యు లైనఁ ♦ గాల్చి తిందుర కాక
విభు ననుజ్ఞ నిందు ♦ వెరపు దక్కి
మిత్తియేనిఁ దలఁకు ♦ మెయికొన నన నెంత
నీదు బలువు చాలు ♦ నిలువు మింక. ౧౬౨

మ॥ అని ధర్షింపఁగ వాఁడు హర్షమున నో ♦ యయ్యారంబు మీఱంగ ని
ట్లనె లీలావతి! యిందుఁ బోల్పెసఁగు ను ♦ ద్యానస్థలు ల్నందనం

బున కొక్కింత మెఱుంగు సూపు నమృతం ♦ బుంబోని పానీయముల్
ఘనకాసారముల న్దనర్చు ననఁగాఁ ♦ గాంక్షించితిం జూడఁగన్. ౧౬౩

తే॥ పురము సౌభాగ్యమున కొండు ♦ పోల దనఁగ
నదియు విని చూచు వేఁడుక ♦ నాత్మ నలరి
యిట్లు నాకాక యొకపరి ♦ యెఱుకపడఁగఁ
గాంచి మఱిలుదు నింత ని ♦ క్కమ్మ సుమ్మ. ౧౬౪

మ॥ అనిన స్నీమనినాద మై యసుర య ♦ య్యబ్జాప్తభూమంత్రివ
ర్యునిఁ దాటించె నురస్థ్సలి న్దలమున ♦ న్హుంకార మొప్పార నె
ట్టనఁ దోర్పాడెదు కూడఁ దన్న నిటు వీ ♦ డంబోక నీవంచుఁ బ
లిక్ నితాంతపరిభమానరోషదవకీ ♦ లిజ్వాల లుప్పొంగఁగన్. ౧౬౫

క॥ దానికిఁ గినిసియు మదిలో, దీనిం దెగఁజూతు నెట్లు ♦ తెఱవ కదా యం
చూనియు నూనని డాపలి, కై నడుకుచు నురమువంక ♦ గదియుం బొడిచెన్.

ఆ॥ అంతమాత్రిమునకె ♦ యది విహ్వలాంగి యై
నెత్తు రురలఁ దెరలి ♦ నేల వ్రాలి
దివ్యరూప మొంది ♦ దేదీప్యమాన యై
పలికె ని ట్లటంచుఁ ♦ బద్మనయన ! ౧౬౬

క॥ శాపాంతము ఘటియించితి, వోపవనతనూజ! నా క ♦ హో చిరకాలం
బోపి నిలిచి నేఁటి కిట, న్నీపదపద్మములు గొలిచి ♦ నిర్మల నైతిన్.

—♦ హనుమని తలపరిహారమున లంకిని విశాప యగుట. ♦—

శ॥ నలువ నచించె ము న్ననిల ♦ నందనుఁ డారఘురాముఁ డంప మై
థిలి సుత సేమ మారయు మ ♦ తిం జనుదెంచి భవన్నిరుద్ధుఁ డై
బలితపు ముష్టి వైవభవ ♦ బంధము శాపము బానిసంబుతోఁ
దలఁగి సుఖింతు నాపలుకు ♦ తప్ప దటంచు దయార్ద్రచిత్తుఁ డై. ౧౬౯

తే॥ మఱియు ననె నష్ట యీ లంక ♦ మత్తు లవలఁ
గూలుదురు దైత్య లెల్లరుఁ ♦ గువలయాక్షి !
వానరేంద్రుని సేవించి ♦ వలను మెఱయ
దివిజపురిఁ జేరుదు వటంచు ♦ దిటవుపడఁగ. ౧౭౦

క॥ కావున నిఁక వీరికిఁ దమ, కావరమున నొదవె నంత ♦ కాలము భూజా
సేవింపు మమలఁ దాఁ బ్రబ, లావనమున నున్నయది స ♦ దారక్షితయై. ౧౭౧

ఆ॥ అరయుమయ్య ! పురము♦నందలి వైభవ, మఱి యొకింత లేక♦యువల సీత
గాంచు మయ్య ! కీర్తి♦గంటిలే నీసాటి, గాంచు నెవఁడు ముజ్జ♦గమ్ములందు.

కం॥ నాయపరాధము తలఁగఁగ, నాయన్నా! కూర్తు వంద ♦నశతమ్ములు నా
కీయవె యనుజ్ఞ నే దివి, కీయనువునఁ బోవుదాన ♦ నిడు మిది మదిలోఁ.

తే॥ కలిగె రామపదస్మృతి♦కలిగెదానఁ, గలిమలాపహా మగు మేలి♦కలిమి బ్తి
చెలిమిఁ జరితార్థ నై తి నీ♦చెలిమి మఱువ, భవహారౌషధిసారసం♦భవముగాఁగ.

క॥ అని తెలిపి యతని వలగొని, చనె నది సంతసము పొందల ♦ సామీరియు ధ్వ
స్తనిరోధుఁ డై పురమ్మున, మొనగొని విహరించె నఖిల ♦ మునిముఖ్యనుతా !

—♦ హనుమని లంకాపుర ప్రవేశము ♦—

ఆ॥ వపరిలంఘనమున ♦ వాఁ డెప్పు డప్పరి, మలసె నపుడె శతుర్ ♦ మస్తకముల
నడుగుఁ బెట్టె నింక ♦ నుడుగునె వారల, నుక్కుమడఁగ నడఁగఁ♦ద్రొక్కకుండ.

ఉ॥ అన్నెటి నప్పరి న్దొరసి ♦ యంజననోముఫలంబు కిమ్మఱి
దిన్నని తోరవఁ బట్టి బలు ♦ తీవ్రుల నేర్పుల కెల్ల నొజ్జయై
మన్ననఁ గన్న దాని గరి ♦ మం బరికించుచు సంచరించెఁ దా
ము న్నెద నిడ్డ లక్ష్యమున ♦ మోసము వాటిలనీక శ్రీకరీ! ౧౭౬

తే॥ రామమంత్రాధివాసమ్ము♦శ్రీమహితుఁడు, వాఁడు తద్దేవి సేవింప♦వార్ధి దాఁటి
లంక శోధించు నప్పటి♦లా వెఱఁగి, విస్మయాంబుధిఁ దోఁగిఁ♦వేల్పు లగజ.

సీ॥ ఒకహర్మ్య మీక్షించి♦యొండు గన్గొనినంత, నదెయిది యనుభ్రాంతి♦యూహింపల్ల
నొకవీధిగాంచి వే♦ఱొండు గైకొన మున్న, దాఁగన్న యద్దాని♦తత్త్వమెలయ
నొకమణిస్తంభంబు♦నొరసి యొండెడఁ జూడ, నొక్కఁడే యను తలం♦పుల్లసిల్ల
నొకభిత్తిఁ దిలకించి♦యొగి నన్యఁ బరికింపఁ, గైవల్యమున రెండు♦గాలుచుండ
నబ్రమున మున్గి తేలుచు♦నాతఁ డరసి, పొలుప కా కెందు దీనికి♦పొరపు లేదు
దీని మర్మంబు బ్రహ్మకే♦తెలియఁబోలు, నని మదిఁ దలంచె విద్యాధ♦హాస్యమూర్తి!

శా॥ చా లొక్కింతయుఁ దప్ప కొక్కరకమై ♦ చాల్పు న్వోడల్పుం దగఁ
డా లెం దేయది పోల నౌ నటులె యుం ♦ డం జొక్కపుం జాళువా
కీలుంబొమ్మల యొప్పు లప్పగిది నే ♦ కీభూతము ల్గాఁగ వాఁ
డాలోలాత్మతఁ గాంచె సృష్టి యవురా ♦ యంచు న్నిరోల్లాసినీ! ౧౮౦

ఉ॥ పచ్చల కాంతు లొక్కయెడఁ ♦ బచ్చికపట్టున యొప్పు సూపఁ గ
న్వచ్చిన మాసిన న్నరిగ ♦ నీలమణిద్యుతు లావరింపఁ బై

పెచ్చుగ స్ఫాటికస్ఫురణ ♦ వీచులు దాల్కొనఁ జిత్తవృత్తి పా
టచ్చరి యైన యన్నగరి ♦ డంబున కోడె నతండు శంకరీ! ౧౮౧

—♦ చంద్రోదయ వర్ణనము. ♦—

తే॥ ఓడకు మటంచు నటఁ బ్రొద్దు ♦ జోడుకోడె
తోడు సూపెను హానుమకుఁ ♦ దోరముగను
నుదయగిరిదుర్గమున నుండి ♦ యుల్లసిల్లి
వాని కప్పురి తోనె కై ♦ వసముగాఁగ. ౧౮౨

చ॥ కలువలదాయ దీప్తి తన ♦ కాంతుల కబ్బిన కారణంబునఁ
జెలువు వహించి మించి యల ♦ చీఁకటిపిండు దెరల్చి యొక్కఁడే
వెలసె జగత్త్రయిం గలఁడె ♦ వీనికి సాటి మఱొం డనంగ నై
చలువలతేఁడు పద్మినులు ♦ చాటుపడ న్నవమోహనాకృతీ! ౧౮౩

తే॥ మందిరమువెన్న యుదయాద్రి ♦ కందరహరి
రజతగిరిపంజరముహాంన ♦ రాణఁదనరె
నాకసం బను నేనుంగు ♦ నధిగమించి
చంద్రుఁ డప్పుడు రుచిజిత ♦ చంద్రవదన! ౧౮౪

తే॥ కొలువు సాగించె నుబ్బి చ ♦ కోరవితతి
కుముదినుల కబ్బె ముదము సం ♦ కోచ మెడలఁ
గల్లరీండ్రికు దారులు ♦ కట్టువడియె
శశి ప్రకాశించుచుండ వి ♦ శాలనయన! ౧౮౫

సీ॥ అమృతమ్ముకొలనిచా♦యనుదోఁచి వలపుల, వలను మీఱు జిగి మ♦వ్వంపు మొలక
రతిఁ బొక్కు సొగసుకాం♦డను దేర్చి యెప్పటి, నీటు ఘటించు ప♦న్నీటిఘటము
పొలయల్క మగల బి♦ట్టులికించు తూఁగల, మరులుకొల్పి సడల్చు♦చుచ్చుమందు
తాప మార్ప రసా♦ప్తిఁదపను రశ్మిల పొడి, నెఱపి చేసిన నవ♦సీతఘుటిక
కళల పుట్టువు నెలవు వె ♦ న్నెలలదీవి
గడ్డ యానందకందమ్ము ♦ కాంతిసీమ
యుత్సవమ్ముల పంట న్నే ♦ మోహాల్లసనము
చలివెలుం గంత కంతకుఁ ♦ జాల మెఱసె. ౧౮౬

తే॥ తోఁచె సిరి దొల్ల మందరా♦ద్రోళనమునఁ
బర్వముల నంబునిధి నిల్చుఁ ♦ బ్రాభవమున

బద్మవీథిని విహరించుఁ ♦ బవలు రేలఁ
జంద్రి సైదోడు వెలయించుఁ ♦ జాలికళల. ౧౮.౭

ఆ॥ వానకారు వో ని ♦ వంబు రా కున్న య
మ్మేలితటి మఱింత ♦ మేల్మి సూపు
చందురుని వికాస ♦ చాకచక్యంబున
జగము మిగుల వెలసెఁ ♦ జారుహాస ! ౧౮.౮

క॥ మి న్నను పచ్చికపట్టున, నున్నది హరిణాంకవృషభ♦మున్నతలీలఁ
ద న్వెదిరి పొగడుకొనఁగ వి, యన్నది చెంగటఁ ద్రివిష్ట♦పాలయవంద్యా!

వ॥ వెండియు నమృతగభ స్తి మండలంబున రుచులు భూమండలమున నెల్లెడ మెండు కొని పండువెన్నెలల పేరిటి వెండిసీరునఁ బిచండిలం బగు బ్రిహ్మాండకటా హంబునకు మెఱుంగువెట్టి వర్షాంబుతుషారపంకవిరహితత్వంబుననో ప్రికాశ లక్ష్మీవికాసవిశేషంబుననో గ్రిహగ్రిసననిరవశేషితకలంకతా ప్రిసంగంబుననో భగవంతుం డగు శశాంకుం డిత్తఱి నింత లింతలు వింతలుపచర్చించుచున్నవాఁడని యెల్లవారును బ్రిశంసింప నొప్పారి జనికర్తృకతా ప్రికృతికభావశాబల్యంబున నని కాక యదసీయం బగు కువలయ సామ్రాజ్యధికాజయోగంబునకు సంతసిల్లి నిఖిలభువనాధారుం డగు రత్నాకరుం డంతరంగం బుప్పొంగ జైవాతృకుం డగు కుమారుని సమాలింగితునిం గావించి ముద్దిడుకొనం బోవుచున్నవాఁ డల్లదెపో యను జనశ్రుతియె ప్రితిశ్రుతంబుగా వేల నతికమించి వియత్పథంబున కెగయు నప్పగటున సొంపు కలిమి నపాంపతికి సంపాదించి నెలఁతాకట్టుగట్టుల పట్టులనుండి తొట్టుకొను తేటనీటియూట లెల్ల నొక్కండుగాఁ గదిసి జాలువాటి నిమ్నప్రదే శంబులం బడి మడుంగులుగ నేర్పడి తొరంగి చీలుకాలువ లై చనిచని యెండొంటి సంగడంబున డంబు మీఱి బ్రిబలి బలితంపుఁ బ్రివాహంబు లై యగాధంబు లనం దనరి పెన్నేఱు లై వారాంనిధిపై విరాళిమెయిం జేర నరుగ నాతనికిఁ గ్రొత్తపెండ్లికూతులతోడి పొత్తున సుమాళంబు సంఘటించి స్ఫటికో పలసౌధవీథికాదీధితులం గలసి చాకచక్యంబు దనుపార నొడలు పెంచి యచ్చంపు జగ్గునిగ్గుల దట్టంబుగా దట్టించి మట్టం బొనరించి మేలి మగఁతాల గోడల పై నెగయ నెఱియఁ బురికొని దెస లంటఁ గ్రాలు నిద్దంపుఁ గొంజిగి పాళియలం బేర్చి సుధాధవళిమాసారపూర రససారంబు సేర్చి కూర్చిన సోపాన పరంపరలు మిన్నేటి పొలయలుక వారింప నెంచి తమకించి మున్నీరు వనుప బారులు తీర్చి యంబరంబునం బఱతెంచు తమ్మిచూలి వారువమ్ముల తీరునఁ బెను పారుచుండఁ దత్సమాసత్తివలన నయ్యేటి బోటిమగనికి జేజేలవీటి చెంగటఁ

దుఱంగలించు నద్దేవి యంతిపురికిం బోవఁ బ్రిస్థానసౌలభ్యంబు ప్రతిపాదించియుఁ
దనివోక స్వర్లోకగమనసుకరత్వం బభివాంఛించు రక్కసులజేని పై ననుత్తర
ణీయం బైన ఋణంబు మోపి నవనవప్రభాజాలసరాగపద్మరాగమణిరత్నఫలకంబు
లమర్చి మేలి పసిండికరఁగి పోసి యాకసం బంటఁ దీర్చికట్టిన కొండొక వరణంబు
పై నుఱికి పీతారుణప్రిస్ఫురణంబుల దెసలఁ గలయంబ్రాఁకికొనముట్ట నిట్టలమ్ము
లగు నమ్మాఁడురంగుల మెఱుంగు లెల్ల నొక్కచాయం బ్రివర్తిల్లఁ జేసి యొండు
రాజమాతుల్రినకేనియు నొసంగఁబోలు నివ్వరంబు నాబోటి కేల సమకూర్పం
జన దను నీసునఁ గైలాసం బెత్తిన లంకేశ్వరుని యమ్మనికికి వహ్నిప్రాకారంబు
తోరంబుగా సమర్థించి పసరుచాయ మానికంబుల పలకలు గట్టించిన కుట్టిమ
స్థలంబులం గల మేలి మిట్టల మట్టుకొని మట్టుమీఱి నిట్టలు వొడుచుచు చద
లంటఁబ్రాఁకిన క్రొందళుకు లన్నియు దీర్ఘ దీర్ఘంబు లై తలం బాక్రమించి యచ్చో
టునఁ బెచ్చుపెరిఁగిన పచ్చని పచ్చికల మవ్వంబు నివ్వటిలం జేయ నుల్లసిల్లి
నచ్చికమెయిం జేరఁబాఱు పుడుకుదొడుకు వంగడంబునకు మహోరుచిరం బగు
రాత్రి గోచరంబు గోచరం బొనరించి విమానశ్రేణికల నధిష్ఠించి మురువొం
దుట నప్సరస్సీమంతినీరత్నంబులో వైహాయసపథంబునం బొడసూపి రోదసీకుహ
రం బెల్ల నిజకాంతిస్ఫురణంబులఁ జూఱఱ కన్నులకు మిఱుమిట్లు గొలుపం జాలి
వర్తించుట మించుఁ దీఁగలో యనఁ బొలుపారు కాంచనపాంచాలికామతల్లికల
యవయవసౌష్ఠవంబునకు వన్నియవెట్ట నై తనుయష్టికలకుం దగిన జిలుంగు
పనుల రంగారు హారంగు చెఱంగులఁ దొంగలించు వలిపంపుఁ దెలిపట్టు పుట్టం
బులును తళుకుతళు క్కనుచు రింగులు వాఱు మేలి చల్వపైఠణీలును ననుసం
ధించి నీలపుం గొప్పరంబుల నుప్పతిల్లి యుప్పరంబు పై నురవడించు కప్పుడాలు
వెలుంగుల నప్పళించి తెలిమించులతో మొగిళ్ల సంచను శంక నుత్పాదింప సంచ
లించు కేళాకూళుల పంచకాపు లగు రాయంచల గరుదంచలమ్ముల ధాళధళ్యం
బునకు ద్వైగుణ్యంబు సంధానించు తెఱంగు నిందీవరదృష్టుల నీక్షించి కైరవవికా
సంబునం గిలకిల నవ్వు సరసీందిర పొదలికఁ గ్రందుకొను గిలుకుటందియల మొర
పంబుల మఱపించు షట్పదఝుంకారంబుల కులికిపడు గండుమీల మేనులఁ
దొనుకాడు సితద్యుతిస్ఫురణలు కెలంకుల మెలంగు చమరీమృగంబుల వాలవ్య
జనంబులపై విదిర్చి యొక్కింత తడవు విహారంబు సలిపి చందురాల తిన్నెల
నిలిపిన పటికంపుఁ గంబంబుల పై పవడంపుం దీవెల యల్లునదిద్ది తీర్చిన గొప్ప
నుప్పాణి ముత్తెంపుసరుల సవరణ లన ననువొందు చందువాల సందుగొందుల
మలసి యచ్చోటి లావణ్యంబునకు మాధుర్యంబు సంతరించి వైదూర్యమణిమయ
భిత్తికల నత్తమిల్లి తోడుతోన తదీయస్ఫురితంబుల భరితంబు లై సోరణగండ్లం

జొరఁబాటి స్మరవ్యాధానువిద్ధ లగు హరిణాక్షులకు మూర్ఛాలేక్షణవిభ్రమంబున భీతి పుట్టించి పరిణయకలహారంభంబున మగల నిరాకరించి బయలొందిన దిట్టల చందురాచట్టులంబోని యెదలు ముట్టఁదాఁకి కరంచి కమ్మతెమ్మెరల సోకున వాకట్టు కట్టి చాటూక్తులు పన్ని వలపులు పుట్టించు దూతికల వడువున లోఁగొని కొనిపోయి యొక్కవలనున నొదిఁగియున్న వల్లభులదృగంచలపరిపాతపూర్వకంబు లగు కిలికించితంబుల సమంచితానందరసార్ణవంబున నోలలాడించి చంద్రికాల లెక్క యన్నెలవుల వన్నె కెక్కిన మేలి వీణియల పాటల బాటల తొడ్పాటున విజృంభించి యమందోత్సాహంబు వెనుచు తాండవోత్సంబున నవ్వారల మెచ్చు వడసి శీధురసపూరితంబు లగు పానపాత్రికలఁ బ్రతిబింబించు తారకాకోరకావళి తోడి పొత్తున నపూర్వాస్వాదసంపాదకం బగు ఫలోత్పత్తి నొదవించి మానినుల దురభిమానంబుఁ దెరల్చి మొక్కలీండ్రి మొక్కలమ్మి వారించి పాంథుల నదలించి విపక్షబలం బెదరించి కాముకుల కామనలం బెనిచి సంయుక్తుల సమర సభావంబున నలరించి ముద్దుల మురియించి ముచ్చటలఁ దేలించి యూటపాటల నలవార్చి తెలివితేటలు పరిసాదించి యాస్వాదంబున నొలయించి ముగుదల మొగకొల్సి పోడిమల నోడించి కౌముదీమహోత్సవోల్లసనంబులకు మూలకందంబు లై చకోరికాభ్యుదయవిలాసరూపణంబునకు మంగళాచరణంబు లై నిండారఁబండి మెండుకొనిన ముంగటి పంటచేల విధంబున నామూలాగ్రంబుగాఁ బూచిన యుద్యానవనపాలికల భంగి ఫలించిన తపశ్శ్రీల కరణి సిద్ధించిన యోగ సంపదల భాతి సాక్షాత్కరించిన విజ్ఞానలక్ష్మి కళల చెలువున వికసించిన కవిప్రతిభాశక్తివిశేషంబు లట్లు విష్టపత్రయానందకందళంబు లగుచు సర్వసమృద్ధులు నొడఁగూర్చి రతివల్లభుని జగదేకమోహనకలనాసామ్రాజ్య పట్టభద్రునిఁ గా మొనయించి యనన్యసాధారణత్వంబునఁ గొమరారుచుండు నయ్యవసరంబున.

క॥ తన కైందవసాహాయ్యం, బనుపమ మై యొలయ నతని ♦ నగ్గించి పురం
బున సీత తెరు వరసి కనుఁ, గొన మొనకొని మెలఁగె వాఁడు ♦ కోకిలవాణీ!

ఉ॥ జాతిన నల్లపూసయునుఁ ♦ జా టనరా కెడఁ దోఁప నేలపైఁ
బొత్తెడు చిన్న చీమయును ♦ బట్టువడం దనపట్టు చెల్లఁ బ
ల్మా ఱనఁబోక వేసరక ♦ మార్మొగ మం చను మాట లేక య
మ్మాఱటగాడ్పు దా వెదకె ♦ మాటని వీడక వీఁట నెల్లెడఁ. ౧౯-వ

ఉ॥ ఒక్కొక కక్ష్యకు నొమ్మనసి ♦ యున్న నివేశము లెల్ల నొక్కఁడుం
ద్రిక్కఁగనీక చొచ్చి కని ♦ తీరుగ నొండెడ కేగుచుండు వాఁ

డొక్కటిపోటుబంటు గొనె ♦ నిమ్మొయి కర్జము ధాత యింక నా
రక్కసిమన్నె జేని నెటు ♦ రాయిడి వెట్ట దలంచుచుండెనో. ౧౯౩

తే॥ కాంచువారలు లే రొండు ♦ గాంచి యైన
వాని నడవడి గణియించు ♦ వలను గొనఁడు
కప్పె నవ్వీటి జనముల ♦ కన్నుఁగవల
నెందు దైవోపహతుల కిం ♦ కేమి గలదు ౧౯౪

క॥ విహరించెను వాఁ డంబుధి, మహోరుషం బెట్టు లట్లు ♦ మార్పడియు లస
న్మహిమ శ్రీతిమూర్తి సీతా, మహిళం గనఁ దలఁపు లెడద ♦ మల్లడిగొనఁగన్.

తే॥ చొచ్చి చూచినచో నెడ ♦ సొచ్చి చూచు
వింతమట్టులు గనుపట్ట ♦ వెదకు మఱిల
నన్యగుల్మంబు పెరసిన ♦ నచటు నెమకు
రామకార్యమ్ము భరమున ♦ రమణి! యతఁడు. ౧౯౬

క॥ పురమని యంతఃపుర మని, యరణ్య మని మఱియు మంది ♦ రారామ మిదే
యరయ నని తెలియ వానికిఁ, దరబడి లే కట్లు తిరిగెఁ ♦ దామరసాక్షీ! ౧౯౭

సీ॥ శోధించె గమకించు♦చొక్కారములఁ మించు, మందురల్ జవనాశ్వ♦సుందరములు
గాలించెఁ బనిబూని ♦ గాలికే చొరరాని, సింధురశాలలు ♦ శ్రీవిశాల
లూరసికాంచె మహామ♦హోద్దామరథధామ, తలములు మణిఖచి♦తస్థలములు
చొచ్చిచూచెఁబతీక్ష్ణ♦శుభరమాసంలక్ష్య, మందిరమ్ములు మోఘ♦మంది రములు
గోష్ఠములు నిత్యలక్ష్మీగ♦రిష్ఠములు బ, లిష్ఠసురభిసమాఖ్యగో ♦ ప్రేష్ఠములు వ
దిష్ఠుఁడు మరుత్సుతుండు ని♦ర్ణిద్రుఁ డగుచుఁ, గలయఁ బరికించె వికసిత♦కంజనేత్ర!

తే॥ రచ్చపట్టులఁ జవికెల ♦ రచ్చమాఁకు
లచ్చముగ బున్నెమున కుంచి ♦ నట్టి మ్రాఁకు
లెలయు చోటుల జూదరు ♦ ల్బలక లాడు
నెలవుల బరాబరిక నేసె ♦ నెలఁత! యతఁడు. ౧౯౯

క॥ దేవాయతనంబుల వి, ద్యావిహితనికేతనముల ♦ ధ్యానోచితసం
స్థావినివేశంబుల న, ప్పావని యవనీజ వెదకెఁ ♦ బావనమూర్తి! ౨౦౦

సీ॥ పటికంపు మెటికలఁ♦బఱచి యేడంతరు, వుల మేడ లొం డొండఁ♦గలయఁ గాంచి
సోరణ గడ్డలలోఁ♦జొరఁబాఱి యిచ్చమై, జోటులు విహరించు♦చోటు లరసి
పసిఁడిగోడల పయి♦పయిఁ బ్రాఁకి యవ్వలి,వలనున నెలవున♦వ్రాలి వెదకి
యుపవనమ్ముల యిమ్ము♦లొరసి మఱుంగులు, శోధింప దృష్టులు♦జొనిపి చొనిపి

యెల్లక్ష్యాంతరమ్ములనింతమాత్ర, ద్రిక్కకుండంగఁ గన నగు ♦ నిక్కలొకట
గాలిఁ దూర్పాఱఁ బట్టిన♦కరణి నెమకి, జానకీదేవిఁ గనఁడయ్యెఁ♦జంద్రవదన!

క॥ కాంతలు పురుషు లెలయు నే, కాంతస్థలము ల్గణించి♦కలయ వెదకె ధీ
మంతుఁ డతఁడు చిత్త మనే, కాంతము గానీక శుద్ధ♦కలనాంచితుఁడై. —౨౦౨

క॥ కాంచీనినదమ్ములును స, మంచితనూపురరవములు♦నమ్మొయి వలయో
దంచతేక్రింకారమ్ములుఁ, బంచాననవిక్రముండు♦పనుపడ వినియెన్. —౨౦3

సీ॥ అంకిలి జేటి ప♦ర్యంకమందు సుమధ్య, యంఘ్రి లొత్త శయాను♦లైనవారి
నే నెగల్చితిఁ దెమ్ము♦నీపి నీవి కటంచుఁ, దెఱువ ముంగొంగునఁ♦దిగుచువారిఁ
గొఁగిటఁబ్రియు ఁగాలిఁ♦గదియించికూర్మిమై, నొక్కఁడౌమది మేన♦నొదుఁగువారిఁ
బానగోష్ఠిరస♦పారత-త్యక్రిమ్మున, నొడలు వెంచిన తమి♦నూగువారి
వెన్నెలబయళ్లఁ జేరి పా్రి♦వీణ్యా మొప్ప, సరసగీతిపా్రిసక్తిఁ బొ♦సంగువారిఁ
గాంచెఁ బొగులఁ గార్యయో♦గంబుకతనఁ, బావనాత్మ్మఁ డతండు సం♦భావ్యచరిత!

క॥ మవ్వమున నొలయు తేఁటులు, పువ్వుల నెఱి నెట్లు లట్లు♦పూబోఁడుల మే
ల్మవ్వనము మగలు మొగకొని, కవ్వం గనఁ గాంచి వాఁడు♦కన్నులు మొగిచెన్.

క॥ సిగ్గునకు సిగ్గు లే దెటు, లె గ్గని యెగ్గునుఁ దలంప♦కేణాక్షు లొడ
ల్లొగ్గి పరవసము మేకొను, లగ్గున విహరించు నపుడు♦లజ్జావతిరో. ౨౦౬

తే॥ మగలఁ బైకొని వారల ♦ మమతఁ బెనిచి
సంవరణ మించు కేనియుఁ ♦ జక్కపఱుపఁ
జాలక విరాళిఁ జొక్కెడు ♦ సతులఁ గాంచి
మార్మ్రొగము వెట్టె వాఁ డభి ♦ మానమహిత! —౨౦౭

క॥ ఇమ్మొయిఁ బురమ్మునం గల, చుమ్మొల శోధించి మఱుల♦నెడనెడఁ బొలముల్
గ్రిమ్మి కనుంగొనుచుండెను, సమ్మోన్యుఁడు వాఁడు హారిణ♦శాబకనేత్రి! ౨౦౮

శా॥ త్రిస్థానస్వరలాలితం బగుచు తం ♦ త్రీశోభివీణాకలా
వస్థానశ్రుతిమాధురీకలిత మై ♦ వర్ధిల్లు గీతక్రిమం
బాస్థం దా వినె గీతకోవిదుఁడు వాఁ ♦ డచ్చోటఁ బాటిల్లునే
స్వస్థానం బని కాక యిట్టి సుభగ ♦ త్వం బంచుఁ గానప్రియా! —౨౦౯

సీ॥ గిలుకు టందెల రవ, ళులు కంకణక్వణ, నములుఁ జొప్పడ నొప్పు♦నాట్యశాల
లల రశనాకల♦నాంచితమధురవా, గ్జ్గ్మణితాఢ్యములు కేళి♦మందిరములుఁ
సిరి విహారంబున♦చెలు వంచు మట్టెలు, మెరయించు సోపాన♦ముల పదములు
తలకొను నాస్ఫోటి♦తక్ష్వేళితాదుల, నలుకుడు లూనపు మ♦హాగృహాములు

సుమహితాధ్యయనపరిపా ♦ ఠములఁ దంతరి
యోజితాధర్వమంతరి పరి ♦ యోగములఁ బరి
పంచితస్ఫురితంబు లౌ ♦ భవనములును
గాంచె మతియును నవ్వీటఁ ♦ గలికి! యతఁడు. ౨౧౦

తే॥ రావణస్తోత్రిపరు లయి ♦ రాణఁ దనరు
చరుల రాత్రించరులఁ గాంచెఁ ♦ దరుణి! కపట
వానరుఁడు వాఁడు నడియింటి ♦ వరుసఁ బ్రిలయ
కాలభైరవార్భటులకు ♦ గాసిపడక. ౨౧౧

వ॥ వెండియుం గొండొకండు ఖండం బుపలక్షించి. ౨౧౨

ఉ॥ కొందఱు దీక్షితు ల్జటులు ♦ గోవృషచర్మగు లగ్నికుండక
ర్మందులు దర్భముష్టికులు ♦ మాంత్రిక హోమవిధానతత్పరుల్
నందితవేదనిష్ఠులు స ♦ నాతనతత్త్వవిచారు లాశతా
నందుని లెక్కసేయరు గొ ♦ నంబుల యిక్కలు రక్కసు ల్పురిక్. ౨౧౩

క॥ అన్నెలవు లరసి రక్కసి, మన్నీడుఁ వసించు నగరు ♦ మలసిన కోటం
గన్నిడి కాచెడు సద్భటు, లున్నతలము లొరయఁ దొడరె ♦ నుజ్జ్వలమూర్తీ!

శా॥ ఘోరాకారులు శస్త్రపాణులు మదా ♦ ఘూర్ణేక్షణు ల్తీవ్రిసం
చారు ల్ధీరులు దంష్ట్రితాస్యులు మహా ♦ సారు ల్పరాక్రాంతి సం
భారోదగ్రి లనామయుల్ సకలభూ ♦ భారాయితాచారు లౌ
శూరు ల్మ్రోకొను చోటు లెల్ల నటులే ♦ శోధించె వాఁ డంగనా! ౨౧౪

సీ॥ బాహురూప్యంబునఁ ♦ బరఁగి సువర్చస్కు, లై భాస్కరు నదల్తు ♦ మనెడువారి
వైరూప్యమున నొప్పి ♦ వజ్రింపుఁ దునియలై, యద్రిల నగలింప ♦ నడరువారి
వైరూప్యమున నుండి ♦ వారిదమ్ముల భంగి, శరవృష్టి ధర ముంపఁ ♦ జాలువారి
సారూప్యమున మీఱి ♦ స్మరసాహసమున జే, జేల కన్నెలఁ దెచ్చి ♦ యేలువారి
శక్రివైరుల మృత్యుదం ♦ ష్ట్రాకరాళ, ముఖవిమర్దనకలనాభి ♦ ముఖ్యవిహిత
సాట్టహాసోల్లసనసమ ♦ స్వార్థపరులఁ, గాంచి వాఁ డుల్కపడియెఁ బ్రా ♦ కామ్యలలిత.

తే॥ ధీరుఁ డై మించి యచ్చోటి ♦ తెరువు లెల్లఁ
గాంచి యెడనెడ శోధించి ♦ కాంచనాంగి!
హీరమణిమాల సంపద ♦ హీన లలిత
రావణునియంతివుదిఁ జొచ్చి ♦ రా దలంచి. ౨౧౬

క॥ ఆకోట దాఁటి కనుఁగొనెఁ, బ్రాకట విభవముల కాట ♦ పట్టయి సిరిక
న్నా కగు నెల వై భూకాం, తాకీర్తివిలాస మనఁగఁ ♦ దనరెడు దానిక్.

తే॥ కేతనమ్ముల బిరుదులఁ♦గెలని యక్క, రముల పలకల గుఱుతుల♦రాణ లరసి
కనె విభీషణఘటకర్ణ♦ఘనరవాతి, కాయముఖ్యుల సదనము♦లక్ంబుకంతి! ౨౧౯

క॥ అమ్మేలివిమానమ్ముల, నమ్మారుతసూతి యరసె ♦ నంతియ పో యా
యమ్మ నెలపు గనఁడయ్యెను, జు మ్మావల నెద్ది గతియొ♦ శోధింపంగక్. ౨౨౦

ఆ॥ తలఁచె రామకార్య ♦ తత్పరత్వంబున, నొడ లెఱుంగ కట్టు ♦ లొదిఁగి తిరిగి
యన్నగరుల మేల్మి♦కబ్బుర మందుచు, నుల్లమున మహామ ♦ హోజ్జ్వలాంగి!

ఆ॥ మునుము వెట్టుకొనను ♦ మొదలంట రుచి గొనఁ,
జెఱకు నందు బలెనె ♦ చెలువ మిందు
నంత కంత కెక్కుఁ ♦ డయి తోఁచె వర్ణింప
నలవి కాదు పిదప ♦ నజునకైన. ౨౨౨

సీ॥ పా లారఁబోసిన ♦ పగిది వెన్నెలతీఁగె, లల్లుచున్నవి వీని ♦ నాశ్రయించి
నిలువ నీడలు లేక ♦ నెటిఁబాఱు మించులు, పరిఢవిల్లెడు దీని ♦ పంచ నేరి
వ్యోమయానంబుల ♦ దీమసంబున నట్లు, లచ్చర ల్వినియం ♦ బడె చరింతు
రటు వీని దరి జీవ ♦ నార్ధి యూ మున్నీరు, రత్నాకరాఖ్య బే ♦ రముల నడుపు
మేడ లివి మేడ లొంది యి ♦ మ్మెలపుఁ గాంచెఁ
గాక యెండొక్క నెలపునఁ♦గలవె యిట్లు
విశ్వమోహనకలనాపర్వి ♦ వీనిఁ డెవఁడు
దీని సృజియింప నింతటి ♦ దీక్షఁ గొనెనో. ౨౨౩

తే॥ దీనిఁ బాసి యజ్ఞేశుండు ♦ తెరలి యయ్య
నాదిభిక్షుని వేఁడిన ♦ నాతఁ డిడిన
భిక్ష కలకాపురం బను ♦ పేరు పెట్టి
నిధుల కాపున కున్నాడు ♦ నిదురఁ దొఱఁగి ౨౨౪

మ॥ ఇది సంకల్పవిలాససంభవమ కా ♦ కిబ్భంగి శృంగారసం
పదధిష్ఠానతఁ గాంచునే పరవిధి ♦ ప్రాబల్య మి ట్లూ హ్పునే
కదియంజాలదు దీని నొం డనుట పా ♦ గల్భ్యంబె యెందు న్మోద
ల్తుదియుం గానఁగఁ బోల దీశ్వరునకే ♦ తోఁచుం బ్రిభా వంబునక్. ౨౨౫

క॥ అచ్చర లేనియు దీనిం, జొచ్చి మఱుల నొండుతలముఁ♦జొరఁబాఱుదురే
విచ్చలవిడిఁ జరియింతురు, పొచ్చెము లే దింతవట్టు♦పోలును దలఁపక్. ౨౨౬

ఆ॥ అమ్మహామహుని కు♦లాంగన యైన మా, తల్లి సీత దక్కఁ♦దక్కఁగల మ
హిళలు తలఁచినంత♦వలచి పైఁబడుదు రి, వ్వీటి తేని కనుట♦వేడబంబె. —౨౮

క॥ నాఁడే కంటి మమృతమయి, నాడిక యద్దేవి గరిమ♦ననుచునె పెఱవా
గాడంబర మాయెడ నా, కీడు దలఁగ నామె నెవుడు♦కీర్తింతునొకో. ౨౯

ఆ॥ కాంతునొకొ్క కనుల ♦ కఱవు దీరంగ మా
యమ్మ నామె నేమ ♦ మరసి మాట
లాడి పనుపు నేయు ♦ నంతటి భాగ్యంబు
గలదొ యింక నెద్ది ♦ గాఁగఁగలదొ —౨౯

ఆ॥ చిత్రలాఖ్య లక్ష్మి ♦ సిరిని విద్యుల్లేఖ
భాఁతి నెందు దాపఁ ♦ బడెనొ కాల
మహిమ రాము దేవి ♦ మహిత యాయమఁ బొడ
గాంచి భవము గడవఁ ♦ గాంతునొక్కొ. —౩౦

—♦ హనుమంతుఁడు రావణాంతఃపురమునఁ బ్రవేశించుట. ♦—

క॥ అని లక్ష్యము మది నిడి య, య్యనిలసుతుఁడు సొచ్చె రాక్ష♦సాధిపు శుద్ధాం
తనివేశ మట సరిత్కాం, తనివేశము మత్స్యమూర్తి♦తరబడి నవలా! —౩౧

క॥ ఆనగరునఁ గల భవనము, లానగరిపు సభ వనమ్ము♦నంతిపురియు నొం
డేనియు మాసిరులకు నీ, డే నియుతంబేని ననుచు♦నెదిరి వచింపన్. —౩౨

ఆ॥ ఎంత జంత యిది యెం ♦ కింత జంకదు దేని
కేని దీని నాస్య ♦ మెత్తి యెత్తి
పొడిచి గడవ నొండు ♦ పురుషుండు గలఁడె యి
య్యంతిపురికి సాటి ♦ యనియుఁ గలదె. ౩౩

ఆ॥ తొలుత రాజరాజు ♦ దొరసిన సిరి యిందఱి
వైభవంబు తపను ♦ వలని వెలుఁగు
లెల్ల దిక్పతుల స ♦ మిత్థసంపదలు ని
య్యెడనె మొనసె ననుచు ♦ నెంచె నతఁడు. ౩౪

సీ॥ ఎది తాత మది కెక్క♦నెంచిన సురశిల్పి, వరతపస్సారస♦ర్వస్వఫలమొ
యెది నల్వ చాగకా♦నిదిగా నొసంగిన, ఘననిష్ఠ వినిమయ♦మ్మున ధనమ్మొ
యెది జయశ్రీతోడ♦నే దైత్య్య కైవసం, బైన యాయోధని♦కాభ్యుదయమొ
యెది సర్వలోకసం♦పద లాఁచికొన నొడ్డి, నట్టి మోహనమహా♦యంత్రపదమొ

అల్ల పుష్పక మసదృశ♦మబ్బురములు, దీవి రతనాల గని కామ♦ధేను విష్ట
కల్పవల్లి చింతామణి♦కల్పశిఖరి, గని కనియె వాఁడు మైమఱి♦పును బురంధ్రి.

తే॥ అదియు నపరంజిపోత నీ♦హామృగములఁ, దీర్చి కూర్చిన కంబము♦ల్దివిని వ్రాయు
కొప్పరంబులు నీలపుఁ♦గొణిగెలు పటి, కంపు మెట్టులు వేదులు♦గలిగి వెలుఁగ.

క॥ అబ్బురపడుచు నె దాని,♦న్నిబ్బరమున నాక్రమించి ♦ నెలవు లరసి యా
యుబ్బున నె కాంచి కైకొ నె, లిబ్బిపడఁతి విడిది యౌని ♦ లీలావసతిఁ. —32

మ॥ జిలుఁగుంబయ్యెద లొత్తి గుబ్బలపయిం ♦ జేయూఁది మైపూఁతలం
గలతావు ల్దడికించి యంగనల యి ♦ క్కం బొక్కి చొక్కారము
ల్లలయ న్మార్తి వహించి గంధవహుఁ డ♦క్కాలంబున న్బాంధవం
బొలయఁ రమ్మని పిల్చె వాని ఘనర ♦ స్యోల్లాసిగంధౌచితిఁ. —33

శా॥ దాన న్దానవనాథుఁ డున్న నగరి ♦ ద్దాని న్విమర్శించి కా
కే నొం డెద్దియుఁ గాంచ నంచు హనుమం♦డీక్షించె లోఁ జొచ్చి యు
త్తానోల్లాసిని సత్కలామయి గల ♦ ధ్యానఁ లసదూ్భషణ
స్థానం దత్ప్రియకాంత నట్లు రతిభూ ♦ శాల న్విశాలప్రథా! —34

సీ॥ జిలుఁగుఁ బల్కులఁబ్రేము♦డులు వెంచుమరువారు, వమ్ముల పొదలిక♦ల్వలను సూపఁ
గెలని వీజనయంత్ర♦ములఁ దోఁచి యిమ్ముల, మలసి గాడ్పుల మొల♦కలు దలిర్ప
మిఱుమిట్లుగొలుపుక్రొ♦మ్మెఱుఁగులసకలాంగ,రత్న సంపదలుస్వా♦రాజ్య మెడియుఁ
బసిఁడిపల్లేరములఁ♦బంచియిడ్డ మహార్హ, పక్వాన్నములు రుచు♦ల్ప్రస్తరింప
వివిధపానీయములనుండి ♦ వెడలి ధూప
ధూమముఖ్యమ్ము లెనసిన ♦ దోహదమ్ము
ఘ్రాణతర్పణ మొనరింపఁ ♦ గాంచె నాతఁ
డైదిటను దృప్తి నిత్యతృ ♦ ప్తాంతరంగ! —35

ఉ॥ శాల విశాల హేమమణి ♦ సాలవినిర్మితసాలభంజికా
జాలఁ బ్రవాలనీలగుణ ♦ జాలసుహా క్తికహారవల్లరీ
శ్రీలలితోజ్జ్వలాంగపరి ♦ శీలనలోల సలీలదృక్ప్రచా
రాలసలోకపాలఁ గని ♦ యాతఁడు సస్మయవిస్మయంబునఁ. —36

తే॥ ఇచ్చమైఁ గన నయ్యె ని ♦ య్యిక్క యనుచు
నంతరాంతరమునఁ జొచ్చి ♦ యచటు గాంచె
రావణుని తేజు భూషణ ♦ రాజి వెలుఁగు
దీపరత్నప్రభలు నొంట ♦ దివము దివియ. —37

క॥ ఇమ్మెయి పరికాశమున దివి, గర్మిమ్మె జగ మ్మింకఁ గమియఁ ♦ గాఁ జాలదె యీ
యిమ్మున యి మ్మెఱుఁగక పరుఁ, డిమ్మహిఁ బరసిద్ధి నొంట ♦ నెనయుంగలఁడే.

తే॥ దేవలోక మటంచును ♦ దివమటంచు
నిందర్మిభవన మటంచు నే ♦ మేమొ యంచుఁ
బొగడుదురు గాని యిద్దాని ♦ పొడ వెఱుంగఁ
జాలకున్నారు కన్ను లొండు ♦ చాయ మలసి. 1రర

క॥ పుడమి నగనగరవనముఖ విడంబనలు వెలయు నెన్ని ♦ విశ్రుతముగ ని
య్యెడ రత్నకంబళంబుల, నడరెడు నయ్యవి మహామ ♦ హాస్నంపదలన్.

ఆ॥ ఎన్ని శాల మెట్లు ♦ హేమజాలము లెన్ని, యెన్ని రత్నవేదు ♦ లెన్ని ముత్తి
యముల చాందినీ ల♦యూరె స్తంభముల చా, ల్లెన్ని దీని విభవ♦మెన్నఁ దరమె.

తే॥ జూదమున నోడి పెఱుదెసఁ ♦ జూడఁబోక
యుల్లమున నెద్దియొ తలంచు ♦ చున్న కితవు
లట్టు లీబలువెల్లుల ♦ యంతరమునఁ
బదరకున్నవి పసిఁడిదీ ♦ పంబు లొదిఁగి. 1రర

చ॥ పొనరెడు మానసంబునను ♦ బొందిక నియ్యది హంసతూలిక
ల్దనరెడు నంచపింఛుల వి ♦ ధంబున నిందలి సుందరాంగు లా
వనితలు పద్మిను ల్మురువు ♦ వాయని మోములు వారిజంబు లి
ట్లనయముఁ గాంతిపూరమున ♦ నబ్ధిపు సంపదల న్దలిర్చెడున్. 1రర

ఆ॥ నిదురవేళ నిట్లు♦నెగడెడుఁ గా లేయి, గదల కెందు శబ్ద♦కలనఁ దోఁప
కుంచ లళులు నున్న♦యట్టు లుండ స్త్రీణాబ్జ, వనము తెలిసి యెంత♦వఱలునొక్కొ.

క॥ మరుపనుల కగ్గమై మద, భరమున నట్టు పొదలి పొదలి♦పఱపగు నిదా
పరవశత నిట్టు లున్నది, తరమే దీని నెఱి వేగు♦తటి యగునేనిన్. 1౫౦

క॥ అని మది నెంచుచు మాయా, వనచరుఁ డంతర్గృహమున♦వరణీయమహా
ర్హానవోదయమణికలనా, కనత్క-నకహంసతూలి♦కాతల్పమునన్.

క॥ శయనించి తారకల నడి, బయలున రాకాశశాంకు♦భాతిని నవలా
లయుతము నియతి బలయ ను, చ్ఛ్రయమున నొప్పారు నిశిచ♦రప్రభుఁ గాంచెన్.

శా॥ విద్యుద్వల్లిక లభ్ర మట్లు నదు ల ♦ బ్ధిం బోలెఁ దార ల్తుషా
రద్యోతుం బలె హస్తిను ల్మదకరిం ♦ దర్పంబు న్వాలె న్దైత్యు సం
పద్యుక్తుం గొని స్మారతంత్రి ధృతికిం ♦ బా లై విరామంబునన్
హృద్యశ్రీల శయాన లైన కోమల ♦ స్వీక్షించెఁ బద్మేక్షణా! 1౫3

క॥ వాహిత్థము క్తక్షిశోరిక, లాహేలావతులు హానుమ♦కగపడిరి సుము
క్తాహారలు స్రిస్తానృతు, లాహతరశనాఖ్యదామ♦లై సుశ్రోణీ! —౫౫

తే॥ తావులఁ దొఱఁగి పూవుదం ♦ డలును దార
హారనూపురరశనాంబ ♦ రాంగగాగ
చిత్రికంబులుఁ దెలిపె వి ♦ శేషఫణితి
మదమదననిద్రి లవ్వారి ♦ మలయు టబల! —౫౫

క॥ పెనఁగొను ముత్తైపుసరుల, నొన్మనకొను తాటంకరుచుల♦మొగి వికసనముం
గని గజమృదితలు లతలుగ, ననబోఁడు లెలర్తు రందు♦నవరసభరితా! —౫౬

తే॥ ముత్తైముల సరు లంచలు♦మొగి విదూర, జములు కలహాంస లపరంజి♦జగ్గు నిగ్గు
నగలు జక్కవలుగ జఘు♦నపులినాస్య, కమలభావస త్త్వయశ స్తు♦టములు దనర.

క॥ నిద్దుర వోయెడు నదు లన, ముద్దియ లల కాంతిపూర♦ములఁ జిత్రిత లై
యద్దయితు మొనసి వెలయుట, ముద్దులగుమ్మా! యతండు♦మొగకొనఁ గాంచెఁ

తే॥ అచ్చరలు కింనరులును వి ♦ద్యాధరాంగ
నలు నురగసుందరులును స ♦న్నల మెలంగ
నేర్తు రసురేంద్రి వలగొని ♦ నెఱికిఁ జిక్కి
వాని శయ్యాగృహంబున ♦ వామనయన! —౫౮

ఆ॥ మదనమోహాశ క్తి♦మలసి రందును గొంద, ఱాతఁ డొడిచి తెచ్చె♦నన్ని తెగల
వనజముఖుల మఱియు♦వరవర్ణినుల దైత్య, కన్యకల వరించెఁ గలికి♦యతఁడు.

క॥ దక్షిణనాయకు నాతని, నక్షీణపరాక్రమని మ ♦హాసత్త్వ ని వా
రీక్షణము లలరఁ గొలుతురు, దాక్షాయణి! యిచ్చవలపు ♦ దైవారంగ.

తే॥ మఱియుఁ జెఱసాల నొదిఁగెడు ♦ మానవతులు
గలరు నలకూబరుని శాప ♦ కలన కవల
లీలమైఁ గొనితేర వే ♦ వేలు వార
లలఁతి మేకొన కుండుట ♦ నంతవట్టు. —౫౯

క॥ ఆమెయి దైత్యవసంతుని, రామారామమున నచటు ♦ రహి యలరారఁ
దా మహిసుతఁ బరికించెను, నేమంబున రామవిభువి ♦ నేయుఁడు లలనా!

తే॥ రక్కసుల రా కొమల భాసు ♦ రప్రిదీప్తి
లెగిచి బయలున ముఖమారు ♦ తేరణమున
వీని సిరి యెందు లే దని ♦ వివృతిసేయు
జయపతాక లనంగ వి ♦ శాలనేత్రి! —౬౦

సీ॥ తమ్మియిమ్ముల నీడి ♦ తారసిల్లిన తేఁటి, బాటసార్ల పిపాసఁ ♦ బోవఁజాలి
మగఁతాలకమ్ముల ♦ మలసి తచ్ఛాయల, కనువుమేకొనఁ జేయ ♦ నాటసూపి
యెడనెడ మేల్కాంచి♦యెలమిఁ గోరెడు ప్రియు, చిత్తవృత్తికిఁ దృష్టిఁ♦జెలిమిగూర్చి
సకుల నెమ్మోమున ♦ చవు లెంచి యవ్వాని, కామోదజృంభణం ♦ బావహించి
శర్కరాసవగంధమ్ము♦సహజగంధ, మును మొనసి పద్మగంధుల♦మోములందుఁ
బొడము నిట్టూర్పులలగాడ్పు♦పొత్తు గూడి, యిచ్చమై విహరించె మ♦నీషివంద్య!

వ॥ మఱియు నారావణస్త్రీవనంబు మధుమదనసంశ్లేషణంబున విలసిల్లి వాయునిషేవ
ణంబున వాడుదేఱి చలివెలుంగు వెలుంగుల చలదనంబున వికాసంబు గాంచి
లలితభూషణమణికాంతులఁ చఱిర్చు కల్యాణపరీతకలావణ్యసంస్థానంబులం
బుష్పించి సమస్కంధం బై యన్యోన్యమనోహర బాహులతాభిరామ మాలాగ్ర
థితంబై మత్తభ్రమరకులాకులం బై శుకశారికాదిశకుంతవాఙ్మధురంబై చంద్రకి
చయన్మత్తసుందరం బై హంసగమనలలితం బై మనోజ్ఞం బై యొప్పారుచుండ
నందలి వరాంగసల భూషణాంగాంబరస్రజంబులం బొడమి పొలుపారు మేలి
సిరులు పరిమళసంపదలతోడి యద్వైతంబున ననిమిషత్వంబు నేకొని రత్న
ప్రదీపలక్ష్మలుం దారును నిట్టనిలువున నిలువఁబడి యిట్లు వివేచింప నశక్యం బగు
నేకలక్ష్యవిలోకనంబున సుఖసంవిష్టుం డగు నాలంకేశ్వరుని తత్త్వం బుపలక్షించి
బ్రహ్మభూయంబునఁ దృష్టినొందుచున్న తెఱంగున రంగుసూప నలవడిన
మైత్ర్యాదిగుణవిశేషంబుల నలువొందు నమ్మునితలు నిద్దుర పరహసంబున నుండు
నయ్యెడనేనియు సపత్నుల కప్రియం బొనరింపఁబోవ రను నట్లు సంస్కార
బలంబునఁ బ్రియాననశంకం దోడిచెలియల నెమ్మొగంబుల ముద్దిడుకొను
వారును నొండొరుల భుజస్రజంబుల నుపధానంబులుగా నొనరించుకొనెడు
వారును బరస్పరావేల్లనంబునం బొదలువారును ప్రియభాషణంబులఁ
బచరింపఁ దొడరువారును బరిధానవినిమయంబులం బొనర్చువారును నొకరిత
వక్షస్థలంబున నొండొకర్తుకయుఁ గొండొక్క యువతి భుజంబున వేఱొక్క తరు
ణియు నద్దాని యంకపాళి మఱొక్క తెయును నిప్పరుసున నితరేతరావయంబుల
ముఖపద్మంబుల నలంకరించి నెమ్మేనుల నొదిఁగియు నొయ్యారంబు మీఱ శయ
నించి మవ్వంబునం దనరు నవ్వరవర్ణినులకుం దోడుతోడనఁ బవ్వళించిన కలావతీ
మండలంబున నృత్తశాలిని యగు నొక మత్తకాశిని కోమలాంగంబుల విన్యసించిన
యప్పటి శుభాంగహారవిహారంబ పొడకట్టుచుండ నఖండమండితపరిచారంబు పను
పడంజేయ రసవాహినీసంగత మై యట్టిద యగు సరోజిని యొక్కండు పోత
మాశ్రయించి విశ్రమించి యున్న వడువున నొక్క సారసానన వీణియ మట్టున

నెమ్మేను వైచి మోహపరవశత్వంబు పట్టునఁ జూపఱుంగూడఁ దనతోడి వారలఁ
గావింప నొకయసితేక్షణ మడ్డుకంబుఁ గక్షంబున నమర్చుకొని నిదురించి బాల
పుత్రీలక్షణం బభివర్ణింప వృత్తవక్షోజ యగు నొండొక్క సరోజాక్షి పటహంబుఁ
జిరలబ్ధుం డగు రమణునిఁ బోలెఁ గూఁగిటం గదియించి నిందాద్వేషలక్ష్యంబునం
దనదు తమకంబు వెల్లడింప వేఱొక్క చపలాక్షి సకామ యగు కామిని యేకాం
తంబునఁ జిక్కిన కాముకునిం బోలె వంశవాద్యంబుఁ బొదివికొని మైమఱపునం
బొదలుట సుషుప్తివిషంబున ననుసంధానింపఁ గొండొకర్తుక నర్తకి సన్నాహంబు
దనుపారఁ గిన్నెర మీటి దానితోడన సహకాంతయగు కాంతామణి సుఖనిద్రి
సేయు విన్ననువున నభినయం బెఱిఁగింప డిండిమోచిత యగు నొక్క యండజ
యూన డిండిమం బూరిసి నిద్రించి తరుణవత్సోపగూహంబున ముద్రితయగు
తరుణి విధంబునం గనుపట్ట నొక్కమత్తచకోరాక్షి కనకసంకాశంబులు మృదు
పీనంబులు మనోహరంబులు నగు నిజాంగంబులు మృదంగంబు సంగడంబునం
దుఱంగలించియు నొక్కయుద్యానలతిక యాతోద్యంబును నొక్కకృశోదరి
పణవంబును నొక్కమృగీవిలోకన యాడంబరంబును నొక్కవసంతమాలిక కలశి
కను నొక్కకాంచనాంగి హేమకుంభోమితంబు లగు నిజపయోధరంబులను
నొండొక్కలావణ్యలహరి కొండొక్కసైకతశ్రోణిని నలముకొని మంధరాచల
మథితం బగు క్షీరసాగరంబున కలుముల చెలువతోడి నెచ్చెలు లై పొడసూపిన
యచ్చరలకుం దోడునీడ లగుచు శోభనదేవతలో యన నుల్లసిల్లి నేత్రిపర్వం
బొనఁగూర్ప మకరకేతను శరవేదికం బోని యారహస్యనికేతనంబున. ౩౬

మ॥ కలతావ్రు ల్వరికించి సీత కథ యూ ♦ కర్ణింప రాకున్నచోఁ
గలఁకం బాఱియు ధైర్య మూని యెదుట ♦ న్గాంచె న్వచిత్రాంగని
స్తులశోభారమణీయకాంచనమణి ♦ స్తోమాత్మకక్ష్యాంచితో
జ్జ్వలమూర్తి న్సుఖపారిబర్హ్య దనుజ ♦ శ్రేష్ఠానాథశయ్యాస్థలిన్. ౩౭

సీ॥ ఎచ్చోటఁ గనుగొన్న ♦నిదెదారియని తాఁకు, మాఁకు తళుకులఁ గనుల్మలఁచుదాని
నాల్గుదిక్కుల మాట ♦నా కేల యని దశ, దిశలుఁ దా నొక్కటఁ♦దివియుదాని
విభుజయశ్రీసంని♦వేశచిత్రికలాభి, సంసక్తిఁ బండెమ్ము♦చఱచుదాని
నిత్యశోభనలక్ష్మి♦నే నంచు సురభిలా, గురుధూపధూమము♦ల్లుప్పుదానిఁ
దా నియతిఁ గాంచె హనుమ పూ ♦ జానిషక్త
కల్పసుమహారిచందన ♦ గంధకామ
ధేనుఘృతదీపకణికాప్ర ♦ ధానలలిత
దైత్యవిభు శయ్య హిమధరా ♦ ధరతనూజ ! ౩౮

క॥ ఎందులనేనియుఁ గనఁబో, మిందున కనరాని విభవ ♦ మిదె సిరి నెల వం
చుం దలఁచెవాఁడు తలఁపున, సుందరి! యచ్చోచె చోటు ♦ చోద్యమ్ములకుఁ.

తే॥ కలికికాంచనపాంచాలి♦కలనుఁజూచి, చామరగ్రాహిణులఁ జూచి♦శక్య మగునె
భేద మెంచంగ నేపాటి♦భేదవాదు, లనఁగ నద్వైతమే లెస్స♦యగును దలఁప.

* క॥ వరవర్ణినీవతంసమ !, వరవర్ణాంచితము దాని ♦ వైభవ మమరుఁ
వరవార్ణపదరమాభా, వరవార్ణవముల నెలవగు ♦ వాగ్వల్లి లలిఁ. —౭౭

—♦ హనుమ నిద్రిఁతుఁ డైన గావణునిఁ జూచుట ♦—

క॥ ఆశయనాగారంబున, కాశయ్యాతలమునకు శు ♦ భాలంకార
ప్రాశస్త్యము దనరఁగ లం, కేశుడు శయనించి తగెన ♦ నీదృశలక్ష్మిన్.

సీ॥ ఐరమ్మదస్ఫూర్తి ♦ ననువొందు కాలమే, ఘమ్మి సంపద మేని ♦ కలనకర్మ్మి
రోహణాచలమున ♦ రూఢి నానారత్న, విభ లిందచ్ఛాపమ్ము ♦ వెక్కిరింప
గుటి వెట్టు నచ్చోటు ♦ గూల్ప నౌ గుఱుతోడి, కలవరింతల వేరి ♦ గర్జ లెసఁగ
నాశాధిపతుల సౌ♦ఖ్యముఁ బాప నెడసొచ్చు, నిట్టూర్పులు విమాన♦నివహ మాఁగ
మిత్తి యేనియు దర్పమ్ము ♦ మెలఁకువఁ గని
బ్రిదుకు జీవుఁడ! యని దారిఁ ♦ బట్టి పాఱఁ
గామరూపుఁ డతండు ని ♦ కామదివ్య
భావరూపోజ్జ్వలతఁ గను ♦ పట్టుటయును. —౭౩

క॥ మెచ్చుచు వాని మహాన్నతి, యచ్చెరువున ముంప మారు♦తాత్మజుఁ డరరే
యిచ్చెలువము దొర దొరకొన, హెచ్చుమరె దిగీశులేని♦నిందుఁడయేనిఁ.

తే॥ అస్తమించిన భానుని♦యావెలుంగు, లగ్నిరూఢి నీతనిఁ గవి♦యంగ నోపు
లేకయున్న నధీశ్వరు♦ల్లేరె జగతి, నిట్టి స్ఫురణమ్ము లెచ్చోట♦నెగయుఁగలవు.

ఆ॥ రక్తచందనమున♦రహి మించు నెమ్మోన, మెఱుపు లట్లు నగల♦మెఱుఁగు లొప్ప
సాంధ్యరాగరక్తి♦సంగతతోయద, వృత్తి నున్నవాఁడు♦వీఁడు చూడ. —౭౬

క॥ ఇష్టకేళీవాప్తిం, దుష్టిం గని మదము నిదురఁ♦దోకొని పొదువఁ
స్పష్టానుభావముదాళి, వష్టంభత నున్నవాఁడు♦వశ్యుఁడ పోలెఁ. —౭౭

తే॥ నిట్టనీల్గుచు నెలకొని ♦ నిదురవోవు
వీని శయనోత్తమంబునఁ ♦ గాననయ్యె
మదపుటేనుంగు చొరఁబాటి ♦ మలఁచు నపుడు
వ్రీళావ్రణమునఁ దోఁచు సం ♦ పత్ప్రీసక్తి. —౭౮

తే॥ చిత్రిభానుని సిరి వీని♦చెలువ మొప్పె, జాతరూపపరిచ్ఛద♦ద్యోతమునను
సారిదిఁ బుష్పించి నట్టి య♦శోకమునకు, దీటుగా శయనాసన♦స్థితియుఁ దనర.

తే॥ చందుర్ఁ డిరురూపులను గొని ♦ చామరముల
సిరుల నొప్పారఁ దానునుఁ ♦ జేరెనొక్కొ
నిండువెలుఁగుల ఛత్రింబు ♦ నెలవుకొనుచు
వీని తేజ మెటింగింప ♦ వేఁడివేల్పు. ౨౮౦

తే॥ భానుకోటిపరిభాజాల♦భాసమాన, ముకుటకుండల కేయూర♦ముఖ్యమండ
నాంచితుఁడు వీని సిరి యిట్టు♦లనువుపడఁగ, నైందసంపద లెవ్వార♦లడుగువారు.

ఉ॥ చందనచర్చితంబులు సు ♦ సంగతము ల్లురుపీనవృత్తని
ష్పందము లిందరికేతుసదృ ♦ శంబులు రత్నవిభూషితంబు లీ
సుందరవేషు బాహువులు ♦ చూఁడగ నొప్పెడుఁ బంచశీర్షత
న్మందరసానుగంబు లయి ♦ మానగు నుత్తమహాహులో యనఁ. ౨౮౨

తే॥ తెలియ డైరావణవిషాణ ♦ దృష్టి యెట్లు
తెలిసె భిదురసుదర్శనో ♦ దీర్ణశక్తి
వీని హస్తాగ్రినఖముల ♦ నేనిఁ జెఱుప
వున్నను భుజక్షతాంకమ్ము ♦ లొసఁగుఁ గీర్తి. ౨౮౩

మ॥ వలనొప్పం దొలిపాలవెల్లికలన ♦ ల్వాకుర్చు సెజ్జన్మహా
జ్జ్వలుఁ డీతం డొలయంగ దీపకణిక ♦ ల్లాజజ్వల్యమానంబు లౌ
కలిమి న్నిగ్రి తగ నన్య లచ్చరలు నై ♦ కన్పట్టఁగా మందరా
చలశృంగంబులు వీని బాహువులు ని ♦ చ్చ ల్లూర్వవే సంపదల్. ౨౮౪

సీ॥ పాదమూలమ్మునఁ♦బడియుండి రెండఱు, ప్రార్థనాయోజన♦పరిఢవిల్ల
హస్తాగ్రిగత లయి♦యలరు వీరలఁ దెచ్చె, భుజశక్తి స్ఫురణంబె♦బోధసేసి
తలమానికమ్ము లు♦త్తలమున నున్నారు, తవులున మెచ్చులు♦దవిలి కొంద
ఱిటు కెలఁకులవార♦లలఁతులే యివ్వాని, మోహనలీలకై ♦ మునసినారు

బళిర యిటు లుండవలె మహా ♦ ప్రాభవం బ
హీనపరమార్థసంపద ♦ యెట్టు లౌనో
ఈ తృతీయంబు పురుషార్థ ♦ మీతనిదియ
వీని సరివత్తురే లోక ♦ విభులు సిరుల. ౨౮౫

కం॥ సిరి రూపము సద్వంశము, తరుణత్వము విద్య యెలమి♦దాఢ్యము శ్రేయం
బరయకే యిందఱు యువతులు, వరియించెద రెట్లు వీని♦వారని కూర్మిన్. ౨౮౬

ఆ॥ ఆల మంద నడిమి♦యాఁబోతును గాఁచేను, మండలాంతరమున♦మదకరీంద్రుఁ
బోలి యున్నవాఁడు♦ప్రాబోఁడు లిమ్మొయిఁ, దన్నుఁ గొలువ వారి♦తపులు వెనిచి.

తే॥ చూతపున్నాగవకులాది ♦ సురభిలంబు
పానగంధంబుఁ దోకొని ♦ బయలుదేరె
నిష్టమృష్టాన్నరసపుష్టి ♦ యెలమిసూప
మహితములు వీని నిశ్వాస ♦ మారుతములు. —అర

క॥ అని యెన్నుచు నారోహణ, ముస వేద్యంతరము తలు♦మొనకొని భీతుం
డన నొదిఁగి యతని పార్శ్వ, మ్మున సామ్రాజ్యమున కలిమి♦మురు వమరారక్.

సీ॥ పసిఁడిక్కీల్జడఁ జేతఁ♦బట్టి నట్టులె యుండి, విభుని జంకించెడి♦వెరవు సూపఁ
గెంగేలు గేలునఁ♦గీలించు నేరిమి, మగని మాలిమి తోడి♦మమతఁ దెలుప
నెగచి యుపాంతమ్ము♦నెడఁ గ్రిమ్ము పొదలిక, యర్ధాంగసౌభాగ్య♦మనువదింప
నెమ్మోము ప్రియుమోము♦నెక్కొల్పు నొడికమ్ము, రసపారతంత్ర్యమ్ము♦రాణ నొడువ
నొక కనకగౌరి మణిభూష ♦ ణోజ్జ్వలాంగి
యంతిపురి నెల్లఁ దనకాంతు ♦ లలముకొనఁగఁ
బూచియున్నట్టి తంగేటి ♦ పొలప మెనసి
పావనికిఁ గానఁబడెఁ బద్మ ♦ పత్రినేత్ర. —౨౯౦

తే॥ ఎన్నఁగఁ ద్రిలోకసుందరి ♦ యిదె యనంగ
రూపయౌవనసంపద ♦ రూఢిఁ గూర్చి
దర్ప మొనరించె నాతఁ డ ♦ తర్కితముగఁ
గాంచి భూపుత్రిక యటంచుఁ ♦ గమలవదన! —౨౯౧

క॥ తొలికా న్నాతని నిద్ద పుఁ, దెలివి మఱుపుపఱుప వాని♦దేవి యిది యటం
చలఁతి నెఱుఁగఁబోడయ్యెను, విలసిల్లునకాదె తలఁచు♦విధమున నెదియుక్.

—♦ హనుమంతుఁడు మందోదరిం జూచి సీత యనుకొని భ్రాంతుఁ డగుట. ♦—

తే॥ కొట్టెఁ జప్పట్లు ముద్దిడు ♦ కొనియెఁ దోక
నందె నానంద మెద నాట ♦ లాడెఁ బాటఁ
బాడె నడిచెఁ గంబములకుఁ ♦ బ్రాఁకె దుమికెఁ
గపుల ప్రకృతి నిదర్శింపఁ ♦ గాఁ గడంగి. —౨౯౩

ఆ॥ అంతలోనె తెల్వి♦నంది యక్కట యిట్లు, లగునె తలఁపఁ జెట్ట♦యయ్యెఁ గాదె
నాదు ప్రజ్ఞ యే మ♦నం దగుఁ బాప మే, నెట్లు లీఁగువాఁడ ♦ నింతవట్టు. —౨౯౪

కll ఇది యితసి దేవి యనఁ దగు, మదవతి రూపవతి వేల్పు♦మండలిలోఁ బు
ట్టూద వనిటు లుండనోపును, బూదలెడు సంపదల మగని♦పొరువునఁ బెర్మిఁ.

ఆll మేలి రూపమునను ♦ మెఱుఁగారు నంతన
యామె యనుచు నెంచ ♦ ననువుపడు నె
లోకనాథు సతి వి ♦ లోకాత్మిక విశుద్ధ
మూర్తి యొడ్డ పొందు ♦ మొనసి మనునె. ౨౯౬

కll రాముఁడు జగదభిరాముఁడు, రామారత్నము తదేక♦రస జానకి శ్రీ
రామ యనం దగు గొనముల, నామహిసుత మహితచరిత♦మన్యాదృశమే.

కll ఒండొకసతియేనియు మగఁ, డొండెడ నుండుతటి సౌఖ్య♦మొందునె సెజ్జం
బండుకొనునె కైసేఁతకుఁ, దిండికి మొనయునె సుషుప్తిఁ♦దెరలకయున్నే. ౨౯౮

తేll అనుచు యోజించి తలఁగిన ♦ యట్టి బుద్ధి
మఱలి పాదుకొనం గపి ♦ మండనుండు
గలుగు చో ల్లెల్ల నొండొండఁ ♦ గలయ వెదకి
జనకనందినిఁ గనఁడయ్యెఁ ♦ జంద్రవదన! ౨౯౯

ఆll అంతిపురము పొందు ♦ నంది నట్టిద యొండు
పానభూమిఁ గాంచి ♦ పవనసుతుఁడు
దాని యొఱపు మెచ్చెఁ ♦ దద్దయు సర్వస
ముదిత మగుచు మదికి ♦ మునముఁ గూర్పఁ. ౩౦౦

—♦ పానశాలాగవేషణము. ♦—

సీll పుష్పోపహారము♦ల్పూచినట్లుగ నుండ, ఫలవృక్షసంగతి♦పరిఢవిల్లఁ
బచ్చలఁదోరణ♦పర్యస్తార మొప్పార, స్ఫటికకుడ్యములు జ్యో♦త్స్నలు ఘటింప
మణిరత్నదీపిక♦ల్మహి యేలఁగాఁ జాల, జిత్రికంబళములు♦సిరులు గూర్పఁ
గాంచనకుంభము♦ల్గనులపండువు సేయ, ముక్తావితానము♦ల్మెఱు వొసంగ
మంజువాగ్గుంభనల మేలి♦మంజిమంబు, పంజరాంతరగతశుక♦పాళి వెనుప
మంగళాయతనంబన♦మహితకళల, నొప్పు నప్పాల మాతని♦మెప్పు వడసె.

చll అతిరసము ర్పిసాయనము ♦ లంచితగంధరసోదయంబు లా
రతిఫలముఖ్యపాకగుణ ♦ రస్యమహౌషధసారము ల్సుధా
పర్తికృతపాప్పగౌడముఖ ♦ పానవిశేషములు న్సుభక్ష్యభో
జ్యతతులుఁ జూడ నొప్పె మధు ♦ శాల రసాలసనేత్రికోభినీ. ౩౦౩

తే॥ నుటియు నంజుళ్లుఁ బచ్చళ్లు ♦ మరిచపుఁబొడు
లూరుఁగాయలు మెంతిపిం ♦ డ్లొలయు పెరుగు
లార్ద్రికములు జంబీరమ్ము ♦ లలఘుఫలర
సములు పాయసములు నందుఁ ♦ జాలఁ గలపు. 30౪

తే॥ అత్తరుల బుడ్లు పన్నీటి♦హైమకలశ, కలును జందనమణిపాత్రి♦కలును మున్ను
గలుగు భోగ్యవస్తువు లందుఁ♦గానఁబడియె, నవ్వీలాసావసథమున♦నబ్జగంధి.

క॥ బంగరుపీటలు రతనపు, భృంగారిక లుజ్జ్వలమణి♦వేదికలును మే
ల్గింగారు హంసతూలిక, లంగనలు చెలంగు జాడ♦లయ్యెడఁ దోఁపన్. 30౬

ఆ॥ అంతరాంతరముల కరిగి♦యవ్వలనుల, నధికపానమత్తు♦లగుచు మగలు
నంగనలును గ్రీడ♦నాసక్తిమై నొడ, లైఱుఁగకున్న వారి♦నెటీఁగి మఱలి. 302

ఉ॥ నా కిది పత్యవాయమొకొ♦నాకనులం బడి రెల్లచోటులం
బ్రాకట కామరాజ్యపర ♦ భాగవశంవదచిత్తు లిట్టి వీ
రేకత ముండు నయ్యెడల ♦ కేగుట ధర్మువె కా దనంగ రా
దీకృతి స్త్రీపరిసంగమున ♦ నెట్టులనేనిఁ బొసంగుఁ గావునన్. 30౭

ఆ॥ వేఁగు నంతలోన♦వెదకి చూచినఁ గాక, కాంచరాదు పిదపఁ♦గాంచనాంగి
నైన సుంత వికృతి♦నందదు నామది, దోస మెట్లు నన్ను♦దూరయఁగలదు. 30౮

క॥ మన మఘుకారణ మగు న, మ్మనమే శ్రేయం బిడు న్న♦మోహిత మైనన్
దన కొండు గతియ లే దిట, జనని జనకజాత నరయు♦సంగతి దక్కన్. 30౯

ఉ॥ కాననిచోటు లేదు మఱి ♦ కానఁగ రాదు ధరిత్రి పుత్రి యే
నీనలి కేమి మం దిడుదు ♦ నెద్దియుఁ దోఁపదు మిన్న కెట్లు వో
నా నొకమాటు కన్నుఱి మ ♦ హాత్మునిఁ రాముఁ దలంచి కాంచ నెం
దే నెఱి నామె యున్న తల ♦ మేర్పడునో తనపుణ్య మెట్టిదో. 310

ఆ॥ అనుచు రాత్రిగృహము♦లలరు లతానికే, తనము లట్లు చిత్ర♦ధామములును
గరుడయక్ష దేవ♦గంధర్వనాగక, న్యలు మెలంగు నెడలుఁగలయఁజొచ్చి. 311

—♦ కారాగారగవేషణము ♦—

క॥ అం దరసి యామె లేమికి, డెందము కొందలముపడ వ♦డిం జని చెఱసా
లం దడవి యందుఁ గుందెడు, సుందరులం గాంచె మోము♦శోషింప సతీ! 313

క॥ కార్యాకార్యజ్ఞుం డఖి, లార్యపరిస్తూయమానుఁ♦డాతఁడు వినె న
య్యార్యల దీనాలాపము, లార్యా! యట నేమి కల్ప♦మరయంగలఁడో. 314

సీ॥ వీని భారిం బడి♦వెత లొందుఁ డని విధి, వ్రాయ నొం డొది పాయ♦వల నటంచు
నేనాఁటికిని విన♦మివ్వాని కడపటి, మాట యిట్టిదె దైవ♦మర్మ మనుచు
మగలులే రేయెందు♦మలసియీతనినొంపఁ, గొమలపాపం బాఁచి♦కొ నెనొయనుచుఁ
బడరానిపా ట్లెల్లఁ♦బడి చేసె నఁట యీత, పంబునకా యిట్టి♦ఫలమటంచు

నింక మనవాఁడు జూతుమె ♦ యింతకన్నఁ
గలదె దుర్గతి మిత్తియుఁ ♦ గలదొ లేదొ
యనుచుఁ దమలోనఁ దల ♦ పోసి కొనెడు సతులఁ
గాంచి కన్నుల నశ్రువు ♦ ల్గ్రిమ్ముదేర. 3౧౫

తే॥ ఏ నశోకంబుఁ గనినప్డె ♦ యింతులార !
మీకును నశోక మగును న ♦ మ్మి మనుఁ డనుచు
బాసఁ జేసెను సాధు సం ♦ పర్జ్ఞుఁ డతఁడు
తనదు నెదపైనిఁ జే వైచి ♦ తరలనయన. 3౧౬

సీ॥ శోధించెఁ గాకేమి♦శుద్ధాంతముల నెల్ల, ద్రొక్కి-చూడని యిక్క♦దొరయ దనఁగఁ
బొడఁగాంచెఁ గాకేమి♦పుష్పావసథముల, నాడిన యాటలే♦యాడె ననఁగఁ
సవరించెఁ గాకేమి♦ సంగీతశాలలఁ, బాడిన పాటయే♦పాడె ననఁగ
దిరుగాడెఁ గాకేమి♦దీర్ఘి కాదులపల్లఁ, నీటిపైఁ జాలిక ♦ నెఱపె ననఁగ

నవనిజాత కదా యశో ♦ కాఖ్యవనిక
నవనిజాతాశ్రియము నొంద ♦ నౌ నటంచుఁ
దలఁపఁడో లంక చూపిన ♦ దారి యేల
వదలెనో వాని మెలఁకువ ♦ వాఁడె యెఱుఁగు. 3౧౭

—♦ హనుమఁడు సీతం గానక విషణ్ణుఁ డగుట ♦—

క॥ అమ్మెయిఁ గని కని యబ్రపుఁ, దిమ్మఁడు విసివి విసువకయ ♦ తేఁకువ నొక్కఁం
డిమ్మున నిలఁబడి కర్జం, బిమ్మగఁ దలపోయఁదొడఁగె ♦ నిట్లని మదిలోఁన. 3౧౮

ఉ॥ ముప్పది యోజనంబు లిది ♦ మొల్లముగాఁ గలయంతవట్టు నే
చొప్పునఁ జొచ్చి యైనఁ దన ♦ చూడనిచో టొకయింత లే దనఁ
మె ప్పని కాక యోలమున ♦ మేలున కొగ్గక కాంచినాఁడ నా
యెప్పటి కర్మ మెట్టిదో మ ♦ హీసుతజాడ యెఱుంగరా దెటఁన. 3౧౯

క॥ చతురంగుళమాత్రము నీ, క్షితి నాయరయనిది లేమి ♦ సిద్ధమ యింకే
గతి నెందుఁ గల దనం దగు, మతి కేమియు వింత వలను ♦ మార్కొన దింకఁన.

సీ॥ రాము మే లెఱుఁగంగ♦రామి మే నెరియంగ, నొండెడ వరట యై♦యుండెనొక్కొ
రావణగ్రిహపీడ♦రహి వీడి తనుఁ దానె, యుసుఱుల పై నేమి♦కసటు గొనెనో
కాళరాత్రులపో లెఁ♦గాచియుందురు పాడు, రక్కెస లెట్టిగో♦రమున కైరో
కూడు నీ రని ప్రూచి♦కొను వారు లేకున్నఁ, జొక్కి యే మెయి గతిఁ♦గ్రక్కదలెనో
కెడపి కొని వచ్చునెడ నబ్ధిఁ ♦ బడెనో నడుమఁ
దొడరు రాయిడి సుడివడి ♦ మడిగె నేఁమొ
మాఱురూపంబు పడియెనో ♦ మానవతికిఁ
దలఁపఁగా రాని వెత లెల్లఁ ♦ దారసిల్లె. 3-౧౧

క॥ రక్షఃపతిఁ జేర్చుటకై, విక్షేపముఁ గూర్పనట్లు ♦ వినకుండిన నా
రాక్షసభామిను లాయమ, భక్షించిరో చెట్టకొలము ♦ పాపం బనునే. 3-౨-౨

ఆ॥ కడలి దాఁటు గొడనఁ ♦ గడచి యిక్కడ రేయి
దనుక మోస మనక ♦ మొనయరాని
చోటు లరసి తుదకు ♦ సుడియించు వెతకుఁ బా
ల్పడితి నింకఁ దనకుఁ ♦ బార మెదియొ. 3-౨౩

చ॥ మసలినఁ దెల్లవాఱు నట ♦ మూఱట మిత్తులు బమ్మురక్కసు
ల్గసిమసఁగం గడలొక్కినఁ ♦ గాతియపా టనికాక మేలు లే
దసమునుఁ బోర్వుఁ దోర్చి చను ♦ నన్నెటి యాదట నౌనొ కాదొ యి
ద్దెస కిది దారి యంచు మది ♦ దెల్ప దొకండన నెట్టు లీయెడఁ. 3-౨౪

సీ॥ తొడిబాటు నెమ్మేనఁ♦దొనుకాడ నెమ్మెయి, ముస్నీరు గడువంగ♦మొనయువాఁడఁ
దోఁక లాడించుచుఁ♦దొరసి మే ల్వినఁగోరు, చెలికాండ్ర కే మని♦చెప్పువాఁడ
దమరాక నెమ్మదిఁ♦దవులఁ దిన్ననిచూడ్కిఁ, గను కపీశ్వరు నెట్లు♦గాంచువాఁడొ
బ్రాణంబు ప్రాణమై♦పరఁగు సీతఁ దలంచి, పొక్కఁ రాముని కేమి♦బొంకుఁ వాఁడ
నెల్లవారలఁ దెరలింప ♦ నేఁగి యైనఁ, జేయునది యెద్ది యింక నా ♦ కు మేల
యనశనవ్రితమున దీక్ష ♦ యైన పిదప, వేలుపుల వీటి చక్కటి ♦ చెలియువాఁడ.

ఆ॥ మేను వాయ నేమి♦మే లగు నియ్యెడ, భైక్షవృత్తి కలనఁ♦బరగు వేస
మూని నిల్చి యైన♦నుర్వరాసుత జాడ, నరయుచుండుఁ దెలియు♦నంతవఱకు.

క॥ రాముఁ డిది యరయకుండునె, రామామణి మహిజఁ దలఁచి♦రహి సెడి తోనే
తా మేను దొఱఁగకుండునె, యీమె త్తనిమదికి నింత♦గునే యిడుమల్. 3-౨౭

తే॥ రాము నొడ లొం డన గుణాభి ♦ రాముఁ డతఁడు
లక్ష్మణుం డెట్లు పడునొ కు ♦ లంబె చెడునొ

వానరుల గతి యింక నే ♦ వలని దగునొ
యింతటికి హానిమూల మే ♦ నెట్టు లగుదు. 329

ఆ॥ భ్రాతృవత్సలుండు♦భరతుఁ డొం డైనఁ ద, జ్జనను లట్లుగాఁగ♦సవితృసుతుఁడు
మైత్రికలిమిఁ బేరు♦మాసినఁ దత్సతు, ల్సుతులుఁ దెరల నింకఁ♦జొప్పు గలదె.

క॥ ఉండినఁ ద ప్పటుపోయిన, నొండొకఁ డగు దోస మూర♦కుండినఁ బాపం
బెండయు వానయు నొక్కటఁ, గండు మిగిలె నింక నేమి♦గానున్నదియో. 330

తే॥ శఠుని రావణుఁ బట్టి వీఁ ♦ చం బడంచి
సీత మ్రింగెనొ లేదొ చ ♦ ర్చించువాఁడ
నొక్కొ యివ్వీఁడు గిరితోడ ♦ వ్రిక్కలించి
శ్రీరఘూత్తంసు పదభూమిఁ ♦ జేర్తునొక్కొ. 330

క॥ నావేఁడు వేల్పు లెల్లరు, నేవెరవున నేమి సాయ♦మీయెడఁ జేయం
గావలతురొ యిఁకఁ దొలికా, న్నేవిధమున తలఁపు మదికి♦నేర్పడఁగలదో. 331

తే॥ అనుచుఁ బ్రాకార మెక్కి యొ ♦ య్యన స్మరించి
యల్లదె యశోకవనిక యి ♦ య్యదియ కాఁగ
నోపు సంపాతి లంకయు ♦ నొనర మున్ను
దెలిపినార వనిజ యున్న ♦ నెల వటంచు. 332

క॥ ఇం దుండవలయు జానకి, ముం దిట నే వెదకు నెడల♦మొనయని దిదె భూ.
మిం దిర మగు నందన మనఁ, బొం దొలసెడు నుత్సవంబ♦పోలెఁ గనులతోఁ.

—♦ హనుమంతుఁ డశోకవనిఁ బ్రవేశించుట. ♦—

ఉ॥ రామునకు నతి జగదభి ♦ రామునకు స
ల్లక్ష్మణునకు సీతామహా ♦ లక్ష్మి కిం దగ్
చంచత్కిరవియమవరుణశ్వ ♦ సనముఖులకు
బ్రహ్మవిష్ణ్వీశ్వరులకుఁ బ్ర ♦ పత్తి నిడుదు. 333

క॥ అమ్మహనీయుల కృప నా, యమ్మఁ గనంగంటి నేని♦నావల నిడుదుఁ
దిమ్మరి రావణు తలలై, నిమ్మహిజను లెల్లఁ బొగడ♦నేఁ బాదమ్ముఁ. 334

సీ॥ తండ్రి! నీదయ నిన్ను♦దతిగొంటిని సమీర !, నాముద్దు చెల్లింప♦ననుచు మయ్యా !
నీయండ గల దంచు♦నే నమ్మితిని గర్మ, సాక్షి! మే లొనఁగూర్పు♦మీక్షణమున
దేవతాకార్యంబుఁ♦దీర్పఁ బూడుము సహా, స్రాక్షు! దైతేయుల♦యుడ రడంగఁ
గీర్తింతు రని దుష్ట♦వర్తనులకు సాయ. మాచరింపకుము త్రి♦లోచనుండ!

వంగడమువంక బోకుము ♦ వనజగర్భ !
శౌరి ! నామదిలో నీవు ♦ చక్క నిలువు
మెల్లభూతంబులార ! నా ♦ యెడను మీర
లుండి జనకజ కాన్పు నా ♦ కొసఁగుఁ డరసి. 332

క॥ వెన్నెలయొడయని మే ల్సిరి, కి న్నెల వయి చూడ్కి నెనరు♦కి ర్తిఁ బెనుప సం
పన్నతఁ దనరెడి యాననుఁ, గన్న జనని నెమ్మొగమ్ము♦గాంతునో తలఁప. 33౮

తే॥ ఎట్లు నాదృష్టిపథముఁ దా ♦ నెనయఁగలదో
రామపత్ని యనింద్య సు ♦ ధామమహిత
పావుఁ డామాంసభుక్కుల ♦ పాంసనుండు
వేచి తొడితెచ్చి యెందున ♦ డాఁచినాఁడొ. 33౯

ఆ॥ అని ముహూ ర్తకాల♦మాధ్యానమొనరించి, యమ్మతలఁపులోన♦ననువుసూప
వాఁడువపగిుణము♦వదలియాశుగమట్లు, లక్ష్యమవ్వనస్థ♦లమ్ముమొనసె. 3౪0

ఆ॥ మేను పొంగె వలను♦మెయికొనె ధైర్యంబు, పాదుకొనె వికార♦భంగి తరలె
నయ్యశోకవనిక♦నాకర్షించినయంత, నచటుమహిమ లెట్టు♦లంతగలవొ.

—♦ ఆంజనేయుఁ డశోకవనమును బరికించుట ♦—

సీ॥ మితిమీఱు పొలుపున♦మించు పుష్పితలతా, శతములు తరువ్రల♦సంగడమున
నెగడ నద్భులు గ్రిమ్ము♦నెఱిఁ దుమ్మెదలు నేరఁ, బాఱి గీతమ్ములు♦పాడి మెచ్చు
నెలకొనఁజేయంగఁ♦గలిమిపెంపున నిడ్డ, రసమునఁ దృప్తిమై♦రాణఁ దనర
మేలిబందుగు లట్లు♦మేకొని శుకపిక, శారికాదులు నిచ్చ♦సంచరింపఁ
బొసఁగు గార్హస్థ్యధర్మమ్ము ♦ పొలమ కాఁగ
నఖిలపురుషార్థములకుఁ దా ♦ ననఁగఁ జాలి
వెలయు నయ్యుపవనము న ♦ వీన మగుచు
వాని దృష్టుల నలరించె ♦ వామనయన ! 3౪౨

ఉ॥ అంచల తొక్కల న్నిలిచి ♦ యట్టె విదిర్చినఁ జిందు దీర్ఘికా
భ్యంచితశీకరమ్ములు స ♦ మాహితవృత్తి గ్రహించి తావుల
న్మించిగ నేర్చికూర్చికొని ♦ మారుతుఁ డత్తఱిఁ జేరి బిడ్డ మే
లెంచుచు వీవఁగాఁ దొడరె ♦ నిక్కము వాయు నటించుఁ దెల్పుచున్. 3౪3

తే॥ వింతభూతమ్ము పొదలిక♦విదిత మైనఁ, గదలు పులుఁగుల తొక్కల♦గాలి నురలు
విరుల నాతనిపై పుష్ప♦వృష్టిఁ గురిసె, నయ్యుపారామఖిలసన్మ♦హాగమములు.

ఆ॥ పుష్పమయము నగము♦పోలిక నిట నటఁ, బూల పఱపు నేల♦లీల మలయు
నతనిఁ గని వసంతుఁ♦డరుదెంచె నని వన, దేవతలు పరిసన్న♦దృష్టు లైరి. 3౮౫

క॥ ఆగాలిపట్టి వేగము, సాగించినఁ బూలు పండ్లుఁ ♦ జాల్పున దొరలం
గాఁ గన్పడె సిరు లన్యులు, లాగికొన న్నిలుచు ధూర్త ♦ ల గతిం దరువుల్.

క॥ అంజెడు పొదరులఁ దీవెల, నంజన కొమరుఁడు తెరల్చి ♦ యరుగుటఁ దెలివెఁ
బింజమున మొగిలు గాలి త, తిం జెదరఁగఁజేయు నన్నె ♦ తి న్నగతనయా!

తే॥ పదరి గోళ్లఁ బండ్లనుఁ బూలఁ ♦ బండ్లు నొరయ
రెమ్మలఁ గదల్పఁ జిగురుల ♦ రేప ననిచె
నవ్వని ప్రియోపభుక్తావ ♦ యవవిశేష
యగుచుఁ బరిమళశ్రీ నించు ♦ మగువపోలె. 3౮౮

క॥ కాంచె మణిభూములను హరి, కాంచనరాజతమయపీ ♦ కాండస్థలులఁ
గాంచెద నిదె యడె హాటక, పాంచాలిక సీత ననుచుఁ♦బరు విడి యచటఁ

శా॥ మందారాదిసురద్రిమాళు లొకటఁ ♦ మాకందముఖ్యాటవీ
సందోహంబులు నొంట లాంగలితతు ♦ ల్సావర్ణరంభామహా
బృందంబు ల్వరజంబుజంభలముఖో ♦ ర్వీజపీతానంబులుఁ
బొం దొప్పం దగు చాళ్ల నందుఁ బొసఁగుఁ ♦ భూకాంత భాగ్యంబులై. 3౯0

తే॥ చందికాంతాలవాలము♦ల్సాళికపీ, ణాళికలు స్వర్ణవేదిక♦ల్నీలవజీ
పద్మరాగాదిక్ష్మాప♦భవనకేళి, శైలములు జాలు నందన♦శతముఁ దివియ. 3౯౧

క॥ అం దొక క్రీడాశైలము, ముందటి బంగారుకొండ♦మురు వెంచెడు వా
రిం దిట్టు సర్వసంపద, లం దిర మై దాని నాక♦లానిధి గాంచెఁ. 3౯౨

సీ॥ ఆగట్టుచఱియఁ బ్రభ♦యాంకంబుగతిఁ బొల, యలుక నట్లుతొఱఁగి♦యరుగునదియు
వాలుగొమ్మలఁ గేళ్ల♦వలెనూని విందుల, నెటిని మ్రాఁకులుమాన్ప♦నిలుచునదియు
మనసుమాద్రిఝరమ్ము♦మఱలించుకొనియొండు, దారి నెప్పటియిక్క♦ఁ జేరునదియుఁ
బ్రవ్వాల మణిరత్న♦భూషణస్ఫురణలఁ, గైసేసి వల్లభుఁ♦గదియు నదియు

క॥ ద్రిష్టులని మేలి కొలఁకుల ♦ యందు నిరుగుఁ
సాధ్వుల పోలెఁ గు ♦ ముదినులబ్జి

సీ॥ తండ్రి! నీ వ్యక్తకోనంగ మో ♦ ములు మొగుడ్పఁ
నీయండ గట్టిమేటి బోఁటినిఁ ♦ గని నతండు. 3౯3
దేవతాకార్యంబుకుఁ ♦ బట్లయి స్నాటికకుట్టినుంబులఁ
గీర్తింతు రని దుష్టమృగుల వి ♦ రాజితమాక్తికసైకతంబులఁ

బ్రాంగణహేమశాఖలఁ బ్రీ ♦ వాళలతావలయంబులఁ సుధో
పాంగరసాఢ్యము ల్సరసు ♦ లప్పాలమందున మెప్పు సూపఁగఁ. 3-14

ఉ॥ చల్లని నీటి తేట యళి ♦ సంతతి పాట శుకాలి మాట సం
ఫుల్లసువర్ణపద్మనన ♦ భూమిచరత్కలహంసమండలీ
వేల్లితచాటుకారకృతి ♦ విశ్రుత మూ ధ్వని బాట యొక్కఁడై
యుల్లసిలంగఁజేసెఁ గపి ♦ యుల్లము నచ్చటున న్మనస్వినీ! 3-13

తే॥ దాని కవ్వల నమృతోప ♦ మానతోయ
దానశీల విశాల స ♦ దాప్తిసాద
లీల మానససరసి నే ♦ శ్రీల నేని
గేల్కొనఁ జాలు దీర్ఘిక ♦ చాల నెగడు. 3-12

క॥ పావనజల దానిం గని, పావని త్త్రిరశింశు♦పాతరుపం క్తిఁ
గేవలస్వర్ణమయాకృతి, శ్రీవిలసితఁ గాంచి మెచ్చెఁ♦జిద్ఘనమూ ర్తి! 3-12

ఆ॥ అయ్యశోకవనిక♦కఁ చె యర్థవ త్త్వంబు, గూర్చునది ధ్వజములు♦గొడుగు లరుఁగు
లలరు లిగురుల గము♦లందలి ఖగములుఁ, గనకమయము లగుచుఁ♦గానిపింప.

క॥ ఆరసి యూరసికుఁడు మన, సార సిరులు గూర్చు నిదియ♦యూఁ గాక మహా
శ్రీరమణీరమణీయము, శ్రీరమణి మహీజ నిలుచు♦సీమయుఁ గాఁగఁ. 3-8

తే॥ అనుచు నబ్బురపడుచుఁ దా♦నధిగమించె, నప్పాలమ్మున మే లగు♦నప్పదమ్మ్ము
జానకీదేవిపదపద్మ♦సద్మసీమఁ, దన వివేచించు నెఱు లెల్లఁ♦దారసిల్ల. 3-10

సీ॥ ఇదె తోఁచు నాతల్లి♦యిందిరారమణికిఁ, బ్రీతిమూ ర్తి భూమిజ♦పద్మవదన
యే తెంచెడు యదృచ్ఛ♦నిట్టట్టు మెలఁగంగ, రా మైకరసమనో♦రామ యగుచుఁ
జెట్ట రావణు వీడు♦జెనయు నేనియు నిది, రమ్య మూ నేకాంత♦గమ్య మగుట
ద్విజబృందసేవిత♦దీర్ఘిక యిదియుఁ దా, నందియున్నది దీని♦యందమునకు
నిదిశివోదక యయ్యెడ♦నిత్థచరిత, సాధ్యసము పాసనావిధు♦ల్రుపప నిష్ట
దైవతప్రార్థన మొనర్పఁ♦దనువు దొఱఁగ, కున్న నెమ్మొయినేని రా♦కుండఁగలఁ జే

క॥ అని తలఁచుచు నచ్చోటునఁ, దన దృష్టులు నిగుడఁజేసి♦తలకొను నబ్ధిం వ
బునఁ జైత్యప్రాసాదం, బును గాంచి యతండు పొగడ♦మొనకొను నగజ్ఞా

సీ॥ బ్రహ్మాండమునఁ గల♦బహురత్నముల కిళ, ల్గనినట్టి కొని యుంచఁ♦గానీ
వైజయంతమ్మున♦వలని మే ళ్లమ్మొయి, నెదఁజేర్చి పరిపూర♦ణేచ్ఛఁదఁ 3-9
పుష్పకమ్మున పొలు♦పున మించు తావుల, మొగకొను సిరులెల్ల♦నఁ
రహి లేఁత ముదు రని♦రంగు సింగారమ్ముఁ, గనఁగల్గు తనేర్పు♦నఁ చుఁ. 3-3

దీని సృజియించి నప్పుడే♦దేవుఁ డనిన, నతఁ డసురశిల్పి సురశిల్పి♦యనఁగ నేల
కట్టుగట్టుచునున్నది♦కాంచువారి, కనుల కియ్యది యిబ్భంగిఁ♦గాన మెందు. 3౬3

క॥ పవడపుదూలముల మణి, పర్వర స్తంభముల మేలి♦పటికపు మెట్లన్
సవిధశ్రీ నిది కైలా, సవిధంబున దివిని వాయు♦సరణిఁ దనర్చున్. 3౬౪

క॥ ఇన్నగరిన యని కాక మ, రున్నగరిన యేని నెఱి ని♦రూఢికి సరి సం
పన్నతఁ బొనరు విమానం, బున్నదె పలుకులును మదియు♦నొరయునె దీనిన్.

ఆ॥ అనుచు మెచ్చుకొనుచు♦నల్లంతఁ జను నంతఁ, గనకకాంతి మేనఁ♦గ్రిమ్మికొనిన
శాఖతతికిఁ దనదు♦సాధర్మ్య మొదవె నిం, దనుచు నొక్క తరువు♦నధిగమించి.

చ॥ అటఁ బొడఁగాంచె మారుతి మ ♦ హారజతద్యుతిమగ్ననాకముఁ
నటదురుచంచరీకము ద్వి ♦ జాశ్రియణా ప్తగుణాతిరేకముఁ
ఘటితసమూలపుష్పదళ ♦ కాండసమృద్ధిపరీతలోకముఁ
స్ఫుటదృగపాస్తశోకము న ♦ శోకముఁ బుణ్యదశావిపాకమున్. 3౬2

తే॥ ఉద్యదరుణాగ్నిసరమండ ♦ లీద్యుతితతి
యఖిలహారిదంతరస్థలి ♦ నలముపగిదిఁ
గనకశింశుపావని నెల్లఁ ♦ గ్రిమ్మ్రిఁజాలి
దాని సిరి యంత కంతకుఁ ♦ దరము మీఱి. 3౬౮

క॥ చిత్త మొక వింతతనువున, మత్తత్వముఁ గాంచి ధృతిస♦మ్మోహిత మగుచున్
హత్తికొన మ్రాని నెల వగు, నత్తలమున స్త్రీవనాంత♦రాంతరసీమన్. 3౬౯

క॥ అనలజ్వాలావృత యై, పెనుబాముల కాఁపు గనిన♦వీనస్త్రీవ్య
క్తి నెఱి న్దోఁచు సుధాఘటి, యన నేతర సాధ్యతాని♦యంత్రిత యగుచున్.

—♦ ఆంజనేయుఁడు సీతాదేవిని సందర్శించుట. ♦—

సి॥ ఉపవాసములఁ గృశిస్ని♦యునుఁ జందరేఖ య, ట్లలితదర్శనీయత్వ♦మందు నదియు
నొంటివాఁడై జిక్కి♦నుదితానుభావల, క్ష్మీలఁ బెక్కు బలగంబు♦గలుగు నదియు
విభావసు జ్వాల♦యనఁ దగి రాక్షసీ, ధూమజాలావృతిఁ♦దోఁచు నదియుఁ
చక్కటి వెల♦పెద్దమానికము నా, మాపు గట్టియు దీప్తి♦మలయునదియుఁ

నా[illegible]ంధవు నెడసి స ♦ పంకయు నన
నీయండ[illegible] నగు పద్మిని ♦ లాగున వగఁ
దేవతాకార మట్టిదియు నౌ ♦ దివ్యమూర్తి
గీర్తింతు రని నా ♦ లోలఁ బ్రత్యక్షమయ్యె. 3౭౧

సి॥ ఉపవాసములఁ గృశిస్ని♦యునుఁ జందరేఖ య, ట్లలితదర్శనీయత్వ♦మందు నదియు
నొంటివాఁడై జిక్కి♦నుదితానుభావల, క్ష్మీలఁ బెక్కు బలగంబు♦గలుగు నదియు
విభావసు జ్వాల♦యనఁ దగి రాక్షసీ, ధూమజాలావృతిఁ♦దోఁచు నదియుఁ
చక్కటి వెల♦పెద్దమానికము నా, మాపు గట్టియు దీప్తి♦మలయునదియుఁ

తే॥ అధరపల్లవమును మాయు ♦ నట్టు సేయ
నిగుడు నిట్టూర్పుగాడ్పుల ♦ నెఱిని నెదిరి
గొడవ తనవారి మేలు బే ♦ ర్కొనఁగఁజాలు
మానవతిఁ గాంచె వాఁడు స ♦ న్మాన్యచరిత. 32-1

తే॥ పాప మెద నిడ్డ చెట్టపైఁ ♦ బరఁగు నలుక
చిచ్చు నిట్టూర్పు లెగయింపఁ ♦ గ్రిచ్చికొనిన
నవ్వనస్థలి మండెడు ♦ ననుచు నార్చ
నెంచి కన్నీటిధారలఁ ♦ నించుదాని. 323

తే॥ ప్రియజనముఁ బాసి రక్కసి ♦ పిండు పొదువ
వికతతిక్రాంత యగు మృగి ♦ విధము దోఁప
నల్ల బిత్తరి చూపుల ♦ నెల్ల దెసలఁ
గాంచు నమ్మహాసాధ్వినిఁ ♦ గాంచె నతఁడు. 324

వ॥ ఇటీయు నమ్మంగళాంగి శార్దూలంబు పొదరు చెంగటి కురంగియుం బోలె భీత భీతయై ధూమజాలముంబోని శోకనివహంబు పొదువ మఱుంగువడిన యనలశిఖ భాతి ననతిస్ఫురణవిరాజమాన యై సంశ్రితవ్రత యగు తాపసాంగనవిధంబున వృక్షమూలతలాసీన యై సంస్కారంబుతోడి వియోగంబున నర్థాంతరగత యగు వాక్కుకరణి సామర్థ్యవిహీన యై యనధికారనిగ్రహంబున నయథావిధామ్నాత యగు త్రయీవిద్యపోలిక శిథిలానుభావ యై వృత్త్యంతరాంతరిత యగు చిత్కల తెఱంగున నవిభావ్యమాన యై సర్వలోకసమ్మత యయ్యు మేఘరేఖావృత యగు పూర్ణచంద్రప్రభ యట్టు లనిర్దేశ్యప్రకాశ యై యపవాదోపహత యగు కీర్తివిధంబున సందిగ్ధ యగు స్మృతిరీతి నిపతిత యగు సమృద్ధిసరణి వ్యాహత యగు శ్రద్ధలాగునఁ బ్రతిహత యైన యాశగమనిక సోపసర్గ యగు సిద్ధిసర్గంబున సకలుష యగు బుద్ధితీరున సంక్రియాలోపంబున మాలిన్యయుక్త యగుటఁ బంకంబుఁ బాయక మండనార్హా యయ్యు నమండిత యై యభిరామపద లగు వాఙ్మానసవృత్తులకు నేకతానత్వంబునఁ గైవల్యంబు సంపాదించుచుఁ బతిదేవత వతంసం బనఁగ నిమ్మహితనయ యే యను నిట్టి ప్రశ్నోత్తరంబుల శ్రుతా పరిమాణవిహితంబులు గావించుచు జనకదుహిత భూజాత సీత యని బునం దలంచు జనంబునకు నపూర్వసాక్షాత్కారంబున కలిమి నాపదం 3-1
జాలియు నిజాపన్నత్వంబునం జాలిఁజూపుచున్న యన్నలినాక్షిం దన
లక్ష్మిం బోలె నయనాతిథి నొనరించి యయ్యనిలతనయుండు తనకుచు. 3-3

క॥ ధన్యుఁడ నైతిని శ్రేయ మ, నన్యాప్యం బందఁ గలిగె♦నవనిజఁ గనె స
న్మాన్యుఁడు వీఁ డన నెగడఁగ, జన్యంతరతపము లెంత♦చాలినయవియో. 32ఓ

సీ॥ కోమలాంగి వినీల♦కుంతల బింబోష్ఠి, తనుమధ్య శుభపయో♦ధర మృగాక్షి
చాంపేయనాస కాం♦చనగౌరి చంద్రాస్య, సుదతి రేఖాత్రయ♦శోభితగళ
లలితసుభూవల్లి♦లావణ్యశేవధి, మానిని సుచరిత్ర♦మంజువాణి
నిమ్ననాభి విలాస♦నిష్ఠిత కలహంస, యీన హ్రీమతి మహా♦వ్యక్తి మహిత
యనుచు నన్నఁ బనుచు ♦ నపుడు రాముఁడు నెపై
నేమి లక్షణంబు ♦ లింతఁ గూర్చి
యనఘు యీమెవలని ♦ వయ్యె నయ్యవి యెల్ల
నట్లుగాన భూజ ♦ యగుట నిజము. 322

క॥ ఏమేమి భూషణంబుల, రాముఁడు వర్ణించె నిపుడు♦రామ యొడలునం
దామెయి నయ్యవి ననిచె, న్దా మును ముడి వైచి యిచ్చిన♦నాణెము లెడగాక. 323

ఆ॥ అబల మేని మేలి ♦ యంశుకం బప్పటి
తునుక దక్కఁ గడమ ♦ దోఁపఁజేయు
నదియుఁ దాను నొక్కఁ ♦ డగుట మాసియుఁ బైఁడి
వన్నె వెలకు మించు ♦ చిన్నె లమర. 324

క॥ కాన ధరాసుత యీయమ, గాని యొకం డనఁగరాదు♦కల్యాణగుణ
శ్రీనిత్యయౌవనప్రీతి, భానవరూపర్థ లిండె♦భాసిలుచుంటన్. 325

తే॥ తరుణి నిశ్శ్వాసబహుళ యై♦యురగివోలెఁ, జకితదృష్టిప్రసక్తి భూ♦జనితవోలె
విరహితసుషి ప్తి యై మహా♦ప్సరసవోలె, నొప్పెడు నిజానుభావంబు♦లుప్పతిల్ల.

ఆ॥ సిగ్గు వెల్లిగొనఁగఁ ♦ జిన్నవోయిన మోము, తన యవజ్ఞతోడి ♦ దశను నొడువ
నొప్ప దసురకుజుని ♦ యొరయిక రోహిణి; సరణి రమణి రామ ♦ చంద్రుఁ బాసి.

తే॥ క్ష్మోణితలగత యై నీల ♦ వేణి వేణి, నీలనాగాభ యది మేలి ♦ నెఱిఁ దనర్చు
నీరదాపాయమున తఱిఁ ♦ నెలపుకొనిన, పర్వతప్రాంతమహి వన ♦ పంక్తివోలె.

ఆ॥ అలుకనిట్టూర్పుబున లివి ♦ యభ్యసింపఁ
ఁపఱేఁ డొనరింపఁడే ♦ బానిసంబు
జెఱుఁ గొన్నయది మొద ♦ లింతదనుక
నీయంగాయింపకున్నదో ♦ యిప్పారంబు. 327

దేవతాకుఁ బోల్ప♦నెమ్మొగం బొప్పకే, యొప్పుచున్నది యున్న♦యొప్పిదమునఁ
గీర్తింతు రసమేలి♦త్రొడవు సత్ప్రభ దెస, ల్వాలించుఁ దిమిరమ్మునఁ♦బాపఁజాలి

కల్యాణదాయిను♦ల్క-నుబొమ ల్తల యెత్తి,కనునంత జయలక్ష్మిఁ♦గవియఁజేయు
భూమిచక్రిము పొలు♦పున మించు సుశ్రోణి, కటిభాగమున మేల్మి♦గాదు పొగడ

రామమన్మథు రతి హరి♦రమయుఁ గాక, ముజ్జగంబులఁ గొండొక♦మోహనాంగి
కలదె యిట్టిది దక్క-యి క్క-లికి కొఅక్కె, పరితపించుచునున్నాడు♦భానుకులుఁడు.

తే॥ ఈత్రిభువనైకలక్ష్మితో ♦ నెనసి రాగ
రాజ్య మొడసియుఁ జోరఁబాత్రె ♦ రాము డడవి
నిప్పు డిమ్మెయి యీయమ ♦ ముప్పు నంద
ముజ్జగమ్ములత్రోఁ గూడ ♦ మునిఁగె నతఁడు. 3౮౬

క॥ రాజ్య మొకటం దిర్గిలోకీ, పూజ్య నొకట సీతఁ దలఁపఁ ♦ బోలునె యొక్క-ం
డీ జ్యాపుత్రిక కళకు సు, రేజ్యన కేసియుఁ దరంబె ♦ యేర్పఱుపంగ-. 3౮౭

తే॥ ఎట్లు జీవించెనో రాముఁ♦డెఱుక పొడమ, దిమ్మ హాభాగ నెడఁబాసి♦యింతవట్టు
సొరిది నోమిన నోములఁ♦చొప్పరయఁగ, రామిఁ గీడు మే లిది యన♦రాదు నిజము.

క॥ ఒండొరులపట్లఁ గూర్మి ల, ఖండములై యుండ నిట్టి ♦ కడగం ద్రోదవెఁ-
మొండివడి యాసముడి యొ, క్క-ం డుసుఱుల నిలువరించెఁ ♦ గా కన్యంబే.

తే॥ బాలపల్లవమిషమునఁ ♦ బడఁతి శోక
వహ్ని నిట్టూర్పు లెగయంగఁ ♦ బ్రజ్వలించి
యియ్యుపవనంబు గాల్చెడు ♦ నేమొ యనఁగఁ
గనకరుచికీల లెల్లెడఁ గవియఁ ♦ బాత్రె. 3౯౦

తే॥ అబల బలువెతలకు నోర్వ ♦ దనుచుఁ గరుణ
సాధ్వి హింసింతు రని యాన్య ♦ శంస్యమునను
బత్ని విడఁగంటి నని శోక ♦ భరమునను మ
నఃప్రియ యటంచుఁ దవులున ♦ నవయు నతఁడు. 3౯౧

తే॥ రాముఁ డన సర్వజగదభి ♦ రాముఁ డతఁడు
రామ యట్టిద యీయమ ♦ రామణీయ
కమున గొనముల నిలయంబు ♦ కలిమిఁ జెలిమి
వీరిఁ బోలంగ నేర రె ♦ వ్వారు నెందు. 3౯౨

క॥ పత్యంగసౌష్ఠవంబున, పత్యయమే తెలుపు వీరి ♦ పతిపత్నీత్వో
న్నత్యము లే దన్యులకు ని, రత్యయసౌభాగ్యసంప ♦ దాఢ్యత ననుచున్-. 3౯౩

సీ॥ సర్వభూతముల కాశ్రయ భూత క్షమతాను, కడుపార నే సాధ్వీగాంచెదొలుత
సకలజ్ఞుఁ డన నొప్పుజనకమహీందుర్గిండు, పెనిచె నే సుచరిత్రీబ్రేమ మీఱ
గాదిలికోడ లేకల్యాణి దశరథా, ధీశున కమరాలయేశసఖున
కేసతీతిలక మయ్యినవంశమణి రామ, చందుర్గిని రాణివాసమ్ము బలఁగ
మమ్మహానుభావయద్దేవి యీయమ్మ, యాత్రిలోకపూజ్యయకట యసుర
బారిఁబడి కృశింపఁబనిచె ని ట్లీవిధి, యెవరి నెట్లు సేయఁడిజ్జగమున. 3-౪

ఉ॥ పుట్టె నయోనిజాత యయి ♦ భూసుత సీత యనంగ రాముఁ జే
పట్టెఁ బతివ్రితాచరణ ♦ భాసుర యై గొడవ ల్దలంపకే
మెట్టె నరణ్యభూమిఁ బ్రియ ♦ మేలిగొనమ్ములకల్మి కల్మిగా
నెట్టనఁ గాంచెఁ దృష్టిఁ దుది ♦ నీచునిచేఁ గనె నిట్టి యాతనన్. 3-౫

సీ॥ కుసుమకోమలగాత్రి♦కోసలేంద్రుని కూర్మి, కోడలు మెకములఁ♦గూడిమెలఁగె
రామచందుర్గినిపాలి♦రాణివాసములక్ష్మి, రాక్షసస్త్రీల రా♦రాపుఁ గాంచెఁ
బుట్టుభోగంబులఁ♦బొలుపొందు భూపుత్రి, మొనకొని ఫలమూల♦ములను నమలె
విద్యతో జనకుని♦వెరవుమైఁ బెరిగిన, విదుషి వీనుల వినె♦వేడినుడులు
జీవనాళము బంధమ్ము♦చిత్తసుమము, సిరికి సుచరిత్రలకు నెందుఁ♦జెలువుఁ డగుటఁ
జెలువ జీవించె నింతకు♦సిద్ధ మిట్లు, సేయు వ్రితనిష్ఠ విభు చెంతఁ♦జేర్పకున్నె.

ఉ॥ ఒండొడ నుండియేనియు న ♦ నుద్యత యై యుపవాసఖిన్న యై
పండువు వీడి నిద్దురకుఁ ♦ బాసి తలంగక రామనామ మొ
క్కండు మనుపర్తికాండ మెఱు ♦ కం జపియించుచు నేకలక్ష్య మా
నిండుమనంబుతోఁ జెనుచు ♦ నిష్ఠ గరిష్ఠకు నీమెకే తగున్. 3-౭

ఉ॥ వేవురు చెట్టరక్కసులు ♦ వేడబముల ల్పచరించుచు న్దైన
ల్గావిరి గప్పఁ గ్రిమ్ముకొని ♦ కాపథము ల్నెలకొల్ప వెక్కసం
బౌ వెత పాల్పడ న్వాసివి ♦ యాయెడ మో మిడకే క్షమ క్షమా
దేవినిఁ బోలి రాముని ర ♦ తి న్భజియించెడు సాధ్వి యొప్పదే. 3-౮

మ॥ అలక ల్నెమ్మొగమందు వ్రాలఁ గతినం ♦ బై వేణి యట్లుండ ని
మ్ములు సొమ్మ ల్థినతి వీడ మేని రుచుల ♦ న్మొల్లంబుగా మాపుడే
కలఁప జ్నెన్నతి యూరు పే రిది యనం ♦ గారాక యిట్లున్న నీ
కలికిం బోలఁ గలారె హెచ్చు లటుపోఁ ♦ గా నచ్చర ల్గిచ్చరల్. 3-౯

ఉ॥ పువ్వులు లేని తీవె గతిఁ ♦ బోడిమి దక్కిన చుక్కపద్ధతి
ద్దివ్వుల యూధము న్వీడిచి ♦ తారొకను బొబ్బ మెకంబు ధాటికి

న్ని వ్వోఱఁ గంది చిక్కఁవడి♦ నిల్చు క రేణుకభాతి నిప్పుడీ
జవ్వని యిట్టు లుండెఁ బతి ♦ సంగతి నెట్టి పరీకాశ మొందునో. ౪౦౦

తే॥ గద్గదిక నేటుకొనకొన్న♦గళరవమున, రామ రామాయటంచు వా♦రకజఘించుఁ
దుర్పిప్పువట్టిన తీఁగెలఁ♦దొడుసు పలుకు, వలుకు వీణియఁ బోలి యి♦ప్పద్మనయన.

తే॥ తరుణి నిరత్రోపవాసవ్రి ♦ తమునఁ గుర్సిస్సి
యెట్లు జీవించియుండెనో ♦ యెఱుకపడదు
రామనామామృతంబున ♦ రహిఁ దలిర్చు
దాని మహిమాతిశయ మెంత ♦ దనుకఁ గలదొ. ౪౦౩

కం॥ సతి శోకసాగరోర్మ్మల, గతి సెడి యిట్టట్టు దొట్రి ♦ గను నాకక్రియఁ
నత యై దైవసహాయా, త్యతివేలాపేక్ష నిట్టు ♦ లడరెడు నకటా. ౪౦౩

తే॥ ఎన్ని యిక్కట్టులం బడె ♦ నినకులీనుఁ, డిమ్మహాదేవి నెఱి మది ♦ నెంచి యెంచి
యతని యనుభావమునకుఁ దో♦డబ్బవదన, శీల మెలయించె నిరువుర♦జీవితముల.

తే॥ ఆఁకపడు రక్కసులఁ దుర్చించె♦నాకబంధుఁ, గెడపె వాలి దవజ్వాలి♦గీ టడంచెఁ
గీశబలములఁ గూర్చె సు♦గ్రీవుఁ బట్ట, భద్రు నొనరించి శ్రీరామ♦భద్రుఁడలరి.

కం॥ ఈతన్వి వెదకఁ గపిబల, మాతఁడు వనుపంగ రాము♦ననుమతి నం దే
నాతతసుకృతశ్రీ, తతి, నీతలముం జూపఁ గంటి ♦ నెంతలు పడినఁ. ౪౦౬

ఆ॥ జంటఁ బాసి యడలు ♦ చక్రివాకినిఁ బోలు, నీయనింద్యచరిత ♦ కినకులీను
మేలి వలను దెలిపి♦జాలి పోకార్చి చొ, ప్పడిన రాక ఫలము ♦ వడయువాఁడ.

కం॥ వేలుపుల యనుగ్రహమునఁ, జాలితి నిందనుక నింక ♦ జానగు కృతి నే
లీల జయము పాల్పడు నా, కీలున కగు వర్తనమునఁ♦గీలింతు మదిఁ. ౪౦౯

కం॥ ఆర్తి నెడలించి మే లగు, వార్త విభున కెఱుకఁ జేసి ♦ వారలఁ గూసి యి
మ్మార్తుఱఁ గెడపి శుభాయతిఁ, గీర్తిం గని మనుదు రామ ♦ కింకరుఁడనఁగఁ.

చ॥ మొలకలు వాఱు నవ్వులకు ♦ మూలపదం బయి మోము చెల్వ మి
మ్ముల నలరార రామఘను ♦ మోర్మిలఁ దటిల్లతవోలె స్వీయదృ
ష్టులు శుభవృష్టిఁ గూర్ప నిల ♦ శుద్ధమనస్కతఁ బ్రోచు వేడ్క మై
మెలఁగెడు నీయనుం గనెడు ♦ మేలున నా కను లొప్పుఁ గావుతఁ. ౪౧౦

ఆ॥ అనుచుఁ బొనరుపడిన♦యానంద సాగర, మందు మునిఁగి తేలి♦యనఘుఁ డామె
కెఱుఁగి రాముఁ దలఁచి♦యిత్థపుణ్య మశోక, విత్త మాయశోక♦వృక్షమునను.

క॥ పర్ణనిలీనుం డగుచు సు, పర్ణనిభుం డొదిఁగి యుండె ♦ భావికలన మే
ధార్ణవ మతఁ డారయుచు న, పర్ణా ! వింటివె చరిత్ర ♦ బహుళార్థంబుల్.

ఆ॥ అనిన సంతసిల్లి ♦ యభవ నీకృపకల్మి, వింటి నింతవట్టు ♦ వీనులలరఁ
గడమ వినెడు వేడ్కఁ♦దొడరెడు నెమ్మన, మనుచు గౌరి విభుని♦నడుగుటయును.

ఉ॥ యోగవియోగదూరగుణ ♦ యోగినియోగిధృతపరిచార దు
ర్యోగసుయోగహృజ్జన స ♦ యుక్త్వసమత్వమతావతార ని
త్యాగమతత్త్వసారమహి ♦ తావ్యయసంపదుదార సర్వసం
తాగకృదాఢ్య ధీర భవ ♦ తాపనివారణభారతత్పర ! రం౧౪

క॥ చిద్యోగవిలసితాత్మఽవిద్యోత్సాదనవిధాన ♦ విహితనిజాత్మా !
సద్యోముక్తిపరిదసం, విద్యోషాసంవిదితవి ♦ విక్తమహాత్మా ! రం౧౫

ధోధకము॥ పావనతాఽవన ♦ భాసురచిత్తా
భావిహితాంచిత ♦ భవ్యమహత్తా
నావధిసంసర ♦ ణాంబుధివిత్తా
నావరణాత్తక్ర ♦ తాభయదత్తా. రం౧౬

గద్య॥ ఇది శ్రీమదుమామహేశ్వరచరణనలిననిత్యసేవాసమాసాదితానవద్య
కవితాయోగహృద్యమహితాత్రేయగోత్రపవిత్రహనుమత్సుధీతనయ
విదితనయ లక్ష్మ్యంబా గర్భశుక్తిముక్తాఫలాయమాన
వేంకటప్ప కవీంద్రాభిధాన ప్రణీతంబైన
శ్రీరామకథాఽమృతంబను మహాప్రబంధంబునందు
సుందరకాండంబునం బ్రథమాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయగురవే నమః

శ్రీరామకథామృతము.

సుందర కాండము.

ద్వితీయాశ్వాసము.

యుతసాక్షాత్కృతి ల
క్ష్మీయతమానజనలబ్ధ ♦ చింతితతాచి
ద్భావ్యస్త్వకలితనిత్య
త్వాయత్తసుఖాత్మతామ ♦ హోమహిమాఢ్యా! ౧

ఆ॥ అవధరింపు మగజ♦యమ్మొయి వేఁడిన, వేడ్క దనర లోక♦విభుఁడు శివుఁడు
పలుకఁడొడరెఁ బలుకు♦పలుకున నమృతంబు, తొనుక లక్ష్యశుద్ధి♦తొంగలింప.

చ॥ వనితరొ! వింటివే భువన ♦ వందిత భూసుత కానరామిఁ బా
వని పురి నట్లు వీడఁగని ♦ వారక యెల్లతలంబుల న్మహా
వనమునఁ గాంచుచు న్గడచి ♦ వచ్చిన యప్పటి కించుకంత యూ
మిని పరిశిష్ట మై నిలిచి ♦ మేలిమి సూపె నతండు మెచ్చుఁగన్. ౩

ఆ॥ కువలయపిల్లయుండు♦గూర్మి నిర్మలుఁ డయి, తఱిని దోడు సూపి♦తద్దఁ దెరలి
యాకసంబు సెజ్జ♦యవ్వలికడ నట్టు, లొదుఁగఁబాఱె నిదుర♦కొలసె ననఁగ. ౪

క॥ తన చల్లని రశ్మిల హాను, మనికి న్సాహాయ్య మెల్ల♦మనికి మెలఁగు న
య్యనువున నొనర్చి వేఁబో, కనుఁ బవనున కొసఁగె యామి♦కప్రతినిధి యై. ౫

—♦ రావణుఁడు దుస్స్వప్నముఁ గాంచుట. ♦—

తే॥ అయ్యుపరాత్రిమునను ష ♦ డంగవేద
విదులు విహితాధ్వరులును సం ♦ విష్టబుద్ధు
లగుచు బ్రహ్మరక్షస్సులు ♦ స్వాంకసదుల
కమర బోధించు బ్రహ్మఘో ♦ షములు పొదలె. ౬

క॥ సీతం దెచ్చినయది మొద, లాతపనకులీనుఁ డెన్నఁ♦డరుదెంచునో యం
చాతతమతిఁ గను రావణుఁ, డాతత్రి శయనించి స్వప్న♦మనుగతిఁ గనియెఁ. ౭

ఆ॥ శ్రోత్రసుఖము లగుచు♦సారిది మంగళవాద్య, శబ్దములు సెలంగ♦సారబలుఁడు
వాఁడు మేలుకాంచె♦వానరు నొక్కని, రామదూతఁ గని వి♦రాళి మించి. ౮

క॥ తా నిష్టదేవతాను, ధ్యానం బొనరించి సెజ్జఁ♦దలఁగి మనం బా
భూనందన దెసఁ బొదలఁగ, మానితలక్ష్మీవిలాస♦మహితుం డగుచున్. ౯

ఉ॥ ఆతురు నట్లు లాతఁడు మ ♦ దాతనుశేషము స్వీయవేషమున్
బాతరలాడుచుం దగిన ♦ పద్ధతిమై సవరించి పొల్పునం
బోతర మొప్ప దివ్యమణి ♦ భూషణలలీ లకాలచంచలా
ద్యోతము లావహింపఁ జనె ♦ యుక్త మటంచు నశోకలక్ష్యుఁడై. ౧౦

—♦ రావణుఁడు దుస్స్వప్నముం గని సీత దరియంజేరుట. ♦—

క॥ మణికాంచనగోపురతో, రణవేదులు గడచి వల్లు♦రణనాథ్యవయో
గణసర్వర్తుసుమఫలాం, గణ మయ్యుపవనము తోఁ♦కనుకనిఁ బెరసెఁ. ౧౧

తే॥ నందనవనంబు గనఁబోవు♦నాకలోక, నాథు దేవగంధర్వక♦న్యాచయంబు
పోల్కిఁ బొలస్త్యు వలగొని♦పోరసె నట్టిఁ, డంగనాశత మంచితా♦హార్యకంబు.

తే॥ ఇందుబింబపరీతీకాశ♦మీశతాంగ, మంచితసువర్ణదండము♦నైన ఛత్రి
మవధరించెను రాజహం♦సాభిజాత్య, మహితయూన యొకర్తుక♦మమత నెగడ.

సీ॥ అమృత పూర్ణఘటంబు♦లంది కుంభస్తను, ల్మేనుల రుచుల యె♦మ్మోల భరింపఁ
గాంచనకరదీపి♦కలఁ గొంచుఁ జంద్రాస్య, లెలనగవుల వెన్నె♦లల సృజింప
వింజామరలఁ బూని♦వికచాబ్జనేత్రి ల, తనుపాళులు పరార్థ్య♦తల గణింప
మండలాగ్రిము లెత్తి♦మదహస్తియూనలు, మగపాడిసిరుల సం♦పదల నింప
ముందు వెనుకయుఁ దోడ్తోడ ♦ మొనసి దనుజ
ప్రభుని యమరేంద్రవిభవంబు ♦ వెల్లడింపఁ
జాలి యాతనిదెసఁ గూర్మి ♦ చనవు వెలయ
మగువ లుద్యానభూమికై ♦ మలసి రగజ.

తే॥ ఇష్టమధునకు వానికి♦నించుమధువు, నించి ధరియించె నొక్క-తె♦యించుఁబోఁడి
రత్నకలశిక నుదితాను♦రాగ లుభయ, పరిమళస్ఫూర్తు లాశలఁ♦బ్రబ్బికొనఁగ.

మ॥ దనుజాధీశ్వరు వెంబడించి యవరో ♦ ధస్త్రీమణు ల్వాల్చి రా
ఘునుని న్దోకొను మించు లట్టు లుదితాం ♦ గశ్రీలు సంభోగచి
హ్నానిరూఢి న్నవికాస లై సుభగతా ♦ ఖ్యానంబున న్మేల్మి సూ
ప నితాంతప్రియతోపలబ్ధగుణలు ♦ బ్ధత్వంబు చెన్నొందఁగన్. ౧౬

క॥ కామపరాధీనుఁడు వాఁ, డామెయి మహితాంగనాశ ♦ తానుగతుండై
రామసతిఁ గొలువఁ బ్రియదా, రామస్థలిఁ జేరఁ గనె మ♦రాళీగమనా! ౧౭

శా॥ ప్రాంచ న్నూపుర కాంచికానినదము ♦ ల్ప్రాఖ్యాతలీలాగతు
ల్మించుంబోఁడులతోడి దా మెలపున ♦ న్మే లెంచ నాలించి యా
పంచాస్యపతిమానవిక్రముఁడు సం ♦ ప్రాప్తు న్మహావైభవ్రక
గాంచె నార్తివణు రత్నదీపశతల ♦ ధ్వన్యోరకోద్భాసునిన్. ౧౮

సీ॥ చూచిచూడఁగరాని♦సొబగుఁ డంచు నికామ, కామదర్పంబున♦గతి వచింప
నెంచియెంచఁగరాని ♦ యిత్థతేజుం డని, పౌరుషస్ఫురితము♦ల్ప్రాణుతిఁ గూర్పఁ
బోల్చిపోల్పఁగరాని,పొడవునఁ గలఁ డని, సామ్రాజ్యవిభవంబు ♦ సన్న సేయ
నాడియాడఁగరాని♦యలఘుఁ డీతండని, యాభిజాత్యంబు మే ♦ లనుగణింప,

ద్వారదేశానుగతుఁ డయి ♦ తారసిల్లు
నతనిఁ గని రావణుండె యా♦ ననుచునొదిఁగి
యుండెఁ గపివీరుఁ డమితబ ♦ లుండొకింత
తలఁకు తలయెత్తఁ గుటిలకుం ♦ తలకలాప! ౧౯

తే॥ హనుమ పత్రివిలీనుఁ డై♦యట్టులుండి, తలఁచె దుర్మదుఁ డీతండు♦దటియవచ్చె
నిమ్మహారాజ్ఞి నియ్యెడ♦నెల్లవృత్త, మెటిఁగి యవ్వలికర్జ మూ♦హించు ననుచు.

—♦ రావణుని రాక నెటిఁగి సీత రామధ్యానమునఁ జలింపకుండుట ♦—

క॥ అల్లంతట దొరకొను నా, పల్లదుని దురంత మెగసి ♦ పా టరసి కడుఁ
దల్లడిలెఁ బ్రీవాతస్థలి, నల్లాడెడుకదళి యట్టు ♦ లాసతి తోడ్తో. ౨౧

తే॥ రూపయౌవనసంపన్ని ♦ రూఢి తనరఁ
బూసి తొడి కట్టి పొలుపునఁ ♦ బొదలి తొడరు
మొఱి కతనిచేతఁ దన కెద్ది ♦ మూఁడునొక్కొ-
యనుచు సుచరిత్రి కడు దుఃఖి ♦ తాత్మ యగుచు. ౨౨

ఉ॥ రామునిఁ జిత్తదుర్గమున ♦ రక్తిమెయి న్బలుకాఁపు సేసి యా
రామమహీజము ల్తనదు ♦ రాయిడిఁ బాపఁగఁ దోడునీడలుం
గా మహిళాశిరోమణి ని ♦ కామధృతిశ్రీత యై స్తనోదరో
ద్దామనిధి న్బ్భజోగుగృతి ♦ దాఁచి వివేచితతత్త్వసార యై. —౩౩

క॥ రామకథాఽమృతసేవ ని, రామయ యై యేకలక్ష్య ♦ యా వృత్తిమహా
శ్రీమహిత యగుచుఁ దనరఁగ, నామహిసుతఁ జేరఁ బాతి♦యసురయుఁ బ్రీతిఁ.

—♦ రావణుఁడు సీతాదేవిని సందర్శించుట ♦—

తే॥ పొనరు సంకల్పహాయములఁ ♦ బూన్చి యిడిన
ఘనమనోరథముల నను ♦ క్షణము రాజ
సింహు విదితాత్మ్ము రామునిఁ ♦ జేర నరుగు
నప్పతివ్రతఁ గాంచె దై ♦ త్యప్రభుండు. —౩౪

క॥ రూపునఁ భార్యంబున ని, రూపిత తేజమున వ్రతని ♦ రూఢి నధృష్య
శ్రీపూరిత మై కవివా, గ్వ్యాపారము నట్లు లామె ♦ వలను దలిర్పఁ. —౩౫

సీ॥ రామనామము పంజ♦రము ముద్దుమో మల్ల, తొగసంగడీని సై♦దో డనంగ
ననఘనిష్ఠార్థసం♦హతవేణి విరిబోణి, శేషశాయి యురమ్ము♦భూష యనఁగ
సౌవర్ణపద్మాంక♦సత్కాంతిపూరమ్ము, పద్మవాసిని యామె♦భద్రి మనఁగ
లలితసుభూర్భిధను♦ర్లగ్నదృగ్భరపంక్తి, స్మరజనయిత్రి యా♦సాధ్వి యనఁగఁ
బరఁగియు నభాగ్యు కెలని సం ♦ పదయుపోలె
నందరా క్షత్రలోలు న ♦ భ్యాత్మశక్తి
యట్లు లేర్పడఁబోక త ♦ న్నలఁతిసేయు
నమ్మహితఁ గాంచి కానని ♦ యట్టిఁ డగుచు. —౩౬

వ॥ మఱియు నక్కోమలాంగి దుష్టరాక్షసీమధ్యగత యగుట బలుశక్తుల కాఁపున
మఱుంగుపడియున్న పెన్నిధి పద్మ నవిద్యోతమాన యై యెల్లెడల వృకావలి
పొదువఁ దెఱుంగుమాలిన కురంగియుంబోలె దీనానన యై పరిబలోర్మి యగు
దుఃఖంబుపేరి మహార్ణవంబు నడిమివాఁకం బడి తెరలిన నావికపోలిక సమాలోల
వృత్తి యై నియతియోగంబునకలిమి విచ్ఛిన్న యై పడిన వనస్పతిశాఖవిధంబున
నలకశిఫోపలక్షిత యగుచు నసంవృతస్థలాసీన యై నేలం జుట్ట చుట్టుకొని బుస
కొట్టుచున్న పన్నగరాజభామిని నెన్నుకొను విన్ననువున నిట్టూర్పు లెడలించుచు
మండనార్హా యయ్యు నమండిత యై మలీమసవేషదూషితంబులగు నవయవంబుల
విడంబనంబునఁ బంకదిగ్ధ యగు మృణాళికఁ బ్రణాళిక బ్రకాశింపక ప్రకాశించుచుఁ

గొలని కెలను వాసి స్థలాంతరంబున నెండవేడిమిఁ బోఁడిమిఁ దక్కి వాడఁబాటిన కమలిని తీరునఁ దీరుదప్పి పర్ణకమలంబులు సెదర నళులు వదర నంచలు బెదర హస్తిహస్తాకృష్ట యై యాకులపడు పొందమ్మితీఁగె చందమ్మున నందమ్మఁ బాసి పతిపత్నాతశీలుని విద్యలాగున శుష్కించి రామానువర్తివృత్తి యై తదేకధ్యాన పరాయణత్వంబున నున్న తనకు ముముక్షునకు నట్లు లేమి కర్మబంధంబుకతంబున దుఃఖాంతంబు పనుపడకుండెనో యని శోకావేశంబున నశ్రీమోక్షణం బొనరిం చుచు సద్ధర్మాచారసంపత్తి గల సత్కులంబునం బుట్టి యుత్తమస్థలంబున మెట్టి వన్నె వాసిఁ గనిన యన్నమిన్న విధివశంబున దుష్కులంబు తలంబునం బడి గతిసెడి బన్నంబుగన్న తెన్నున మొక్కలం బగు కలలోని యక్కలనకుం బాల్పడితిం గదా యని విన్నవోవుచు రాహుగ్రస్తసుధాకరబింబ యగు పూర్ణిమా విభావరిభాతి విధ్వస్తకాంతి యై కృష్ణపక్షరాత్రిపోల్కి నవసన్న యై యూథ నాథునిం గెడపి యంత్రినియంత్రణానుగృహీత యై నిగళబంధంబున దుఃఖార్త యగు కరేణుక యట్లు దీర్ఘతరనిశ్వాస యగుచు నపవాదోపహత యగు కీర్తి వరనంబున నవమానిత యగు శ్రీద్ధపద్ధతి పరిక్షీణ యగు పూజయోజనఁ బ్రీతి హత యైన యాశడంబునఁ బ్రీత్యుక్త యైన యాజ్ఞకరణి వినష్ట యైన యాయతి భాతిఁ బ్రీకాశములేని దిక్కరీతి సేనాని లేని సేనవలెఁ జీకటిం బడిన వెలుంగు రంగునఁ బొగక్రమ్మిన దీపికకైవడి నుపక్షీణ యైన స్రోతోవహాభానంబున శాంత యైన యగ్నిజ్వాల లీల ననుమతాగ్ని యైన యజ్ఞవేదిక తెఱంగున రత్న భవనస్థలోచిత యయ్యు నరత్నభవనస్థలోచిత యై సుకుమారి యయ్యు నసు కుమారి యగు విప్రలంభవేదనం బడలి సుజాతాంగి యయ్యు నసుజాతాంగీకర ణంబున శ్రీద్ధ మాని మానిత యయ్యు మానితుల దోషంబున నమానిత యై శోకసంసక్త యయ్యు నశోకసంసక్త యై భయార్తులకభయం బొసంగఁజాలియు భయార్త యై యుపవాసమాత్రంబున నర్థుల సమృద్ధులఁ జేయునది యయ్యు నుపవాసభిన్న యై మంత్రిశక్తినిబద్ధ యగు దేవత యట్లు లోఁ డొనరింపనేరక దీన యై యుండియు నదీనబంధనంబును వైరివిధ్వంసనంబును నిజమోక్షణంబును రఘువరసమాగమనసంభవంబున సంభావించుచుఁ దపఃప్రభావంబున నిట్టు లుండెం గాక యని యెఱుకగలవారల కెల్ల నెఱుంగ నగుచు రామైకరసప్రవాహా నిర్మగ్న యై యున్న యూగర్భశ్రీమతి రత్నగర్భగర్భరత్నంబు జనకరాజనందిని రఘురాముని జేవేరిం గాంచి విస్మయాంబుధి మునింగి యమ్మానవాదలోక నాథుండ నాలోకుండయ్యు నాలోకమాతృక సన్నిధి వడయం గని. అ

—♦ రావణుఁడు సీతాదేవితోఁ బ్రసంగించుట ♦—

ఉ॥ పెన్నిధిఁ గాంచినట్టి నిరు ♦ పేదవిధంబున నాతఁ డర్థి నా
యన్నులమిన్న డాయఁ జని ♦ యూనె సుగాత్రి! ధరిత్రిపుత్రి! నీ
యున్న తెఱంగు ల గ్గనఁగ ♦ నొప్పదుపో తఱి వేచి కొల్వఁగా
సన్నిధి వేఁడు నీజనము ♦ సంగతి వీడఁ దలంచు నెంతయున్. 29

తే॥ దేవతలు మానవులు ఫణు ♦ ల్దితిజు లెవ్వ
రేని నీమోములఁ దలయెత్త ♦ నెంచ ఁ గలరె
బాలరో! యిట్లు తలఁకెద ♦ వేల నీదు
బానిసమున కితండు పా ♦ ల్పడి మెలంగ. 30

తే॥ సర్వలోకమనోహర ♦ చారుమూ ర్తి, వీవు నిన్నుఁ గాంక్షింపఁడే ♦ దేవుఁడేని
యును ననుమతించి నన్నేలి ♦ కొనఁ గలిగిన, నేలనే యెల్లజగముల ♦ కేన యగుచు.

క॥ కన్నారొ! త్రిభువనరాజ్యం, బున్నను నీపార్శ్వ గాన ♦ కొప్పునె యది నీ
మన్నన వడసినయతఁడే, కన్నా కగు సర్వభ ర్త ♦ కాఁగలఁ డింక. 31

తే॥ కామరూప్యులు రక్కసు ♦ ల్గడచి చనఁగ, నెట్టు లగు నీకు నెమ్మొయి ♦ నెగచి పడిన
వారినేనియు ముట్టి కై ♦ వస మొనర్తు, రేల సిరిబోని నీవు మ ♦ న్మ్మోరవుసేయ. 33

సీ॥ కలికికన్నుల నీరు ♦ కాల్వలై పాఱంగ, నేల యేడ్చెద విట్లు ♦ లిందువదన!
నీపర్శసాదంబున ♦ నెఱఁ గాంచి కా కొంట, ముట్టుదునే నిన్ను ♦ మోహనాంగి!
కాముఁ డుగ్రుం డైనఁ ♦ గానిమ్ము సర్వస్వ, మాతఁడే కొను దాని ♦ కలుక నబల!
నాయెడ విశ్వాస ♦ మే యిడుమిడుమలఁ, బడకు మింకిట నైనఁ ♦ బద్మగంధి!
ధరణి పైఁ బడి ధూళిధూ ♦ సరిత వగుచు
నొక్కపొర్లిద్దులఁ గృశియించి ♦ యెదుఁగ నగునె
తొడుగఁ గట్టఁగఁ బూయంగ ♦ దొరతనంబు
గొనఁ దలంపు మీతనిఁ గొని ♦ కువలయాక్షి! 32

చ॥ అరసి భవత్కటాక్షమున ♦ కర్హునిఁ జేసితయేనిఁ జాలు సా
రరుచిరభోగ్యవస్తువులు ♦ రత్నగృహంబులు కల్పవృక్షసుం
దరములు కాననంబులును ♦ దైవతకన్యలు నొప్పులంక నీ
కరతరసక్తబాదరమ ♦ కాదె సరోరుహచారులోచనా! 34

తే॥ ఎల్లదివిజులు దితిజులు ♦ నితని భృత్యు, లిట్టి వీని కొ ల్వానయంగ ♦ నెంచితేని
సర్వమాతవగుట కేమి ♦ సందియంబు, మ్రొక్కరే ముజ్జగంబుల ♦ మొనయు ప్రజలు

ఆ॥ నిన్నుఁ జూడఁ గాంచు ♦ నెన్నఁడు రాముఁడు, కాసుమొగిలు గ్రమ్మఁ ♦ గానరాని
జ్యోత్స్న నట్లు లేమి ♦ చోద్యం బతండు ని, ష్కాముఁ డింత నిజము ♦ వామనయన!

సీ॥ సంపార్జిప్త మగు స్వీయ ♦ సామ్రాజ్య మన్యుల, కిడి దుర్గమారణ్య ♦ మెనసినాడు
నీజాడ పొడఁగాంచు ♦ నెటి చాలక నివృత్తిఁ, బడసి యుదాసుఁ డై ♦ పరఁగినాడు
సుకుమారి నినుఁ గూర్మిఁ ♦ జొక్కింపనేరక, కాతియవెట్టంగఁ ♦ గడఁగినాడు
మునులఁ బోఁ బొత్తున ♦ మొనసి దుంపలు కూర, లాహారములుగాఁగ ♦ నడఁగినాడు

కలదె యభిమాన మతనికిఁ ♦ గలదొ లేదొ, జీవభావంబు నేరిమిఁ ♦ జింతసేయ
వలెనె యిట్టిఁడు రాముని ♦ వలనునఁ బడి, యేల రిత్త గృశించెద ♦ వింక నబల.

క॥ నాచేత నున్న నినుఁ గొన, నోచానరొ మర్త్యుఁ డెట్టు ♦ లోపును హరి ము
న్నేచేఁ గాంచిన కీర్తి, నాచెనఁటి హిరణ్యకశిపుఁ ♦ డందఁగ నెనే. 57

తే॥ పడఁతి! లేఁబార్శియ మిమ్మొయిఁ ♦ బాడుసేసి
ధర్మసాధన మిమ్మేను ♦ దలఁగ నేల
స్నానపానార్హభోజన ♦ సంస్కృతులకుఁ
దొడరి నను ధన్యుఁ బొనరింపఁ ♦ గడఁగు మింక. 60

తే॥ నినుఁ గనులఁ గాంచినది మొద ♦ ల్నేఁటివఱకు
దెరువు బాసెను నిద్దుర ♦ తెవులుగానియె
నన్నపానేచ్ఛ నీచిత్త ♦ మందరామి
నితరసుఖముల మాట కిం ♦ కేది బాట. 63

సీ॥ మొలకనవ్వుల గీము ♦ కలికి! నీనెమ్మోము, వాడఁబాఱఁగ నింత ♦ వనరనేల
యేలుము నన్నేన ♦ యేలింతు నీతండ్రి, మర్త్యలోకం బేక ♦ మండలముగ
నాచెట్టపట్టిన ♦ నాఁతు లెల్లరు నిన్నె, యచ్చర ల్నిరి నట్టు ♦ లనుసరింతు
మామకీనానుజ్ఞ ♦ మలసికాక యెటుంగ, రాశాధిపతులేని ♦ నడు గిడంగ

నిట్టు లొక్కరితవు నీవు ♦ యింతవట్టు, వీని నలికింపఁ జాలితి ♦ వేల కొలఁది
బానిసలు గాఁగ నున్నారు ♦ పద్మవదన, లలఁతి చూడకసర్వసౌ ♦ ఖ్యములు గనుము.

ఉ॥ ఇచ్చకు వచ్చి నట్లు గను ♦ మెల్లమహాంబులు దెల్విమై గుణా
భ్యుచ్చయము న్దలంపుము సు ♦ ఖోద్యులఁ దోఁగుము ధర్మకృత్యము
ల్నాచ్చెమువో నొనర్పు మతి ♦ పూజ్యతఁ గాంచుము నాదుసత్కృతుల్
మెచ్చెద వాదటం జనవు ♦ మేఖొన నీవ త్రిలోకసుందరీ! 83

ఆ॥ అనుచుఁ గదిసి వదరు ♦ నాతనిఁ గని బహు
తృణముగాఁ దలంచి ♦ తృణము నొక్కఁ
డంతరమ్ము సేసి ♦ యంతరంగమ్మున
రాము దిటవుపఱిచి ♦ రామ పలికె. ౪౪

—♦ సీతామహాదేవి రావణుని నిందించుట. ♦—

క॥ రావణ! బ్రహ్మకులంబున, నీవు జనించితివి తపము♦నెఱి గంటివి యి
ట్లేవిధిప్రేరణమునఁ బర, భావినుల వధంబు పట్టు♦పడెనో యెఱుఁగన్. ౪౫

తే॥ నావలను సూచు చెట్ట మ ♦ నమ్మి దలఁగఁ
జేసి యాత్మీయము జనమ్మునఁ ♦ జేర్చికొనుము
కోరఁబోకుము ననుఁ బాప ♦ కారి సుకృతి
సిద్ధి నట్టులు జీవేచ్ఛఁ ♦ జెందెదేని. ౪౬

క॥ అని పలికి యవ్వలనిమో, మును గొండొక దెనకుఁ ద్రిప్పి♦మొగకొను స్థైర్యం
బున నిట్టు లనె ననాదర, మున నతనిం గూర్చి కలిమి♦ముత్తో నగజా! ౪౭

ఆ॥ పుట్టినది విదేహ ♦ భూపతితలము నా, మెట్టినది యు హతత ♦ మిస్త్రీ కొలము
నే నొనర్తునోటు నీతోడి చెలిమి శ్రీ, రాము పత్ని నేక ♦ రామ నగుచు. ౪౮

మ॥ ధన మైశ్వర్యము వైభవంబు రుచిర ♦ త్వంబు న్యశస్యత్వముఁ
నను లాభ్యంబునఁ గూర్ప నేరవు జగ ♦ న్మాన్యుండు శ్రీరామదే
వున కే నగ్నికి స్వాహా లక్ష్మి హరికి ♦ నో్బలంగఁ బౌలోమి యిం
ద్రునకు న్నిత్య లనన్య లెట్టు లటు లుం ♦ దు న్నేమ మొప్పారఁగన్. ౪౯

తే॥ రవిఁ బ్రిభను బాపఁ జూచెడు ♦ రాహు వాగ్రి
హమున ననపాయిని యటంచు ♦ నరయఁబోడు
పొంగుదురు క్రిందుదురు గాక ♦ పొడవ్వపడఁగ
నేర్తురే తామసులు తెల్వి ♦ నెఱుయఁగలరె. ౫౦

తే॥ లోకనాథుండు రాముఁడు ♦ ప్రాకటమగు
భుజము నుపధానము నొనర్పఁ ♦ బొలుపుఁ గాంచి
యుండి యొండొక్కని భుజమ్ము ♦ నండఁగొనఁగ
వెడఁగునే యేమికతమున ♦ వెట్టి వైతో. ౫౧

తే॥ నీదు పడఁతి నొకం డిటు ♦ నీతి దప్పి
పలుక మతి సమ్మతింతువో ♦ పశువ! యొడ్లు

నట్టు లనుకొనరాదో న్యా ♦ యంబె లేదో
ఘదివి తెన్నియె గ్రింథము ♦ ల్నడుగు లెడల. ౫౨

ఆ॥ అందఁ గాంచు నెట్టు♦లంత్యజాతుఁడు వ్రిత, స్నాతుఁ డాత్తత త్త్వ♦సారుఁడు నగు
నగ్రిజన్మ విద్య ♦ నట్టు లీవును నన్నుఁ, గాంక్ష సేయనున్నఁ♦గలుగు ఫలము. ౫౩

క॥ పినరాదో కనరాదో, మనరాదో యింకఁ దనకు ♦ మాన్యత లేదో
మనువంశతిలకు డాఢ్యం, బనితరసులభ మని యెదఁద ♦ నరయఁగరాదో. ౫౪

సీ॥ ఉండిరో లేరో యా ♦ రో త్తము లీయెడ, వారిపొత్తున సీవు ♦ వటిలవొక్కొ
పాడుదు రిట శ్రుతి♦పాఠంబు లెవ్వేళ, నర్థయోగము సుంత♦యనువుపడదో
నీదురాక్షసవృత్తి♦నెఱి గాంచి తగదంచు, మూదలింపఁగ వారు♦మొనయఁబోరొ
తెఱఁ గెఱిఁగించినఁ♦ దీరొందక మనంబు, మిథ్యాపర్శ స్తికై♦మేలుకొనెనో.

చెడుఁగురాజు చెట్టఁ ♦ జేసి నెట్టనఁ జెడుఁ, బురము రాష్ట్రమునుఁబ ♦ భూతసంప
దాఢ్య యయ్యులంక ♦ యడఁగునింక వినీతి, దొరయకున్న నీదు ♦ దోసమునను.

తే॥ భూతములు నన్వ యుష్కృతిఁ ♦ బొడవుదకిక్
రాణసెడఁ గూలఁబోయెఁను ♦ రాజుఁ గాంచి
పాపకర్ముండు వ్యసనంబు ♦ పాలు గొనియెఁ
గాలుఁబో యండుగ్రి పగ్రిజలుఁ ద ♦ త్కాల మరసి. ౫౬

చ॥ సత మగు స్వీయదారరతిఁ ♦ జంచలవృత్తి నతృప్తుఁ డైన య
న్మతకరి నన్యభామ లభి ♦ మానముపేర్మి గ్రిసింతుగ్రి తిట్లకుఁ
వెతలకు వాఁడు పాలుపడి ♦ విహ్వలుఁ డౌఁ దుది నాయు వర్థముఁ
శ్రుతమును బాడు గాఁగఁ బరి ♦ శుద్ధతవోవఁ గొలంబు సేడ్పఁడఁ. ౫౭

శా॥ పున్నెం బంచును బాప మంచు నెద సం ♦ బోధించి శ్రీరాముని
న్నన్నం గూర్చి శరణ్య నయ్యనఘుని ♦ న్నాతప్తమన్నింపు మో
యన్నా యం చని పేఁడు మట్లయిన ని ♦ న్నాతండు రక్షించు నే
బన్నంబు ల్పడనీక వంగడము గా ♦ పాడంగ నీ కయ్యెడుఁ. ౫౮

క॥ చండితనము మానక వే, ఱొండు తెఱం గెంచితేని♦నుడుగక రఘుమా
ర్తాండాస్త్రమయూఖంబులు, భండనమునఁ గ్రోలు నీదు♦ప్రాణాంబువులఁ. ౫౯

తే॥ అంతకుఁడు చూచి చూడని ♦ యట్టు లున్న
నిందుగ్రి వజ్రిమ్మ ముట్టికో ♦ లెడముపడిన
వరుణపాశంబు పురి విచ్చి ♦ వలను సిడిన
రాము బాణంబు సిన్ను బవ ♦ రమునఁ దెగ్రించు. ౬౦

తే॥ అశనినిర్ఘోష మట్టుల ♦ యగుచుఁ దొడరు
రాము జ్యానిస్వనము విందు ♦ నేమ మొప్ప
నిను వనస్పతి వజ్రింబు ♦ నెఱిని భంజ
నం బొనర్చు నద్దేవ్ర శ ♦ రంబు కడఁగి. ౯౧

క॥ పర్వము లొప్ప సుపర్వసు, పర్వంబుగ రామబాణ♦పన్నగములు లం
కోర్విం గప్పెడుఁ బూర్వసు, పర్వులఁ దెరలంగఁ జేయ♦జ్వలితాస్యము లై.

తే॥ రాక్షసేంద్రిమహాసర్ప ♦ రాజి నెల్ల
నాగరుడుపోల్కి రాఘవుం ♦ డాహరించు
నిన్ను బలి నట్లడఁగఁ ద్రొక్కి ♦ నన్ను సిరిఁ దిగి
విక్రిముఁడపోలెఁ గొనిపోవు ♦ వెరవు నెరయ. ౯౩

క॥ ఆరాజసింహయుగ మటు, దూరమ్మున నుండుతఱిని♦దోషాచర ! దు
ష్టారంభుఁడ వై జీవము, తో రాఁగంటి వది నాదు♦దోర్బల మనుచున్. ౯౪

క॥ అల్పమృగమునకుఁ బోలె న, నల్పనృపవ్యాఘ్రివ క్త్రి♦మంది నశింపన్
గల్పింపఁ డెట్లు దైవము, కల్పాంతముఁ బోని యుద్ధ♦కాలము నీకున్. ౯౫

శా॥ కైలాసంబు గుహాం జొరంగనిన నా♦కంబెక్కి నై నిక్కినన్
నేలం దూఱిన నబ్ధి డాగిన సము ♦ న్నిద్రింప వై యప్రిభున్
గాలొడ్డం బనిపంచి చూచిన హరు ♦ న్నాబ్రిర్ధించిన న్గాల్చు ని
న్వాలాయంబు రఘుప్రవీరుని కలం ♦ బం బేకలక్ష్యంబుగన్. ౯౬

క॥ అని బిట్టు దూఱి పలికెడు, వనజాయతనేత్రిఁ గని యు♦వార్యబలుఁడు వాఁ
డని సకోపిథుం డయ్యునుఁ, దనవెరవున కలిమి నొండు♦దశ వెలయుంగన్. ౯౭

—♦ రావణుఁడు తిరిగి దుర్భాషలాడుట. ♦—

ఆ॥ సాంత్వనమునఁ గొమలు ♦ చాలమి వెట్టి యు
వశ్య మీసడింతు రి ♦ వశ్యు లనుచు
మగలఁ బ్రియము పలికి ♦ మానినులం దేర్వఁ
దిట్టు లందువారు ♦ దేబెలెందు. ౯౮

క॥ అలుకకుఁ బాల్సేయఁగ నీ, కులికించెడువాఁడు వకు త్రి♦డువిదరో మదనుం
డలఘుస్నేహము నెనరునుఁ, జలమునఁ బ్రిబలించు నిష్ట♦జనతతి యెడలన్. ౯౯

ఆ॥ నిన్నుఁ గెడప నైన♦నిగ్రహింపఁగ నైన, నేల జాలిపడఁగ♦నింతవట్టు
మేన నాఁగి నిలువ♦మేకొంటిఁ గోర్కుల, నశ్వముల నియంత♦యట్టుగాఁగ. ౧౦౦

శా॥ లే రెందు న్నినఁ బోలువారు మగలా ♦ లే రెందు ని ర్గ్గావ న
ల్లేరుందీవియ సైని బండి యని బా ♦ ళిం గూరియు న్నీకు నీ
వే రాగిల్లెద వంచు నెంచ మరు న ♦ ట్లో వొక్కఁట న్వాఁడి వ
ల్లేరుఁబండుల గొర్చిచ్చు టే సరసమా ♦ లేమా కుర్చిత న్మానుమా! ౭౧

క॥ నను మారొ్కను సామర్థ్యా, బునఁ గలఁడే రాముఁ డెఱుఁగఁ♦బోలదు నీ కే
నెనసిన మి త్తియునేసి, న్దనచలమున నిలువలేక♦తలఁగు నటంచున్. ౭౨

ఉ॥ మాటలు పెక్కు లాడితివి ♦ మన్ననఁ దక్కి సురాసురాంగనల్
కూటమి లెంక లై యెపుడుఁ ♦ గూడిమిఁ గోరుచుఁ దన్ను మేలిస
య్యాటలఁ దేర్తు రింతయు న ♦ హంకృతిమైఁ గనలేక మర్త్యునిం
బాటిగఁ జేసి వీని నన ♦ పాయునిఁ దిట్టఁగ నీకుఁ బాడియే. ౭౩

క॥ ఇంతకు సహించితిని నీ, చెంతం జేరి మన మనము♦చెనయుచునుంటన్
మంతనమునఁ దలపోయుము, వంతలపా ల్గాకు మచటి♦వలపునఁ దరుణీ! ౭౪

చ॥ నిను విడనాడ నెమ్మి గని ♦ నీ వలరింతువయేని మేలు గా
కెనయఁగ నేర వొండు పద ♦ మియ్యెడ నుండెడు నీదుచక్కి య
మ్మనుజుని మాట కేమి సుర ♦ మండల మేలెడు వాని కైనఁ జ
క్క నరయరాదు లేయొడలు ♦ గాఱియ వెట్టఁగ నేల బేల వై. ౭౫

ఆ॥ మ ర్త్యలోకగతము♦మాను మింకిట నభి. మాన మింత యురసి♦మలయనైతి
వేని నాదు శ క్తి♦నెఱిఁగింతు మర్యాద, చెడు నటంచు వేఱె♦చెప్పనేల. ౭౬

క॥ అని జంకించుచు నఱుముఁగ, వనితామణి కితని కళుక♦వల దని కొలు వూ
నిన యనిమిషగంధర్వాం, గన లొగిఁ గనుసన్న లెలమిఁ♦గావించి రుమా! ౭౭

క॥ ఎందుండె నతని డెందము, మందానందస్వభావ♦మహినందిని ని
ష్పంద యని యెఱిఁగి యెఱిఁగియు, మందోక్తులు పలుక సాధు♦మధురాలాపా!

—♦ సీతామహాదేవి రావణు ధిక్కరించుట. ♦—

క॥ నారీమణి వానిం గని, తీ రేదం బలికె నోరి!♦దిమ్మరి చెడ నై
యూరేగెడు నినుఁ దేర్చెడు, వా రీపాపములమిట్ట♦వలనున లేరే. ౭౯

ఆ॥ హ స్తిమశకములకు♦నంతర మెంతగాఁ, గలదొ రామునకును♦గత్తులు సెడిన
నీకు నంత గలుగు♦నీచ! యిమ్మొయి నాడి, యేమివిధిఁ దరింప♦నెంచెదొక్కొ.

ఆ॥ అమ్మహాత్ము పత్ని♦ననవద్య నిమ్మొయిఁ, జూచి పలుకు నీవు♦సుర్కిక్కి నేలఁ
గూలు నెన్నఁడొక్కొ.♦కూర్మిరము లక్ష్మణుపిం, గళము లైన నీదు♦కన్ను లెడల.

సీ॥ ఎగిచి త న్గొనితేర♦నెత్తిన బాహువు, ల్గూలవే తెగి చెట్టు♦కొమ్మ లట్లు
చులకగా నావంక♦జూచు నీచూడ్కులు, మిడుకవే యగ్నిలో♦మిడుత లట్లు
లాడఁగూడని మాట♦లాడు నీనాల్కలు, పగులవే పవిఁ దాఁకి♦బండ లట్లు
తర మెఱుంగక నన్ను♦ధర్షించు శీర్షము, ల్పడవె పండిన తాటి♦పండు లట్లు

తపము సిరి పొలివోకకు ♦ దాశరథి యు
న్నుజ్ఞాకకుఁ దలఁకుచు ♦ నూలుకొనదు
చిత్త మటు లౌట బ్రీదికి తో ♦ చెనఁటి! కాని
యెడ నిలువు సీరుగాఁగ ని ♦ న్నేర్చి యిడనె. ౮౨

క॥ దొంగతనంబున నన్నుఁ బ, రాంగనఁ జెచ్చి నవు డెఱుఁగ♦నయ్యెను నీలా
వుం గీర్తియు ధైర్యంబును, బొంగఁగ నింకేల యేల♦పొగడికొనంగన్. ౮౩

తే॥ ఆతతాయివి నీవు న ♦ న్నపహరింపఁ
దలఁచి తేనియు నీకు నే ♦ దక్కుదానఁ
గాను నినుఁ జంపు మనుచు రా ♦ ఘవుని విధియు
నేర్చి యిటు పంపె నింతకు ♦ నిక్కవలదు. ౮౪

చ॥ అన విని యగ్నికుండముల నట్టులు ♦ గన్నుల విస్ఫులింగముల్
మొనకొని కాల్చి సాంధ్యరుచి ♦ మోములఁ గ్రిమ్మ్నిభయంకరాకృతిం
దనరుచు నేమి సేయునొకొ ♦ తాలిమి వీడె నితం డటంచుఁ ద
న్ననుఁగొనువార లెల్లఁ దలఁ ♦ కం గడు నల్లి ససంభ్రమోద్ధతిన్. ౮౫

క॥ అనుపదమె దీనిఁ జంపెద, ననిపై కుఱుకంగఁ దగ ద♦టంచుఁ దనప్రియాం
గన తోడ్తో వారించెను, దనుజాధిపు చేయి వట్టి♦తద్దయు నేర్మిన్. ౮౬

—♦ రావణుని దుండగమును మందోదరి నివారించుట. ♦—

ఆ॥ పలికె నిట్టు లనుచుఁ ♦ బ్రాజ్ఞుఁడ వగు నీకుఁ
దగునె స్త్రీ వధింపఁ ♦ దలఁపు లేని
వెడఁగుతోడి రతికిఁ ♦ దొడరిన సౌఖ్యంబు
గలదె యింత తెలియు ♦ వలను లేదె. ౮౭

ఉ॥ అచ్చర లెందఱో చిలువ ♦ లంద్రఁగఁజేసిన కన్నె లెందఱో
పొచ్చెము లేని దైత్యకుల ♦ భూషణము ల్మ్రొక్కఁ లెంద త్రెందఱో
మెచ్చి వరించి హత్తికొని ♦ మేకొనఁ జూచెడువా రికెందఱో
యిచ్చపలాంగసౌష్ఠవకు ♦ నింతలు ఱింతులె మర్త్యకాంతకున్. ౮౮

తే॥ నిత్యయౌవనసంప త్తి♦నెఱఁగి దలిర్చి, యెలమి నీయిచ్చవచ్చిన♦ట్లెల్ల పొ్రద్దు
నొలసి సౌఖ్యాబ్ధి నిన్నేన♦యోలలార్పఁ, జాలి యుండ నొడ్లకుఁ గేలు♦సాప నేల.

క॥ కామవశాకృతులుండ ని, కామాలస మర్త్యభామఁ♦గని యీ విటుగా
నీమహిమ లరసి వలచిన, వామాక్షుల కింతకుఁ దల♦వంపులు గావే. ౯౦

క॥ అని పెనఁగొని పి్రయ బోధిం, చిన వెడనవ్వు మగఁటిమిని♦సిరి నొడువుచు మో
మునఁ దొనుకాడఁగఁ గాపరి, తనమునఁ దగు రక్కెసలకుఁ♦దా ని ట్లనియెన్.

తే॥ ఆన సేసెద నిట్లు మీ ♦ కందఱకును
రెండు నెలలకుఁ జెలువ నా ♦ యండఁ జేరి
మనఁ బొనర్పుఁడు చెలిమి మై ♦ మలసియేని
నొండొకఁటనేని మీమీపరి ♦ యుక్తి మెఱయ. ౯౩

క॥ ఇమ్మానుషి దెస నాదట, నెమ్మి వదలి తతిగి వండి♦నేమమ్మున నా
సమ్మతిఁ గొన ని మ్మగు భ, ఙ్యమ్మున నొనరించి తెండు♦చతురత వెలయన్.

క॥ ఇందులకుఁ దప్పువారల, బొంది నిలువ దనుచుఁ దెలిపి♦పూఁబోఁడులు గొ
ల్వం దనరారి కలఁక వా, యం దిర మగు మనముతోడ♦నతఁ డరిగె సఖీ! ౯౫

—♦ రాక్షసస్త్రీలు సీతాదేవిని నిర్బంధించుట. ♦—

తే॥ ఆతఁ డంతిపురికిఁ జేరు ♦ నంతలోన
కదిసి శ్రీరామదేవుని ♦ కలికిమిన్న
నప్పాలసుదిండిపొలఁతులు ♦ తప్పఁబలుకఁ
దొడరి రేమని చెప్పుదుఁ ♦ దోయజాక్షి ! ౯౭

క॥ చెంగటఁ జేరి యొకతె సా, రంగనయన! యంగలార్తు♦రాముఁ డటంచున్
బొంగారు సౌఖ్యవారిధి, కిం గన్నడసూపి యెంత♦కృపణవో యెఱుఁగన్.

ఆ॥ పుట్టినాడు విధికి♦మూఁడవుతరమునఁ, గొట్టినాడు సురలఁ♦గూర్చు సిరులఁ
బట్టినాడు వారి♦పడఁతులతోఁ గూడ, నిట్టివాఁడు వలచె♦నేల తలఁగ. ౯౨

ఉ॥ నమ్మినవాఁడు నెమ్మది ఘ ♦ నమ్ముగ నీకయి నీవ కూర్మిఁ ద
న్నమ్మతిమైఁ గరంతు వని ♦ చక్కఁబొమ్మరో! జాలమా యయో
కర్మిమ్మను గమ్మవిల్తు విశి ♦ ఖమ్ము లిఁ కెమ్మోయిఁ దాళువాఁడు పూ
రెమ్మలు కేలు సాచి కిఱు ♦ రింపక పీ్రతిఁ గవుంగిలింప వే. ౯౯

క॥ అజరామరుఁ డగు నీతని, కజరులును వడంకువార♦లని విని యింకన్
గజిబిజిపడ మే లొదవునె, గజగమనా! మనుజు నొకనిఁ♦గలలోఁ గనుచున్.

క॥ చాలించుము దుర్భ్రిమ లీక, నేలించుము వీని నెనసి♦యెల్లజగములక్
బోలించుము పురహరుతో, గీలించుము నిచ్చ లిచ్చ♦కేళులఁ బొదలక్. ౧౦౦

తే॥ అంతిపురివార లెల్లరు ♦ ననుఁగుఁజెలుల
యగుచు నీసేవ లరయంగ ♦ నలఁతిగాని
విభవముల కెల్ల వీ వయి ♦ వెలయుపొంఁటె
విధి నినుఁ బొనర్చె మాటలు ♦ వేయు నేల. ౧౦౧

ఆ॥ అనుచు నేకజట న♦యం బట్లు బోధింప, బాగు బా గటంచుఁ♦బలికె మఱియు
హరిజటాఖ్య యామె♦నలఁతిగాఁ జూచుచుఁ, దనదు పేర్మి వెలయఁ♦దారసిల్లి.

ఉ॥ వింటివకాదె భర్త స్మర ♦ విహ్వలుఁ డై నినుఁ గూర్చి పల్కుఁట
ల్గంటివకాదె యాతని య ♦ ఖండవిభూతివికాస మంతయున్
మంటికి మింటికొక్కడుగ ♦ మార్కొని తన్నఱుమంగ నోటక
న్గంట దలంట మే లనక ♦ కాటియు నొందఁగ నేల యింకిటన్. ౧౦౩

క॥ రాఁగలిగెనేని నినుఁ గొని, రాఁ గని తోడ్తోన యిందు ♦ రా గనఁడె యెటో
పోఁ గాంచెను రాగము చెడి, పోఁగా నీమగఁడు వాని ♦ పొందిక తెలిసెన్.

క॥ ఆకర్మభూమిఁ బొడమఁగ, నై కాంచితి వేకపత్ని ♦ యన నగు ధర్మం
బీకడ నెట్లు మెలంగఁగ, నోకాంతా! దగునొ యట్టు ♦ లొలయుము శుభముల్.

క॥ ఇది జన్మాంతర మనియెం, చి దివౌకసులందు వీరు ♦ జేరు నెఱిఁగి నె
మ్మది నూఱటఁ గాంచి యిదియె, పదిలం బని దనుజవిభునిఁ ♦ బడయంగనుమీ.

ఆ॥ అనుచు వదరు దాని♦కనురూపముగ నిట్లు; పలికెఁ బ్రభుస యనెడు♦పడఁతి కదిసి
తరళనయన! నీదు♦తలఁ పొప్పదే మని, పుణ్యజనమహేంద్రు♦పొందు గొనవు.

తే॥ చెలువ సిద్ధాన్నము పరిత్య♦జించి భైక్ష, వృత్తి కాసింతురే యెంత♦వెడఁగు లైన
నింత నీవ యెఱుంగుదు♦నింతమనుజుఁ, బట్టి దనుజేశ్వరుఁడు వేఁడఁ♦బాతు ననఁగ.

క॥ వీర్యోత్సిక్తుఁడు శూరుం, డార్యాధిపలబ్ధబహువ ♦ రాధ్యజయశ్రీ
ధార్యుఁడు లంకేశుఁ డితని, భార్యవు గా కొంట మేలు ♦ పడయంగలవే. ౧౦౯

చ॥ బహుమత లైన యొడ్ల నెడఁ ♦ బాయఁగ నిన్నుఁ బరిగ్రహింపఁగన్
బహుగుణ వంచు నించె నది ♦ భాగ్యమ కాదె సురాసురాధ్యసం
నహనము లీతనిం జెనయు ♦ నా జన దేకవిభుండు లోకధూ
ర్వహనమునం ద్రిమూర్తులును ♦ వావిరి నీతనిఁ బోలఁ గాంతురే. ౧౧౦

వ॥ అనుచుండు నంతలోన. ౧౧౧

క॥ వికట యను నొక తె యిల నొం, దక తా గటతటము లదర♦దద్దయు బలికెక్
పికట మగు నింద్రివిభవం, బకటా రుచియింప దెంత♦యధమవో తలఁపక.

ఆ॥ దేవయోనిభవులు ♦ తివిరి తన్నాకర్మిం, పంగ నేమి మనుజ ♦ పత్ని చేయఁ
జాలు నింత దనుక ♦ జాలింబడితి విది, చాలు నింక సుఖము ♦ పాలు గొనుము.

ఆ॥ ఎవఁడు దోలె నెన్ని♦యేని మాఱులు దిగీ, శులను సురల దాన♦వులను గెలిచె
నట్టివాఁడు వేఁడు♦నచె నీదు మన్నన, వడయఁగోరి యింకఁ♦గెడయవలెనె. ౧౧౨

క॥ మొఱఁకుతనంబున నీ వి, ల్లెఱుక సడలి తెఱఁగు గాంచ ♦ వేనియు బుద్ధిన్
మఱలించుఁ గాక ఖడ్గం, బఱితిముటి నీకంఠనాళ♦మండెడు వేళన. ౧౧౩

ఆ॥ అనుచుఁ గర్కశోక్తు ♦ లాడుచు నెగచి పై
కుఱికెఁ జంద్రిహాస ♦ మొడిచిపట్టి
దాని కంతరమునఁ ♦ దవిలి దుర్ముఖి యామె
మొనసి దుష్టవాక్య ♦ ముఖర యయ్యె. ౧౧౪

చ॥ తపనుఁడు తాపము న్నెఱపఁ ♦ దాఁ దలఁకు న్బవనుండు వీవఁగాఁ
దృపఁ గొనుఁ బావకుండు జడ ♦ తం బడు నిచ్చమెయి న్జ్వలింప నా
కపతిముఖు ల్హసా దనుచుఁ ♦ గాంతురు సన్నిధి గోరి యట్టివాఁ
డపరిమితప్రిభావ్యఁ డసు ♦ రాధిపుఁడే నినుఁ గొల్వ నెంచెడున. ౧౧౫

ఉ॥ రూపునఁ గాక మేల్మి మతి ♦ రూఢి నొకింతయు లేదు నీకు నీ
కాపథముం దలంగ వెటు ♦ గాఱియ వెట్టిన సర్వభర్త లం
కాపుర నేత వేఁడఁగ వి ♦ కాసము నొందవు తత్ప్రిసక్తికిం
గాపుర మొల్లవోటు విధి ♦ కట్టడి యేమని నిన్నృజించెనో. ౧౧౬

ఉ॥ దుర్గతి కేగు ని న్మానసి ♦ తోడ్పడునోటు నరుండు రాముఁ డీ
దుర్గమభూమిఁ దొరికొ నెటు ♦ తోయధి దాఁటఁగడంగు నెట్టు లా
నిర్గుణుఁ డయ్యమానుషుఁడు ♦ నిన్ను మఱిచ్చికొనంగనేరఁడీ
స్వర్గతుఁ డయ్యెఁగాక మనఁ ♦ జాలినఁ జేరఁడె యిన్ని నాళ్లకున. ౧౧౭

ఆ॥ చెట్ట దెచ్చి కొందు♦చేచేత నీవింక, బిఱుసుతనము వంక♦బెనఁగితేని
నిత్యదైన్యమునను♦నెఱివాలి బ్రదుకఁగాఁ, దలఁతుకాక యదియుఁ♦దరమె నీకు.

క॥ ఇఁక మననీ మన నన్యులు, బ్రికటాహంకార లటులె♦పలుకుచు నఱుమన
సుకృతాఢ్యచిత్తవృత్తులు, కకావికలపాలుగాఁగఁ♦గలికి యొదుఁగుచున. ౧౧౯

క॥ కనుగొలుకుల నశ్రులు జా, ల్కొన శోభనమూర్తి మేల్మిఁ♦గొనసీని యుషు
ష్మునఁ బవనాహాత లత తీ, రునఁ గంపిత యయ్యు వ్రతని♦రూఢిం దిర మై.

—♦ సీతామహాదేవి మనోనిశ్చయము ♦—

ఉ॥ ఇమ్మెయి ని మ్మెఱుంగ కటు ♦ లేవపురక్కెస లెల్ల దిక్కులం
గ్రిమ్మి యపథ్యపు న్నుడులఁ ♦ గాతియ వెట్టుట కార్తమూర్తి యై
బమ్మెర పోకకుం దలఁకి ♦ పావని యిట్లని పల్కె సద్గుణా
ఢ్య మ్మగు నెమ్మనమ్మున మ ♦ హామహు రామునిఁ జేర్చి తద్ధృతిఁ. ౧౨౩

సీ॥ వెడఁగు లై లోకవి♦ద్విష్ట మర్థం బిట్లు, లుపదేశ మొనరింతు♦రోజ దక్కి
హారిణి బెబ్బులికూర్మి♦కలరునే రక్కసు, మానుషి కోరునే♦మమత నెఱియ
దీనుఁ డౌ రాజ్యవి♦హీనుఁ డౌఁ గా కేమి, నాప్రాణనాథుండె♦నాకు దేవుఁ
డేకపత్నీ త్వాఢ్య♦నై కాంతునే యెడ్లఁ, గలనైన నేమమ్ము♦కలిమి దలఁగఁ
జెడుగు పలుకులు వలికిన ♦ చెట్ట లింత
లనుభవింతుర యైన నే ♦ నాసగొలుప
నునుఱులకు మది నిఁక మీర ♦ లోపి నంత
చేయుదురకాక మీనుడి ♦ చెవినిఁ జొరదు. ౧౨౪

తే॥ ప్రాజ్ఞుఁడు కృతజ్ఞుఁడు మహాను ♦ భావుఁడు సద
యుండు రాముఁడు నే నిట్టు ♦ లొడ్లఁ బొలము
నంది నవయుచునుండ నే ♦ మని యుపేక్ష
సేసెనో యింతవట్టు నా ♦ చెట్టఁ జేసి. ౧౨౫

తే॥ అమ్మహితుతో వినాకృత ♦ నై ముహూర్త
మేని జీవించి నంతట ♦ నేను పాప
జీవిత యనంగ నైతి ని ♦ చ్చెడుగు మేని
కాస సేయ నింకిట నేమి ♦ యైనఁ గాని. ౧౨౬

క॥ ఏల సుఖ మేల జీవిత, మేల ప్రసాధనవిధాన♦మింకిట ననుఁ నా
యేలిక గనకున్న గుణ, శ్రీలాలితు నతని నేను♦జేరకయున్నఁ. ౧౨౭

క॥ కావునఁ గాలున నైనం, గావరుఁ డీతని స్పృశింప ♦ ఖండించి తినం
గా వలతురేని నది మే, లీవిధిఁ బ్రిదుకుటయు భరమ ♦ యింకిటఁ దనకుఁ.

వ॥ నన్ను సామాన్యఁగాఁ దలంప వలవదు. సూర్యునకు సువర్చలయు నింద్రునకు
శచీదేవియు, వసిష్ఠునకు నరుంధతియుఁ, జంద్రునకు రోహిణియు, నగస్త్యునకు

లోపాముద్రియుఁ జ్యవనునకు సుకన్యయు, సత్యవంతునకు సావిత్రియుఁ గపిలము
నికి శ్రీమతియు సగరునకుం గేశినియు, సౌదాసునకు మదయంతియు, నలునకు
దమయంతియు, నెట్టు లట్టు లేనును శ్రీరామభద్రమూర్తి కనన్యయు ననపాయి
నియు ననువర్తయు నిత్యానురక్తయు ననం బొగడుగాంచి యుండుదు.

క॥ మీ చెడుటఁ దలఁప కిమ్మొయి, నా చెఱుపున కొగ్గినా ర♦ నాథలు గా కె
ట్లేచేటు వాటిలక మనఁ, జూచెదరో దైవ మెట్టి ♦ చూపునఁ గలదో. ౧౩౦

వ॥ మీర లెల్లరు జీవన్మృతులరు మీపాపమ్ము పేరిఁట ముస్నీటికిఁ బారమ్ము లేదు
కాలుదురకాక పొం డని మిన్నకున్న యన్నాఁతిమిన్నం గనుంగొని కనుంగొనల
సాంధ్యరాగంబు వెలువడఁ గటతటంబు లదర బిట్టలిగి చంద్రహాసంబు లూడిచి
పుచ్చుకొని జడిపించుచు నాకించురక్కసిబోఁటు లొండొరుల నెట్టుకొనుచు
నెట్టన దట్టంబుగా ముట్టఁగవిసి తెంపుసేసి చంప నుద్యమించిన. ౧౩౧

క॥ హారామా! యని యేఁచ్చుచు, నారామామణి మహార్తి♦నఁది యొదుఁగుచుక్
జేరె నశోకస్కంధమె, యారూఢిం దనకు శరణ♦మని గిరితనయా! ౧౩౨

—♦ సీతామహాదేవి శ్రీరాముని రాకనుగోరి తెంపుచేయుట. ♦—

తే॥ మఱియుఁ దలపోసికొ నె జగ ♦ న్మాన్యుఁ డైన
భర్తఁ బడసియు నిమ్మొయి ♦ పాట్ల కేన
పాలుగా నింక భువిఁ బుట్టి ♦ పడఁతు లెవ్వ
రింపుమై నేయెడల సుఖ ♦ యించువారు. ౧౩౩

క॥ కావున స్త్రీజన్మము విత, గా వలవదె తలఁప నెంత♦కరటియొ విధి త
న్మావిధమునఁ బుట్టించె న, పో వెర వనరాని తోర్పువఁ♦బోలునె తోర్పున్.

ఆ॥ బ్రహ్మవేత్త జనకు♦పట్టి నై యిలఁ బుట్టి, భానువంశ్య చెట్ట♦పట్టి నట్టి
నన్నుఁ జెడుగు వాఁడు♦నయమేది యిమ్మొయిఁ, బాఱి వైచె జలధి♦పారమునను.

పే॥ నాజీవనాళంబు♦నాధాంఘ్రిరాజీవ, మీజన్మమునఁ గొల్చు♦టిరవుపడునె
సురశాఖిశాఖిక♦ల్నందరాంగుని దండ, లండగా మనుఁనాఁటి♦యనువుగలదె
సత్సంగ మని ప్రియు♦నుత్సంగ మెనసి మే, ల్చాటూక్తు లాలించు♦సమయ మున్నె
యొదుఁగు నెమ్మే నట్టు♦లొలయు నెమ్మోదినిఁ ద, ద్వైక్యసంపద యింక♦నంద నగునె
కూళ లీకక్కసలచేఁతఁ♦గూలి చెట్ట, చావు గననేమి మననేమి♦సకలవైభ
వములుగనుభవ మిమ్మొయి♦వమ్ముగాఁగ, వేచి యిటుసేసెఁబ్రాగ్భవీ♦యాచరణము.

తే॥ మొలకముద్దులమూట నె ♦ మ్మొగము పిన్న
నగవుతోడివ యగు పాణి ♦ నాథు మేటి

కమ్మని మృదూక్తు లింక నా ♦ దిమ్మరిల్లు
చెనఁటి చెవిదోయి వినఁగల్గు ♦ సిరియుఁ గలదె. ౧౩౭

చ॥ మునుకొని యెన్ని నాళ్లు దన ♦ ముచ్చటల న్మునుగంగఁ గాంచె న
మ్మన మటు లయ్యనర్ఘ సుఖ ♦ మాధురిఁ జొక్కఁగనేర దయ్యో జే
కున కెటు చూడఁదృగ్విషయ ♦ గుస్తరసోదయ మబ్బు నెంత నో
మిన ఫల మంతె కా కొకట ♦ మేలిపదమ్మున కల్మి గల్గునే. ౧౩౮

ఉ॥ డాయఁగవచ్చినా డటు జ ♦ టాయువు సాయ మొనర్చి కూలెఁ బో
కాయముఁ బాయుచో విభుని ♦ కష్టదుటం బడి నాదువృత్త ముం
బోయెనో తెల్పి యే మనినఁ ♦ బోలదు తా విని యింతవట్టు రా
కేయెడనుండెఁ జూచిన ద ♦ హింపఁడె లంక నిమేషమాత్రలో. ౧౩౯

తే॥ అన్నదమ్ములు కందమూ ♦ లాశను లయి
చిక్కిరో వన్యవృత్తి ని ♦ శ్శ్రీకులగుచు
మునుల సంగతి మెలఁగి ని ♦ ర్మోహు లగుచు
దేవభూయంబుఁ గాంచిరో ♦ దివ్యగతిని. ౧౪౦

తే॥ కాకయున్న నిన్నాళ్లకుఁ ♦ గాంచకుండు
వారె నాగతిఁ దెలిపెడు ♦ వారు లేక
యెదిఁగియున్నారొ తెలిసిన ♦ యొక్కక్షణము
లో నరాక్షస మొనరింతు ♦ లోక మెల్ల. ౧౪౧

క॥ వేలుపులేనియు ననుఁ గని, జాలింబడి వార్త దెలుపఁ♦జాలరొ పతి దా
నాలించిన యంతనె యి, న్నాలిగ్రహంబులఁ దెరల్చి♦ననుఁ గొని చనఁడే. ౧౪౨

తే॥ అబ్ధి నింకింపదో యగ్ని ♦నార్పలేదొ, యుప్పరంబున కెగయదో♦యుర్వి యెల్లఁ
దానయై నిల్వదో యేమి♦తఱుగు గలదు, రామవిభుని ప్రతాపాభి♦రామరమకు. ౧౪౩

క॥ నాపున్నెము క్షీణించెను, బాపము పయిఁబడియె నింకఁ♦బద్ధతి కలదే
యీపలుగాకులచే పడి, రూపతి యొ నున్నదాన♦రూఢి తలంగన్. ౧౪౪

ఆ॥ విషము పడయఁగాంచు ♦ విధము దోఁపదు చిచ్చు
గూర్చువారు లేరు ♦ గూడు నెట్లు
జలధిపొంత కరుగ ♦ జంతలచేఁ జిక్కి
చాకమున్నె నియతి ♦ చంపరాదొ. ౧౪౫

ఆ॥ ఈయశోకశాఖ♦కీవేణి గట్టి యు, ద్బంధనమున నుసుఱు♦బఱిపుదాన
నింతకన్నఁ గాన♦నెక్కఁ డైన యుపాయ, మనువుగానిచోట♦నాఁకపడుట. ౧౪౬

వ॥ అని నిశ్చయించి వెండియు.

౧౪౭

క॥ తన యంగమ్ముననఁ దా నొదుఁగు దిక్కులు సూచు వడఁకు♦గోడ్పడు వదరుగనుఁగొనల నశ్రువులు జా, లొక్కన నాభదర్శిముఖి చింత♦కూలంకషగాఁ.

తే॥ వెడలు ని శ్శ్వాసముల నీల ♦ వేణి వేణి
వ్యాళియో మిత్తియో నాఁగ ♦ నడరి యామె
కంపనంబునఁ గంపించు ♦ గతికి వెఱచి
కాక రక్కెస లొక్కటఁ ♦ గమిచి యిడరె.

౧౪౮

క॥ అనుపదమె దుఃఖవార్ధి, మనమున నతివేల మగుడు♦మానిని మఱి యి
ట్లని విలపింపఁదొడరె రా, మని దెస విరహాగ్ని తీవ్ర♦ముగఁ బెనుపొందఁ.

క॥ కట్టిడి విధి కైకమదిం, బుట్టించిన యట్టి తలఁపు♦వోలదె ప్రియ! ని
న్నట్టడవి వీడి యీచెడు, గుట్ట నుసుఱు వాయు నాదు♦ఘోరస్థితికిఁ. ౧౪౯

సీ॥ జీవితేశ్వర! నీదు♦జీవనం బయ్యు నే, దిక్కులే కీ భంగిఁ♦దెరలుదాన
హాకోసలాత్మజా♦హాసుమిత్రా! మీకు, నాకు నైన ఋణంబు♦నాఁడె తీఱెఁ
దండ్రి! లక్ష్మణ! యింక♦దయ యుంచుమయ్య ని, న్నటమి నందుల కిట్టి♦దశ ఘటిల్లె
జనక! నాకున్పన♦జనవివాదము దక్క, నీ కబ్బు ఫలితంబు♦నెటియుఁ గలదె
జనని! నీపేరు పెంపును ♦ క్షమయ కాక
యున్న నోర్తె యీకష్టమ్ము ♦ లొదిఁగి యొదిఁగి
యఖిలబాంధవులార! మి ♦ మ్మారసి పూజ
సేయు భాగ్యంబు నేటికి ♦ జీర్ణ మయ్యె.

౧౫౨

తే॥ పాతకుఁడు దీని సృజియింప ♦ జాతిచేవ
యినుపచిట్టైమ్ము వజ్రిమ్ము ♦ నెనయుఁ జేర్చెఁ
గాకయున్న భవద్వియో ♦ గమున నిట్లు
పగులకున్నె నాహృదయంబు ♦ పదిల మగుచు.

౧౫౩

ఉ॥ ఇంతకుఁ దాళి తాలిమిన ♦ యే నమరత్వముఁ గాంచనుంటి నిం
కెంతకుఁ జాల నెట్లు హృద ♦ యేశ్వర! ని న్నెడఁబాసి పాపపుం
బొంత ధరించి రక్కెసల ♦ పోటరిమాటల యాటుపోటులఁ
జింతల మున్గి తేలుచును ♦ సిగ్గఱి గీడున కోడకుండుటఁ

౧౫౪

ఆ॥ ఏ ననార్య నసతి♦హేయ నమర్యాద, నట్లు గాకయున్న♦నసుర బలిమిఁ
బట్టి తెచ్చి యిచటఁ♦బాఱవైచిన నాఁడె, చావనే భవత్ప్రి♦యక్తి లేమి. ౧౫౫

క॥ పితృవాగ్గతిపరిపాలన, మతినియతి న్నెఱపి నిజమ♦హారాజ్యశ్రీ
మతి నారతి వీడి సుఖం, బతివలు గొలువంగఁ గాంత!♦యటఁగాంతుఁగదే.

సీ॥ తలఁపరే యెద నెప్డు♦తారసిల్లునొ నాఁటి, కలిమికల్మి యటుంచుఁ♦గాంత లెల్లఁ
జొక్కరే లోలోనఁ♦జూచి నంతన సుస్మి, తాధరరసధార♦కతివ లొకటఁ
బొంచి కాంచరె దయా♦పూరి తేక్షణరమా, వ్యాపార మిడె యంచు♦వనిత లోలిఁ
దమకింపరే మేని♦ధాళధళ్యము వంక, మరుధాటి దులకింప♦మగువ లెలమి
విశ్వమోహనకలనాపరి♦వీణుఁడ వని, కాక యభిరామపద మెట్టు♦గలిగె నీకు
నాథ! నాపాలి భాగ్యమ్ము♦ననుఁ బాసి, యొడ్డఁ జేరెదు నింకేమి♦యూహ గలదు.

క॥ ఏనుఁ దిగ్విశుద్ధిగ నిన్నే, ధ్యానించుచు భూనివిష్ట♦నై నేమమ్మిల్
జానుగ నెఱపుచు నిరశన, నై ననయుచుఁ గాన నైతి♦నఘపారమ్మిక్. ౧౫౨

సీ॥ నిండుపున్నమఁ జందుర్♦నీలోత్పలంబులఁ, దనుప కబ్బు నీదు♦దర్శనంబు
పొలుపారు తమ్మిపు♦వ్వులఁ బద్మఁ బూజించి, కాక నీశుభదృష్టిఁ♦గాంచఁ దరమె
దర్పకునకు సూన♦దామం బిడక నీదు, కొఁగిటఁ బొదల నౌ♦కలన గలదె
పంచపల్లవముల♦భవుని నర్చింపక, చాలునే నీమహా♦శ్వర్యమునకు
శౌరి కేకాంతభక్తి ము♦న్నరుపకున్న, నిన్నుఁ దక్కఁగొనెడు కల్మి♦నెగడ నగునె
కొఱతఁబడెఁ దన కిన్నిటఁ♦గొన్ని యెట్టి, భాగ్యవతి వ్రతసంపూర్తి♦వడసినదియొ.

ఉ॥ ఎల్లజగంబులుం గొలువ ♦ నీవు చెలంగెదు చెల్మికల్మి నీ
యుల్లము ధర్మకామము ప ♦ రోపకృతిం జరియింతువేమొ సం
పల్లసితాత్మరూపుఁడవు ♦ భార్య యనం బని యుండ దట్లు గా
కొల్లమి సూపుదే తలఁచి ♦ యోర్తువె నాపడుపాటు లింతకున్. ౧౬౦

ఆ॥ కనుల యెదుట నున్నఁ ♦ గాక సౌహృద మొంటఁ
గలదె కొమలదెసను ♦ గాంతులకునుఁ
దప్పఁబలుకుదాన ♦ దయిత! లోకముత్తోడి
పాడిగాఁగఁ బోల్పఁ ♦ బడుదె నీవు. ౧౬౧

ఉ॥ నీదు చరిత్రశుద్ధి స్తవ ♦ నీయగుణోన్నతి దర్శనీయరూ
పోదయ మర్హణీయమహి ♦ మోల్లసితంబు ప్రసన్నభావ మ
త్యాదరవృత్తి శౌర్యము న ♦ యంబుపరిబోధవిశేష మిద్ధర
లే దొకఁడేని నొక్కఁయెడ ♦ లెక్కకునేనియు జీవితేశ్వరా! ౧౬౨

క॥ ఎందున్నవాఁడవోకద, యిందుపరీతిమాస్య! నీకు♦నీయసురుం డే
చందమునఁ గీడు దలఁచెనొ, ముందే చనునైతొ స్వర్గ♦మున కిచ్చమెయ్యక్.

క॥ నాయెడ దయగల వని ని, న్నోయధిపా! యెఱుఁగనే వి♦యోగాగ్నికిఁ బా
లె యెడలితో యబ్ధికి నై, యేయూహం గొంటివో మ♦తేమైతివొకో. ౧౬౮

సీ॥ కన్నులు చల్లగాఁ♦గమనీయనీలమే, ఘశ్యామలాంగు ని♦ర్గాంతునొకొక-
వీనులు దనియఁగా♦విశ్వజనీనము, ల్నీదు పలుక-లు విన♦నేర్తునొకొక-
యుల్ల ముప్పొంగఁగా♦యుష్మదీయశరాగ్ని, యింత లంత లన నా♦లింతునొకొక-
పరవసం బొప్పఁగాఁ♦బఱతెంచి నీయంక, పద మంది పగతురఁ♦బఱితునొకొక-
లంక చేడ్పడఁ గొమ లేడ్వ ♦ లాఁతు లెడలఁ
దగిన నేత నిచ్చోటునఁ ♦ దనరఁజేసి
యచిరకాలంబున నయోధ్య ♦ కరిగి యెల్ల
కోర్కలు భవత్ప్రిసక్తిఁ జే ♦ కొందునొకొక. ౧౬౯

క॥ అను నడియాసల నింతకు, మనఁగలిగితిఁ బ్రాణనాథ!♦మార్పడె సుకృతం
బనదవలె నింక బి ట్టిడు, మను బడి యిల నిలువఁజాల♦మన్నింపఁగదే. ౧౭౦

తే॥ ఎన్ని బన్నము ల్పడితివో ♦ నన్నుఁ గూర్చి
యెట్లు కృశియించి♦తో సుఖ ♦ మెడలి యడలి
యిన్నెలవు గన వైతి కా ♦ కేమి సేయు
దాన మనకు ఋణానుబం ♦ ధమ్ము తెగియె. ౧౭౧

సీ॥ ఫాలాక్షువిల్లు చే♦పట్టి చేపట్టవో, ననుఁ గీర్తితోడ వి♦న్నాణముగను
నటమున్న తాటకా♦ద్యసురవర్గముఁ ద్రోచి, తపసియాగముఁ గాచి♦దారియిడవో
యడపఁవో మునిమృగ♦వ్యాధు విరాధు నీ, వడవి సొచ్చిన నాఁటి♦యాక్షణమున
దుర్దాంతు లాఖర♦దూషణాదుల నొక్క, గడియలోఁ ద్రుంచి ప్ర♦ఖ్యాతిఁగొనవో
మడిసినో లేదొ యెఱుఁగ న ♦ మ్మాయదారి
మెకము నీత్రోడి పొత్తున ♦ మేలు నాకుఁ
గాక యుండంగఁ జేసె నాఁ ♦ గాక నీపరి
తాప మెదిరి జీవించు పరి ♦ తీపుఁ డున్నె. ౧౭౨

క॥ అంతటి సిరి మననగు తన, కింతలు వంత లొదవంగ♦నేమనఁ జను శో
కింతు నుసు ఱుండువఱకు న, శింతుం దరి యబ్ధిఁ జిక్క-♦చేడ్పడుభంగిన్. ౧౭౩

తే॥ నాకుఁ దృష్టి ఘటింప్రువు♦లోకనాథ!, కడఁగి నీవు విరాగమ్ము♦గనక యసుర
రక్తధారల నేను స్వ♦ర్గమున నుందు, నేని ధర నుందునేని మ♦దిష్ట మిదియ.

వ॥ అని పలువిధంబుల విలపించుచు వేణ్యుద్బంధనమ్మున కుద్యమించి యెల్లవారలం
గలయం గనుంగొని. ౧౭౪

తే॥ అదరిపడఁబోకుఁ డింక నో ♦ యసురులార !
యనదయుఁ జితాగ్నిధూమాభి ♦ హతయు గృధ్రి
సంకులయు నయి యీలంక ♦ సత్వరంబె
పాడువడు రామబాణపా ♦ పాతమునను. ౧౭౨

ఉ॥ నావలె నేడ్చువారు తమ ♦ నాథులు లోవఁగ లంక నాండ్రి దు
ష్టావిలభావ మొప్ప నను ♦ నాడిన కీడునఁ జేసి కష్టుఁ డా
కావరుఁ డగ్ని బాణమునఁ ♦ గాలునకావృత మింక రామభూ
దేవు నెదిర్చి చేడ్పడి వి ♦ దీర్ణహృదంతరుఁ డై క్షణంబునన్ ౧౭౩

ఆ॥ అనుచుఁ బెంపుసేసి ♦ యట్టిమ నద్దేవి యు
ద్యమ మెఱింగి కొంద ♦ అసుర కెఱుక
సేయ నరిగి రన్య ♦ లాయమ ధ్వంసింపఁ
దొడరి రాక్రమించి ♦ త్రోయజాక్షి ! ౧౭౪

—♦ త్రిజట రాక్షసాంగనలకు స్వప్నవృత్తాంతము జెప్పుట. ♦—

శా॥ ఆలో నిద్దుర మేలుకాంచి కలలో ♦ నాకొన్న యాకూతికం
బాలోలాత్మికఁ జేయఁగాఁ ద్రిజట వై ♦ త్యస్త్రీల యూద్ధత్య మ
ట్లాలోలేక్షణ సాహసిక్యమును గ ♦ న్నారంగ వీక్షించి ము
న్నాలోడించు మనంబు నేటుకొని నె ♦ య్యం బెన్నఁ దానిట్లనున్. ౧౭౫

ఆ॥ చెడిపలార! మీరు♦చెడినది గా కొంటఁ, జెఱుపఁ దలఁప నేల♦సీత నలఁతి
చూతురేమొ జనకు♦సుత దశరథు కోడ, లిత్తచరిత రాము♦నింతి భూజ. ౧౭౬

తే॥ మిమ్ము మీరలె తినుజాడ ♦ మెయికొనంగ
నొడ్ల గ్రసియింతు మని పల్కు ♦ టుచిత మగునె
కర్కటినిఁ గాను పట్టు లి ♦ క్కాంత లంకఁ
గదిసెఁ జెడఁజూడ నని యింత ♦ గాన రెట్లు. ౧౭౭

క॥ కలరే ముజ్జగముల ని, క్కల రేయుం బవలు భ ర్తృ♦గామితపత్నీ
కలితాస్థ నవయు యువతులు, కలితాపహృదాఖ్య యీపె♦గాదె ధరిత్రిక్.

క॥ ఏ నొక కలఁ గంటిఁ దిరం, బౌ నది రక్కసులు సెడుదు♦రమలహృదయ యి
మ్మానవతి పతికి జయ మగుఁ, బోనిం డిట్టి తొడుగఱులు♦పొడవుపడుదు రే.

క॥ అన నలు కలుకయు నహామహా, మని తొడరఁగ నేది యేది♦యది యెట్టిదొ యం
చని త న్నతిమెడువారల, కనుపద మిట్లనియె నదియు♦నందఱు వినఁగన్. ౧౮౦

క॥ పొందుగ గజదంతమయము, నందలమును వేయు నంచ♦లంది వహింపఁ
సుందరముఖుఁ డొకఁ డం దా, నందముతోఁ దోడుతోడ♦ననిచె న్నిరులఁ.

సీ॥ కల్యాణకారుణ్య♦కలితార్ద్రదృష్టు లి, జ్జగ మెల్లఁ గని పోవఁ♦జాలి నెగడఁ
జివురుపైఁ బువు వెల్ల♦చెల్పు మే ల్నిరి పాదు, చిఱునవ్వు శ్రితకామ్య♦సిద్ధిఁ గూర్ప
రేపుమా పనక సం♦ప్రీతి మేకొను మోము, జాబిల్లి శ్రేయఃప్ర♦సాద మొసఁగ
నీడచూడని జూడ♦నిద్దంపుఁ బలుతేజు, దోసకారుల కల్మి♦ద్రుంగఁ జేయ
నాత్రిభువనైక మోహనుం ♦ డనుజుఁ డన్ని
యంశములఁ దనతోడివాఁ ♦ డగుచుఁ గూడి
రాఁగఁ గనువారి వినువారి ♦ రాగలహరి
ముంపఁ దేల్పంగఁ దాన యై ♦ మొనయు నంత. ౧౮౨

క॥ తెల్లని పుష్పాలు గంధము, తెల్లని యంబరము దాల్చి♦దివిజాంగన యు
ల్లుల్లసిత యగుచు వారిధి, వేల్లితశుచిశిఖరిశిఖర♦వృత్తిం దిర మై. ౧౮౩

ఆ॥ ఈవిదేహతనయ ♦ యెలమిమై నుండ న
ప్పురుషుఁ డొలసి తివిచి ♦ పూవుఁబోఁడి
వెల్లయేన్గుపైని ♦ వెలయించి సానుజుఁ
డతఁడు నెక్కి తిరిగె ♦ నంబరమున. ౧౮౪

తే॥ భాస్కరునితోడి ప్రభ యట్లు ♦ పద్మనయన
యిందుని చెంగటి శచి యట్లు ♦ లెసక మెసఁగె
రాము నెనసి యటఁ చభి ♦ రామసూక్తు
లాకసంబున వినయయ్యె ♦ నంతవట్టు. ౧౮౫

ఆ॥ అవలఁ గొండచివర ♦ నాభద్రగజముపైఁ, బరఁగి యట్లు వెలయు ♦ భాసురాంగి
చెలువు నంకపీఠిఁ♦జెలఁగుచుఁ జంద్రసూ, ర్యులను జేతఁ బుణుకు♦చుండఁ గంటి.

ఆ॥ భద్రిముఖులు వారు ♦ భద్రేభ మెక్కి సౌ, భాగ్యవిలసనమునఁ ♦ బరఁగుచుండ
నదియు లంకపైని♦దై యొప్పె నొండెడ, కరుగ నఱుము కలిమి♦యట్లువోలె.

క॥ ఎద్దులఁ బూంచిన తేరున, ముద్దియయుం దోడుఁ దాను ♦ ముదితహృదయ యై
యుద్ది యనరాని సిరి గల, యద్దశఁ గనుపట్టి రంత ♦ నంబరవీథిఁ. ౧౮౮

క॥ అత్తటి రవిప్రకాశం, బుత్తమ మౌ పుష్పకమున ♦ నురుతరమహిమా
యత్త మగు విభవ మొప్పఁగ, నుత్తరదిశఁ గనుచు వార♦లొగిఁ జని రెలమిఁ.

ఉ॥ రాముఁడు దుష్టరాక్షసవి ♦ రాముఁడు స్వాశ్రితభక్తకల్పకా
రాముఁడు యోగిసంవిదభి ♦ రామసుధాంబుధిసోముఁ డింద్రా

కామునఁ డజయ్యుఁ డంచుఁ గను ♦ గానఁగనీయని దుర్మదంబునన్
బూమెలు సేయువా రతనిఁ ♦ బోలుదురే యెదురందురంబునన్. ౧౯౦

క॥ స్వర్గము పాపుల కట్లు ని, ర్దగ్ధభుజసత్త్వ రాము ♦ నలవియె కవియన్
దుర్గతులు వీరి కెమ్మెయి, భర్గార్చితుఁ డతఁడు వశము ♦ పడు నలఁతులకున్.

తే॥ బోడి యై కప్ప దాలిచి ♦ పుష్పకమున
నుండి యొక్కఁ డ్తు దిగువఁ దా ♦ నుర్వీ గూలి
రక్తమాల్యానులేపుఁ డై ♦ రభసమున ఖ
రంబు పై నెక్కి కన్పట్టె ♦ రావణుండు. ౧౯౨

తే॥ దక్షిణపుదిక్కుఁ గాంచుచుఁ ♦ దరలి తెరలి
పడియెఁ దలకిందుగాఁ గర్ద ♦ భమునననుండి
యతఁడు దుర్గంధ మతిఘోర ♦ మంధకార
బాధురము నారకము నేన ♦పంకమునను. ౧౯౩

ఉ॥ తైలము మేనఁ బూసికొనఁ ♦ దా వివఁ దలంటుకొనంగ నై ఘర
న్వాలుచు లేచుచు న్వగత ♦ వస్త్రుఁడు మత్తుఁ డసత్ప్రి లాపుఁడున్
గా లఘువృత్తి నుండఁ గని ♦ కాళి యొకర్తుక కంఠరజ్జువున్
గోల నమర్చి యీడ్వఁ జనఁ ♦ గో యని యూర్చుచు వాఁ డవాగ్దిశన్. ౧౯౪

తే॥ కలఁగి యిందర్జిదతికాయ ♦ కలశకర్ణ
ముఖులు విభుతోడిగతిఁ దారు ♦ మొనయఁగాంచి
రజవరాహాహ్వాష్ట్రశింశుమా ♦ రాధిరూఢు
లగుచు మలపంకదిగ్ధులై ♦ యాక్రమణమున. ౧౯౫

తే॥ రక్కసులు రక్తమాల్యాంబ ♦ రములు దాల్చి
గోమయహ్రిదంబులఁ జొచ్చి ♦ కూలి రందు
లంక నిర్దగ్ధ యయ్యెను ♦ లాఁతివారి
దూతచేత నలాతసం ♦ ధాతచేత. ౧౯౬

తే॥ అలరుచు విభీషణుండు శ్వే ♦ తాతపత్ర
మమర శుచిగంధమాల్యాంబ ♦ రాధ్యుఁ డగుచు
మేలిచౌదంతి నెక్కి యె ♦ మ్మెలు దలిర్పఁ
దిరిగె నంబరమున నేమి ♦ తెఱఁగుగలదొ. ౧౯౭

క॥ నలువురు మంత్రి లెలమిఁ ద, న్నొలువఁగ శోభిల్లి యతఁడు ♦ కోమలగీతు
ల్లలితశుభతూర్యనిస్వన, ములు వినుచు మహాహాల్లసనము♦ మొనకొనఁ దనరెన్.

క॥ ఈకలఁ గల యర్థం బిది, యేకలననయేనిఁ దప్ప ♦ దింతయు నిజ మూఁ
బ్రాకటయశోపశాలుఁడు, శ్రీకాముఁడు రాముఁ డాజిఁ ♦ జేకొను జయముఁ.

తే॥ అరయఁ జెడుకాల మిది శర ♦ ణార్థుల మని
సాధ్వి యిద్దేవి పేఁడుఁ డా ♦ శంకి దక్కి
యెలమి నీయమ కరుణింప ♦ నెంచెనేని
బ్రిదుకఁదలఁచినవారికి ♦ బ్రిదుకు గలదు. —౨౦౦

ఉ॥ ఈలలి స్వప్న మార్త యగు ♦ నేకొమవంకఁ దొలంకు నాపెకుఁ
మే లొనఁగూడు నిక్క మిది ♦ మేకొని శోభనము ల్నిమి త్తముల్
జాలుగ నీసతీమణిదె ♦ సం గనుపట్టెడు నింకఁ నేరిమి
న్మాలిమి గోరి చేరి బ్రితి ♦ మాలిన సాధ్వి ప్రసన్న యయ్యెడుఁ. —౨౦౧

ఆ॥ అనిన వెఱపు గదుర ♦ నల్లంత నిలిచి రా
గ్రిహాము దొఱఁగి బీఱుసు ♦ కట్టె లంత
వట్టువారు పుడమి ♦ పట్టి తాఁ బట్టిన
పట్టు వీడకుండెఁ ♦ బద్మనయన! —౨౦౨

ఉ॥ ఆడిన చెట్టరక్కసల ♦ యానుడికారము లగ్గిగాడుపు
ల్వాడఁగ జేయు వాడఁబడు ♦ వల్లరికిం దగు పూవుకొమ్మల
న్వాడుకఁగన్న బాహువుల ♦ వామవిలోక యశోకశాఖిక
వీడక తార్చి తా బ్రిదుకు ♦ వేసరియుండెడు నాక్షణంబునఁ. —౨౦౩

—♦ సీతామహాదేవికి శుభశకునములు తోఁచుట. ♦—

సీ॥ వామాక్షి వామాక్షి ♦ వల్లుపక్ష్మ్మసులక్ష్మ్మి, మదరె మీనాహాత ♦ మబ్జ మనఁగఁ
బొదలెఁదెమ్మెర రెమ్మఁ ♦ బూరెమ్మ యిమ్ముగ, సవ్యమ్ము భుజ మిష్ట ♦ చందనమ్ము
బంగారురంగారు ♦ పసుపుదుప్పట మింత, ముడివీడె మగనికై ♦ మొనసివోలె
స్పందించెఁ గల్యాణ ♦ కందమ్ము డాతొడ, యందుగు గను హస్తి ♦ హస్త మట్లు
సంపదలు పెంపెనయు నాఁటి ♦ చంద మంద
మనువుపడ మంగళాంగి క ♦ య్యనుఁగుఁజెలులు
శోభనములు నిమి త్తము ♦ లూచి తెలిపె
రాముఁ డిదె వచ్చె ననుచు మ ♦ రాళగమన! —౨౦౪

ఉ॥ బింబఫలాధరోష్ఠ మర ♦ విందనిభం బలకాళిపాలికా
చుంబిత మంచితభ్రు వధి ♦ శోభననేత్ర మరాళపక్ష్మ్మ మా

స్యం బతిశుభ్రిదంత ముప ♦ సంభృతసద్గుణ మై స్ఫురించె ఘా
లంబున రాహుముక్తము క ♦ లానిధిబింబము నాఁ దనర్చుఁ. ౨౦౫

ఉ॥ శోభనపక్షి వృక్షమునఁ ♦ జొక్కఁ-పుఁ బక్షసపక్షభావముల్
శ్రీభవనంబు లై తనరఁ ♦ జిక్కెను బ ల్కొఁగిఁ గుల్కఁ లొల్కఁ దే
వీ! భయ మింక లే దనఁగ ♦ నేయది సాంత్వమొ యద్దె స్వాగతం
బై భువనాధినాథు దెస ♦ నర్థముకై వివరించె నర్థముఁ. ౨౦౬

తే॥ అట్లు పొడకట్టు నవియు ము ♦ న్నమరియున్న
యవియు నగు శుభశకునమ్ము ♦ లంది సుపర్వ
బోధబోధిత యై పొల్చెఁ ♦ బుడమిపట్టి
వడలియున్న పయిరు వృష్టి ♦ వడసిపోలె. ౨౦౭

ఉ॥ ఆయమ వీతశోకయు న ♦ పాస్తనిరోధయు ముక్తతంద్రియుఁ
శ్రీయుతమూర్తియు న్మహిత ♦ చిద్బలసత్త్వయుఁ గాఁగ హర్షపుం
దోయధి పొంగఁ బొల్చె గుణ ♦ తోయధి యై తగు నెమ్మొగమ్మునఁ
గాయజు మామ నెమ్మిఁ గని ♦ కాంతిఁ వలిర్చెడు రాత్రికైవడిఁ. ౨౦౮

క॥ అమ్మెయి శుభసూచనముల, నెమ్మి గనంగాంచి యేమి♦నెఱి గల దని యా
యమ్మ తన నెమ్మన మ్మున, బ్రియమ్మునఁ దనరార నొండు♦పాల్పడకుండఁ. ౨౦౯

క॥ అంతయు నారసి యాహాను, మంతుఁడు ధీమంతుఁ డలరి♦మనుకులమణి సీ
మంతిని మేలెంచుచుఁ గృ, త్యాంతరచింతావశంవ♦దాత్మతఁ దనలోఁ. ౨౧౦

వ॥ ఇ ట్లని వితర్కించె. ౨౧౧

—♦ హనుమంతుని విచారణ ♦—

క॥ నందనవనదేవత తా, నిం దున్నది యిందుసదన♦యే మనువాఁడఁ
గొందలపడి చెడు నీచెడు, పందల కిం కెట్టిపాట్లు♦పాటిల్లునొకో. ౨౧౨

ఉ॥ ఈసతిఁ బోలువారు కల ♦ రే భువనత్రియమందునేనిఁ బే
రాస వహించె రాముఁ డన ♦ నానుడి పెద్దయె యిన్ని గాంచి నా
కోసరిలంగ నెట్టు లగు ♦ నోరిమి నింతకు నైన కల్మి తా
వీసరవోవదే క్షణము ♦ విహ్వలవృత్తి నుపేక్ష సేసినఁ. ౨౧౩

చ॥ కపివరు లీయమ స్వాదకఁ ♦ గాఁ జని రెల్లెడ వేనవేలుగా
నపరిమితాత్మసారు లటు ♦ లందఱు నుండఁగ నాదు భాగ్య మి
ట్లుపచితసత్ఫలం బగుచు ♦ నొప్పెనె పో యది యెట్టులేనియుఁ
విపరిణతంబు గాకమును ♦ విస్తరిలంగ మెలంగఁ జెల్లదే. ౨౧౪

ఆ॥ శతుర్బిశ క్తి నెఱిఁగి ♦ చాలి గూఢచరుండ, నై చరించి యిట్లు ♦ లరయుఁగంటి
దనుజబలము పురము ♦ దైత్యాధిపతి పార్శ్వ, వంబు జ్ఞేయవస్తు ♦ వా స్తవంబు.

క॥ అంతిక మెనసియుఁ గృత్యం, బంతిమఫల మంద దయ్యె ♦ నకటా యెమ్మెఁ
గాంతునొ దరి గనరా ది, క్కాంతామణిఁ బలుకరింపఁ ♦ గా నెడలేమిఁ.

సీ॥ సర్వస త్త్వసముండు♦సాధువర్త్నుఁడు రాముఁ, డతనిఁ దేర్పక కర్జ♦మనువ్ర గాంచ
దది సంఘటిల్ల ది♦య్యతివ వాచక మంది, కొని తెల్పి యభియు క్తిఁ♦గూర్పకున్నఁ
గన్న మేరకుఁ దెల్పఁ♦గాఁ గాదు శ్రేయంబు, దోసము ల్పెక్కు లు♦దోఁచు దాన
నుభయ రాగంబు ల♦త్యూర్జితంబులు గాన, నాలస్య మైన న♦త్యాహితంబు
పలుకరింపక పోరాదు ♦ పలికినంతఁ
బొడురాకాసు లేవంకఁ ♦ బరఁగువారొ
యి మ్మరయ కీయమయ నెట్టు ♦ లెంచునొక్కొ
యేగతి మెలంగవలయునో ♦ యెఱుకపడదు. —౧౧౬

క॥ చి త్తము చెడియుండుట నీ, యు త్తమ నమ్మి ననఁ బోల ♦ దూరకె చనినఁ
మి త్తికిఁ బొల్పడు నిజ మీ, యొ త్తిడి గడువంగ నైన ♦ నొం డరయ నగుఁ.

తే॥ ముగుద కీరాత్రి కడచన ♦ మొనయకున్న
యంతలోనన నె యూఱట ♦ నందఁజేయ
నైతినేని ఘాతుకుఁడ నే ♦ నౌదు శ్రేయ
మెన్ని తెఱఁగులనేనియు ♦ నెడయఁ గలదు. —౧౧౯

క॥ కావున నీరక్కైస లే, భావంబున నైనఁ దలఁగఁ ♦ బాఱు టరసి యీ
భావిని సంభావించెద, భావికచరితుండు రాము ♦ పావనకథఁగఁ. —౨౨౦

సీ॥ సంస్కా రయోగపర్శి♦సక్త యీ వాక్య-నఁ, బలికిన నిమ్నాత♦భయము గదుర
నీతండు రావణుం♦డే యగు మాయావి, యెన్నిరూపులు గొనఁ♦డింత కనుచు
నఱచిన నీజంత♦లదరిపాటున నన్ను, ముట్టడింత్రో యనర్థ♦మూలముగను
రక్కసునకుఁ దెల్పి♦రట్టు గావింతురో, యెట్టులైనను జెడు♦నెల్లజతన
మీయమకునేని నాకేని♦నెగ్గుఁగూర్చ, నబ్ధి గడువంగనీక త♦న్నాఁగ నెంత
లైనఁ జేయంగఁ జాలుదు♦రాన గలదె పాపకర్మ్మలు తలపెట్టు♦పనుల కెందు.

వ॥ అట్లగుటంజేసి. ౨౨౨

ఆ॥ నేఁటి పడినపాట్లు ♦ పాటఱిపోకుండ, నందఱికును దెలియ ♦ నైన బాస
కీ లెఱింగి రామ ♦ కీర్తనం బొనరింతు, నవసరంబు సుకృత ♦ మందఁజేయు.

క॥ అని పలుదెఱఁగుల తలఁపుల, యనువర్తనమున మెలంగి ♦ యట నిర్ణయ మి
య్యనువున నెఱింగి యొయ్యన, మునుకొనెఁ బలుకంగ దివ్య♦మునిసంస్తుత్యా!

ఉ॥ ఎంతకు లేదు దైవ మతి♦హీనమతు ల్వొలదిండిజంత ల
ట్లంతలు సేసియుం దిర్గిజట ♦ యూడిన యూనుడికిం దలంకి య
ట్లంత నొడళ్లు వైచి తెఱఁ ♦ గారయనీయని చొప్పుఁ గాంచ నొ
నంతకుఁ గూర్పఁ జాలె నుద ♦ యం బెనయుండె హరీందు(ఁ డింకిటఁ. ౨౨౨

క॥ తేనియ దాగిష్టాదర్గివమున, మానుగ సమకూర్చి నట్లు♦మలయించె సమా
ఖ్యానము రాముని చరితము, తో నవరసభృతి నతఁడు వ♦ధూజనతిలకా.

—♦ హనుమంతుఁడు రామకథను వినుచుట. ♦—

సీ॥ కలఁడు మహారాజు♦కల్యాణగుణవార్ధి, దశరథుం డుపమిత♦దశరథుండు
రథకుంజరాశ్వవి♦రాజితుం డురుకీర్తి, ఋజుభావసంశిక్షితుఁ♦డిత్థచరితుఁ
డమలశీలుఁడు దేవ♦సముఁడు రాజర్షుల, యందు మేటి పురంద♦రార్చితుండు
చక్రివర్తికులపరి♦శస్తుం డహింసాప, రుండు సత్యపరాక్ర♦ముండు సదయుఁ
డనఘుఁ డిక్ష్వాకువంశ సా ♦ వనుఁడు శ్రీస
మృద్ధుఁడు సుఖపరిదుఁడు సుఖి ♦ యేకధన్వి
యతఁడు పొగడొందె ధరణి ధ ♦ రాధినాథ
మహితహారాళినాయక ♦ మణి యనంగ. ౨౨౨

ఉ॥ ఆతని యగ్గిపుత్రుఁడు మ ♦ హాత్ముఁడు చందనిభాననుండు ప
ద్మోతనతేజుఁ డాత్మవిదుఁ ♦ డూర్జితుఁ డంచితరామనామవి
ఖ్యాతుఁడు ధన్విమూర్ధమణి ♦ కాతరరక్షకుఁ డస్తతంద్రిఁ డు
ర్వీతల మెల్ల సర్వధని ♦ వ్రేఁగన కొక్కఁడె తాల్పుఁ బొల్పడుఁ. ౨౨౪

తే॥ తనదు ధర్మ్మవుఁ గాపాడు♦తరమ కాక, యఖిలధర్మ్ము ల్వాసింప♦నతఁడె చాలు
స్వజనరక్షణ మని కాక♦సకలజీవ, రక్షణము సేయు సర్వవి♦చక్షణుండు. ౨౨౫

ఆ॥ సత్యసంధుఁ డనుచు ♦ స్వగురుం డనుచు వృద్ధుఁ
డనుచు నృపతి పలుకుఁ ♦ గొని వసించె
వనమునందుఁ బత్ని ♦ యనుజుఁడుఁ దనుఁ గొల్వ
సంగరమునఁ బ్రథిత ♦ సంగరుండు. ౨౨౬

క॥ అడవిని దిరుగుచు నుక్కఁడ, గెడపెను రక్కసుల బహువి♦క్షీణాకృతులఁ
మడఁచె జనస్థానంబున, దొడరిన ఖరదూషణాది♦దుష్టాశరులఁ. ౨౨౭

క॥ ఆజి జనస్థానం బటు, లాజనవందితునిచే ని♦హత మైన మృగ
వ్యాజమున వారి రావణుఁ, డోజ మొఱఁగి తోడితెచ్చె♦నుర్వీతనూజఁ. ౩౩-౨

ఉ॥ వా రటఁ బుణ్యశీల జన ♦ వంద్య ననింద్య ధరాజఁ గానమిఁ
ఘోరవనమ్ములం దిరిగి ♦ కుంఠితు లై కనఁగాంచి రర్కజుఁ
వీరుని వానరు న్మహిత ♦ వృత్తి నతండును వేఁడ సఖ్యముఁ
ధీరుఁడు రాముఁ డందికొ నె ♦ దివ్యలు మే లన నగ్నిసాక్షిగాఁ. ౩౩

క॥ ఆసుగ్రీవున కొసఁగెను, వాసవసుతు వాలిఁ గూల్చి♦వానరరాజ్యం
బాసుకృతి రవిజుఁడును సీ, తాసతి నెమకంగఁ బనిచెఁ♦దద్దయుఁ గవులఁ. ౩౪

తే॥ వెదకుచున్నారు వా రిప్డు♦విశ్రుతముగ, నాల్గు చెఱఁగుల నేలతో♦నను చుదెసల
నేను సంపాతి దెలుప ము♦న్నీరు గడచి, కంటి సీమె నిచటఁ బుణ్య♦కలనవెలయు.

ఆ॥ ఎట్టి రూపు కలిమి♦నేచాయ నేసిరి, నింతి జాడ దెలిపె♦నినకులీనుఁ
డిమ్మహానుభావ♦నియ్యెడఁ గనఁగంటి, నట్టి లక్షణంబు♦లనువుపడఁగ. ౩౬

క॥ అని పలికి మిన్నకుండెను, వనచరవరుఁడు నిమివంశ♦వర్ధని విని నె
మ్మనమున విస్మయమునఁ దో, గెను శ్రుత మయ్యె నెటొ రామ♦కీర్తనమనుచున్.

సీ॥ ముంగురు లైనగొన్న♦మొగ మెత్తి యల్లన, నిగుడించు మార్గినికై♦నేమ మెసఁగ
దెసలవంకకుఁ దార్పఁ♦దివురు చిత్తమ్మున, రమణు నేకట మించు♦రమణ దనరఁ
గ్రిందుమీఁ దనరాక♦కీలొక్కల్పు నెట్టన, నద నెఱఁగిన జాడ♦యనువుపడఁగఁ
గోర్కి వీసరవోక♦గొనకొన్న విన్నపై, నిలువరించు విరక్తి♦నెలపుకొనఁగ
గాలినుడి కిట్లు సతిచూడ్కి♦గాసిపఱిచె, మేలివార్తకిఁ కెమ్మోయి♦మెలఁగునదియొ
ధవుని తవులున నెద్దియుఁ♦దద్ద మఱతు, రంగన లనంగ నగును బ♦ద్మాయతాక్షి.

తే॥ రామచరితామృతమ్ము సా ♦ రస్య మింత
చెవికి సోకినమాత్రిన ♦ చిన్నరుఁబోఁడి
చిగురు పుట్టించె జడనొందు ♦ చిత్తమునకు
మోటు లిగురించు నను మాట ♦ మొదలిమాట. ౩౯

క॥ అసదృశ మగు నానంద, మ్ము సతీమణి చిత్తసీమ♦మొనసియు బోధో
ల్లసనమునఁ బొసఁగు వలనున, వసంస్తుతం బయ్యె నిక్క♦మరయమి నగజా.

ఆ॥ మఱియు వంజులమ్ము ♦ మార్గినిఁగొమ్మను జూడ్కిఁ
జొనిపి కొమ్మ నెఱపు ♦ శోధనమున

నిగురుగముల నడుమ ♦ నిమిడియున్నట్టి యా
పిన్నకోఁతిఁ గాంచెఁ ♦ బృథునితంబ! ౨౪౧

మ॥ ఉదయం బందెడు భానుబింబమున నౌ ♦ నోజ న్మొగం బొప్ప వి
ద్యుదతికాంతికి మేని కాంతు లెగువ ♦ ద్దోతస్ఫుర ల్లన్నులం
బొదల న్వేష్టితనిర్మలాంబరుఁడు నై ♦ పొల్వారు నమ్మేటి న
మ్మొదలౌ కాన్పునఁ గాంచి విభ్రమదశా ♦ మూర్ఛాసమాకాంత యై.

క॥ ఆతతభయకంపంబుల, నాతనిఁ గనలేక కాంచి♦యతిభీమం బీ
ద్యోత మనుచు రామస్మర, ణాతిత్వరితాత్మవృత్తి♦నలమటపడుచున్. ౨౪౩

ఉ॥ అల్లన నేడ్చుచు న్మఱుల ♦ నాతనిఁ గాంచి గతాసుకల్ప యై
మెల్లనఁ దెప్పిటిల్లి నుడి ♦ మేల్మికి నెట్టన నూఱడిల్లుచున్
మల్లడిగొంచు వృత్తు లతి ♦ మాత్రముగాఁ దలయెత్తఁ జిత్తమం
దల్లలితాంగి తర్కమున ♦ నత్తమిలందొడరె న్మనస్వినీ! ౨౪౪

సీ॥ ఇట్టికోఁతినిఁ గాన♦మెన్నఁడేనియు నింత, లనరాని స్ఫురణలఁ♦దనరఁ గాంచి
పిన్నపిచ్చుక యంత♦లున్నవాఁ డిమ్మొయిఁ, బలుక నేర్చునె యొండు♦పరిశ్రియమున
నొప్పారుచున్నాడు♦యుక్తం బయుక్త మం, చేయూహ యునుఁ దోఁప♦దింతవట్టు
స్వప్న మో యియ్యది♦జాగరంబో స్వప్న, మెట్లు కల్గును సుప్తి♦హీన నైన
నాకు నద్దియ యైన బ♦న్నంబ కాక, మేలె కలలోనఁ గపిఁ గాంచి♦మేలుగొనిన
రామలక్ష్మణులకు బంధు♦రాజి కెలమి, సురలుమేకొండ్రుగావుత♦శుభము లిడఁగ.

ఆ॥ ఎల్లసౌఖ్యములకు♦నిక్క మై చొక్కువా, రలకె తక్క ముప్పు♦లలముకొనఁగ
మేను మఱచి నిద్రి♦మేకొన నెట్లగు, నన్నఁబోటిజనము♦నకు జగమున. ౨౪౬

ఉ॥ పార్వణశర్వరీశ్వరవి ♦ భాపరిభాసిశుభాననంబు నా
సర్వధనంబు వీడఁగని ♦ సంయత నై గతి దక్కి చిక్కి పా
పోర్వి బడల్పడంగ ధృతి ♦ యొప్పునె యొప్పుల కుప్ప లైన య
ప్పూర్వకథ ల్దలంచి మదిఁ ♦ బొక్కఁగ నెక్కొనును నేఁటిదుర్దశ. ౨౪౭

సీ॥ తలఁతు మత్ప్రాణేశ♦తత్త్వంబు చిత్తంబు, తల్లడం బెడలింపఁ♦దవులు వెనిచి
రహి నింతు శ్రీరామ♦రామా యనెడు సోన, జిహ్వా కేదోసమ్ము♦సేరకుండ
వివరింతుఁ దద్యథా♦వృత్తవృత్తంబుల, నఖలేంద్రియాప్యాయ♦నాంచితముగ
నర్పింతుఁ దన్మయం♦బై పొంగ నెమ్మేను, తత్పదం బని యన్య♦దశ తలంగ
నిరువు రాత్మభవుల చేత♦లిట్లు సేయఁ, బరఁగు తద్గతసర్వా♦వపరిసక్తి
శ్రుతికి దృష్టికి వింతలు♦చూపలేదొ, దూత యన వీని సృజియించి♦తోరముగను.

క॥ కావున మనోరథం బే, యీావలనున నిట్టిరూప♦మెనసె నని మదిఁ
భావింతు నదియుఁ బనుపడ, దీవిధి నితఁ డెమటి నిక్క♦మెఱిఁగివచింపఁ 3౮౯

ఆ॥ వందనము లొనర్తు♦వాచస్పతికి వజ్రి, కగ్ని కట్టు లాస్వ♦యంభునకు
నేమి పలికె నిప్పు♦డీవ నేచరుఁ డింత, యలఁతిఁబోక తథ్య♦మగునుగాత. 3౯0

క॥ అని నెమ్మి వెలయ నిమ్ముగ, వనజాయత నేత్రి నొడువ♦వారని కుతుకం
బినుమడిగ విద్రిమాభా, ననుఁ డతఁడు ద్రిమంబు డిగ్గి♦నమ్రిం డగుచుఁ.

ఉ॥ సన్నిధిఁ గాంచి జాలివడి ♦ సాగి కృతాంజలి యై వినీతియై
బెన్నిధిఁ గన్న పేదవహిఁ ♦ బెం పెదనింపుచు సత్స్వభావసం
పన్నుఁడు మారుతాత్మజుఁడు ♦ భావినితోఁ బలుకందొడంగె న
భ్యున్నతి తెన్ను సూపు మధు♦రోక్తుల కాయమ హార్ష మందఁగఁ. 3౯౧

—♦ హనుమత్సీతాపరిసంగోక్తులు. ♦—

సీ॥ ఇంతి! యేధన్యుని♦యిల్లాలవో తెల్పు, మాపు గట్టితి వేల♦మంగళాంగి!
చెట్టుకొమ్మకుఁ జేయి♦చేర్చి తేమి లతాంగి!, యేకతమ్మునఁ జింత♦లింత లొదవె
నోయనిందిత! కార్శ్య♦మొంది తేనియతియై, నిట్టూర్పు లేమంచు♦నెఱి పె దిట్లు
వేఁడినీ రొదవెడు♦వెలఁది! కన్దమ్ములఁ, గల్యాణి! నెమ్మేని♦గాసిపఱు తె
నీవరుంధతివో శచి♦వో వృషాంకు, సతివో రోహిణివో సర♦స్వతివో సిరివో
కిన్నరసురాసురాశుగ♦పన్నగాధి, రాజపదముల నెం దభి♦రామ వైతో. 3౯3

క॥ కొడు కెవ్వఁడు మగఁ డెవ్వఁడు, పడఁతిరొ! జనకుం డెవండు♦భ్రాతయు నెవ్వం
డడిగెద నాయెడ నీ నెన, రెడలఁగనీ కెఱుకపఱుచు♦మింతయు నాకుఁ. 3౯౪

క॥ దేవాంగన వని తలఁచెద, భావిని! యనుభావ మెడఁద♦భావించి నృప
శ్రీవిలసిత వని యెంచెదఁ, బావనచిహ్నములు కొన్ని♦ప్రికటము లగుటఁ.

తే॥ భూమిసంస్పర్శమున నూర్పు ♦ వుచ్చుకతన
బొప్పవారినిమేషము ♦ ల్పరఁగుచుంటఁ
గనుల మేలనమున నూహ ♦ గాంతు మనుజ
వంశమణి నీ వగుదు వంచు ♦ వామనయన ! 3౯౬

ఆ॥ మొఱకు రావణుండు♦మొఱఁగి జనస్థాన, మందు నుండఁ దెచ్చి♦నట్టి సీత
వైన నీకు భద్రి♦మగుఁగాత నాతల్లి!, తెలుపు మింతవట్టుఁ♦దేటపడఁగ. 3౯౭

క॥ అతిమానుష మగు రూపం, బతిదైన్యస్థితి తపోని♦యతి సద్భావో
న్నతియుఁ దెఱఁ గిట్టి దన నా, మతి నెంచెద నీవు రామ♦మహిషి వటంచుఁ.

ఆ॥ అని విసీతి దనర ♦ హనుమ పల్కిన పల్కు-
లాదరమున విని పి ♦ హర్ష మంది
రామకీర్తనమున ♦ రహి మించు నెమ్మది
తో వచించె నామె ♦ తోయజాస్య! ౨౫౯

సీ॥ నిమివంశపావనుం♦డమలపరిబోధుండు, జనకుండు జనకాఖ్య♦జనవిభుండు
రాజసింహుండు వి♦రాజమానయశుండు, శ్వశురుఁ డాథ్యుం డగు♦దశరథుండు
కల్యాణగుణనిధి♦కారుణ్యపాథోధి, పౌరిణేశ్వరుఁడు రాము♦భదరిదేవుఁ
డవనిపైఁ బుట్టితి♦నవని కన్నియ నాఁగ, సీతాభిధానని♦ఖ్యాతి దనర
మొనసి పండ్రెండు వత్సర ♦ మ్ములుఁ బ్రీసత్తి
నేనుఁ బ్రియుఁడును నెవ్వారి ♦ కేని నంద
రాని సౌఖ్యమ్ము లందితి ♦ మానతారి
కీర్తనీయసమృద్ధి సా ♦ కేతమునను. ౨౬౦

తే॥ పరిజలు లొగడ గురుం డుప ♦ పత్తి నెఱుప
విభునిఁ బ్రిభుఁ జేయఁ దలపెట్టె ♦ వృద్ధరాజు
తదభిషేకసన్నహనంబు ♦ తద్దఁ గాంచి
దేవి కైకేయి మదిఁ గడుఁ ♦ దీవరమున. ౨౬౩

క॥ మును నా కొసఁగిన వరయుగ, మున రాముని వనికిఁ బనుపు♦ము ధరిత్రికి మ
త్తనయుని విభు నొనరింపుము, జనవర! గతి గనుము సత్య♦సంథత తనర.

తే॥ అన్నపానేచ్ఛ మున్నగ ♦ నసువు లెడపఁ
జూతుఁ గా కటు ఘటియింపఁ ♦ జూడవేని
ననిన దత్తవరుం డతఁ ♦ డలికి సత్య
ధర్మముల నొండు వీడంగఁ ♦ దరముగామి. ౨౬౩

క॥ సంతాపమునం బొరలుచు, సంతానజ్యేష్ఠు రాము ♦ సర్వప్రియు న
త్యంతముదావహు వేఁడెను, బంతము చెల్లింపఁ దనదు ♦ ప్రాజ్ఞత వెలయన.

సీ॥ అమ్మహామహు పట్ట-♦యభిషేచనముకన్న, మే లంచు నెమ్మదిఁ♦గీలుకొల్పఁ
దండ్రి యానతిఁ జతు♦ర్దశవత్సరమ్ములు, వనమునఁ జరియింపఁ♦బ్రీతిన నెఱపె
నోర్పుతోఁ బినతల్లి♦మొసఁగిన వల్కల, మ్ములు దీక్ష కైకోలు♦మొనయఁ దాల్చెఁ
దనతల్లి వల దన్నఁ♦దత్త్వంబు నెలకొల్పి, మెప్పించి యాయమ♦మెప్పు వడసె

నొసఁగు నొరులకుఁ దా వేఁడఁ ♦ డొదిఁగి యొడ్డ
నపి్రయమ్ముగఁ బలుకఁబోఁ ♦ డరులతోడ
నైన ధర్మ్మనకు సాటి ♦ యునఁ బసుఱుల
రామచందు్రండు సత్యప ♦ రాక్రముఁడు. —౨౬౫

ఆ॥ తన్ను గురులయొద్ద ♦ దయితుండు నిలు మన్న, నిన్ను విడచి బి్రదుక ♦ నేర నంటి
నతనిఁ బాసినట్టి ♦ యుదనున నది స్వర్గ, మేని నెలవుకొనఁగ ♦ నిచ్చ సొరమి.

క॥ మిత్రాభినందనుఁడు సౌ, మిత్రి మహాభాగుఁ డెలమి ♦ మేకొనఁ దన సౌ
భ్రాత్రము వెలయఁగ భ్రాత్రను, యాత్రుం డై తరలె వల్క♦లాంచితుఁ డగుచున్.

ఆ॥ కడఁగి మువ్వురము పి్ర♦కాండమ్ము దండకా, రణ్యమున వసించి♦రాణఁ దనరు
చుండఁ జెట్ట పొలసు♦దిండి న న్నిటఁ దెచ్చె, నండబాసి వార♦లడవి కరుగ.

క॥ ఉండును జీవిత మింకిట, రెండు నెలలదనుకఁ దనకు ♦ రేది్రమ్మరిఁ జేఁ
డొం డరయక వలనునఁ దన, తిండికి వధియింపుఁ డనియెఁ ♦ దెఱివలఁ దోడన్.

క॥ మన్నాథు వార్త వడయుమి, మన్ననఁ జెడి యునికి ముక్తి ♦ మార్గము లేమిన్
మున్నె తన మేను దొరఁగఁగ, నున్నా నేను దటి యట్టిఁ ♦ డొదవెడునేనిన్.

ఆ॥ అనుచుఁ దనదు వార్త ♦ యార్త యై యద్దేవి
వివర మొప్పఁ దెలుప ♦ విని హరీందు్రఁ
డామె నూఱడింతు ♦ నని యిట్టు లనె నయ
మ్మును వినయము మధుర ♦ ముగ మృగాక్షి ! —౨౭౧

—♦ హనుమంతుఁడు సీతాదేవికి శ్రీరామచంద్రుని యుదంత మెఱిఁగించుట ♦—

తే॥ అమ్మ ! కుశలము రామున♦కడిగె నీదు, నేమ మధిపుని యానతి♦శిరమునందుఁ
దాల్చి వచ్చితి దూతకృ♦త్యమ్ము నెరప, వినుము తద్వాచికార్థము♦ల్వీను లలర.

క॥ నీదగు కుశలం బరయఁగ, వేదవిదాంవరుఁడు వేఁడె ♦ విజ్ఞానకలా
శ్రీదయితము లవ్యాక్యము, లాదృతిమెయి వినుచు భాగ్య ♦ మందఁగ నయ్యెన్.

తే॥ పున్నెముల గని గొనముల ♦ పోనివు భద్రి
లక్ష్మణుఁడు నీకు నతి సేసె ♦ లక్ష్మ్మణుండు
కేలుదోయి శిరంబునఁ ♦ గీలుకొలిపి
యంతరభితాప మశపి్రపూ ♦ ర్ణాత్ము లనఁగ. —౨౭౪

క॥ నీమేలు వడయ నన్నయ, నేమమ్మున నిన్నుఁ గొలుచు ♦ నెతిగనఁ దమ్ముం
డీమెయి వనరాని తలఁపు, లామెతలుగ నిడిన నుడుల ♦ నందుము పేర్మిన్. ౨౭౫

క॥ అని పలుకు నతని పలుకుల, మనుకులసింహాముల మేలు ♦ మానుగ విని యు
వ్వనితామణి మై పులకలు, పనుపడఁ బ్రీతాత్మ యగుచుఁ ♦ బావని కనియెన్.

తే॥ బ్రీదికియుండిన హర్షమ్మునఁ ♦ పడయఁ గాంచు
నరుఁడు పెక్కేండ్లు గడువ నే ♦ నాఁటి కైన
ననెడు లోకోక్తి నాయెడ ♦ నర్థవతియ
యయ్యె నే మనవచ్చు భా ♦ గ్యంబు కలిమి. —22

క॥ అన్నా నీనుడివలన, న్మన్నాథుని సేమ మరసి ♦ మనఁగాంచితి నా
పన్నులకు నింతకన్ననుఁ, దిన్నని మే లనుచు నొండు ♦ దెలియఁగ నగునే. —23

చ॥ అని చన విచ్చి వేర్మి పెను ♦ పారఁగ మన్నన సేసి పల్కి న
య్యనఘు విదేహ రాజసుత ♦ నాతఁ డభీప్సితవాచికార్థము
ల్వినిచెడు వేడ్కఁ జేరఁ జన ♦ విహ్వలచిత్తత నెంచె మానవా
శనుఁ డిటు త న్మొఅంగ నొక ♦ చాయఁ గనం జను నంచు నాత్మలోఁ. —24

ఆ॥ అనఘువృత్తిఁ జనునె ♦ యక్కటా మాటాడ, దూతబుద్ధి వీని ♦ తోడ నిట్లు
దుష్టవర్తనమ్మున్మ♦త్తుఁ జరించెడువాఁ డ, టంచుఁ గొమ్మవదలి ♦ యవని నొదిఁగి.

మ॥ తను వీక్షింపక యున్నఁ గాంచి యతఁ డో ♦ తల్లీ! పరభ్రాంతి నం
దనుపై నెక్కొనసీక వందనములం ♦ దాత్పర్య మొప్పారఁ గొ
మ్మనవద్యుం డితఁ డన్న సాధ్వసము మై ♦ నమ్మానినీరత్న మొ
య్యన నిట్టూర్పులు వుచ్చుచు న్మధురవా ♦ క్యారంభ మై యిట్లనున్. —26

—♦ సీతాదేవి హనుమని రావణుని మాయగా దలచుట ♦—

సీ॥ మాయదారితనమ్ము ♦ మలసి వర్తించుట, భాగ్యమా యిద్దాన ♦ ఫలిత మేమి
మున్ను జనస్థాన ♦ మునఁ గొన్న యయ్యది. చాలదే యొండు వే ♦ సమ్మోఁకేల
యేడ్చువార ల నిట్టు ♦ లేడ్పింపఁగా నీకు, మూట గట్టుకొనంగ ♦ మొనయు నిద్ది
యున్నదానను నిచ్చ♦లుపవాసముల గ్రుస్సి, నా కీడు దలఁచుట♦నయము గాదు
రావణుఁడ వీవు గాకున్న♦ రాణదనర, రాము కథ లెల్ల నరసి పా♦రాయణంబు
నేయు మోపవ యేని నీ♦చెడుగుబుద్ధి, మాని యొండెడ కేగి స♦మ్మదము గనుము.

ఉ॥ నిక్కపుదూత నే ననుచు ♦ నీమది నిశ్చిత మేని మేల పో
చక్కగ రామనామసుధ ♦ చల్లుమ యుల్లము పల్లవింప నేఁ
డొక్కటి నిన్నుఁ గాంచినది ♦ యే మొద లేమొకో వత్సిమంబునన్
దక్కఁగొనంగజాలి తెడఁ ♦ దా నది వేగము కూల మట్లుగన్. —3

తే॥ ఇంతయే స్వప్నగతసుఖ ♦ మింతవట్టు
రాముఁ డొకదూత ననిచిన ♦ రాణ గాంచు
చుంటిఁ దమ్ముఁడుఁ దాను ని ♦ ట్లొలయ బ్రిదుకు
తెరువు వట్టెద నదియును ♦ దేటపడదు. అగర

తే॥ అభ్యుదయమున మేలిమి ♦ నందుచున్న
దాన నిట్లగునే స్వప్న ♦ దశను గ్రీఁతిఁ
గాంచువారల కిది మోహ ♦ గతియొ వాత
పైత్యవికృతియొ మృగతృష్ణ ♦ భంగియొకొ్క. అగ4

మ॥ ఎదిరిం దన్ను నెఱుంగు జాడ విశదం ♦ బి ట్లౌ నె యవ్వాని యం
దెదియేని న్దొరకొన్నఁ గావున శతుం ♦ డిచ్ఛాచరుం డల్పుఁ డ
మ్మదమానోద్ధతుఁ డైన రావణుఁడె యి ♦ మ్మాడ్కిం జొరంబాఱి నెం
చె దయాహీనులు రాక్ష సాధములకీ ♦ చెయ్వు ల్నవీనంబులే. అగ5

క॥ అని మిన్నకున్న నెటి య, య్యనిలతనూజుం డెఱింగి♦యనుపమరసనా
రనిహితరామకథానుథ, నినిచెం దచ్చిత్తవృత్తి♦నిర్మల గాఁగన్. అగ6

క॥ నాయమ్మా యిటు లెంచఁగ, నాయమ్మా! మగని మే ల్వి♦నంగద వమ్మా
నేయమ్మా విధికృతి ని, న్నే యమ్మానవపలాశి♦యిటఁ దెచ్చె ననన్. అగ7

సీ॥ ఎవఁడు తేజమ్మున♦నీ రేడు జగముల, నినుఁడువోలెఁ బ్రికాశ♦మెనయఁ జేయుఁ
గువలయమ్మున కెల్లఁ♦గూర్చు యశమ్మున, నెవ్వాఁడు శశికాంతి♦నివ్వటిల్ల
రాజాధిరా జన♦రాజిల్లు నేవాఁడు, సకలసంపత్తి వై♦శ్రవణు నట్లు
లాత్రివిక్రము నట్టిఁ♦డై విక్రమంబున, నలఁతి నెవ్వాఁడు లోక♦మాక్రమించు
నఖిలవిభవంబుల మహేంద్రుఁ♦ డై తనర్చు
సత్యమధురో క్తికలన వా ♦ చస్పతి యగు
మోహనాకృతిఁ గందర్పు ♦ మొనయు నెవ్వాఁ
డట్టి శ్రీరామవిభున కే ♦ నాశ్రీవుండ. అగ8

తే॥ నిచ్చలుఁ బ్రిసన్నభావంబు ♦ నెఱిఁ దలిర్చుఁ
దటిని గోపించు లోకము ♦ ల్తల్లడిలఁగఁ
దనభుజచ్ఛాయ సంశ్రీత ♦ తాప మడఁచు
నట్టివాఁడు సుమీ రాముఁ ♦ డనఘుమూ ర్తి! అగ9

తే॥ పొంచి యొకొ్కండు మెకముఁ ♦ గల్పించి రాముఁ
డెడ చనిన యంత హీనత ♦ నిల్లు సొచ్చి

యమ్మ! నినుఁ గొని తెచ్చిన ♦ యాతతాయి
తగినఫల మందఁ గన్నులు ♦ తనియఁ గాంతు. ౨౯౧

క॥ కొలఁదితఱిలోనె రావణు, జ్వలదగ్నులువోలె రామ♦సాయకములు వి
చ్చలవిడి దహింపఁదొడరెడుఁ, దలకొని తత్క్రోధమూరు♦తము వేరేపఁ.

సీ॥ అమ్మహాత్ముఁడు కోఁ♦యనుప నే వచ్చితి, నీసన్నిధికి మేలి♦నియతి దనర
నాయదృష్టము కల్మి♦నాతల్లి! జీవించి, యున్నదానవు దాన♦వోర్వి నొదిఁగి
నీతలంచిన యట్టి♦నెఱివాఁడ నేఁ గాను, నమ్ముమీ నాపల్క♦నంద్యచరిత!
యచిరకాలమున శ్రే♦యమ్ము లందెద వింకఁ, దలఁకఁబోకుము కష్ట♦దశ తలంగె
వార్త లెఱిగించి యిట నీదు ♦ వలను గాంచి
యధిపునకుఁ జెల్పి యాతని ♦ యార్తిఁ గెడపి
నేఁట రేపట వానరా ♦ నీక మెల్ల
కడ విడియింపఁ జూతునీ ♦ యెడఁదవొగడ. ౨౯౩

తే॥ భానుసూనుని సచివుఁడ♦నేను మారు, తాత్మజాతుఁడ హనుమంతుఁ♦డనఁ దనర్తుఁ
దల్లి! త్వచ్చరణము లాన♦దాశరథికిఁ, గింకరుండఁ దదాజ్ఞావ♦శంకరుండ. ౨౯౪

ఆ॥ దాఁటరాని నీదు♦దయితు నానతి నబ్ధి, దాఁటినాడ నల్ల♦దార్నుకొలము
మేటి శిరముఁ ద్రొక్కి♦మీటినాడఁ బదంబు, నేటిరేయిఁ గలయ♦నెమకినాడ.

క॥ నిన్ను స్మరింపని సమయం, బున్నదె రఘువీరులకు గు♦ణోన్నతుఁ డతిసం
పన్నుఁడు సుగ్రీవునకును, ద్వన్నిర్మలచరిత మెవరు♦పర్ణుతింప రటఁ. ౨౯౬

తే॥ వార లెల్లరు నీమేలు ♦ వలను గాంచు
చున్నవారలు నీనాథుఁ ♦ డున్నవాఁడు
ప్రాణములు నీయవియ కాఁగఁ ♦ బరఁగుచుఁట
నొండు సేయంగ నేరమి ♦ నోజ దక్కి. ౨౯౭

క॥ ననుఁ బంపుమమ్మ యెం డెద, నెనయింపకు మమ్మ వారి ♦ కెఱిఁగింపంగఁ
వినుపింపుమమ్మ కర్జ, మ్మనువొందఁగ నచటి తెఱఁగు ♦ లరసి గుణాఢ్యా! ౨౯౮

క॥ అని తీ రొప్పఁ బలుకు న, య్యనిలతనూభవుని ప్రతిభ ♦ కబ్బురపడి యు
మ్మనఁగలతిలకుల సేమ, మ్మను వొలయఁగ నరయఁ గలిగె ♦ నని మోదమునఁ.

—♦ హనుమపలుకులు నమ్మి సీతాదేవి రామలక్ష్మణుల చిహ్నము లడుగుట ♦—

మ॥ లలనారత్నము వాని భవ్యమధురా ♦ లాపంబులం దేటి వె
న్నెలఱేని న్నగు మోము చెల్వ మొలయ ♦ న్వీక్షించి నాయన్న! యే

కలన స్గంటివి రాము లక్ష్మణుఁ దప్పి ♦ క్యం బెట్లు నీ కబ్బె నే
వల నొప్ప న్నరవానరు ల్చెలిమిమై ♦ వర్తించిరో తెల్పవే. 300

—♦ హనుమ సీతాదేవికి రామ సుగ్రీవ సఖ్యాదుల నెఱిఁగించుట ♦—

ఆ॥ రాములక్షణములు ♦ లక్ష్మణుచిహ్నమ్ము, లెఱిఁగినంతవట్టు ♦ నెడయనీక
మఱిల నాకుఁ దెల్పు♦మా వానరోత్తమ !, సందియంబు గష్టద♦శయుఁదలఁగ.

మ॥ అనిన స్నాన మొసంగ వాయుతనయుం ♦ డమ్మానినీరత్నమున్
గని నీ వెల్ల యెఱింగి తత్త్వ మరయం ♦ గా రామరామానుజా
త్మనివేశంబులు పర్యస్తుతింపు మనుటఁ ♦ ధన్యత్వమున్ గాంచితిఁ
వినుమోయమ్మ ! వివేక మొప్ప వినుతు ♦ న్వేడ్కఁ దదర్థాళినుల్. 30౨

సీ॥ తమ్ముఁజేకులపోల్కిఁ ♦ దనరారు కనులవాఁ, డెల్లప్రాణుల మది ♦ కించువాఁడు
రూపున దాక్షిణ్య ♦ రూఢి ననీదృశుం, డరుఁదేజున నోర్పు ♦ నందుఁ బృథివి
బుద్ధి బృహస్పతిఁ ♦ బోలువాఁడు మహేంద్ర, వైభవుం డళులాభి ♦ వంద్యమానుఁ
డెఱుఁగును దనధర్మ్ము ♦ వెదిఁధర్మ్మవ్రుఁ బోల్చు, నితరుల స్వాజనుల ♦ నేకమతిని
నాల్గు కొలములఁ బాలించు ♦ నయము మీఱి
లోకమర్యాదఁ గాపాడు ♦ లోభ మెడలి
జరుపు సత్క్రియాచారప ♦ చారములను
రామచంద్రుఁడు మిథిలాధి ♦ రాజతనయ ! 303

క॥ అర్చితుఁ డర్చిష్మంతుఁడు, వర్చస్వి ప్రశస్తిపరుఁడు ♦ వ్రతనిరతుఁడు సా
ధ్వర్చారతుఁ డతఁ డాగమ, చర్చాసముపేతయోగ ♦ శాలి సుశీలా ! 30౪

తే॥ బ్రాహ్మణోపాసనంబునఁ♦బ్రథితిఁ గాంచెఁ రాజవిద్యల విద్యల♦రాణఁ దనరు
శీలవృత్తశ్రుతంబులఁ♦జెనయ నేర, రాపరంతపు నెవ్వారు♦నవనితనయ ! 30౫

క॥ వేదములు యజుర్వేదము, వేదాంగము లట్టు లస్త్ర ♦ వేదమునఁగళ
ల్నీదయితువలని వనఁ దగు, నాదేవమయాత్మఁ బొగడ ♦ నలవియె సాధ్వీ.

క॥ ఎగుభుజములు గలవాఁ డతి, యుగబాహుఁడు కంబుకంఠుఁ♦ డురుహనుఁడుసమా
త్మగసువిభక్తాంగుఁడు నగు, మొగము సిరి న్మశి మరుండు ♦ మోహనలీల.

తే॥ తామ్రరేఖలతోడి మే♦ల్లళుకులక్ష్మి, వెడఁదకన్గవఁ గనుపట్టు♦ విభునియందు
శ్యామలస్నిగ్ధతనుకాంతి♦జతపరితాప, మోజ దుందుభిధ్వని తెల్పు♦నుత్పలా క్షి!

తే॥ మూఁడుతావ్రుల దిట వగు ♦ వాఁడు మూఁట
నగుఁ బ్రిలంబుండు మూఁడిట ♦ నగు సముండు

నొప్పి మూఁడింట మూఁడింట ♦ నున్నతత్వ
తామ్రితల స్నిగ్ధగంభీర ♦ తల నతండు. 30౯

ఆ॥ వాని కంఠసీమ♦వఱిలు రేఖాత్రయి, మూఁడు లక్షణముల♦మొనయు శీర్ష
మవయవమ్ము లతని♦కగు మూఁడు నవ్రుమ్ము, లట్లు నాలు గొప్పు♦హ్రాస్వములుగ.

క॥ నాలుగు నవవేర్లి కళలు, ఫాలమ్మునఁ బాదములను♦బాణితలముల
న్నాలుగు నాలుగు రేఖలు, లీలావతి! యతనిభాగ్య♦లీలలఁ దెలుపున్. 3౧౧

ఆ॥ సర్వసముఁ డటన్నఁ ♦ జాలదే సమత నా
ల్గవయవముల జతల ♦ నమరుచుండు
మొనయు నున్నతత్వ ♦ మునఁ జతుష్కోష్ణత
నున్నతుండు గామి ♦ యొకటఁ గలడె. 3౧౨

క॥ రమ పదునాలుగు సంస్థా, నముల జతల సమ తసమత♦నాయుఁడె యను నా
ల్గమరును శుభలక్షణములు, రమణీమణి! రాము దంత♦రమ్యపదమునన్. 3౧3

సీ॥ నాలుగు శుభగమ♦నము లొప్పు నమ్మేటి, కురుపులు హానునాసి♦కోష్ఠతలము
లవయవస్థానంబు♦లైదు సుస్నిగ్ధంబు, లఖం గాత్రిము సత్క♦లాంచితమ్ము
దీర్ఘమ్ము లేనిమిది♦దేశము ల్పద్మము, ల్పది బృహద్భావా ప్తిఁ♦బది తనర్చు
నుభయవంశవిశుద్ధుఁ♦డున్నతుండాతఁ♦టఁ, దొమ్మిదింటను హ్రాస్వఁ♦డమ్మహితుఁడు
మూఁడిటఁ బ్రసిద్ధుఁ డొనరించు ♦ మూఁడుతఱుల
వెలయు పురుషార్థములు మూఁడు ♦ విశ్రుతముగ
దేవుఁడో దేవకల్పుఁడో ♦ తెలియరాదు
రాముఁ డతిలోకచరితుఁడో ♦ రాజవదన! 3౧౪

ఆ॥ ప్రభుఁడు సత్యధర్మ ♦ పరుఁడు శ్రీమంతుఁ డా, దానదానసంవి♦ధానరతుఁడు
దేశకాలసద్వి♦ధిజ్ఞుండు సర్వలో, కప్రియంవదుండు♦కలికి! యతఁడు. 3౧౫

క॥ అనురాగమునను రూపున, ననుగుణగుణలక్ష్మిఁ దద్వి♦ధాంచితుఁ డగు న
య్యనుజుఁడు సౌమిత్రియుఁ దా, ననుగతసౌవర్ణవర్ణుఁ♦డను భిద వెలయన్. 3౧౬

తే॥ అమ్మహాత్ముల తోడి సౌ ♦ హార్ద మొదవఁ
గపివరేణ్యుఁ డర్కజుపాలి ♦ కలిమి వెలయ
నమ్మ! నీజాడ లరయ వా ♦ రడపిఁ బట్టి
కడఁగి యేతేర బుశ్యమూ ♦ కంబు దరిని. 3౧౭

ఆ॥ ఆచికొనియె వాలి♦యతిబలశాలి య, యుక్త మనక యనుజు♦యువతి బలిమిఁ
గలిమితోడఁ గూడఁ♦గాదర్యమున నింద్రుఁ, డిడిన వరము గరువ♦మెసఁగఁజేయ.

క॥ ఆస సెడ నతఁడు తఱుమఁగ, నాసుగీవుండు తిరిగె♦నన్ని దెసలఁ జి
ద్భాసితుఁడు మతంగాశ్రిమ, వాసమున ష్ఠిలిచెఁ బ్లవగ♦వర్యుఁడు పిదపఁ. 3౧౯

క॥ అమ్మునిశాపవశమ్మున, నమ్మనికిం జెరయనేరఁ♦డైందిరి యది నిమి
త్తమ్మగ నేము గొలువఁ దా, సమ్మతిమై నుండు సవిత్ర♦సంభవుఁ డచటఁ.

సీ॥ తపము రూపున మించు♦తాత్పర్య మొలయించు, వల్క-లాజినముల♦వలను మిగుల
నల కపర్దికిఁ జుట్ట♦లని చుట్టుకొని జటా, మండల మ్మొకవింత మహిమ♦దెలుప
నీరేడుజగముల♦నేలఁజాలినవారు, వీరంచుఁ దూఁపులు♦విండ్లు నొడువ
బీరమ్ము సారమ్ము♦బిరుదు లిట్టి నటంచు, దెస లాకగొను మేటి♦తేజ మనఁగఁ
దనరి ఋశ్యమూక♦ధరము చేరువ దారిఁ, జేరఁ గవియువారి♦సిరికిఁ దలఁకి
వాలి యనుప వచ్చు♦వార లం చరయంగ, నన్నుఁ బనిచెఁ దపన♦నందనుండు.

క॥ ఏ నరిగి వారి కెఱిఁగి త, దానతి సుగ్రీవు చరిత♦మటు వినిచి తదా
ఖ్యాన మరసి తన మూఁపుల, పై నెలకొనఁ జేసి కొండ♦పై నిలుపుటయున్.

ఆ॥ తత్త్వ మెఱిఁగి తరణి ♦ తనయుండు తా రాచ
కొలమువారి కొలువు ♦ గోరికొనియెఁ
జన వొసంగె విభుఁడు ♦ జరిగెఁ బరస్పరా
శ్వాసపూర్వకపరి ♦ సంగములును. 3-౩3

క॥ ముడివైచి నీవు విసరిన, ముడియం గల సొమ్ము లెల్ల ♦ మొనయించిన రా
ముఁడు మే నెఱుఁగక సోలెను, తడఁబడి యవి వ్రాల నిడితి♦దయితుని వ్రేలన్.

ఆ॥ ఊఱడింప నాతఁ ♦ డొక్కింత దేఱి నీ, తొడవు లెత్తి తనదు ♦ తొడకుఁ దార్చి
దేవనిభుఁడు విభుఁడు ♦ దేవి! తాఁ బరిదేవ, నం బొనర్చె నే మ ♦ నంగవలయు.

తే॥ భూషణస్థానమారుత ♦ స్ఫూర్తిఁ జేసి, త్వద్వియోగాగ్ని దీపింపఁ ♦ దరణివంశ్యుఁ
డగ్నిపర్వత మట్టిఁడ♦యయ్యె మేన, మితికి మీఱిన తాపంబు ♦ మెయికొనంగ.

క॥ ఒడలున నవి గదియించుచు, బడలుచు భూమిపయిఁ బడుచుఁ ♦ బరికింపుచుఁ దా
నడలె నతఁడు చిరకాలము, బడఁతీ! నీవలని ప్రేమ ♦ భర మల్పంబే. 3౨౭

ఆ॥ కంప మొందె భూమి ♦ కంపంబున శిలోచ్చ, యంబ పోలె దశర ♦ థాత్మజాతుఁ
డగ్న్యగార మయ్యె♦నతని మే నురుశోక, మగ్గలంబు గాఁగ ♦ నడరుటయును.

ఉ॥ ఇంచుక యేనిఁ దన్మతికి ♦ నింపవ యింపవు భూషణావళిం
గాంచియుఁ గాంచనాంగి నినుఁ ♦ గానఁగఁ గానమి రమ్యకాననా
భ్యంచితభృంగగీతులు శు ♦ కాలపనంబులు కోకిలధ్వనుల్
సంచిత కేకిలాస్యములు ♦ సారసశోభినులా సరోజినుల్. 3-౩౯

క॥ కన్నుల నీ రొలుకఁగఁ దా, నన్నకు నూఱుట ఘటింతు ♦ ననె లక్ష్మణుఁ డా
యన్నకు మున్నడి హారిపతి, యు న్నేనుఁ బ్రబోధవాక్పటి ♦ యు క్తి మెలంగన్.

తే॥ భూషణమ్ము ల మనుకుల♦భూషణుండు, వేఱు వేఱుగఁ బొగడి ని♦ర్వేద మెసఁగ
న్యాస మొసరించె సుగ్రీవు♦హస్తమునను, నిన్నుఁ బాసినకతమున♦నేర మెంచి.

ఉ॥ అంతట భానువంశమణి ♦ కారవిసూనున కయ్యె బాంధవం
బింత యనంగరాని దయి ♦ యేణవిలోచన ! వాలిఁ జంప నీ
కాంతుఁడు త్వత్పదం బరయఁ ♦ గాఁ గపివర్యుఁడు వహ్ని సాక్షిగాఁ
బంతము లొప్ప వాకొనిన ♦ బాసలు బాసట లే తలిర్పఁగన్. 33౨

ఆ॥ కీలిఁ బోని యొక్క ♦ వాలమ్ము గీలించి, వ లిఁ గూల్చి తరణి ♦ వంశభవుఁడు
భానుసూను నపుడె ♦ పర్థితవానరరాజ్య, పట్టభద్రుఁ జేసి ♦ పరితిన నెఱపె.

ఉ॥ కొండలఁ బోని వానరులఁ ♦ గూర్చి మహాజసుఁ డర్కజుండుఁ దా
నిండుమనంబునం బనిచె ♦ నీకలతా వరయంగ వారు ది
గ్మండల మెల్లఁ దారె యన ♦ మానిని ! త్రిమ్మరుచున్నవార లీ
దండధరాశశోధనకుఁ ♦ దారొక్కను మర్కటవీరసంహతిన్. 33౪

క॥ ఏ మంగదు యువరాజు మ, హామహు వాలిసుతుఁ గొలిచి ♦ యరుదెంచితి మా
భూమిగిరిదుర్గకందర, ధామస్థలు లరసి డప్పి ♦ తెఱలి యలంపన్. 33౫

క॥ వింజము గువా సొచ్చి మహో, ర్తిం జెనయుచుఁ గంటి మొకట♦శ్రీమతి నోర్తుం
బెంజెడలదాని నాయమ, నెంజిలిఁ బాపి దరిసేర♦నెఱయించుటయున్. 33౬

ఉ॥ అందఱ మొక్క గీ మెనసి ♦ యూర్తుల మై పడరానిపాట్లు కే
మందితి మింతవట్టు ఫల ♦ మాఱడి పోయెఁ గపీంద్ర నానతిం
జెందిన కాల మందుఁ జనఁ ♦ జేటు దలంచును జేడు గాన నే
డిందె మొడల్లు వైచి చను ♦ కే వెర వంచుఁ దలంచుచున్నెడన్. 33౭

క॥ అంగదుఁడు సుహృద్భావో, పాంగశ్రీసన్నివేశ♦నాంచితసదయా
పాంగదు డిందఱి కొదవిన, యంగదకుం దెరలి డెంద♦మలమట పడఁగన్. 33౮

క॥ నీచరిత ముగ్గడింపుచు, నీచుని రావణునిఁ దిట్టు♦నెఱిని జటాయు
స్సాచివ్యము తన్మృతియును, వాచారంభణమున న్బ్ర♦వర్తిలఁ జేయన్. 33౯

ఆ॥ కొండలోయనుండి ♦ గొదకొను సంపాతి
యనెడు గృధ్రరాజు ♦ తనయనుజుని
వార్త విన్నయంత ♦ వడిఁ బఱతెంచి శో
కార్తుఁ డగుచు మాపై ♦ యత్న మరసి. 3౮౦

క॥ ఆరావణు నపకారము, హేరాళముగా నెత్తిం గి♦యిదె సీతాభా
మారత్నం బతని యశో, కారామంబందు నున్న♦దని తెలిపి చనన్. 3౮౧

చ॥ అట ముద మందుచుం జని మ ♦ హాంబుధి దాఁట నుపక్రమించి సం
కటపడు చిత్తవృత్తి దరి ♦ గానక దీనతఁ గుందువారి మ
ర్కటభటముఖ్యులం గని తి ♦ రం బయి వారలఁ దేర్చి యోజ నో
త్కట శతయోజనాయతముఁ ♦ గంధిఁ దరించి కడంక మేకొనన్. 3౮౨

ఆ॥ రేయిఁ బురము సొచ్చి♦రే దిగ్మ్మరీండగ్రి గే, హమ్ము లెల్లఁ దడవి♦యంతిపురిని
జేరి దేవతారి♦సిరిఁ బరికించి యి, చ్చోట నీయవస్థఁ ♦ జూడఁగంటి. 3౮3

మ॥ కలవృత్తం బెటిఁగించినాడఁ దిరమై ♦ కల్యాణి! నాపల్కు ప
ల్కుల మే లారసి భావికార్యగతి సం ♦ కోచమ్ము పోకార్చి ని
ర్మలభావమ్ము దలిర్పఁ గూర్మిమెయి సం ♦ భాషింపు మీ వెంచిన
ట్టులు గా దెల్ల శుభంబు లింక నొనఁగూ ♦ డు న్నీకు నీవారికిన్. 3౮౪

తే॥ కుశలు లై యున్నవారు ర♦ఘుపతిపేరు, లే నరిగి తెల్పినంతన♦యెలమి మీఱి
నీదు నిర్బంధ మెడలించు♦నెటిన యిటకుఁ, బరుగుదెంతురు వానరు♦ల్బలసి కొలువ

తే॥ శుభము నీ కగు నింకిట ♦ శోభనాంగి!
ప్రియసమాగమలక్ష్మి సం ♦ ప్రీతిఁ గాంతు
వసురుల వధించి జయ మంది ♦ యమరు లెల్లఁ
బొగడ నినుఁ గొని రాముండు ♦ పురముఁ బెరయు. 3౮౬

క॥ నీకు న్నీపతికిని హిత, మేకరణినయేనిఁ గూర్చ♦నెంచి యసు మ్మి
శ్లోకకుఁడ నై పడితిఁ బా, ట్లాకలితఫలంబు లయ్యె♦నవి జనయిత్రి! 3౮౭

ఆ॥ అబ్ధి దాఁటఁ గనుట♦యంతఃపురాంతర్వి, మర్శనమ్ము చెట్ట♦మలయనీక
నీదు దర్శనంబు♦నెటిఁ గూర్చె ఫలితమ్ము, యశము గంటి సుకృత♦మంది మంటి.

వ॥ దేవీ! మజ్జనకుండు కేసరిపరాక్రముండు కేసరి యను వానరేంద్రుండు కుంజరుం
డనువాని కొమరిత నంజనాఖ్యం బెండ్లియాడి యాయమయందు సుతోల్లా
సంబుఁ బడయనేరక వ్రతనిష్ఠమై నుండి యద్దేవిని వాయుభట్టారకు నుపాసింపం
బనిచి మునిగణప్రేరితుం డై గోకర్ణంబున కరిగి శంబసాదనుఁ డను దేవద్వేషిం
బరిమార్చిన దేవతలు సంతసిల్లి జగత్ప్రాణునిం బుత్తెంచిన నమ్మహానీయుని
ప్రసాదంబు వడసి సద్యోగర్భమ్మున మాయమ్మ నన్నుఁ గనియె నక్కతంబున

నాంజనేయుం డనం బరఁగితి నిందుండు వజ్రంబు వైవ హనువు భగ్నంబుగా
కుండుట హనుమంతుం డనం బ్రసిద్ధుండ నైతిఁ బదంపడి సూర్యునివలన నెల్ల
విద్యలం బరిగ్రహించి సుగ్రీవునకు సమాత్యుండ నై యిప్పట్టున రామకింక
రుఁడు నా నెక్కొనం గాంచితి నియ్యది నాదు వృత్తాంతంబు సముద్రకూలంబున
నారాకకై వేచియున్న యంగదాదివీరులకు సమ్ల్లాసం బొనరించుటకు రామ
లక్ష్మణసుగ్రీవాదులకు నీమే లెఱిఁగించి యవ్వారి వానరవాహినులతోడం
గూడం గొని వచ్చుటకుం ద్వరపడుచున్నవాఁడ నట్లగుటం జేసి. 3౯౯

క॥ నీచేర్పఁ దగిన మే లగు, వాచిక మేయదియొ దాని ♦ వలనుపఱుపఁగా
నోచందాగ్రినన! వేఁడెద, నీచుల కరయంగరాని ♦ నెఱి తెఱిఁగుపడఁ. 3౯౦

క॥ నాపలికిన తెఱఁ గారసి, యేపగిది వచింపఁ దలఁతో ♦ యిది మే లని నే
నీపనిచినయాపవలనున, నే పోయి హితమ్ము గూర్ప ♦ నెంచెద జననీ! 3౯౧

మ॥ అనుచుం బావని పల్కఁ. పల్కఁల తెఱుం ♦ గద్దేవి భావించి పా
వనుఁ డౌ నీతఁడు రాము దూత యను న ♦ ద్భావంబు హేతుస్థితిం
దనర న్నెమ్మది హర్షపూరితముగాఁ ♦ దాత్పర్య మొప్ప న్బ్రసా
దనవోల్లాసమునం దలిర్పఁ గని యా ♦ తం డంచితోత్సాహుఁ డై. 3౯౨

తే॥ రామనామాంకితంబయి ♦ రాణ దనరు, నంగుళీయక మిదె కొను♦మమ్మ! నమ్మి
మెలమి నీభర్త నాచేత♦నిచ్చి పంపె, నీదు గూడవ దొలంప నౌ♦నెఱి యెఱింగి.

మ॥ అని యర్పించిన నంది పుచ్చికొని నె ♦ య్యం బొయ్యన స్నిఱి న
వ్వానజాతాయతనేత్రి భర్తృపదభా ♦ వస్ఫూర్తి తద్భూషణం
బునఁ బెంపొంద నిమేష మొల్లని గుణో ♦ ద్భాతిక దృగైక్యంబు నె
ట్టన సంధిల్ల రసాలసత్వకలనా ♦ ధ్యత్వమ్ము శోభిల్లఁగన్. 3౯౩

సీ॥ విప్పారగన్నమ్ముల ♦ విరితేన లొలికెడు, కరణి హర్షాశ్రువు ♦ ల్గడలుకొనఁగఁ
దల లెత్తి ప్రియురాక♦తారాకణకై వేచు, తలఁపుల రహిఁ బుల♦కలుదలిర్ప
సంప్రీసాదనలక్ష్మి♦జానొందు నెమ్మోము, గ్రిహాముక్తపర్యేందు♦కలనఁ దనర
సింగారపుం గల్మి♦జెలొంది చెయ్వులు, సిగ్గుతో నొడికమ్ము♦చెలిమి నొడువఁ

బరవసమ్మునఁ జొక్కున ♦ భావితమున
భావిభావికసూచన ♦ పొల్చి వెలయ
ననిచె నుల్లాసమున నాథుఁ ♦ డనుప మనుప
నైన యడియాల మంది యా ♦ యమ శుభాంగి! 3౯౫

ఉ॥ అక్కునఁ జిక్కఁబట్టి మొగ ♦ మానఁ గదించి మెఱుంగుఁ జెక్కులఁ
జక్కని హా త్తికో ల్నెఱపి ♦ చల్లని తీయని పల్కు లెవ్వి యో
గుక్కిడితోడి నెయ్యమునఁ ♦ గూర్చి తనర్చెను గాంత కాంతునై
మక్కువ యంగళీయకము ♦ మన్ననఁ జెన్నలరారు చుండఁగన్. 3౫౬

ఆ॥ పారవశ్య మంత♦పనిజేసెఁ గాకున్న, మాన కెనయు సిగ్గు♦మలఁచి మమ్ము
నాఁడు గూర్చి తట్లు♦నేఁడు నాగొడవలు, దలఁచి తరలి తనునె♦తరళనయన.

తే॥ వ్రేలిపొత్తున ననిచితి♦విభునికడ ని, కేమి గతి నుంటివో యిప్పు♦డెఱుకపడదు
దేశము బాసి యియ్యెడ♦దేశమునకు, వచ్చి తే యనె నద్దేవి♦వామనేత్రి! 3౫౭

క॥ పాశ్చాత్య మెసఁగఁ బ్రియసం, దేశమ్మ మహార్ణ మిడె వి♦దేశ మెనసి యు
ద్దేశము దేశము తటి గని, యాశంస్యం డీతఁ డని మ♦హాహార్ష మునన్. 3౫౮

క॥ అద్దేవి వత్సలత్వం, బుద్ది యనఁగరాని దగుచు♦నొనరుపడఁగ సం
పద్దశ కాతఁడు నెమ్మదిఁ, దద్దయు నా మోద మెనయఁ♦దా నిట్లనియెన్. 3౫౯

సీ॥ నాయన్న! రావోయి♦నాజీవిత మొసంగి, తలఁతియే యిక్కార్జ♦మనువుపఱుప
నబ్ధి యోజనశత♦మతిలంఘన మొనర్చి, తెవ్వాఁడు సీయోజ♦నెనయఁగలఁడు
తలఁద్రొక్కితివ కాక♦దానవుం డొకఁ డేని, నోరెత్తఁగా నొంట♦నూల్కొనండె
మిత్తి యైనను జంకు♦మేకొంటివో యెట్లు, లాచెట్ట నగరున♦యందు మెలఁగ
నీవు వానరమాత్రుండ♦వే వివేక, నిధివి దేవతాత్ముండవ్ర♦నిర్ణయింపఁ
జాల కటు లంటిఁగాని నీ♦శీల మసదె, యనుచునే రాముఁ డంతంత♦లైన నిటకు.

తే॥ నినుఁ బరీక్షించియే పంపె♦నేత కాన, వత్స! నీతోడ భాషింప♦వలనుపడియె
నాకుఁ గుశలియె రాముండు♦నాకలోక, వంద్యుఁ డానుమితార్తినంద♦వర్ధనుండు.

ఉ॥ కూడిమియిక్క కోసలుని ♦ కూతురు నోమిన నోమునంట యా
ధారము నాదు జీవితల ♦ తాస్థితి కారఘువీరుఁ డాగుణో
దారుఁడు సత్యసంగరుఁడు ♦ దా నెట్టు రాముఁ డుపేక్ష సేసె ని
వ్వారిధిమేఖలం బ్రిళయ ♦ వహ్నియ నాఁగ దహింప నోపఁడే. 3౬3

తే॥ అన్నదమ్ములు సుర లొడ్డ♦నైనఁ బోర, పొడవడంతురకా యల్క♦లొడమెనేని
నాదు దురదృష్టమే కాక♦నాయవస్థ, యెఱుకపడకుండె నెమ్మోయి♦నింతవట్టు.

తే॥ ఏవ్యధకుఁ బాల్పడఁడుగదా ♦ యినకులీనుఁ
డన్న ! పరితాప మొందునే ♦ నన్నుఁ గూర్చి
దీనుఁడును భ్రాంతుఁడును గాక ♦ దిట్ట యగుచు
నెట్టి జతనంబులకు నైన ♦ నెనయఁగలఁడె. 3౬౫

క॥ మోహావశంబునఁ గృత్యము, లూహాకుఁ దేకుంటఁ♦జెడుట యొదవదుకద స
తౌనహార్దంబున మిత్రి, వ్యూహాము సమకూర్చు తలఁపు♦లుండెనె పతికిక్. 3౬౬

మ॥ త్రివిధోపాయవిమర్శనంబున మహా ♦ తేజంబున న్మిత్రియో
గవిధానంబున దేశకాలఘటనా ♦ కల్పంబున న్మత్రిభా
వవిచారంబున దైవపౌరుషకృతి ♦ వ్యాపారలక్ష్యస్థితిక్
బ్రివరుం డవ్విభుశ్రేషుషీకలన పా్రి ♦ ప్తవ్యంబుఁ జర్చించునే. 3౬౭

తే॥ తలఁచునే దేవతల నొంటిఁ ♦ దత్ప్రిసాద
మొలయునె పరివాసగతి నిట్టు ♦ లున్న నన్ను
మఱవఁబోవఁడుకద జగ ♦ న్మాన్యుఁ డాతఁ
డూహసేయునె తనసాధ్వి ♦ నుద్ధరింప. 3౬౮

ఉ॥ ఎన్నఁడుఁ గానఁబోఁడుకద ♦ యిమ్మొయి పిమ్మటి తన్నుఁ బాసి యే
నున్నవిధం బెదం దలఁచి ♦ యూఱట గాంచునె నిత్యసౌఖ్యసం
పన్నుఁడు రాముఁ డిట్లనెడు ♦ పాటునఁ గుందెద నయ్య యన్యథా
పన్నము గాదుగా విభుని ♦ భావము నాయెడ వాయునందనా ! 3౬౯

తే॥ భరతు కుశలంబు దెలియంగఁ ♦ బనుపునె యతఁడు
పనుచునే తోడుపడ భ్రాతృ ♦ వత్సలుండు
మంత్రిసంభృత మహిత భీ ♦ మపరిచార
యైన యక్షౌహిణి మదేత ♦ దర్థమునకు. 3౭౦

సీ॥ అన్న ! వానరనాథుఁ♦డనఘుండు సుగ్రీవుఁ, డే తెంచునే సైన్య♦మెనసి కొలువ
దంతనఖాస్త్రిలు ♦ ద్ధతు లగచరవీర, లుత్సాహమున కల్మి ♦ నున్నవారె
నామఱంది సుమిత్రి♦నోము గన్న ఫలంబు, దైత్యులఁ గూల్చునే♦దర్వ మెసఁగ
విభుని రౌద్రిశరంబు♦వేల్చునే రణభూమి, రావణు సబలు సు♦ర ల్నుతింప

మద్వియోగాప్తిఁ గృశియించి ♦ మవ్వ మెడలి
యున్న తన్ముఖాబ్జమ్ము ప ♦ యోజగంధిఁ
గాంతునే శుభకాలమ్ము ♦ కలిమి సద్వి
కాసభాసిత మగుచుండఁ ♦ గపివరేణ్య ! 3౭౧

తే॥ ధర్మ మని రాజ్యలక్ష్మ్యైఁ ♦ దవులు విడచి
ననుఁ బదాతిఁగఁ గొని వన ♦ మునఁ జరించు
నప్పుడేనియు శోకభ ♦ యార్తుఁ లెనయఁ
డాఘనుం డట్టు లున్నె యి ♦ య్యడలునందు. 3౭౨

తే॥ తల్లిదండ్రులయేని భాంధవులయేని, నెక్కు డనరాదు విభున కీయెడఁ బొసంగు
కూర్మిఁ బరికింపఁ దాన నీక్రూందశ జి, జీవిషఁ దనర్తుఁ గలదే మొక్రేయ మనుచు.

ఉ॥ దైవసహాయమే ననుచుఁ ♦ దావక వాక్కులన న్మహార్హ మా
నావిభుసేమముం దెలిపి ♦ నన్ను శుభాన్వితఁ జేసి నంచు న
ద్దేవి రసోపపన్న మగు ♦ తీరునఁ బల్కి విరామ ముంచెఁ ద
ద్భావికరామనామపద ♦ పంక్త్యభిరామవచస్సురామతిక్. 328

ఉ॥ అంజన గన్న నోము ఫల ♦ మంజలి ముందలఁ జేర్చి పల్కె నీ
నెంజిలి వాయుఁ దల్లి! యిట ♦ నీయునికి న్గణియింపకున్కిఁ దా
నం జరియింపఁ జేయుఁ గపి ♦ నాథుని సేనల నుద్భటాకృతిక్. 329

క॥ ఒకమాత్రిన రాఘవు ల, మ్మకరాలయ మాఁకగొని య ♦ మానుషశక్తిక్
గకవికలు సేయుఁ జొత్తురు, ప్రకటోజసు లిప్పదంబు ♦ ప్రదరౌఘములక్. 32ఒ

ఉ॥ ఆశరు లాశరాగ్ని కిట్టు ♦ లాహుతు లౌనెడ నాశ మెంచి స్వీ
యాశఁ దొలంగి యాశ కొకఁ ♦ డై హతశేషులు వోవ రావణుం
డీశవరంబుతో రణమ ♦ హిం డెరలం గొమ లేడ్వ లంక పా
డై శమనాంధసాలయమ ♦ యై కనుపట్టఁగ నవ్వు దింకిటక్. 322

క॥ పూని సురాసురు లంతకుఁ, డేనియు నడ్డంబు సొరఁగ ♦ నెంచి కదిసినక్
దా నొకటి గొఱిచ్చి యెత్తిన, కాని విడువఁ డసుర నెట్లు ♦ గాకుత్స్నఁ డీకక్.

ఆ॥ ఇందుఱి నంకపీఠి ♦ నెలయుఁ బులోమజ, యధివసింతు రాము ♦ నంకమునను
నీవు దుష్టదైత్య ♦ నివహంబు శమనగృ, హాతిథిత్వ మొకట ♦ నధిగమింప. 32ఓ

ఆ॥ నీనుశోకమునను ♦ నెటి దప్పి సింగంబు, పొదువ మదగజంబు ♦ పోల్కి రాముఁ
డడలుచుండు సౌఖ్య ♦ మందఁగానఁడు తద, భీప్సితము సతీ! త్వ ♦ దేకరసము. 330

సీ॥ అనిమిషం బని మధు ♦ రాసవం బనియేనిఁ, దలఁపఁ డొక్కెడ నైనఁ ♦ దరళనయన!
యెడవవేళ నొ ♦ డ్లనిన వన్యాహార, మారగించు నొకింత ♦ యబ్జగంధి!
మూఁగు దోమలఁ గీట ♦ ముల నీఁగలనుఁ గేలఁ, దోలఁజాలఁడు జాలి ♦ దోఁప సుదతి!
నిదురఁగానఁడు కాంచు ♦ నెటిఁగాంచి నీపేరు, తీరుగా వాకొంచుఁ ♦ దెలియు సుముఖి!

యించు ఫలపుష్పములు మఱి ♦ యెద్దియేని
వింతవస్తువు గనుపట్ట ♦ వెడఁగుపడుచు
హృపిరియే యని నిట్టూర్పు ♦ లడర బడలు
రాముఁ డలఁచు విశాళి మ ♦ రాళగమన! 331

ఆ॥ మలయవింధ్యమేరు♦నుందర దర్దుర, మ్ములు మహౌషధులు స్వ♦మూలఫలము
లానసేసి శపథ♦మాచరించెద రాము, తలఁపు బాయ వీవు♦తథ్య మనుచు.

క॥ జతనమునఁ గొఱఁతవెట్టఁడు, ధృతవ్రతుం డగుచు శోక♦దీర్ణుం డగుచుఁ
సతతము త్వన్నామ మను, స్మృతి నేమఱకుండు నతఁడు♦క్షితిపతితనయా! 3౮3

తే॥ తీవరం బేల కాంచె దిం♦దీవరాక్షి! యుదితపూర్ణేందుబింబమ్ము♦నోజ వెలయు
రాము నెమ్మోము కుండల♦రాజితమ్ము, సునయనాఢ్యమ్ము బింబోష్ఠ♦సురుచిరమ్ము.

చ॥ అని రఘురాము వృత్తాను మ ♦ హార్హాను పావని దెల్ప లోకపా
వని గతశోక వైయె పి్రయు న ♦ స్థితి నెంచి సమానశోక వైయె
ఘనవృతిశేషచంద్రి యయి ♦ కన్పడు శారదరాతి్రి వోలె నొ
ప్పెను బ్రితిబోధనిద్రి లప ♦ భిన్నతఁ దోపఁగ మేనకాత్మజా! 3౮4

క॥ అమ్మొయిఁ దులకింపుచుఁ దా, నమ్మహిసుత పలికె మారు♦తాత్మజుతోడ
సమ్మతి పనుపడ ధర్మా, గ్థమ్ముల కనురూప మగు ప♦థమ్మున నగజా! 3౮5

—♦ సీతాసందేశము. ♦—

సీ॥ అమృతమ్ము విషపృక్త♦మైన యోజన నీదు, పలుకులఁ గనుపట్టెఁ♦బవనతనయ
నానాథుఁ డన్యమ♦నస్కుఁండు గాఁ డంటి, పడరాని వెతకుఁ బొ♦ల్పడె నటంటి
సంతసం బొదవియు♦జాలిఁ బొపఁగఁజాల, కుంట లోలోఁ గుందు♦చున్న దాన
సిరి పెంపుదల కేనిఁ♦జెట్టవంకకునేనిఁ, గర్షించు విధి తా్రిఁడు♦గట్టి నరుల
నేమ యిమ్మెయి వ్యసనమ్ము ♦ లెనయుచుండ
దైవ మెరు ఱెట్లు గడువంగఁ ♦ దలఁచువార
లేకవీరుండు రాముఁ డిం ♦ కెన్ని నాళ్లు
కిమ్ము మైకొన శోకపా ♦ రమ్ముఁ గనునొ. 3౮6

క॥ ఓడ నెడ సందర్శమునఁ బడి, పోఁడిమిమై నీఁది యలఁత ♦ పుట్ట వికలుఁ డౌ
జాడ దరిసూపి యీశ్వరుఁ, డోడకు మనకున్న నరున ♦ కొనరునె మనఁగ.

తే॥ రక్కసులఁ ద్రుంచి రావణు ♦ నుక్కడంచి
లంక నున్మూలిత నొనర్చి ♦ లావు మెఱయ
నన్నుఁ గొనిచను మన్నాథు ♦ నాఁటి కలిమిఁ
గన్నులారంగఁ గాంచు భా ♦ గ్యంబు గలదొ. 3౮8

చ॥ త్వరపడు మంచుఁ దెల్పుము ప ♦ దంపడి సేయు పి్రయత్నము ల్వృథా
పరిణతము ల్సుమీ యనుము ♦ పాయని కూర్మి దెస న్వ్యథాపరం

పర కడు దుస్సహం బసుచుఁ ♦ బల్కుము మాసము లింక రెండె వ
త్సరమున జీవితమ్మునను ♦ దక్కె నటంచు వచింపు మాదృతిఁ. 3౯౦

క॥ సమయ మొనర్చె నృశ సుఁడు, సమయించున కాని మంచి ♦ సరణిఁ గనఁడు వాఁ
డమరిదు ఁడాసనుఁ డొండన, శమనునకుం బ్రాణికోటి ♦ జాలికి నెలవే. 3౯౧

మ॥ అనుజన్ముండు విభీషణుం డనఘుఁ డి ♦ య్యార్థంబున న్వేఁడె నా
తనికి న్గాలి జనింప దమ్మొయిన వి ♦ ధ్యపరిఖ్యుఁడుం దెల్వొఁ జే
టున కిట్లొగ్గితి వంచు వృద్ధుఁడు గుణా ♦ ఢ్యుం డిష్టుఁ డవ్వాని ప
ల్కు ననేనిం గరఁగండు గండుకొ నె సం ♦ కోచించునే యొక్కటన్. 3౯౨

తే॥ తనకుఁ దానయి వాఁడు న ♦ న్దలఁచి
గింపఁ డటుగాన దుష్టాత్ము ♦ కోడు దలఁచి
కాని మేల్కొనరాదు మ ♦ త్కథిత మరసి
ర మ్మనుము రామునఁ జలము బీ ♦ రమ్ము నెఱయ. 3౯౩

సీ॥ నను జయశ్రీతోడ ♦ నాథుండు గొనిచను, బవమానతనయ ! నా♦పలుకు తప్ప
దంతరంగము వృత్తి♦యనువాద మొనరించు, నీయర్థమునఁ గాన♦నింత నిజము
మనఁగంటి సుమ్ము నే♦మమ్మున నిన్నాళ్లు, విభు పరాక్రమకలా ♦ విభవ మెఱిఁగి
పౌరుషోత్సాహపో ♦ భావస త్త్వకృతజ్ఞ. భావానృశంస్యము ♦ ల్పరఁగు రాము
నం దతం డల్గిన జగ త్త్రి ♦ యంబు వడఁకు
సజ్జనులఁ బోల్చుఁ జెట్టలఁ ♦ జక్కడంచు
వ్యసనముల కోటుపడఁ డమ్మ ♦ హోత్తు మహిమ
మే నెఱుఁగు దిందు నెఱి శచి ♦ యెఱిఁగినట్లు. 3౯౪

క॥ శూరుఁడు శరకిరణమ్ములఁ, నారామవివాకరుఁడు సు ♦ రారిపద మ్మా
నీరమ్ము హరింపు నకూ, పారముపై నెత్తి విడిసి ♦ పవనతనూజా! 3౯౫

తే॥ ఇంతయుఁ బ్రతిష్ఠ నీయది♦యేతలంప, విభుని ననుఁ గూర్పఁ జాలి తీ♦వెరవు దనర
నింకఁ గాఁగల పనుల ని♦శ్చలమి మెలఁగి, నాదు దీవన లంది యూ♦నంది వగుము.

క॥ అని యశ్రీవు లొలుకఁగ రా, ముని వలగొను చిత్తవృత్తి♦మొనకొను పల్కా-
ల్వనజాక్షి వలుక విని య, య్యనిలజుఁ డిట్లనె సమాద ♦ రాంచితుఁ డగుచున్.

— ♦ హనుమ సీతాదేవి నాదరించుట ♦ —

తే॥ అమ్మ! నానుడి విన్నడ్డపై ♦ యగచ రేఁగి
వాహినులు దోడుతోడన ♦ బాఱుదేఱి

వచ్చు రాముండు నీ వింక♦వనట నొంద
వలవ దదిగాక యొక్కండు ♦ వలను వినుము. ౩౯౮

క॥ నావీఁపునఁ గూర్చుండుము, నీవెతలు దలంగ నంబు ♦ నిధి దాఁటి ధరి
త్రీవిభుని సన్నిధిని ని, న్నే వెరవునసేని మెలఁగ ♦ నిప్పుడ కూర్తున్. ౩౯౯

తే॥ అనలుఁడు హవిస్సు శకునిన ♦ కందఁజేయు
తరబడి నిమేషమాత్రి నీ ♦ దయితుఁ జేర్తుఁ
గొండతో లంక రావణుఁ ♦ గూర్చి యెత్తి
మోచుకొని పోవ నాలావు ♦ మొనయఁగలదు. ౪౦౦

సీ॥ కాంచెదుసహజాత♦కలితు రాముని భైత్య, దళనోద్యతుని రమా♦దయితు నట్లు
పరిసర్పణాఖ్యాద్రి♦పై సిల్చియున్నవాఁ, డై రావణంబుపై♦హరియ పోలెఁ
ద్వద్యోగసంపత్తి♦తాత్పర్యమున మించు, పొలుచెంచు నాతని♦పూర్ణనిష్ఠ
ఫలియింపఁ జూడు మా♦ప్రభు తపం బనవద్య, మిందు రోహిణి భాతి♦నెలయఁ జేసి

యెండు దలఁపకు మిదె భానుఁ ♦ మండలమ్ము
నొరసి మాట్లాడు నంతలో ♦ నుదధిఁ గడచి
విభుని చెంగట మెలఁగు న ♦ వ్విధికిఁ గూర్తు
నీదు మానస ముల్లాస ♦ నియతిఁ దనర. ౪౦౧

క॥ ఏవలనున మును వచ్చితి, నావలనున నిన్నుఁ గొని వి♦హాయసవీథిన్
బోవునెడ రక్కసులు ర, క్షోవిభుఁడేని ననుఁ దేఱి ♦ చూడంగలరే. ౪౦౨

ఉ॥ ఆనతినేయు మంబ యన ♦ నద్భుత మంది ధరిత్రి పుత్రి హా
స్థానతగాత్రి యై పలికె ♦ నాతనితోఁ దగునయ్య! యి ట్లనం
గా నను మోచి దూరగతిఁ ♦ గాంచఁగ నోపుదె యించుకంత యూ
మేనునఁ బొల్చి యీకృతికి ♦ మేకొనెదే కపిచాపలంబునన్. ౪౦౩

క॥ నీచెయ్వులు నీరూపును, వాచారంభమున కనను ♦ వాదు లనుచు న
వ్వాచంయమనుత పలికిన, నాచతురతరుండు తనహృ ♦ దంతరసీమన్. ౪౦౪

క॥ నా కిది నూతనపరిభవ, మీకొలఁది యెఱుంగ కీమె♦యిటు లాడె నటం
చాకిడెడు వింజమున సిరి, మేకొన మెయిఁ బెంచఁదొడరె♦ మెలఁకువతనరన్.

సీ॥ కనకాద్రిధైర్యమ్ము♦గడలుకొల్పెడు మేను, విద్యుత్ప్రశంగము♦ల్వీక్షణమ్ము
లుదితార్కబింబంబు♦నోజ మించు మొగమ్ము, దీప్తానలజ్వాల♦దివియు తేజ
మతివజ్రసారమ్ము♦లగు భీష్మనఖదంష్ట్ర, లరిభీకరముఖ్ర♦మాధియోగ
మభియుక్తిసహదుస్న ♦ హానుభావవిశేష, మనుపమజవసత్త్వ♦ఘనవికాస

మమర నొప్పారి దేవారి ♦ యఖిలవిభవ
మొక్కఁడే డక్కఁగొనఁ జాలు ♦ నొహొహొహో యనెడు
దారి యన్నారి మదిఁ దోఁపఁ ♦ దరము మీఱి
పలికె సామీరి గంభీర ♦ భాషణముల. ౪౦౬

తే॥ సగిరికాననషండ పా్రి♦సాదసాల, గోపురాట్టాలకాద్యుప♦గుంభమహిత
లంక నేలికతోఁ గూడ♦లాగి యెత్తి, మోచికొనిపోదు నీయాన♦మొన సెనేని.

క॥ కా దను విమతిఁ దొలంచుము, పాదుకొలుపు మింక సుదృఢ♦భావ మెడఁద సం
మోదమున నోలలాడఁగ, నీదయితు నొనర్పు మిపుడె♦నీరజనేతా్రి! ౪౦౭

చ॥ అన విని వీఁడు మారుతుని ♦ యంతలో యెక్కఁడొ కాని యల్పుఁడే
యని స్మయహర్షము ల్మిగుల ♦ నాతని వేఁగఁ రూపు చూపునం
గని కనలేక విభ్రమము ♦ కా్రందుకొన న్మనువంశమౌళి యో
జన మది మెచ్చి పల్కె మహి ♦ జాత సుజాతసరోజలోచనా! ౪౦౮

తే॥ సందియము లెల్లఁ దీఱె దొ ♦ సంగు లెడలెఁ
దెలియఁ గాంచితి నీమహా ♦ దివ్యమహిమ
వాయుసత్త్వజవములు పా ♦ వకుని తేజ
మిత్థతేజ! నీయం దొంట ♦ నిరవుకొనుట.

క॥ అబ్బురమ కాదె యొండీ, కబ్బురుల జగంబు దొ్రిక్కఁ♦గాఁగలఁడె జయం
బబ్బెనఱో నీ వంబుధి, నిబ్బరముగ దాఁటిరా న♦నిలదేవసుతా! ౪౧౧

తే॥ కలదు గమనాగమనశ క్తి♦కలిమి నన్ను, రాముఁ జేర్పంగ నేర్తు బీ♦రమున సిరికిఁ
గూర్తు వైన విచారించు♦కొనుట లెస్స, కార్యసిద్ధి తెఱంగు మొ♦క్కలమొ వలనొ.

సీ॥ ఇదియ యయు క్త మం ♦ చే నెంచెద నెడంద, నీతోడి రాక వ ♦ నేచరేంద్ర!
వాయువేగంబున ♦ వఱలుచు నీ వేగ, బమ్మరపడి నేలఁ ♦ బడెదనొక్కొ
యాకసం బొరయంగ♦నగు నీదు మూఁపున, నెడలి పా్రణంబుల♦విడుతునేమొ
మున్నీటఁ గూలిన♦మొసయు జిఘుత్సచే, జలజంతువులు మూఁగి♦చంపఁగలవొ
కాన సందిగ్ధ మీగతు ♦ ల్లాకయున్నఁ, జెట్టరాకాసి వే్రిరేపఁ ♦ జెడుగు లొరసి
నిన్ను వేధింప వారల ♦ నీ వడంప, నడర నాకర్మ మె ట్లానొ♦యఱయరాదు.

ఉ॥ ఆయుధపాణు లయ్యసురు ♦ లందఱు మూఁగ నిరాయుధుండ వై
పాయని కిన్క మార్కొ్కను ట ♦ పాయకరం బని యెంతుఁ గావొకో

యేయెడనేనియు న్జయజ ♦ యేతరయోగము లస్థిరసిత్తు
ల్వాయుజ! నీశ్రీమంబు ఫల ♦ వంతము గాక చెడంగఁబోలునే. ౪౧౪

ఆ॥ అట్టి సంకులమున ♦ నడలెడు న న్నొకం, డలఁచెనేనిఁ జంపఁ ♦ దలఁచెనేని
నొడిచికొని తలంగి♦యొండొంట దాఁ చెన, యేనిఁ గర్జ మింత♦యెడలకున్నె.

ఆ॥ రామునకు మనోభి ♦ రామున కదసీయ,సోదరులకుఁ గడమ ♦ చుట్టములకు
నీకుఁ గపులకును రు ♦ మాకాంతునకుఁ జెట్ట, పుట్టకుండ నంతవట్టు♦ గనుము.

క॥ నాయం దాయుక్తము లౌ, నీయందఱు జీవితమ్ము♦లి ట్లని మున్నే
నీయెఱుక గలదరూఢం, బై యెడసెడు కృత్య మూన♦నగునే నీకుఁ. ౪౧౮

తే॥ నీ వఖిలదుష్టరాక్షసా ♦ నీకముల న
డంచి ననుఁ జేర్వ జాలుదు ♦ వంచుఁ దలఁతు
నైన రఘువీరుని యశంబు ♦ నందుఁ గొఱఁత
వెట్టుటయ కాఁగ నౌనొ భా ♦ వించుకొనుము. ౪౧౯

ఆ॥ వేయు నేల వత్స!♦వినుము రాముని తను, వంటి యొంటిఁ దాఁక♦ననుమతింప
భ ర్తృభ క్తికలన♦బరఁగుదు నిటులేని, నతనిఁ దె మ్మనమ్ము♦నంది మనుము

క॥ మును ద న్నెఱుఁగ కనీశత, ననాథ నై యున్నతఱి న♦హంకృతిఁ గొని తె
చ్చె నసుర చావేఁడి యదియ, కొనరా డెఱుక గని యిపుడు♦కోవిదవర్యా.

సీ॥ ప్రిలయకాలాంబుద♦ప్రితిమానమూ ర్తి యై, చిత్రికార్మ్మకకలా♦శ్రీ రహింప
వాసవప్రికృతస♦ద్వైభవం బొప్పారు, ననుఁ డగ్గిని వాయు♦వట్లు వెరయ
వైద్యుత్తేజఃప్రి♦వర్తనం బిరవొంద, వికృమస్థితి దిశా♦చక్రి మొరయఁ
బ్రితిపక్షు లెడ ససం♦భ్రిమవృత్తి నల్లాడ, శరవర్ష మసురుల♦సమయఁజేయఁ
దివిరి రణరంగదేశమ్ము ♦ దిమ్మరిల్ల
నెగడు రఘురాము నెదిరించి ♦ నిలువ నెంచి
మెయిమెయిఁ జనంగ రుద్రిఁడే ♦ మేకొనంగఁ
జాలఁ డన లాఁతివారి ప్రి ♦ సంగ మేల. ౪౨౧

తే॥ అట్టి పురుషోత్తమున కగు ♦ నసురసమితిఁ
ద్రించి రావణు మర్దించి ♦ తోడుతోన
నన్ను సారప్రిశంసనో ♦ న్నతులు వేల్పు
కోమల స్తుతిగీతు లెసఁగఁ దో ♦ డ్కొని చనంగ. ౪౨౨

క॥ నాకాంతుఁ బ్రిబోధింపుము, నాకౌకశ్శత్రిసమితి♦నాశ మొనర్పఁ
నాకష్టములం గెడపుము, నాకాధిపనంద్య! కొనుము♦నాదీపనలఁ.. ౪౨౩

చ॥ అని వనజాయతాక్షి నయ ♦ నాబ్జదళమ్ముల నశ్రిబిందువు
ల్లానుకఁగ దీన యై పలుకఁ ♦ దోడనె యిట్లనె వాయుసూనుఁ డ
డిడమ్మనుకులమౌళిపత్ని గరి ♦ మంబు నయంబు విసీతి సన్మృదూ
క్తి నెఱి నెఱింగి సంతసము ♦ కీర్తితవృత్తిఁ దలిర్చుచుండఁగన్. ౪౨౪

సీ॥ నిజమె పల్కితి తల్లి! ♦ నీబోంట్ల కగు నెట్టు లొంటితో నతిదూర♦మోజ నడువ
నంబుధిశతయోజ ♦ నాయతం బమ్మొయిఁ, గడవ మెత్తన యూన ♦ కాదె మ్రైనా
మొండు భాషించితి♦వుజ్జ్వలాంగి! శుభోక్తి, రామేతరు స్పృశింప♦రా దటంచు
నీవిధి నొడువంగ ♦ నేసాధ్వి కేనియుఁ, దరమె యాపత్సము ♦ ద్రిక్కున నుండి
యమ్మహాత్ము పత్ని ♦ వగు నీక తగు నింత, కియ్యెదంత మింత ♦ యేనిఁ ద్రిక్క
కుండ నీదువిభున♦కోలి నే వివఁతు, నతఁడు హార్ష్వార్థి ♦ యందుఁ దేల. ౪౨౫

ఆ॥ లంక దుష్ప్రవేశ ♦ లాతివారల కంచు, యబ్ధి దుస్తరంబ ♦ యనియుఁ గడకు
నిన్ని గడచి కంటి ♦ నే నిన్ననియుఁ బ్రీతి, నిట్లు పలుకవలసె ♦ నిత్థచరిత!

ఉ॥ రాముని చిత్తవృత్తి కను ♦ రంజనముం బొనరింపఁ గోరి గా
రామున నమ్మహాత్ముఁడు క ♦ ర మ్మిడు నాచన వెంచి యెంతయు
న్నేమము మీఱి నేఁడె నిను ♦ నీవిభుఁ గూర్చెద నంచు భక్తిమై
నోమహిజాత! పల్కితి న ♦ యుక్తము యుక్తము నే నెఱింగియున్. ౪౨౬

ఆ॥ అట్టు లైన మేల ♦ యదియు మేలగు నభి, ష్టాన మొం డొసంగి ♦ జనకతనయ!
నన్నుఁ బనుపు మింక ♦ నావంకఁ దమకన్ను, లునిచి యుఁదురచట ♦ నున్నవారు.

క॥ నా కిటఁ దడయంజన దన, నాకపడెడు వెతకు గద్గ ♦ దాంచిత యగుచున్
శ్రీకాము రాముఁ గూర్చి శు, భాకృతి కృత మరసి పలికె ♦ హనుమనితోడన్.

—♦ సీతాదేవి శ్రీరామచంద్రుఁడు విశ్వసింపఁ కాకాసురాది కథల హనుమతోఁ జెప్పుట ♦—

తే॥ అన్న! మన్నాథుఁడు స్మరించు ♦ నట్లు సేయు
మెలమి గండోపలమ్మున ♦ నిడ్డ యమ్మ
నశ్మలాతిలక మ్మాన ♦ నమునఁ బ్రీతిఫ
లన మొనర్చి హసించు లీ ♦ లాయితంబు. ౪౩౦

క॥ నా పలుకులఁ బలుకఁగ నగు, నోపవనతనూజ! యిదియు ♦ నోపు విభునెడం
బ్రీపయి నాపయి దయతో, శ్రీపద్య ననుస్మృతి దలిర్పఁ ♦ జేయుకలిమికిన్.

సీ॥ మందాకినికిఁ బొంత♦మహిఁ జిత్రకూటంబు, పూర్వోత్తరంబునఁ♦ బొలుపుగాంచుఁ
బాదంబు ప్రత్యంత♦భాగంబునకుఁ గూర్చి, తాపసాశ్రిమ మొండు♦దనరుచుండు

నది పుష్పఫలజలా ♦ ద్య భ్యర్హితం బవు, నందుండి యొక్కఁ నాఁ ♦ డంతికోప
వనవిహారంబున ♦ బడలి రసక్తిన్న, నై యున్నతటిని నీ ♦ యంకపాళిఁ
జేరి శ్రాంతిఁ దొలంచుచోఁ ♦ జెడు గొకండు
కాకి మాంసార్థి యై నన్నుఁ ♦ గదిసి పొడువ
దాని నేఁ దోల నదియు వి ♦ దారణంబు
సేయ నెంచి తలంగకే ♦ చెనయుచుండ. ౪౩౨

తే॥ వసన మొక్కింత వీడంగ♦వలలు రశన, వ్రేలఁ గైకొని సవరించు♦వేడబమున
కీపు నవ్వితి ననుఁ గాంచి♦యేను సిగ్గు, పడితి నలిగితి జెట్ట యా♦పక్షి పైని. ౪౩౩

క॥ చలపాది దాని కృతి న, ట్లలమటపడి బాష్పపూరి♦తాక్షి నగుచు నీ
వల నెనసి నిలువఁ జల్లని, పలుకులు పలికితివి సాంత్వ♦పద్ధతి తనర. ౪౩౪

ఆ॥ అలసి సొలసి నిదుర♦నందితి నీతొడ, నైఁ బరుండి కొంత♦భయము దొఱఁగి
యేను మేలుకాంచ♦నెడ గాంచి నాయంక, మునను నీవు సు ప్తి♦మొనయఁగంటి.

ఆ॥ పాడు వాయసంబు♦వీడక క్రమ్మఱఁ, జేరవచ్చి బిట్టు♦చీల్చె నట్లు
లద నెఱింగి మత్కు♦చాంతరసీమ భో, రనఁగ ర క్తధార♦లాక్రమింప ౪౩౬

క॥ నెత్తురు బొ ట్లొలుకుచు నీ, మె త్తనిమై దడుప నేను♦మేల్కొలుపఁగ నీ
వొ త్తిగిలి సుఖసుషు ప్తికి, హ త్తికొ నెడు నెటకిఁ బోక♦యూరాటమునఁ. ౪౩౭

ఉ॥ నాయెడ రెల్ల నెట్టనఁ గ ♦ నం గని కుర్ధ్దమహాహీవృత్తి త
న్నాబయని చాయ మేకొన న ♦ పాత్రీ డెవం డిటు ని న్గలంచె వాఁ
డేయెడ కేగి యెట్లు మన ♦ నెంచెడునో చెడు గంచు ర క్తసి
క్తాయతతుండశాతనఖ ♦ మాయధమాండజ మ డ్డెదుర్పడఁ. ౪౩౮

ఆ॥ అదుగ్రి లంది మెలఁగు ♦ నైందగ్రి మపత్య మి
క్కఁరట మనిలుఁ బోలు ♦ గతిని బలువు
గలదు దీని నింకఁ ♦ గాఁతెంతుఁ జూడు మం
చరసి పలికి మద్భ ♦ యంబు గెడపి. ౪౩౯

తే॥ ఆడెదవు లెమ్ము పంచ ♦ వక్త్రాహితోడ
ననుచు సం స్తరమునసుండి ♦ యలఁతి నొక యి
షీక మెత్తి బ్రహ్మాస్త్రమ్ము ♦ సేర్చి విడువ
నదియుగాంతాగ్ని యై దాని ♦ నంటఁగదిసి. ౪౪౦

క॥ వేఁడఁ దొడర నది పరువిడి, కాపాడెడువార లెందుఁ♦గలరో యని జే
జేపట్టు లెల్ల రోయుచుఁ, దాపాతిశయమ్ము దొనుకఁ♦దలఁకెడు మదితోఁ. ౪౪౧

చ॥ జనకుని వేఁడి తిట్టువడి ♦ సాటి దిగీశులు కా దన న్వారిం
చనముఖు లాత్మదోషమునఁ ♦ జావ్వము పొ మ్మన నిమ్ము గాన కీ
మ్మనికికి వచ్చి నొచ్చితి వి ♦ మానన చాలు దయాబ్ధి! మన్ను మీ
చెనఁటి పొనర్చి నట్టి బలు ♦ చెట్టఁ దలంపకు మంచు రొప్పుచున్. ౪౪-౨

క॥ తెరలుచు రామా నీవే, శరణము లోకైకవంద్య♦చరణా! యనుచున్
సరభసముగ వేఁడిన వి, ష్కరముపయి న్నెనరు మదిని♦గీలుకొనంగన్. ౪౪౩

తే॥ ఈశ్వర మమోఘ మింక నీ ♦ వెద్దియేని
నొక్కయవయవ మిద్దాని ♦ కొసఁగి యెఱుక
గలిగి జీవింపు మన వల ♦ కన్ను నూపి
బ్రిదికి నీకీర్తిఁ గీర్తించి ♦ పదము సేరె. ౪౪౪

క॥ నా కపకార మొనర్చిన, కాకముపై నంతసేయుఁ♦గడఁగిన నీ వి
ప్పేకతమున నిట్లెంచితో, నా కేశస్తుత! దొసంగు♦నా దెసఁ గలదో. ౪౪౫

తే॥ పురుషసింహామ వీవు నీ♦పొరుగుసేరి, వంచక మొకండు నను భవ♦ద్వైభవమ్ము
నట్లు గొనితేర నరయంగ♦నైనయంత, వాఁడు బ్రిదికెడు నే మన♦వలయు నింక.

ఆ॥ నాభవతిని నే న♦నాథ యట్లులు గాఁగ, నాథ! యూరకుంట♦నయమె నీకు
ధర్మ మెఱుకగలవు♦తాత్పర్యమున నింత, యరసి యైనఁ బోవ♦నగున కాదె.

వ॥ ఆనృశంస్యంబ యుత్తమం బగు ధర్మం బని నీవలనన వినియుటిం గావున నావలని
యక్కఱకుం గాకున్ననుఁ గారుణ్యంబు భావించి యైన న న్నుద్ధరింపుము. ౪౪౬

తే॥ అనుచు విస్పష్టముగఁ దెల్పు ♦ మనిలతనయ!
యమ్మహామహ మాహాత్మ్య ♦ మాదరమ్ము
నే నెఱుంగుదు నెదిరించి ♦ నేటివఱకు
మయిమయి చనంగ నొకఁడు ని ♦ మ్మహిని లేఁడు. ౪౪౭

సీ॥ ఆడితప్పనివాఁడ♦వని నీదు సత్యమ్ము, మాలిమి నింతకు♦మంటి ననుము
గడు లోనఁ బలువేలు♦గఱికురక్కసిగడ్డ, మడఁచిన నీలీల♦మఱువ ననుము
నీమహాగాంభీర్య♦నిగ్రహంబున కెంత, యీసాగరం బని♦యెంతు ననుము
పొలివోక ముల్లోక♦ముల నేర్పఁబాలు నీ, యస్త్రశక్తికి లంక♦యలఁతి యనుము
నావలనికూర్మి నెమ్మది♦నాటియున్న, నింతకాల ముపేక్షింప♦నేల యనుము
నెనరుమైనేనిఁ బగతుర♦నిగ్రహింప, నేనియుఁ బ్రతిష్ఠకేనియుఁ♦బూను మనుము.

క॥ తనయానతిఁ గొని లక్ష్మణు, డనితరదుర్ధర్షుఁ డాకరుఁ♦డనలాయత్తం
బొనరింపఁ జొ యీలంకను, గనికర మెడలంగ నంత♦కాని జనమనే. ౪౪౯

ఉ॥ నాదురదృష్ట మింత కిది ♦ నాఁ దగు నోపవమానపుత్త్రి! యె
ట్లేది పొనర్పఁ దోఁప కిటు ♦ లేకత మేపతియున్నదాన నొం
డేదియె కాలకర్మగతి ♦ యెంచఁగనోప మదీశు నెమ్మదిం
బాదుకొనంగఁ దెల్పు మట ♦ బాట విధాత విధింపకుండునే. రశ్ఽ౩

క॥ అని కనుల నశ్రీజలములు, దొనుకఁగ నద్దేవి వలుకఁ♦దొడిబడి యప్పా
వని యాయమ దీనత్వము, గని యూఱట నందఁ జేయఁ♦గా నిట్లనియెన్. రశ్ఽ3

సీ॥ నీదెస విముఖుఁ డౌ♦నెఱి లేదు మాతల్లి!, చాటి చెప్పెద మేలి♦శపథ మొప్పఁ
దనజాడ గనరాని♦దనఁగ నేరమి గాక, నేర మెద్దియు గాదు♦సీరజాక్షి!
త్వచ్ఛోకమున కొగ్గు♦దయితుతోడిద లోక, మాతని తమ్ముఁ డ♦య్యనఘునకును
దరిగాంతు రిఁకమీఁదఁ♦దావకీనచరిత్ర, మే నెఱిఁగించిన♦యింతమాత్ర
లంక భస్మీకరింతురు♦లాఁతివా ర, నంగ నెంతలు వారికి♦నయముఁ గాంచి
యూఱడిల్లుము మేలిమి♦నోఁయువేళఁ, బడిన పా ట్లెంచి చేడ్పడఁ♦బాల్పడకుము.

క॥ చెడు గీరావణు సబలుం, దొడరి వధించును విభుండు♦తోడ్తో నిను నీ
యెడ రెడలఁ దోడికొని చను, నెడఁద వితర్కముల కిడఁగ♦నెంచకు మింకన్.

తే॥ నెమ్మి నీదయితునకు వి♦నీతుఁ డైన, నీమఱంది సౌమిత్రికి♦నీదు కొలువు
గాంచవేఁడెడు కపులకుఁ♦గపివరునకుఁ, దెలుపుమీ వార్త లెవియేనిఁ♦దేటపడఁగ.

క॥ ఒసఁగు మభిజ్ఞానంబొం, డసదృశ మెదియేని దాని ♦ నధిపుఁడు గని యి
య్యసమదశ నిఁత నిజ మని, పరిసాదమున వెలయు రీతి ♦ భావించి మదిన్.

చ॥ అన విని మేలి యుచ్ఛ్వసిత ♦ మంది హరీంద్రి! మదర్పితంబు లౌ
వినతులు దెల్పుమీ తోలుత ♦ విశ్వజనీనచరిత్రి కోసలే
శుని సుత కన్నకాన్పు నవ ♦ శోభనమూర్తి సమస్తజీవజీ
వనకళ రామనామకము ♦ ప్రాణము భావరసాఢ్య మై తగన్. రశ్ఽ౮

క॥ కుశలం బడిగితి ననుమీ, కుశలిని నై యుండఁ జూడఁ♦ గోరితి రాకా
శశినిభ మాస్యం బనుమీ, విశదము త్వద్దాస్య మెడలె ♦ విధికృతి ననుమీ.

సీ॥ మెఱసె సుపర్జి యై సు♦మిత్రి యెవ్వనిఁ గని, తల్లిదండ్రుల వీడి♦తనదు మదిని
దల్లిదండ్రులటంచుఁ♦దలఁచు మమ్మెవ్వాఁడు, దక్షుండు శుచి మృదు♦త్వమునఁదనరు
వాఁ డెల్లసుఖముల♦వదలి మాతోడి దౌ, దశకుఁ బాల్పడి వనాం♦తరము సొచ్చెఁ
గంటికి తెప్ప యై♦కాపాడె నెవ్వేళ, మితభాషి జనకసు♦మ్మితుఁడు హితుఁడు
నామఱంది యతని సేమం♦బరయఁగోరి, యుంటి ననుము తలఁకి♦యొఱవమాట
లంటిఁ దత్సలహ్యుఁ♦గంటి నిట్లని తెల్పు, మంటి ననుము సుకృత♦మంది మనుము.

క॥ మానరనాయకు సచివుని, వానరనాయకుని సుకృత ♦ వంతుని కుశలం
బే నరలే కడిగితి ననుఁ, మీ నరకం బెడలఁజేయు ♦ ఓ ఘున మనుమీ. రఓం

—♦ సీతాదేవి హనుమకు శిరోమణి నొసఁగుట ♦—

తే॥ కపివరేణ్యుల తేఁకువ ♦ గంటి ననుము
మేలుగోరెద నెడఁద నె ♦ మ్మోయిన యేని
నిమ్మహాకృత్యమునఁ బార ♦ మెనయఁ గాంచి
యందఅను నాదు దీవన ♦ లందు మనుము. రఓఅ

క॥ అని తన చేలాంచలమున, మునుకొను ముడి విప్పి ఘున మ♦ణూల్యము మహితం
బనఘుము చూడారత్నము, దనపతి కర్పించు మని య ♦ తని కపు డొసఁగెఁ.

ఆ॥ అయ్యనర్ఘ్యరత్న♦మంది మిన్నంది యం, గుళిని దొడిగి రాముఁ♦గూర్చెఁ జిత్త
మునను హనుమ వాని♦ముద మెంచి యద్దేవి, పలుకఁదొడరె నొండు♦భంగి తనర.

సీ॥ ఇది జీవమణి దీని♦నెనసి నేత స్మరించు, జనకుని నన్ను నా ♦ జనని నొకట
నబ్ధిసంభవము మ♦హార్ఘ మియ్యఁడియాల, మంది యానందించు♦నాజితనుఁజుఁ
డదసీయసంబంధ ♦ మంది జీవించితి, నెడలించు నశుభమ్ము ♦ లిది పరిస క్తి
నింక శోకము పార♦మెనయింప నీయదె, భార మం చినున కే♦ర్పడఁ బలుకుము

అడుగుబట్టిన కౌశికి ♦ నల్ల లక్ష్మి
నుద్ధరించిన హరి నీవు ♦ నొక్కఁ డనుము
త్వద్వియోగార్త నై మేలు ♦ దలఁచి తా ల్మి
దయ్యములు పోర మంటి నిం ♦ దాక ననుము. రఓశ

తే॥ లేదు పునరుక్తిదోష మీ ♦ లేపులోన
గానఁ బలికిన యదె పల్కు ♦ దాన నెట్లు
లైన నానాథు నిమ్మది ♦ కానఁ బలికి
యతని ననుఁ గూర్చు మధిధర్మ ♦ మంద గనుము. రఓట

ఆ॥ శోకకర్శితములు♦సుకుమారములు నైన, గాత్రిముల మదీశు♦గారవింప
నెంచుదాన నాదు♦నేకట దీర్చ నీ, వెరవ దొరను గూర్చు♦తెరు వరయుము.

ఉ॥ నీవును వైన తేయుఁడును ♦ నీజనకుండును నేర్తు రబ్ధిపైఁ
బోవఁ దరింప నెట్లు హరి ♦ పుంగవులం గొని తెత్తొ రాఘవు
ల్తావకమంత్రియు క్తి నెటు ♦ తారొ్కనఁ జూతువో యెం డనంగ రా
దీవిషమార్థ మెల్ల భవ ♦ దేకవిధేయము వాయునందనా! రఓఴ

శా॥ మత్సందేశవిశేషజృంభితము నీ ♦ మంత్రిప్రభావమ్మునన్
బోర్తాహం బెసఁగ న్దవానలము వా♦యువేగితం బెట్టు లా
దిత్న న్వన్య దహించు లంక నటు భూ ♦ దేవుండు బి ట్టేర్చి దీ
వ్యత్కౌశాగ్యము నాదెస న్నెఱపు దా ♦ ఢ్యం బొప్పదే మాసతీ! ౪౬

ఉ॥ పున్నెము గట్టికొమ్మ్ము పరి ♦ పూర్ణయశోర్తివి గమ్మ్ము తుల్యులం
దెన్నిక గాంచు మిట్టికృతి ♦ యెద్దియుఁ గా దని యెంచు మాదటన్
సన్నుతి కెక్కు మాత్మ్మధృతి ♦ సఁపదఁ జొక్కుము నాదు దీవనల్
గన్నన నంది వర్ధిలు మ ♦ ఖండసమృద్ధులతోడఁ బావనీ! ౪౭౦

క॥ అని దీనత దోఁపఁగ న, వ్వనితామణి పలుకఁ బ్లవగ♦వరుఁ డిట్లన మా
ర్థనివిష్టాంజలిబంధత, తనరారఁగ నమ్రిఁ డగుచుఁ♦దలఁపు దలిర్పన్. ౪౭౧

—♦ హనుమంతుఁడు సీతాదేవి నూఱడించుట. ♦—

మ॥ అనుమానింపకు మమ్మ మానిని! త్వదే ♦ కాసక్తిమై నున్న రా
మున కీరేడుజగంబు లొక్కఁ డయి స ♦ మ్మోదమ్మునఁ గల్పింప ని
మ్మనరా దెద్దియుఁ ద్వన్నిమిత్త మని కా ♦ కాశాస్యమా కాదు పూ
నినఁ ద్రైలోక్యజయార్థి చేకొనదు వా ♦ ని న్మాని యొండొక్కనిన్. ౪౭౨

క॥ ఇదె నిను వేఁచెడు పగతుర, మద మణఁగింపఁగ లోక♦మాన్యచరిత్రుం
డద నెఱిఁగి వచ్చు రాముఁడు, మది సందేహమ్ము లింక♦మానుము తల్లీ! ౪౭౩

ఆ॥ అతని నెదిరి నిలువ♦నవని లేఁ డెవ్వాఁడుఁ, దేఱి చూడ లేరు♦దితిజులేని
రక్కసులకు మిత్తి♦రామనామ మొకండె, యేల తలఁకు మది మ♦హీతనూజ!

క॥ పిడుగునకుఁ దోడు దా నై, యడరెడు బడబాగ్ని గాక♦యలఁతివడునె త
మ్ముఁడు నన్నకు న్దాసుగిన్, వుఁడు చాలఁడె కొఱవి దిగ్వ్రఁ♦బోరికలనిలోన్.

తే॥ నేటఁ రేపట వానరా♦నీక మెల్ల, దెసల నొక్కటఁ గగ్మ్మి యూ♦కసము ద్రోచి
నేల యీనిన చందాన♦నెలకొనంగ, నీవ కాంచెదు సుమ్ము నా♦సీతి తెఱఁగు.

సీ॥ కామరూపులు వాయు♦గతులు పాతాళంబుఁ, జొచ్చి వ్రత్తురు న్ను♦గ్రచ్చివైతు
రెందునేనిఁ బ్రిసక్తి♦యెడలనీ రమితతే, జస్కులు బలసత్త్వ♦సారకలితు
లొండొరులను మెచ్చు♦రున్మనస్కులు మదు, త్కృష్టులు మత్సము♦ల్కర్తనీయు
లటుగాక నాకన్న♦నవరుఁడొక్కరుఁడు లేఁ, డిందఱు రవిసూను♦నెలమిఁ గొలుతు
రిట్టి కపు లెల్ల బతి యాజ్ఞ♦నేకమతిని, రాము సేవించుచున్నారు♦రామ! నీదు
చరిత మెఱిఁగించినంతన♦చదలు బ్రాఁకి, వత్తు రీలంక కలిమి ను♦వ్వెత్తు గొనఁగ.

క॥ ఆమాన్య లట్టులుండఁగ, సామాన్యుఁడ నేనె యిందుఁ ♦ జనుదెంచితిఁ జు
మ్మోమానిని ! యెం దేనియుఁ, బ్రీముఖ్యము గలుగు జనునిఁ♦బంపఁ దలఁతు రే.

తే॥ నాదు మూఁపుల నిడి నీదు ♦ నాథు ననుఁ జు
నేన కొనివత్తు నింగిపై ♦ నెలకొనంగఁ
జందీసూర్య లనంగఁ బ్రీ ♦ శస్తి వెలయ
నుదయ మెనయంగఁ గలరు నీ ♦ వుత్సహింప. ౮౭౯

తే॥ లంక వేల్తురు బాణాగ్ని♦లాఁతివారిఁ, దునిమి రావణు వధియించి♦తోడుతోన
రాముఁ జంద్రుని రోహిణి♦గాణ దనర, నీవు గూడి ప్రకాశింతు♦వెడ రెడయును.

తే॥ అమ్మ ! పోయివత్తు ♦ నడరు మానుము పతి, దేవతేశ నిన్నుఁ ♦ దేటిచూడ
నెవ్వఁడోపుఁ బిచ్చు♦నిడికొ నె నొడి నెవం, డతఁడె కాంచుఁ దత్ప♦లానుభవము.

క॥ అని సత్యము ప్రీయముగఁ బలి, కినఁ దలఁపున శంకఁ దక్కి♦కేశవ రేణ్యుం
డనితరసదృశుం డని యిటు, లనె నిండుమది న్ధరాజ♦యచలతనూజా ! ౮౮౦

క॥ స్మరశరపాతమ్మున కు, ద్ధురశోకోత్పాతమున క ♦ ధ్రోగతు లియ్యా
శరహతకు లెంచ కాడెడు, పరాభవోక్తులకు నిచ్చ ♦ బడలితి వత్సా! ౮౮౩

ఆ॥ నిన్నుఁ గాంచి నీదు♦నెటి యెంచి నీమృదూ, క్తులు దలంచి యెడఁద♦ కొందలమ్మి
గెడపఁగఁటి నీవు♦కేవలుండవె నాదు, కుట్టువాప నవనిఁ ♦ బుట్టి తనఘ ! ౮౮౪

తే॥ నీవరుగకున్నఁ గర్జంబు ♦ నెలఁకొనంగఁ
బోదు నీయొనరించు ప్రీ ♦ బోధనమునఁ
దేటి యుచ్ఛ్వాస మొందితిఁ ♦ దెలియరాదు
నీచను నెటిం గి విధి గూర్చు ♦ నిగ్రీహంబు. ౮౮౫

వ॥ అతిదూరప్రీయాణంబునం బరిశ్రాంతిం గన్నవాఁడ వట్లగుటఁ జేసి. ౮౮౬

క॥ అన్న ! యొకనాఁ డిచట నీ, వున్నను శోశోర్మ్మి లెడయు♦నో యని యెదలో
నెన్నెదఁ జెట్టల కగపడ, కిన్నెలవున నుండి కడఁగి♦యేఁగఁ దలఁపవే. ౮౮౭

క॥ అన విని బడలిక యనరా, దనిశము శ్రీరామసత్క ♦ థాఽమృత మెదలోఁ
దని యొలయఁ జేయుచుండఁగ, ననుఁ బనుపుము నాథుకడకు♦నయ మొప్పార.

ఆ॥ తడయ నేల తల్లి ♦ దాశరథిని గొని, వత్తు నెల్లి నీదు ♦ వ్యథ తలంగ
నతని తాప మెడప ♦నగుఁ గాఁ డె సమరసు, లగుట నొంటఁ గర్జ♦ మనువుపడు నె.

ఆ॥ అనినఁ బోయిరమ్మ్ము♦హరివర ! నావార్త, మఱువఁబోకు మెఱుక♦మఱిపు లనఁగ
బ్రకృతికృతులు నీవు♦పఠిఁగాంచి మే లెంచు, మఖిలశుభము లొదవు♦నయ్య! నీకు.

క॥ అని సెల వొసఁగిన హనుమఁడు, మనమున నుప్పొంగి లోక♦మాన్య రఘుపతిఁ
గనఁ గూతూహలమున ధృతి, మొనసెన్జన నుత్తరాభి♦ముఖుఁ డై గిరిజా! ర్ద౧

వ॥ అని యిట్లు చంద్రశేఖరుం డెతేఁగించిన నాచంద్రవదన యవ్వలికథాక్రమం
బెట్లు పర్వర్తిల్లునో వినవలతుం జెప్పవే యని వల్లభుం బార్థించుటయు. ర్ద౨

మ॥ కలితానర్ధనివారణక్రమలస ♦ త్కల్యాణలీలాగుణో
జ్జ్వలనామాకృతిలక్ష్యమాణజగదా ♦ శ్చర్యప్రభావోదయా!
విలయాన్ముఖ్యగతప్రచార! గురుసం ♦ విద్ధర్మసంరక్షణో
త్కలికాధ్యోత్కలికామధీమదధికృ ♦ త్ప్రోద్ధిప్రియంభావుకా! ర్ద3

క॥ ముదితహృదయవికాసో, న్నిద్రిత్వవిధానచణసు♦నిష్ఠితజనచి
న్ముదాప్రాపణకరణ స, ముదాయిత యోగవిఘ్న♦మోషణనిపుణా! ర్ద౪

మత్తమయూరము.

శ్రీమన్నామా♦సిద్ధిసమగ్రి ♦ శ్రితకామా
ధామస్థేమా♦తాపసవృత్తా ♦ దరభూమా
సోమార్కాది♦స్తోమసిషక్త ♦ స్తుతభామా
భామాయోగో♦ద్భావితభావా ♦ న్వయసీమా ! ర్ద౫

గద్య॥ ఇది శ్రీమదుమామహేశ్వరచరణనలిననిత్యసేవాసమాసాదితానవద్య
కవితాయోగహృద్యమహితాత్రేయగోత్రపవిత్రహనుమత్సుధీతనయ
విదితనయ లక్ష్మ్యాంబా గర్భశుక్తిముక్తాఫలాయమాన
వేంకటప్ప కవీంద్రాభిధాన ప్రణీతంబైన
శ్రీరామకథాఽమృతంబను మహాప్రబంధంబునందు
సుందరకాండంబునం ద్వితీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాయగురవే నమః

శ్రీరామకథాzమృతము.

సుందర కాండము.

—o—

తృతీయాశ్వాసము.

—o—

యోగిసామముఖ్యో
పాయావశదుష్టహృత్పి ♦ భంజనకరణ
స్థాయత్పియత్నసాహా
య్యాయత్తదయావలోక ♦ నాంచితచిత్తా!

ఆ॥ అవధరింపు మగజ ♦ యమ్మెయి వేడినఁ
జెప్పదొడఁరేఁ జంది ♦ శేఖరుండు
వింటె సాధ్వి రామ ♦ విభు కథాసుధ యజ
రామరత్వ మొసఁగు ♦ నన్నమాట. ౨

ఉ॥ కొంచెము శేష మున్నది ర ♦ ఘుపతివరుం గని మొక్కుటంచు లో
నించుధృతిం గృతార్థుఁ డయి ♦ యమ్మెయి నచ్చటువాసి కర్జ మూ
హించెను కొండొకండు హరి ♦ యేలిక చెల్పినయంతవట్టు గా
వించితినేనియుం గడమ ♦ వృత్త మెటోకద యన్న యోజనన్. 3

క॥ ఆలోకాప్రుఁడు చకితమ్మ, గాలోకా! నేర్మి మిగుల♦నాలోచించెన్
గాల మని దేశ మని మదిఁ, గాల మసురపురికిఁ దీఱఁ♦గానయియుంటన్. ౪

ఆ॥ మున్నె తెలిపె లంక♦మోసమ్ము లే దింక, నెట్టులౌనో నాఁగ♦నేల యూఁగఁ
దలఁచెనేని వాని♦దక్షత కది యెంత, చెట్టలెందుఁ జెడుట♦చెట్ట గాదు. ౪

క॥ తలపోసికొనియె నిశ్చలదఁ, దలఁపున కందంగరాని♦తలఁపులవాఁ డీ
పొలపమునఁ దలము గని య, ప్పాలదిండుల మద మడంపఁ♦బోక మఱిలునే. ౬

—♦ హనుమంతుని కార్యాలోచనానైపుణ్యము. ♦—

తే॥ దేవిఁ గనుఁగొంటి నరసి సం ♦ దిష్ట మందఁ
గంటిఁ బతి కెఱిఁగింతు దు ♦ ష్కరము గాదు
రావణునిఁ గాంచి వాని బీ ♦ రము చలమ్మి
బలముఁ బరికింప కెగువ లా ♦ భమ్మి లేదు. ౭

క॥ అరిబలశక్తు లరయ కే, యరిగిన ఫల మేమి కార్య♦మనువు సెడిన దు
ష్కర మనవలయున కాదే, త్వరపడి పరసేన లొరయు♦దశ తారసిలక. ౮

తే॥ సామమున రక్కసులఁ గాదు ♦ చక్కఁ బఱుప
నర్ధపూర్ణ లగుట దాన ♦ మనుపయుక్త
మెందు బలదర్పితుల భేద ♦ మేమి సేయుఁ
గావునఁ బరాక్రమించుటే ♦ కర్జ మరయ. ౯

క॥ కొందఱిఁ గెడపిన మఱిలోఁ, గొందలపడి యొండుసేత♦గొనకొనకున్నన్
మందు లయి యుడుగుదుర కా, కెందును రాకాసు లొంట♦ని మ్మిర యుదురే.

సీ॥ ఒకపనికై చని♦యొండొక్కఁడునుఁ గూర్చు, యోజన మొనయువాఁ♦డుత్తముండు
తనయొప్పుకొనినది♦తార్కాణఁగాఁ జేసి, మఱలివచ్చునతండు♦మధ్యముండు
తోఁచినంత లొనర్చి♦తోర్మివఁబట్టునయేనిఁ, దలఁపఁగా నధముఁడా♦తాంత్రికుండు
చెప్పినకార్యంబు♦సెడఁగ రిత్తకురిత్త, యరుదెంచువాఁ డధ♦మాధముండు
మొదలి కర్జ మ్మొడలకుండ ♦ మూఁడు దారు
లొరసి చూచియుఁ గాకున్న ♦ నుక్కు మిగిలి
స్వామియానతిఁ దలమోచి ♦ చక్కఁ బఱచి
యొలయ నేర్చినవాఁ డుత్త ♦ మోత్తముండు. ౧౧

ఉ॥ కారణ మొండు చాల దొక ♦ కార్యము స్వల్పమ పూనెనేనియున్
భారము పైఁబడుం దుది న ♦ పారభరం బగు కృత్య మూని తా
నేరభసమ్మునం దిరిగె ♦ నేనియు హేతుబహుత్వ మొల్లకే
తీరు ఘటిల్ల దట్లగుటఁ ♦ దేకువమై మెలఁగంగ మే లగున. ౧౨

ఆ॥ భ ర్తృశాసనమ్ము ♦ పాలించువాఁడ నే, నౌదుఁ దారతమ్య ♦ మరసి చనిన
నెదిరిబలము స్వకము ♦ నెఱుఁగకే పోయిన, నింత నేసి చెడుదు ♦ నింత నిజము.

తే॥ దైవబలమున కలిమిమైఁ ♦ దలఁపు మిగులఁ
బోరు నా కసురులతోడఁ ♦ బొసఁగెనేనిఁ
దనదు నెఱిఁ గాంచి నాదు పై ♦ తాప మెంచి
యతఁడు మది మెచ్చుకున్నె ద ♦ శాననుండు. ౧౪

క॥ కడఁగి యతఁ డేగుదెంచినఁ, దొడరి తదీయ మగు బలము ♦ తో నాశయముఁ
దొడిఁబడ కారసి యరిగెద, నొడయని సన్నిధికిఁ దెఱుఁగు ♦ నొందిన మదిత్రో. ౧౫

క॥ అని యూహింప మనమునఁ, గొనకొను తలఁపులను ద్రోఁచి♦కొనుచు నుపాయం
బనితరసులభ మొకఁడు నె, ట్టనఁ దోఁపఁగ దిటవుపడి క ♦ డంక దలిర్పఁ. ౧౬

చ॥ ఇదె మదమానసంహతుని ♦ దీయమరారిది నందనస్థితిఁ
ముద మొదవింపఁ జాలునది ♦ ముంగిటఁ జారులతాతిరూల్లస
చ్ఛదఫలపుష్పగుచ్ఛగుణ ♦ సంభృత మీపరిమదావనమ్ము ని
య్యదనున శుష్కకాననము ♦ నగ్నియ పోలె నశింపఁ జేసెదఁ. ౧౭

సీ॥ దానికిఁ గోపించి ♦ దానవాధీశుండు, గదలించు ననుచు ర ♦ క్కసుల గముల
నవ్వార లేతెంతు ♦ రాయుధపాణులై. ద్వీరదాదికములతో ♦ దిట్ట లగుచు
నామోఁద భీషణం ♦ బౌ సాంపరాయిక, మగు సురాసురజన్య ♦ మనఁ బొసంగ
జండవిక్రములతో ♦ సరిపోలఁ బెనఁగుదుఁ, గాలయమునిని లీల ♦ గాలిఁ దనరి
కడఁగి యక్కనుకుట్ల నె ♦ క్కటి వధించి
గడుసురాకాసిఱేని యూ ♦ గడ మెటేంగి
సురలు పొగడంగ నటువోయి ♦ చూచువాఁడ
హరివిభుని మోము రామపా ♦ దాబ్జయుగము. ౧౮

క॥ అని పూని మారుతాత్మజుఁ, డనితరసామాన్యవిక్రి ♦ మాటోపమునఁ
వన మెల్లఁ బెల్లగింపఁగఁ, గొనకొ నెఁ దలకొన్న యోజ ♦ గోత్రితనూజా. ౧౯

—♦ హనుమంతుఁ డశోకవనమును బెఱుకుట ♦—

సీ॥ ఊరువేగమ్మున♦నొకకొన్ని విదలించి, వీఁపుతోరిఁపునఁ గొన్ని♦విఱుగఁ దోరిఁచి
యొమ్మ్రొతాఁకునఁ గొన్ని♦యిమ్మొడలఁగఁ జేసి, పెనఁకువఁ గొన్నిఁటి♦బెఱికివై చి
భుజములఁ గొన్నిఁటిఁ♦బొడవడంచి వెలార్చి, పాదఘట్టనఁ గొన్ని♦పాడొనర్చి
చేతుల మటికొన్ని♦ చీలిచి చెండాడి, గోళ్లఁ గొన్నిఁటిని జ♦క్కఁగ విదిర్చి

తరులతాకుంజపుంజము ♦ ల్తారుమాఱు
గా నిటు దెరల్చి కొలఁకులు ♦ గలఁచి కేళి
శైలము లగల్చి సెలయేళ్లఁ ♦ జాళ్లు తెర్పించి
యొక్కతొట్టి రూపు మాపె న ♦ య్యుపవనమ్ము. ౨౦

ఆ॥ పులుఁగు లెగసి యఱివఁ ♦ బూడి కొలంకులు, వట్టివోవ లతలు ♦ వాడ లేఁజి
గుళ్లు గమలి తరుల ♦ కొనల వ్రేల దవాగ్ని, గాల్పఁ జెడిన భంగిఁ ♦ గాననయ్యె.

క॥ పెళపెళమను చప్పుళ్లకుఁ, గలఁగి మహానాగములు మృ♦గమ్ములుఁ బెఱిగొ
వలఁ బోవ గూఁ డ్లెడలి ప, క్షులుఁ జన నవ్వనము సర్వ♦శూన్యం బయ్యెఁ.

తే॥ కొలని పులుఁగుల నులిపులు ♦ గలయఁ బెరయ
వివశ లయి నెఱిసెడి గతి ♦ వృతియుఁ దలఁగఁ
దలలు విడివడ నడలెడు ♦ పొలఁతు లనఁగ
లతలు కనఁబడె కనుల కి ♦ లతలు గదుర. ౨౩

ఆ॥ ఆలతాగృహమ్ము ♦ లాశిలాగృహము లా, చిత్రగృహము లెన్ని ♦సిరులఁ దనరె
నలవిలాససదన♦మదె యన్న నద్దాని, నలవి గాని ప్రలయ♦మలముకొనియె. ౨౪

క॥ తా మున్న శోకలతికా, రామతఁ బ్రిమదావనాభి♦రామం బయ్యెఁ
దా మున్న శోకలతికా, రామతఁ బ్రిమదావనాభి♦రామం బయ్యెఁ. ౨౫

ఆ॥ సీత పొరుపు నొంది♦సిరిఁ గాంచె నేయది, దాని దానితోడి♦తరువు లొండు
రెండు విడచెఁ గపి ప్ర♦చండుఁ డోలలితాంగి!, వాని నెనయువాఁడు♦వసుధ లేఁడు.

శా॥ లంకానాథున కప్రియం బటు సలీ ♦ లకాంతిఁ గల్పించి ని
శ్శంకాతంకుఁడు వాఁడు తోరణ రణా ♦ స్థం జేరి రక్షోబలం
బింక నాకెటులుండు నంచుఁ బురతో ♦ వీక్ష న్నిరీక్షించుచుఁ
సాంకాశ్యాతిగమూర్తి శోభిలె నప ♦ శ్యాంతత్వ మొప్పారఁగఁ. ౨౭

తే॥ పులుఁగులు మెకమ్ము లఱచుచుఁ ♦ బోవఁ జెట్లు
విఱిగి కూలెడు చప్పుడు ♦ ల్విస్తరిల్ల
నత్తఱిని భయసంభ్రాంతు ♦ లైరి నగర
నున్నవారును బెఱిచోట్ల ♦ నున్నవారు. ౨౮

ఉ॥ నక్కలు గూయ భీషణని ♦ నాదములం గొని కాకఘూకముల్
పెక్కులు దిక్కులం బెరయుఁ ♦ బెల్లుగ నుల్కలు రాల వీధులం
దెక్కడఁ గన్న నగ్నము ల ♦ నేకము లౌ పెనుగాము లార్వఁగఁ
రక్కసు లొల్లఁబోవుచుఁ ది ♦ రంబులు గాని మనంబు లేర్పడఁ. ౨౯

ఆ॥ సంభ్రమించుచుండ♦జానకీదేవిని, జుట్టియున్న తెఱివ♦లట్టె లేచి
వికృతరూప లగుచు♦వీక్షించి రుద్భగ్న, మవ్వానంబు నమ్మ♦హాహారీందు్ర. 30

ఉ॥ ఆతఁడు వారిఁ గాంచి వికృ ♦ తాకృతి నొక్కఁ నఁ గాలరుదు్రఁడో
యీతఁ డటంచు నాచెడిప ♦ లెంచి ధరాత్మజఁ జేరి యెట్టి దీ
కోు్రతి తెఱుం గెవం డనిచెఁ ♦ గొమ్మరొ! యేపని కేగుదెంచెవాఁ
డేతలఁ పొప్ప నిన్నుఁ గన ♦ నేమని పల్కఁ వచింపు మంతయుఁ. 31

ఆ॥ నీకు భయము లేదు♦నీరజాక్షిరొ తెల్పు, మెఱిఁగినంతవట్టు♦నితని చరిత
మనిన వారి కపట♦మారసి యిట్లను, సీత పో్రడతనము♦చెలువు మిగుల. 3౨

ఉ॥ ఏ నెటు దెల్పుదాన నెవఁ ♦ డేయెడ నేతెఱఁ గెంచి యేపనిం
బూని చరించునో యెవరి ♦ బుద్ధులు వారె యెఱుంగువార లొ
డ్లే నెఱిఁ బాము కాళ్ల యిర ♦ వెన్నఁగఁజాలుదు రీతనిం గనం
గా నయి భీతి రక్కసుఁడె ♦ కా నగు నన్న తలంపు నొందితిఁ. 33

తే॥ గడుసరులు కామరూపు ల♦గాధసత్త్వ, లదయు లెంతలు సేయుంగ♦నైన నేర్తు
రేమి తనమదిఁ బెట్టి యి♦ప్డితఁ డిట్టి, బూమెలు ఘటించుచుండెనో♦పోలనెఱుఁగ. 34

మ॥ అని యద్దేవి వచించినంతటనె కర్ణ ♦ వ్యాదాంగన ల్సాతి రొం
టినెఱి న్గానని దొండుగా భయగతుల్ ♦ డెందమ్ములం దోఁప నె
ట్టన ని ల్చొందిరి కొంద ఱం దచటిజా ♦ డ ల్సామికిం దెల్పఁ డె
ప్పునఁ బోవంగని రింకఁగొంద ఱఘువి ♦ స్ఫూర్తి న్విలోలాత్మలై. 35

ఆ॥ పెదవు లెండఁ బేర్మి♦పెంపు వోనుండఁ బె, న్నెఱులు వీడఁ జేల♦లుఱికి యూడ
ఘోరరూప లగుచుఁ♦గొనకొని తేని తో, నిట్టు లనిరి వార♦లిందువదన. 36

—♦ రాక్షసాంగనలు రావణుఁకు హనుమంతు చర్య తెఱిఁగించుట ♦—

సీ॥ అవధా రయోకవ ♦ నాంతరంబునఁ దోఁచె, దేవ! యెక్కటి భీమ ♦ దేహుఁ డైన
వాఁడు వానరుఁ డేమి♦వలనునఁ జేరెనో, యమితవిక్రముఁడు ప♦రార్థ్య బలుఁడు
సీతతో భాషించి ♦ చెలఁగుచునున్నాఁడు, తేతిచూడఁగరాక ♦ దిటవుపడుచు
నెన్నివిధంబుల ♦ నేనిఁ బ్రార్థించినం, దెలుప దాయమ వాని ♦ తెఱఁ గెఱిఁగి
యిందు్ర దూతయొ ధనదుని ♦ హితుఁడొ మహిజ
సరయ రాముఁడు వనిచిన ♦ యతఁడొ కాన
మే మనఁగ నీదు మందిరా ♦ రామ మెల్లఁ
బెఱికివై చినవాఁడు ని ♦ ర్భీకుఁ డగుచు. 32

తే॥ వానిచే నాశితము గాని ♦ వలను లేదు
నీమనోహార మైన య ♦ న్నెలవునందు
మహిజ కూర్చుండి యున్న య ♦ మ్మనికి సారఁడు
శ్రీమ మెు యీయమఁ గాపాడు ♦ సన్నియమ మెు. 3౯

క॥ కిసలయసుమశోభాఢ్యం, బసదృశమును నైన శింశు ♦ పాగము గలయ
ద్దెసకుం బోవమి యద్దెస, మసలుట ననఁ జనునె యీపె ♦ మనుపన కాదే. 3౯

తే॥ దండము విధింపుమయ్య ! న ♦ క్తంచ రేంద్ర ! !
రెండు నేరము లొనరించె ♦ గండఁ డతఁడు
నీమనమ్మున నిడియున్న ♦ నెలఁతతో వ
చించు టొక్కటి వనిఁ బెల్ల ♦ గించు టొకటి. ౪౦

ఆ॥ మాట లాడ వశమె ♦ మలసి మొక్కనికి నీ, పొరుపు సేరియున్న ♦పొలఁతితోడ
వాని జీవితాశ ♦ వలగొనునే చావఁ, దలఁచెఁగాక మేలి ♦ దారి లేక. ౪౧

మ॥ అనినం గ్రోధహుతాశనుం డెగువఁగా ♦ నాతండు సంవృత్తలో
చనుఁ డై చూచిన నశ్రబిందువులు పె ♦ ల్చ జాఱె దీపాగ్నికీ
లను గొంచుం బఱు తైలబిందువుల లీ ♦ లం దోనె యాజ్ఞాపనం
బొనరించె న్రొనిరండు క్రోఁతి నని య ♦ త్యుత్సాహియై సేనకున్. ౪౨

క॥ తనతో నెనవచ్చెడువా, రెనుబదివే లినుపతునుక ♦ లిలఁ గింకరసం
జ్ఞను దనరువార లాతని, యనుజ్ఞ గొని వెడలి రాహా ♦ వాదృతు లగుచున్.

—♦ హనుమంతుఁడు రావణప్రేరిత రాక్షసుల సంహరింపఁగడంగుట ♦—

మ॥ మిడిగుడ్లుం బెనుకోఱ లుద్భటము లౌ ♦ మేను ల్కుడుం బెద్దలౌ
కడుపు ల్నాయుధముల్ కరమ్ములుఁ దగం ♦ గారాడు రాకాసు ల
య్యెడ నవ్వానరవర్యు డీఁ డొనిరి వ, హ్నిన్నెట్టనం దాఁకు న
మ్మిడుత ల్వోలె ఫలాభికాంక్షు యెదల ♦ న్నెట్టంగ దట్టింపుచున్. ౪౪

శా॥ శూలాద్యాయుధము ల్మహాస్త్రములు నా ♦ శూరు ల్ప్రయోగింప లాం
గూలం బెత్తి ధరాతలం బవిసి యు ♦ ద్ఘోషింపఁగా మోది యా
లీలావానరుఁ డోలి బాహుయుగి స్నా ♦ లించెం దదీయార్భటిన్
గూలెం బక్షులు శైలము ల్మొరసె సం ♦ క్షోభించి రాఖేచరుల్. ౪౫

తే॥ రాముఁడు జయించు లక్ష్మణ ♦ స్వామి విజయ
మందు సుగ్రీవుఁడును జయ ♦ మొందు నే న

రాతి సైన్యనిహంతను ♦ రాముదూత
నినతనూజుని సచివుఁడ ♦ ననిలసుతుఁడ. ౪౬

క॥ రావణకీటసహాస్రం, బేవెరవుననేని నిలుచు ♦ నే నాయెదుర
గ్రీవములు సాలములు గొని, కావర మడఁగి తు నాజి ♦ గదిసిన వేళ. ౪౭

ఉ॥ ఇందఱుఁ జూచుచుండఁగనె ♦ యీపురి యే పడఁగించి మేది నీ
నందనఁ గాంచి మ్రొక్కఁగని ♦ నాచగు కీర్తి దిశావకాశము
ల్నాంది ప్రకాశిలంగ రఘు ♦ పుంగవుఁ జేరి నమస్కరింతు నా
యండె కటాక్షవీక్షణము ♦ లైక్యనిరూఢిఁ జెలంగుచుండఁగన. ౪౮

మ॥ అని నిర్ఘాతముఁబోని కంఠరవ మొ ♦ య్య స్మిఱి సంధ్యాఘనం
బను మోదించెడి మేని మేలి పొడవ ♦ ట్లభ్రంకషంబే యనన
దనరం బల్కిన పల్కితోడనె నవా ♦ తంకంబు గ్రిమ్మంగ నా
దనుజు ల్నావమిహితార్థు లా కతన ను ♦ త్సాహంబు సాటించుచున. ౪౯

ఉ॥ అందఱు నొక్కఁడై కడఁగి ♦ యాహరిపుంగవు మేను శూలసం
క్రందనసాధనాసివిశి ♦ ఖపరికరంబుల నొంపఁ దోరణం
బం దత డుండి యార్చుచుఁ ద ♦ ద్రాశ్రియ మాపదిఘమ్ము గొంచుమి
న్నంది ఖగాధినాథుఁడు మ ♦ హోహి వహించు వహిం దనర్చుచున. ౫౦

క॥ దిమ్మిగొనఁ దిప్పి కూలఁగ, నమ్మొఱకుల మోది చఁపి ♦ యనఁనికి బలిగా
నిమ్మి ఘటియించి తోరణ, మన్మహితుఁడు సేరె జయక ♦ లాంచితుఁ డగుచున.

తే॥ కదనమున నోహటించి వి ♦ క్రావిక లయి
చనినవా రందుఁ గొందఱు ♦ చాటి చెప్ప
హనుమని పరితాపమును విని ♦ యదరిపడి ప్ర
హస్తపుత్రినిఁ గాంచి ధై ♦ ర్యప్రభుండు ౫౧

క॥ అమితబలౌఘంబులతో, నమితారీ! నీవు చని య ♦ నమ్రి నల ప్లవం
గమునిఁ గొని తెమ్మ వానికిఁ, గ్రమముగఁ దగుశాస్తి సేయఁ ♦ గావలయుఁజుమీ.

మ॥ అని శాసించిన నుత్సహించి పరిబలుం ♦ డవ్వాఁ డనుజ్ఞాస్రజం
బున శీర్షంబు నలంకరించుకొనిపా ♦ ర్శ్వంబున న్నించెఁ బా
వని ధ్యానించె వనంబు భగ్న మయి పో ♦ వం జాలదే కూల నీ
ఘన మా చైత్యవిమాన మియ్యదియుఁ ది ♦ క్కుం గూడ దంచు న్మదిన, ౫౨

ఆ॥ అటు దలఁచి హనుమ ♦ యమ్మేడపై వ్రాలి
మేరుశిఖర మెక్కి ♦ మెఱయు హరియ

పోలె మేల్మి సూపి ♦ పొడవొంది యాస్పోట
నం బొనర్చె నప్పా ♦ లంబు దెరల. ౫౫

—♦ చైత్యప్రాసాదనాశనము. ♦—

ఆ॥ దాని కుద్భటించి♦దైత్యులు పెక్కురు, చైత్యపాలు రక♦సంబు వగుల
నార్చుచును గడంక♦నాతనిఁ జుట్టి శ, స్త్రీస్త్రములు నిగిడ్చి♦యడరుటయును.

శా॥ ప్రాసాదంబున నొక్కఁ డాయసము స్తం♦భం బొప్ప నద్దాని ను
ల్లాసం బెక్కఁ బెకల్చి వజ్రిధరు లీ ♦ లం బొల్చుచుం ద్రిప్పి సం
తాసంబు న్మొనయించి యయ్యది మహీ ♦ ధ్రిం బట్లు కూలంగ ను
ద్భాసుం డాతఁడు వైవ నగ్గి వడి యా ♦ వాసంబుఁ గాల్చె న్వడిఁ. ౫౨

ఆ॥ అస్త్రవేత్త రాముఁ♦డందు జయ మ్మిట్ల, టంచు మున్ను బలికి♦న్లు పలికి
యంతరిక్షమున మ♦హాత్ముండు శ్రీమంతుఁ, డతఁడు నిలిచి మఱల♦ననియె నిట్లు.

ఆ॥ లేదు లంక యింక♦లేఁడు మీఁతేఁడు మీ, రందఱును యమాల♦ యమున కతిథు
లగుదు రరుగుదెంచె♦నదె మిత్తి సుగ్రీవుఁ, డెందుఁ బోదు రెవ్వఁ♦డేడుగడయ.

ఉ॥ కోటి బలౌఘము ల్లానుచుఁ ♦ గోయని యార్చుచు నెల్లి వచ్చు బ
ల్లాటి హరీంద్రుఁడే మనుచు ♦ దాశరథిం బగ సేసికొంటి రి
వ్వీటి కుపద్రవం బొదవె ♦ వేడబము ల్పచరింప నేల పొం
డాటవికత్వ మేర్పడఁగ ♦ నట్టుల యేనియుఁ జావకుందురే. ౬౦

తే॥ ఎందుఁ జూచిన మావారె ♦ యెసక మెసఁగఁ
దిరుగుచున్నారు మీఁతల ♦ ది మ్మడంగఁ
జేయ నెంచి వనాటులు ♦ శితనఖాస్త్ర్రి
లమితసత్త్వాలు నాగాయు ♦ తౌఘబలులు. ౬౧

క॥ అని పలుకుచు నాటోపం, బున వారల నెల్ల జమునిపోర్లి కనిచి మె
ట్టిన తోరణస్థలంబున, కనుపముఁ డతఁ డరిగి తో ర♦ణాస్థ న్నిలిచెన్. ౬౨

—♦ జంబుమాలియుద్ధము. ♦—

ఉ॥ అచ్చట దైత్యనాయకుని ♦ యానతిఁ బూని యనీకభూమికి
న్వచ్చెఁ బ్రహస్తవుత్త్రిఁ డతి ♦ బాహుబలాఢ్యుఁడు జంబుమాలి వై
యచ్చరవంఁ జ్తి బెగ్గడిల ♦ హారకిరీటమణిప్రభావళు
ల్వాచ్చెము లేక శోభిలఁ బ్రి ♦ భుప్రిథ మీఁటి మహారణార్థి యై. ౬౩

క॥ అనియతబహుగణసైన్యము, దనతో నేతేర దీర్ఘదంష్ట్రి లమరఁ గ్రోధ
ధనుఁ డతఁడు దిశాచకర్తి, దనుకఁ గపిగ్రహణకలిత♦తాత్పర్యమునన్. ౬౨

ఆ॥ రవ్యకుండలుండు♦రక్తమాల్యాంబరుం, డరుణమూర్తి లోహి♦తాక్షుఁడు నయి
యైందర్చాప మట్టిఁ♦డగు నాయుధముఁ బూని, జ్యానినాదపూరి♦తాశుఁ డగుచు.

మ॥ ఖరసంఘాతముఁ బూన్చినట్టి రథ మా ♦ గరోన్నతుం డెక్కి వా
నరుఁ డెవ్వం డెటవోయె నే మని యనూ ♦ నపోక్షి వాకుర్చుచున్
శరవర్షం బనువారఁ జేర నరుగ ♦ న్నామారి శ్రీ మీఱి యా
శరు వీక్షించి పరీహ్వయుక్తి మెయి ను ♦ చ్చైర్మూర్తి యై యార్చినన్. ౬౬

తే॥ అర్ధచంద్రాస్త్ర మాస్యము ♦ నందుఁ గర్ణి
శరము శిరమునఁ బది నార ♦ సములు భుజము
లందు వక్షస్థలంబున ♦ యందుఁ బదియు
నతఁడు నాఁటె సకోధత ♦ నవళుఁ డగుచు. ౬౭

క॥ అమ్మొలికిచేత హనుమని, నెమ్మొగము పరికాశ మొందు♦నెఱి శరదిను ద్యో
త మ్మొనసి భాసమానం, బమ్మొయి నగుశోణపద్మ♦మనువాదించెన్. ౬౮

తే॥ శోణితపృషత్కసంతతి♦జొబ్బిలంగ, నగచరేంద్రుని నెమ్మొగ♦మనువుసూపె
రక్తచందనబిందువు♦ల్రాణ నెఱియ, మెఱయు కెందమ్మి యందమ్ము♦మేళమించి.

ఆ॥ మొల్లముగను బూచి♦మోదుగ దులకించు, తెఱఁగు బెరసి వాయు♦దేవసూనుఁ
డవయముల నాటు♦లందు నన్నెఱిఁ దోఁచి, నెఱియు రక్తమునను♦నీరజాక్షి. ౭౦

క॥ కోపమున హనుమ శిలఁ గొన, నాపగతుఁడు దానిఁ జూర్ణ♦మై పోనేసెన్
వే ఱొనరు సాల మెత్తిన, నాపగిదిన కూలఁ ద్రోచె♦నతఁ డుద్యతుఁడై. ౭౧

క॥ తోడనె యెడఁగాంచి భుజా, కోడమ్మున నెదను జనుల♦గుఱుతుల నడుమన్
వాఁడిములుకు లప్పాలఁదిను, వాఁ డటు గుర్వింగ సార♦వతోక్రిఁదుండై. ౭౨

ఆ॥ కనులు గెంపువాఱఁ♦గాలదండముపూని, యల్ల పరిఘు మెత్తి♦హానుమఁ డుగ్ర
మూర్తి యగుచుఁద్రిప్పి♦మొగకొని వాని వ, క్షమున బిట్టు మోఁదె♦సంభ్రమమున.

ఉ॥ లేదు శిరమ్ము దైత్యునకు ♦ లేవు భుజమ్ములు జానుయుగ్మమా
లేదు విభూషణమ్ములును ♦ లేవు శరమ్ము శరాసన మ్మునన్
లేదు రథాశ్వసూతముఖ ♦ లీలయు మారుతపుత్రుఁ డమ్మెయిన్
బా దిడు కిన్క నాగుదియ ♦ వై చినయంత నిమేషమాత్రలోన్. ౭౪

తే॥ వాఁడు పడిన సురాళించి ♦ వరుస మడఁచెఁ
గింకరౌఘమ్ము నారామ ♦ కింకరుండు

చాలదే పరిఘము వాని ♦ శక్తి కెల్ల
లోక మెదిరించె నేనియు ♦ లోలనయన! 24

—♦ రావణుఁడు సప్తమంత్రిసుతుల హనుమపై ననుచుట.♦—

క॥ విని జంబుమాలి వినిహతు, విని కింకరమృతియుఁ గోప♦వివశుం డగుచుఁ
దనుజవిభుఁడు ప్రాభవమున, ననిచె న్నిజమంత్రిసుతుల♦నతిబలయుతులఁ. 25

క॥ వా రిల్లు వెడలి రేడ్వారు, వారింపఁగ లేక యేడు♦వం దొరఁగొని ర
వ్వారి జననీప్రభృతు ల, వ్వారిగ యోధతతిహతియ♦వారి నలంపఁ. 22

ఉ॥ వారని కాతుక మ్మొసఁగ ♦ వా రతివీరులు బోరనం బరీ
వార మపార మై నెఱియ ♦ వాజిమదేభరథధ్వజాదు లొ
ప్పారఁగ దుర్నిరీక్షు లయి ♦ యంచితకార్ముకవారివాహము
ల్భోరుకొనంగ నప్పవన ♦ భూవసతిం జొరఁబాతి రుగ్రులఁ. 27

తే॥ ఒండొరుల మెచ్చుకయ వారు ♦ గండు మిగిలి
తొడరి రనిలు నపత్యమ్ము ♦ తోరణస్థి
మాకర్మిమింపంగ శరవృష్టు ♦ లమరుచుండ
నంబుదంబులు శైలరా ♦ జంబుఁ బోలె. 28

తే॥ ఆశుచరుఁ డాశుగాత్మజుం♦డంబరమునఁ, దిరిగె సాయుధప్రౌ త్యాంబు♦ధరవితాన
మెడలఁ దచ్ఛరవర్షంబు♦నడలఁదండ్రి, కన్న మిన్నయటంచుద్యో♦గతులు నొగడ.

చ॥ తలహతిఁ గొందఱి న్నిశిత ♦ దంష్ట్రలఁ గొందఱిఁ బార్ష్ణిఘట్టన
ల్బలితపు ముష్టిఘాతములు ♦ పాలిడి కొందఱిఁ గొందఱి న్నఖ
మ్ములఁ మఱికొందఱి న్బరచ ♦ మూనివహమ్మున నేఱి యమ్మహా
బలతనయుండు చంపి యని ♦ వార్యబలోద్ధతి నార్చి పేర్చినఁ. 30

మ॥ హతనాగాశ్వపదాతియోధనివహ ♦ వ్యాకీర్ణ మై దీర్ణవి
స్తృతసచ్ఛత్రిపతాకికామణిగణో ♦ త్సేకంబు నై తత్తలం
బతిఘూరం బననయ్యు నంబరచరా ♦ ధ్యాహారము ల్మీఱి భూ
సతికుచ్ఛ్వాసముఁ గూర్చి మెచ్చువడయం ♦ జాలె న్మణోద్రిక్త మై. 31

క॥ హతశేషులు పఱచిరి శో, ణితనదులుం బాఱెఁ గపి గ♦ణింప కెగచి య
మ్మితకరులు గూలి రని త, త్పతి వినెఁ దోరణము నెనసెఁ♦బవనసుతుండుఁ.

క॥ కోపము సంభ్రిమమును సం, తాపంబును గదుర సంవృ♦తవికారుం డై
యే పుడిగి యుడుగ కత్యా, టోపంబునఁ గృత్యవిధిఁ గ♦డుం ద్వరితుండై. 33

—♦ మంత్రిసుతస ప్తకము హతివిని రావణుఁడు సేనాధిపతుల నేవురఁబంచుట. ♦—

ఆ॥ పథ మొకం డొకిం గి♦పంచసేనాధినా, యకులఁ బిలిచి మీర♦లరిగి వేగఁ
గ్రోఁతిఁ బట్టి తెఁడు♦గొనకొని వాని నే, మఱక మీపరాక్ర♦మంబు మెఱయ.

ఉ॥ కోరినయంతవట్టు రణ ♦ కోపిదసై నికకోటికోటులఁ
గూఁచుచుఁగొంచు నేఁగి బలు ♦ కూళ వనేచరుఁ డున్నయట్టి యా
తీరును జిత్తవృత్తియు మ ♦ దిం దలపోయుచు నేల పొ్రిద్దు న
ట్లూరసి కర్జము ల్నడుప ♦ నౌఁ జుమి మీజయ ముల్లసిల్లఁగఁ. ౮౬

తే॥ అతనిఁ గపిఁగాఁగఁ దర్కిం ప ♦ నపా్రకృ-ష్య
బల మొక్కఁడు భూత మనియెదఁ ♦ బాయరాని
కినుక నిందు్రఁడొ శుచియె ప ♦ వనుఁడొ యముఁడొ
ధనదుఁడో వీని సృజియించి ♦ యనుపనోపు. ౮౭

తే॥ సురలు మును లసురులు నరు ♦ ల్నాడు దలఁచి
యుందు రెప్డుఁ బరాభవ ♦ యుక్తిఁ జేసి
కాన నలఁతిఁగాఁ జూచినఁ ♦ గాదు వీని
నొంటి నెదిరింప రాదు ము ♦ క్కంటికైన. ౮౮

క॥ ఏ నెఱుఁగుదు నెల్లెడఁ గల, వానరయోధులను వీని♦వలనున బలతే
జోనయమతిధృతిశక్తు ల, నూనంబులు తెలిసి మేలి♦యుక్తి మెలఁగుఁడీ. ౮౯

ఉ॥ సారవిచారణు ల్నయవి ♦ శారదు లాహవశూరు లబ్ధిగం
భీరులు మీర లెల్లెడలఁ ♦ బెంపు ఘటింపఁగ నేర్తు రంచు ము
న్నారసికత్వ మేర్పడఁగ ♦ నారసి యుండుటఁ జేసి యిమ్మహో
దారరణపా్రసక్తి కిటు ♦ తత్పరతం బనుపం దలంచితిఁ. ౯౦

తే॥ ఆత్మ రక్ష్యంబ యెవనికి♦నవనిలోనఁ, జేకురదు యత్న మెడసిన♦సిద్ధి యెపుడు
లక్ష్మి చంచల కావున♦లా వెతింగి, కర్జ మొనగూర్చుకొనుటకుఁ♦గడఁగవలయు.
క॥ మి మ్మొదిరి గెలువరాదు జ, గమ్ములఁ నొండొకని కట్లు♦గావున నే నా
నమ్మికఁ గని యనిచెద విజ, యమ్ము ఘటింపంగ మీన♦యమ చనుఁ డింకఁ.

మ॥ అనిన న్వాల్లె యటంచు నానఁ గొని తో ♦ నమ్మానవాదు ల్గణం
బున కుత్సాహముతోఁ జతుర్విధమహా ♦ వ్యూహమ్ము దోఁతేర వా
రని కాశూహాల మొప్ప భూషితులు నై ♦ పర్తిస్థానధైర్యాది ని
స్వానము ల్దిక్కులఁ బిక్కటిల్లఁ గవియ ♦ న్నామీరి శ్రీ మీఱఁగఁ. ౯౩

ఆ॥ తోరణమున నుండి ♦ తొంగలించెడు చూడ్కి-
లలరఁ గాఱుమొగిళ్ళు ♦ లట్లు గదియ
వచ్చువారి తెగల ♦ వాలిన యుత్సాహా
కలనఁ గాంచుచుండెఁ ♦ గమలనయన! ౯౪

ఉ॥ కాంచిరి వారు వానగునిఁ ♦ గాన్పులకు న్భర మైన మూర్తి చే
మించెడువాని రశ్మితతి ♦ మేళన మొప్పఁగ రశ్మిమాలి తే
జించెడువాని విక్రిమ మ ♦ నీదృశ మై నెగడంగ నొడ్ల స్రు
క్కించెడువాని వేగబల ♦ కీర్తుల కి మ్మగువాని నమ్మెయిన్. ౯౫

ఉ॥ చూచిన యంతలోనె బల ♦ సూదను ప్రాభవ మెల్లఁగొల్లగా
నాచికొనంగఁజాలు నితఁ ♦ డంచుఁ దలంచుచు నేత యాన లో
నేచి చలింపఁజేయఁ గపి ♦ నెక్కటి చక్కటిఁ జుట్టి ముట్టి నా
రాచశతంబులం గలఁచి ♦ రక్కసు లొక్కటఁ బేర్చి యార్చినన్. ౯౬

క॥ ఆకపి రూక్షేక్షణముల, నాకర్ణ్యరవితతిఁ గాంచి♦యరికాలపరీ
పాకోచిత లగు గర్జల, నాకంపింపఁ జేసె♦నౌద్ధత్యమునన్. ౯౭

క॥ దుర్ధరుఁడు హరి నెదిర్చి ధ, నుర్ధరుఁ డై యతనిశిరము♦నొవ్వ జయకలా
ధూర్ధరశరపంచకము స, మర్ధత వెలయంగఁ గొర్చి♦యార్చెం బెలుచన్. ౯౮

తే॥ ఆతఁ డట్లు శరావిద్ధుఁ♦డై యదల్చి, యుప్పరమునకు గరుడుని♦యోజ నెగసె
రక్కసుఁడు బాణవర్షంబు♦రాణ నెఱపఁ, గేలిమెయి దాని వారించె♦గాలికొడుకు.

—♦ హనుమ దుర్ధరుఁజంపుట. ♦—

ఉ॥ తోడనె మారుతస్ఫురణ ♦ దోఁపఁగ మారుతి స్కంధస ప్తకం
బొడుచు గూడముట్టి బలు ♦ వై బలువైఖరి వ్రాలి దుర్ధరుం
దోడుగ యంత నుద్ధవిడి ♦ దొర్కిక్కి రథాద్యము నుగ్గునూచమై
పాడువడం బెరల్చి పరి ♦ పార్శ్వగులం బడఁదోర్చి కూల్చినన్. ౧౦౦

క॥ యూపాక్షవిరూపాక్షులు, ప్రాపగు దుర్ధరుని పడిన♦పా టరసి కృత
వ్యాపాదు లగుచు మొగకొని, యాపవనజు ముద్గరముల♦నడఁచిరి పెలుచన్.

—♦ హనుమ యూపాక్షవి రూపాక్షప్రఘనభాసకర్ణులఁజంపి సేనఁజక్కాడుట. ♦—

ఆ॥ వ్రేటు లోర్చి తత్ప్రి♦వేగం బెడల్చి యు, వ్వేగవంతుఁ డొడుపు♦వెరవు దోఁపఁ
గొండఁ బోని మ్రాను♦గొని తెచ్చి యద్దాన, నొక్కమొగిన వారి♦నుక్కడంచె.

చ॥ పరిఘసుఁడు భాసకర్ణుఁడును ♦ బట్టిసశూలము లోలిఁ గొంచు నా
రఘువరు కింకరుఁ బొదువ ♦ రక్తనిషిక్తతనుండు వాఁడు సాం
ధ్యఘనుఁడో యుద్యదర్కుఁడో య ♦ నం గడునొప్పి మహీధరాహతిఁ
మఘువవిరోధు లిర్వురను ♦ మార్గిమసంగిన యట్లు చంపినఁ. ౧౦3

క॥ సేనలు పైకొనఁ జొచ్చిన, సేనానీనిభుఁ డతండు ♦ చెచ్చెర రథము
ఖ్యానూనబలవితానము, దా నొంటి నొకంటఁ గొట్టి♦తరమిడి చమురేఁ. ౧౦౪

ఆ॥ అవని రుద్ధమార్గ♦మయ్యె నయ్యెడ సేన, భగ్నరథగజాశ్వ♦పత్తి గాఁగ
నెత్రుచేఱు లెడల♦నిహతాతపత్రిచా, మరపతాక లొంట♦మలసియుంట. ౧౦౫

తే॥ వారినెల్లఁ దెరల్చి దు♦ర్వారబలుఁడు, తోరణము సేరి నిలిచె వా♦తూలసుతుఁడు
పంచసేనాధినాథుల♦పంచభావ, వార్తయును వినె నిర్జర♦వైరివిభుఁడు. ౧౦౬

ఉ॥ చిత్తము బన్మరిల్ల నెటు ♦ సేయఁగఁ దోఁపమి లేచ్చవాటు పే
రుత్తలపాటు మేఁకొనఁగ ♦ యుక్త మటం చొకఁ డూహ నుంచియుఁ
బిత్తరపోవుచు న్నన య ♦ భీకత యేకతనం దలంగెనో
యిత్తఱి నంచు దైత్యవిభుఁ ♦ డేకత పుం దలపోత నున్నచోఁ. ౧౦౭

క॥ అక్షుఁడు దానవకులహ, ర్యక్షుఁడు తనతండిచి చిత్త ♦ మారసి వలనై
యాక్షణమ చేరవచ్చెను, దక్షత మైకొన విచార ♦ దక్షత వెలయఁ. ౧౦౮

క॥ వచ్చి నమస్కారం బిడ, నచ్చిఱుతనిఁ గౌగిలించి ♦ యద నెఱుఁగుటకుఁ
మెచ్చికొని ముచ్చటింపఁగ, హెచ్చి జనకునకుఁ గుమారుఁ ♦ డిట్లనెఁ దోడ్తోఁ.

—♦ అక్షకుమారుఁడు తండ్రియాజ్ఞగొని హనుమపై కేగుట ♦—

తే॥ తండ్రి! నే నేఁగి యాకోర్కితిఁ ♦ దక్కఁగొని య
వత్తు నసమానులఁ దెరల్చు ♦ వల నిఁకేల
యాన యిడు మన్నఁ గనుసన్న ♦ నాతఁ డెడఁద
పొంగ దీవన లిడి యను ♦ పంగఁ దరలి. ౧౧౦

ఉ॥ బాలదివాకరప్రభము ♦ భాసురకాంచనజాలకింకిణీ
జాలవితానశోభితము ♦ సన్మణిపుంజవిభానురంజన
శ్రీలలితప్రవాలసుమ ♦ చిత్రలతారచనోపచిత్రప
ద్మాలలనాభిరామమును ♦ నై నలువొందెడు స్యందనం బొగిఁ. ౧౧౧

మ॥ మయహృద్వ్యుద్యతసఃప్రభావకలనా ♦ మాన్యం బసామాన్యవ
ద్ధయరత్నాష్టకయోజితం బనుపధి ♦ వ్యాహార మక్షయ్య మ

వ్యయసంచార మమేయసాయకచయం ♦ బానద్ధసల్లక్షణం
బయి నల్వాందఁగ దాని నెక్కి జయయో ♦ గాయ త్తచిత్తంబునన్. ౧౧౨

ఉ॥ బంగరుపూలు చెక్కిన ♦ య భంగురకార్ముక మొండు పూని స
ర్వాంగము లుల్లసిల్ల హవి ♦ రర్పణ సంజ్వలితాగ్నివోలె నా
వ్వెం గడు దైత్యరాట్సుతుఁడు♦వేఁమిఁ దన్ననువార లెల్ల నీ
తొంగలికాఁడు తండ్రినెటి ♦ తో సరిపోలు నటంచు నెన్నఁగన్. ౧౧౩

తే॥ మిన్ను మ న్నొక్కఁడుగ నాకి ♦ మింపఁజాలు
యోధవరకోటి దనుఁగొల్చి ♦ యుచితరీతి
రాఁగఁ జతురంగయుత సైన్య ♦ రాజి నడువ
నక్షుఁ డరుదెంచె నాపింగ ♦ళాక్షుఁ బొదువ. ౧౧౪

—♦ అక్షుఁడు హనుమంతునితో యుద్ధ మొనర్చుట ♦—

క॥ సస్మయుఁ డయ్యు హరి నతని, విస్మితబహుమూనదృష్టి ♦ వీక్షించుచు మై
విస్మృతి నెనయఁగ సకటా, ఉన్మేరవిలాసమహిత ♦ కలనం దనలోఁ. ౧౧౫

మ॥ లయకాలమ్మున నగ్గిఁ బోలి తలమె ♦ ల్లగ జ్వాలలం గ్రిమ్మఁ జా
లి యమేయద్యుతి మించుఁదోలి దెస లో ♦ లి న్వెల్లుగావించు న
వ్యయు హేలిం బురుడించు వాలి యన నా ♦ నా పీని నీతండు వా
లి యుగాంతాంతకు గేలిసేయఁడె తదు ♦ ల్లీల న్హారు డ్డాయఁడే. ౧౧౬

క॥ గర్వితుఁ డశ్రిముఁడు పరా, ఖర్వపరాజయవిధాన ♦ కలితుఁ డజితుఁడుఁ
దుర్వారవిక్రిముఁడు నగు, నర్వాచీనుం డనంగ ♦ నగునే వీనిఁ. ౧౧౭

మ॥ అని భావించుచు స్వీయశక్తిపరశ ♦ క్త్యర్థంబు యోజించి యొ
య్యన నబ్బాలనిశాటుఁ డూర్జితసహ ♦ స్రాంశు న్వీడ బించుచుఁ
ధనువు న్నజ్యము సేసి యాశుగముల ♦ న్దాకొల్పి మాణిక్యమం
డనశోభాపరిమండలాంచితుఁడు నై ♦ డా సెం బ్లవంగేశునిఁ. ౧౧౮

క॥ పంచాననవిక్రిములును, బ్రాంచితతనులు నగు వారి ♦ పరిధన మరయ న
భ్యంచితు లమరులు నభమున, మించిన కుతుకమున నిలువ ♦ మేఘొని రంతఁ.

ఆ॥ భోరుకొనఁ గడంగెఁ♦బుడమి యాకసమును, గడలి క్షోభ మొందె♦సడలె గిరులు
నడిఁకెఁ దపను తాప♦నక్రియ కరువలి, వీవఁ డమ్మె వారు♦వీఁకఁ దొడరఁ. ౧౨౦

ఆ॥ లక్షశుద్ధి సంధి ♦ మోక్షజ్ఞుఁ డక్షుండు
వానితలను గ్రిచ్చెఁ ♦ బైఁడిపుంఖ

ములును గఱులు గలిగి ♦ చిలువ లట్లు విసంపుఁ
గొలుకు లయిన మూఁడు ♦ ములుకు లపుడు. ౧౨౧

క॥ ఆశుగములు శిరమునఁ గల, యాశుగసుతుఁ డంశుమాలి♦యన నొప్పెఁ గడుఁ
దా శోణితౌషసారుణి, మాశంసితబాల్యవిలస♦నాంచితుఁ డగుచుఁ. ౧౨౨

ఉ॥ కోపమువంకఁ బోక నెఱ ♦ కోల్తలఁ జేయక ఘూసవన్మహా
కూపముభంగి నున్న కపి ♦ కుంజరుఁ గుంజర మట్లు గూల నై
యేపున మీఁటి పై కెగసి ♦ యేసి కలంచుచు నున్నవాఁడు తా
నేపగిదిం దలంచెనొకో ♦ యీఁదఁగఁ దన్మహితపరిభావముఁ. ౧౨౩

ఆ॥ అతని తెలివితేట♦లరసి వానరరాజ, సచివుఁ డపుడు సంత♦సంబు నొందెఁ
జిదుగు లెనసి వృద్ధి♦జెందుఁ బో యగ్ని యుం, చాగ్రహమున దృష్టి♦నావరించె.

తోటకవృ॥ సెలకోల్తల కోల్తల ♦ సింగము నా
నలవోక హరీంద్రుఁ డ ♦ జాండము క్ష్వే
ళల ఘూర్ణిలఁజేయుచు ♦ లాఁతులు బె
గ్గిల మిన్ను గ్రమించెను ♦ గేళిమెయిఁ. ౧౨౪

ఆ॥ అచలుఁ డనకి కురిసె ♦ నపుడు తోఁ జని దైత్య
సూనుజలద మనిల ♦ సుతుని పైని
బాణవర్ష మశని ♦ పాతఘోరమ్ముగాఁ
దనదు చాప మింద్ర ♦ ధనువు గాఁగ. ౧౨౫

క॥ శరవృష్టి యశ్మవర్షము, గిరిపై నెట్టు లటులె వ్యర్థ♦కీర్తన మయ్యెఁ
హరి వజ్రిశరీరుఁడె కా, నొరు లాతనిఁ జెనయఁగలరె♦యోటముపడఁ జే. ౧౨౬

తే॥ అసుర యంబకసంపాత ♦ మలఁతిసేసి
యంబరమున సదాగతి ♦ యట్లు దిరుగు
చుండె హనుమఁడు తదిషుప్ర్ ♦ యోగచతుర
తావిశేషం బరయువేడ్క ♦ దవులు వెనుప. ౧౨౭

క॥ ఎడఁగని వాఁడు భుజాంతర, మెడలె నన న్నాఁకె సునిశి♦తేషుశతకముఁ
నడికించె ఘుననినాదం, బడరంగాఁ జేసి వాని♦హనుమయుఁ బెలుచఁ. ౧౨౮

మ॥ బహుమానమ్ము విచారముం గదుర నా ♦ పద్మాప్తభూమంత్రి తా
సహనం బందఁగ వాఁడు పైకొన మదిం ♦ జర్చించి దివ్యు ల్సుదు
స్సహు నీరక్కసు నేలొకో యిటు లుపే ♦ క్షం జేల్చుచున్నా డటం
చు హనూమంతుఁ దలంచుచుండ నతఁడుం ♦ జూపోప కప్తాతనిఁ. ౧౩౦

క॥ చుఱచుఱఁజూచుచు నొండెడఁ, జుఱుకరి వీఁ డనుచు నెడఁదఁ♦జొక్కుచు నెప్పే
నెఱికిం జొచ్చునొకో యి, న్నెఱపోర్కిడ యటుంచుఁ దలఁపు♦నెకొక్కనఁ దనలోఁ.

సీ॥ బాలభాస్కరు లీలఁ♦బ్రిబలుచునున్నాడు, బొలుఁ డంచుఁ దలంచు♦పాటి గాక
యనిచేఁతలం దెల్ల♦ననువు మేకొని యుంటఁ, జేసి మెచ్చొదవించెఁ♦జిత్తమునకుఁ
గాన నుపేక్షింపఁ♦గానయ్యె నెఱికల్మిఁ బొసఁగువాఁ డెందును♦బూజ్యుఁ డరయ
వీఁ డెదిర్చిన యంత♦వెఱచి సురాసురు, ల్పఱతురకాక యే♦ర్పడి నిలుతురె
యూరకుంట యింక♦నొప్పదు లాఘవం, బెదుగుచుండె నెట్టి♦యెడరు దొడరఁ
జేసెనేని ననువు సెడి♦పోవుఁ గర్జంబు, మారిమసఁగు టొండె♦మత మటంచు.

వ॥ తనదు నెమ్మనమ్మున నాలోచించి. ౧33

క॥ కరతలనిహతుల నాతని, యరదము రథ్యముల యంత♦నఱవఱిలుగ న
క్కఱువలికొడు కెడలించిన, నరాదపతిసుతుఁడు కిన్న♦న న్మెలఁకువతోఁ.

ఆ॥ ఖడ్గకార్ముకములు♦గైకొంచు నమ్మహా, రథుఁడు రథము విడచి♦రాణ నెఱియ
నాకసమున కెగసె♦నాకలోకము సేర, నరుగు యోగసిద్ధు♦నట్లువోలె. ౧3౫

ఆ॥ చండమార్గణముల♦సామిారి నొప్పించి, యతఁడు తిరుగుచుండె♦నంబరమున
నొడుపుఁ గాంచి యొడిసి♦యక్కడీఁ డాగాలి, పట్టి వానిఁ బట్టుఁ♦బదములందు.

తే॥ చిలువఁ గొనిపోవు గరుడుని ♦ చెలువు దోఁప
వానిఁ గొని చని వేమారు ♦ పరుసఁ దిరుగఁ
ద్రిప్పి యగ్గాలికొమరుఁ డు ♦ ద్దీప్తుఁ డగుచు
నేలపై మోఁదె బలుధాటి ♦ నివ్వటిల్ల. ౧32

ఉ॥ బాహువు లూరువు లక్కటియుఁ ♦ బాడ్వడఁగాఁ దల మోము ముక్కు నా
దేహమునందు నేర్పడక ♦ తీర్పు సెడం జ్యుతసంధిబంధుఁ డై
ప్లీహము మాంస మాంత్రములుఁ ♦ బెంపఱి పోగువడంగ నుద్ధతుం
డై హరిచేతఁ జంపఁబడె ♦ నాశరనాథసుతుండు చండికా! ౧3౮

తే॥ కాల నిడి నేల జూచె న ♦ క్కపివరుండు
మొనసి వచ్చిన సేనలు ♦ ముమ్మరింపఁ
గాల మగునాఁ డెదిరి మి త్తి ♦ గదియుఁబాటి
యొక్కమొగి శూన్య మొనరించు ♦ యు క్తి దోఁప. ౧3౯

క॥ వీరుఁడు వానరుఁ డటు సుర, వైరిసుతుం గూల్చి వాని♦వారికి సొద యై
త్యారులకు సంతసము నిడి, తోరణముం జేరె ముదము♦తోఁ దిరమగుచుక్.

క॥ బలయుతుఁ డాత్మజుఁ డక్షుఁడు, బలయుతుఁ డై కెడసె ననెడు♦పలుకు వినఁబడెఁ
బలవైరివైరి తొడిఁబడె, బలమతి యిది యేమి కాల♦బలమో యనుచున్.

—♦ అక్షమరణదుఃఖితుఁడైన రావణునూఱడించి యింద్రజిత్తనికి వెడలుట. ♦—

తే॥ ధీరుఁ డాతండు గతి సెడ ♦ దేబెఁ బోలె
నడలెఁబో యంతమాత్రిన ♦ యైన దెద్ది
శీర్ణమై పోవ దవ్వాని ♦ చేదుగుండె
వజ్రిమో వజ్రిసుతు నట్టి ♦ వాఁడు మడియ. ౧౪౨

ఆ॥ కొంతవడికిఁ దెలిసి♦కొని చిత్తమును నిల్పు, కొని మహార్ణైక♦కోవిదుని వి
కుంభు నింద్రజిత్తుఁ♦గొడుకుఁ గనుంగొని, యిట్టు లనియె రాక్ష♦నేశ్వరుండు.

ఉ॥ శత్రువిదూంవరిష్ణుఁ డన ♦ సన్నుతి కెక్కితి వన్నిచోటులన్
శాత్రవిచారదక్షుఁ డనఁ ♦ జాలితి మేలియశంబుఁ గూర్చ ది
వ్యాస్త్రవరప్రభావముల ♦ నందరు ని న్నొకకొందఁజేసి నీ
పుత్రయియందుఁ బోల నినుఁ ♦ బూజ్యునిఁ గంటి కులంబు మేల్మికిన్. ౧౪౨

తే॥ తేతిచూడలేరు♦దివిజు లెల్లరు నిన్ను, యుద్ధ మనిన నింక♦నోడ రెట్లు
దేశకాలయుక్తి♦దెలిసి మెలంగుదు, ధీబలంబె చాలు♦దిటవుపఱుప. ౧౪౩

ఉ॥ చేయఁగలేని కర్జ మని ♦ చెల్లమి యం చని నీదు ధాటికిన్
బాయక నిల్చు నట్టి దని ♦ పట్టి విన న్గన నట్టి జెట్టి వౌ
నీయసమానశక్తిఁ గని ♦ నేఁ డిటు పంచుచునున్నవాఁడ సు
శ్రీయుతమూర్తి వై తొడరి ♦ సిద్ధిరమం గొని రమ్ము చెచ్చెరన్. ౧౪౪

క॥ అనిఁ గలుగు సంకటంబున, నినుఁ దలఁచిన నాకు శ్రీమము♦నెక్కొన్నఁగాఁ బో
దనిమిషు లనఁగా నెంతలు, ననుఁబోలెదు మేలితపము♦న న్దేజమునన్. ౧౪౫

ఉ॥ కింకరు లెల్లఁ గూలిరి పృ ♦ కృష్టజవ్రుం డల జంబుమాలియున్
బింకముమో నడంగె నరి ♦ భీమబలాఢ్యులు మంత్రిసుతుల్ లా
వంక నె పోయి రేవు రటు ♦ వారిరి సైన్యపతు ల్గడంగి ని
శ్శంకితుఁ డక్షుఁడుం బడె స ♦ సారుఁడు నీయనుజుండు నై యనిన్. ౧౪౬

తే॥ నీదెసం గల బలసార ♦ నియతి నెటియు
వారియెడఁ గాన నైన న ♦ పారసత్త్వ
మైన యది కోరితి తద్వికర్తి ♦ మాకర్తిమపర్తి
భావము లెఱిఁగి పడయుము ♦ పట్టి ! జయము. ౧౪౭

తే॥ మొన లితనిఁ దాఁకి కూలెడు ♦ మొత్తములుగ
జాలదు ససారుఁ దొడర వ ♦ జ్రింబయేని
నీపగిది వడి రూపింప ♦ నోపఁ డనిలుఁ
డగ్నికల్పుండు సాధనా ♦ హతియు నోర్చు. ౧౫౦

చ॥ బలమతి పోవకుండఁ దన ♦ పట్టున మోసము పుట్టకుండ ని
ర్మలమతి నర్థముం దొరసి ♦ మార్తుర కేడ్తెఅ సూపి యత్రుశ
క్తుల వలను ల్నిర్మరించుచు న ♦ కుంఠితయు క్తి మెలంగుమన్న యు
వ్వఁఁతియుఁ దక్క నీ కనిఁ బ ♦ రాక్రమవంతుని మెచ్చరే పరుల్. ౧౫౧

తే॥ ని న్ననిచి యే నిచట నున్క ♦ నెమ్మి గాదు
నేన మునుమున్న దొరఁకొంట ♦ నీతి గాదు
రాచకార్యమ్ము లిట్టివ ♦ రాణ నెఱియ
మెఱసి యత్నతిమై గెల్చు ♦ తెఱఁగుఁ గనుము. ౧౫౨

క॥ అని దీవన లొసఁగిన నా, ఘుననాదుఁడు పొంగి పోరి♦కలని కరుగఁ దా
మొనకొని ప్రదక్షిణక్రియ, మునఁ దండ్రికి మ్రొక్క సంప్ర♦మోదభరితుఁ డై

మ॥ తనవా రెల్లను గారవించి జయవా ♦ క్యప్రస్తుతు ల్నేయ శా
త్రునిదేశజ్ఞుఁడు యుద్ధపండితుఁడు నా ♦ జానొందు నాయింద్రజి
త్తనుమోదించి జయార్థి యై కదలె దై ♦ త్యారు లక్కడుం దల్లడి
ల్ల నయోత్సాహరసాకరం బన మహా ♦ ల్లాసమ్మునం బొంగుచున్. ౧౫౩

తే॥ తార్క్ష్యజవములు సితతీక్ష్ణ ♦ దంష్ట్రలు నగు
నాల్గు వ్యాళంబుల న్బాన్చి ♦ నయది నేల
నిలువకయ మింటి కెగయంగ ♦ నేర్చునదియు
నైన రథ మెక్కె నాదివి ♦ జాంతకుండు. ౧౫౪

తే॥ తలఁక నని యత్రువేత్తల ♦ తలను నిలుచు
వాఁడు విల్లొని రక్కసు ♦ ల్బలసి కొలువ
నింద్రివిభవమ్మునఁ గొఱంత ♦ లెంచి నగుచు
వచ్చెఁ జెచ్చెర హనుమాను ♦ వలను గదియు. ౧౫౫

ఉ॥ కావురు గ్రిమ్మి దిక్కుల మృ ♦ గంబులు ఘూర్ణిలసాగె మింటియుం
దావిహగంబు లుగ్రిముగ ♦ నారవము ల్నెలకొల్పె సిద్ధులుఁ
దేవతలు న్మునీంద్రులునుఁ ♦ దీర్చరి కన్గొన వ్యోమవీథి నీ
కావరుఁ డిట్టు లేగుతతిఁ ♦ గల్ప మనల్ప మటంచు నెంచుచున్. ౧౫౬

—♦ హనుమన్మేఘనాదుల ద్వంద్వయుద్ధము ♦—

తే॥ అతని రథనేమినిస్వన ♦ జ్యాస్వనములు, భేరికాధ్వనిఁ బోని గ ♦ ళారవంబు
నేక మయి వీరవర్యుని ♦ రాక దెలిపె, వెరవు మేకొన హరివీరు ♦ వీనులకును.

ఆ॥ పెద్ద విల్లు వూని ♦ పెనుపారు శరములు
పట్టి యసుర గాడ్పు ♦ పట్టిఁ బెరసెఁ
బెరిగె నపుడె హనుమ ♦ పెనుమేను రవ ముత్స
హనము నొక్కఁ డొంటి ♦ నతిశయింప. ౧౩౯

క॥ ఇరువు రతిజవను లతిబలు, లురుతేజులు నిర్విశంకు ♦ లుదితోత్సాహుల్
మరుదమరారితనూజులు, సురాసురేంద్రు లన ననికిఁ ♦ జొచ్చిరి కడఁకన్. ౧౪౦

ఆ॥ ఎగసె నంబరమున ♦ కిత్తతేజుఁడు గాడ్పు, కొమరుఁ డతఁ డొనర్చు ♦ గుణరవమ్ము
తో రథస్వనమ్ము ♦ భేరీముఖధ్వను, లొక్కఁ డగుచు నటుమ ♦ నుక్కుమిగిలి.

ఉ॥ తెక్కలు పుంఖము ల్మెఱయ ♦ జెంగు లెసంగెడు వాఁడితూఁపులన్
రక్కసిజేనిపట్టి పవి రావము ♦ దోఁకొను క్ష్వేళ లొక్కటన్
దిక్కులఁ బిక్కటిల్లఁ బలు ♦ తేఁకువ గుర్విఁగఁ దండ్రిదారి న
య్యుక్కలుఁ డక్కజం బొదవ ♦ నూరక రాలఁగఁ జేసె నన్నిటిన్. ౧౪౨

తే॥ సర్వభూతమనోగ్రాహి ♦ చారుగతుల
నట్లు విహరింపఁదొడరె నా ♦ హరివరుండు
సునిశితాస్త్రంబు లొండొండఁ ♦ జొనిపి వాని
కడరుపుట్టింపఁజూచె న ♦ య్యసురవరుఁడు. ౧౪౩

క॥ సందులఁ దిరుగుచు మఱిల, న్మ్రుందు నిలువఁబడుచు నయ్య ♦ మోఘశరముల్
గ్రిందుకొని యొడియఁజూచుచు, మందపర్జున్యఁగఁ జేసె ♦ మారుతి యతనిన్.

క॥ ఆతని యంతర మసురుని, చేతోగతి కందదయ్యెఁ ♦ జిరకాలం బ
వ్వాతాత్మజున కతని నెఱి, పాఁ తెఱుఁగంబడని దయ్యెఁ ♦ బర్వతతనయా!

ఆ॥ లక్ష్యభేదగతి చ♦లన మొంద నమ్ములు, వమ్ము లగుచుఁ బోవ♦వాఁడు దలఁచె
వీఁ డవధ్యుఁ డనుచు♦వెఱపు నెమ్మదిలోన, మొలకవాఱి తన్ను♦ముంపఁ గలఁగి.

క॥ ఆలోచించె నసుర కపి, లాలోకునిఁ బట్టికొనఁగ ♦ నగు నెట్లని తా
నాలో మది నరయం గనె, నాలోకేశాస్త్రమునన ♦ యను వగు ననుచున్.

శా॥ తాతన్నాతఁ దలంచి రాక్షసుఁడు సం ♦ ధానించె బ్రహ్మాస్త్ర ము
ద్యోతంబు లైన లెల్లఁ గ్రిమ్మఁగ మనూ ♦ ద్యోగమ్ము యోగమ్ము వి

ద్యాతంత్రిమ్మున నిమ్మునూపఁ దిరమై ♦ దానిం బ్రియోగించి య
వ్యాతాత్రోద్భవుఁ గట్టివై చె నమర ♦ వ్రాతంబు చింతింపఁగన్. ౧౬౮

ఆ॥ అసుర కజుఁ డొసంగి ♦ నట్టి యవ్వరమునఁ
బట్టువడియెఁ బడియెఁ ♦ బ్లవగవరుఁడు
తనకుఁ గూర్మి నిడిన ♦ తద్వరశక్తిచే
మఱలఁ దెలివి నొందె ♦ మాన్యుఁ డతఁడు. ౧౬౯

క॥ తెలివిసెడఁ బట్టువడి దాఁ, బ్రిలయస్థితిఁ గనుట నెఱిఁగె♦బ్రిహ్మాస్త్ర మటం
చలఁతిఁ దనమేలుకొనుటను, దలఁచెను విభునరము మహిమ♦తార్కొ నె ననుచున్. ౧౭౦

ఉ॥ బంధము మోక్షముం గనఁగఁ ♦ బాల్పడ దొంటికిఁ గాన నింక గ
ర్వాంధత యేల లోకవిభు ♦ నానతికల్మి మెలంగువాఁడ ని
ర్బంధుఁడ నై యటంచు మదిఁ ♦ గంజజు నస్త్రముఁ గూర్చి చిత్క-లా
బంధురుఁ డాత్మనిష్ఠమెయి ♦ భావనసేయుచునుండె నత్తఱిన్. ౧౭౧

శా॥ చేష్ట లడక్కెను జిక్కెనిక్కె ననుచుం ♦ జింతించి కర్తవ్యాదు లా
కష్టుం జేయఁ గడంగి పగ్గములు మ్రోఁ ♦ గీల్వాలిక్ బంధించి రా
భర్తిష్టు ల్వాని తలం పెఱుంగ రొకఁటఁ ♦ బ్రాభవించుచున్నా డెద
నష్టు నార్తిఁ గాంచి వాక్చరములం ♦ గాతంప విద్యాలతా! ౧౭౨

ఆ॥ ఎట్టివాని కైన♦నెడయు బంధము లెల్ల, నెవనిఁ దలఁపులోన♦నిడినయంత
నట్టి రామవిభుని♦యనుఁగుఁ గింకరుఁ డఁట, యతని కితరబంధ♦మలఁతిగాదె. ౧౭౩

శా॥ వాణీనాథుఁడె పట్టుగొన్మ్ర యయి న ♦ బ్రాబలించుచున్నాడు గీ
ర్వాణాధీశుఁడు నట్టిఁడే కద జగ ♦ త్ర్రాణుండు నాతండ్రి ని
ర్వాణత్వేతరవృత్తి రాముపదము ♦ ల్ధ్యానించుచుంటె న్దరి
ద్రాణత్వంబుఁ దరించితి న్మ్రుద మహా ♦ రం బయ్యెడు న్నా కిఁక. ౧౭౪

ఆ॥ వీరు కట్టి దైత్య♦విభుని చెంగట నన్నుఁ, బెట్టిరేని నదియుఁ♦బెను పొసంగుఁ
గాత వానితోడఁ♦గలసి మాటాడంగ, వచ్చు దాన మేలి♦వలను గలదు. ౧౭౫

మ॥ అని లో నెంచి యుదారభావముమెయి ♦ న్నానందుఁ డై యుండఁ గా
ననివా రాజగదేకశూరు మహిక ♦ న్యానాయకై కాంతభ
క్తుని సామీరినిఁ గట్టి యీడ్చునెఱిఁ దో ♦ డ్రోఁ బోవుచుండె న్సుతా
శను ముంగొంగునఁ జుట్టికొంచుఁ జను ర ♦ క్షఃపాలి మే లెట్టిదో. ౧౭౬

క॥ తిట్టుదురు దుష్టుఁడనుచు, నిట్టుదు రేమఱక తాఁళ్ళ♦గమిఁ గట్టియలం
గొట్టుదు రటఁ బిడికిళ్ల, నొత్తుదు రాహారిని వారి♦మోహ మలఁతియే. ౧౭౭

ఆ॥ ఎఱుక లేని మొఱకు ♦ లిట్టట్టు నగుచుండ
నెఱుక గలఁడు దాన ♦ వేంద్ర సుతుఁడు
దలఁచె లోనఁ దలఁకు ♦ దలకొన నగ్గాడ్పు
పట్టి యోజ యెడఁదఁ ♦ జుట్టికొనఁగ. ౧౭౮

సీ॥ అస్త్ర మీతనిఁ గట్టి♦యలఁతిమై వీడెఁగా, యిట్టి దుష్కాలమ్ము♦నే మనఁ దగు
నద్దాని కట్టున్న♦నలవియే యొండొండఁ, గాల్సేయి గదలింపఁ♦గాఁ దలంప
నొండు కట్టులు గట్ట♦నుండ దయ్యది తన, పెనుపు దక్కఁపడంగఁ♦బొనరుపడమి
నింకఁ గొండొక యస్త్ర♦మీతనిఁ బెరయఁబో, దేమి సేయం గల♦దింతవట్టు

గాంచిన దృఢప్రయత్నమ్ము ♦ గలఁగె మొఱకు
లరయకున్నారు తమచేటు ♦ యాతుధాను
లంబఱకు మూఁడె నీనిచే ♦ ననుచు మదికిఁ
గానఁబడె మీఁద నిది యేమి ♦ గాఁగ నగునో. ౧౭౯

ఆ॥ ఏది యెట్టు లున్న ♦ నీతండు బద్ధుండ, పోలె నున్నవాఁడు ♦ పొలుపు దక్కఁ
జోవనిత్త మిట్టి ♦ పొందుపాటున విభు, నెలవు నేర్ప విధియ ♦ నేర్చుఁ బిదప.

క॥ అని యాతఁ డూరకుండఁగ, దనుజులు పవనజునిఁ గొనుచుఁ♦దరము మిగులు ను
క్కున నఱుముచునార్చుచు నెడ, గొనిగ్రుద్దుచు నీడ్చుచుం బ్ర♦కుపితులునగుచున్.

క॥ రాజద్వారముఁ గడచి వి, రాజితుఁ డై తనరు దనుజ ♦ రాజున కతనిన్
దేజస్వి నప్పగించి పరి, యోజన మరయఁజను నన్నెడు ♦ యోజనఁ జనుచోన్.

ఉ॥ వీఁ డెవఁ డెట్లు వచ్చె నిట ♦ వేడబము ల్సచరింప నేల యె
వ్వాఁ డిటు పంపె నేమి పని ♦ పాలొకనె నేయది పాపి యంచు బి
ట్టూడిరి దుష్టుఁ డెందఱు ల ♦ యం బొనరించె నటంచుఁ దిట్టి ర
వ్వీఁడలయించువా రెనయు ♦ వచ్చినవారును గచ్చనెంచుచున్. ౧౮౩

క॥ చంపుఁడు కాల్చుఁడు పేల్చుఁడు, పొంచెసఁగ న్మెసఁవు డనుచుఁ ♦బోరన నతనిన్
బెంపఱఁ బైకొని రమ్మొయిఁ, జంపుదురో తమకు మూఁడు ♦ చా వరయుదురో.

క॥ అంతట నాహంతలు హను, మంతుని గొనిపోయి నిర్మతి ♦ మండలపతి స
భ్యాంతరుఁడుగా నెదురఁ దమ, పంతమ్ములు నెఱయ నిలిపి ♦ పర్యంకుల నిలువన్.

తే॥ దనుజు లదలింప నమ్మొయిఁ ♦ దమకకున్న
యాకపి మదేభముం గాంచె ♦ నసురవిభుఁడు
ముజ్జగమ్ము లొకడఁ యేల ♦ మొనయుఁజాలు
నతనిఁ బొడగాంచె నమ్మరు ♦ దాత్మజుండు. ౧౮౭

—♦ హనుమ పట్టుబడి వచ్చి రావణునిఁదిలకించుట ♦—

క॥ చిద్భూమవిగ్రహుం డతఁ, డద్భుతదర్శనుని రాక్ష ♦ సాధిపుఁ గని తా
నద్భుతపడియె నమర్షల, సద్భంగిఁ దనర్చియునుఁ బ్రి ♦ సన్నముఖాబ్జా! ౧౮౮

సీ॥ మెఱుఁగులాశలఁగ్రమ్మ♦మిఱుమిట్లు గొలిపెడు, మణిమౌ క్తికోజ్జ్వల♦మకుటమొప్ప
నెడనెడ మగతాలఁ♦దొడరు బెడంగుల, రత్నభూషణములు♦రాణఁ బొనర
జంగులు నెఱయంగ♦రంగారు బంగారు, వలువ విద్యుత్కాంతి♦వలనుసూప
నాణిముత్తెపుఁబేర్లు♦రాణించు మై జిగి, సబలాకఘనలీల♦సంతరింప

జీవరత్నోర్మికాంగద ♦ శ్రీనివాస
పంచశీర్ష మహోన్నత ♦ పన్నగములు
బాహున్నులు బాహుబల విజృం ♦ భణముఁ దెలుప
నమ్మనికిఁజేసి హాయ లట్టు ♦ లతిశయిల్ల. ౧౮౯

వ॥ వెండియుం బ్రిచండప్రితాపమండితుం డగు నప్పాల స్వ్యకుండలీందు ప్రిచండిలం బగు నిజతేజోమండలంబున నాసభామండపంబు మార్తాండబింబంబు డంబునం బ్రికాశింపఁ జేయుచు ఘనసారగోరోచనకస్తూరీహరిచందనకుంకుమా గురుప్రిముఖపరిమళద్రివ్యపరిమిళితం బై మహావీరపురుషోచితం బగు నయ్యను లేపనంబున నైరికాదిధాతురాగపుంజానురంజితం బగు నంజనాచలం బనం జారు తరత్వంబున నొప్పారుచు నారక్తరేఖాంచితనేత్రాంచలంబులును భీమపరాక్రమ క్రిమసంభావితంబులును సుతీక్ష్ణోజ్జ్వలమహాదంష్ట్రింబులును లంబమానదంతచ్ఛ దంబులును వివృతంబులు నయి దర్శనీయభయంకరంబు లగు పదిశీర్షంబుల యుత్కర్షంబున వ్యాళసమాకీర్ణంబులునువివిధతరులతాపుష్పగుళుచ్ఛశోభితంబులు నగు మహాకూటంబుల కూటమి ఘనసముద్ఘాటనోద్ఘాటం బగు మందరధరా ధరంబు నిరాకరింపుచుఁ దారహారవిలాసోపచితబహుపూర్ణచంద్రికాసంబునకుఁ దోడునీడ లగు నట్టహాససంరంభవిజృంభణంబుల సాంప్రితరంబు లగు పౌర్ణి చంద్రితపంబుల నెల్లెడల నుల్లసిల్ల వెల్లిగొల్పుచు దివ్యస్ఫటికఫలకప్రిముఖసకల కలాశోభితంబును విచిత్రినానారత్నప్రిభాప్రిభావదుర్నిరీక్షంబును నత్యుత్తమాస్త రణసమాస్తీర్ణంబును మాణిక్యమణిమయపాదపీఠతలంబును మహార్హంబును నగు

వరాసనంబున సుఖోపవిష్టుం డగుచు సుమేరుశిఖరాధిష్ఠితం బగు ధారాధరంబు ననుకరించుచు దుర్ధరపరిహస్తమహాపార్శ్వనికుంభసంజ్ఞికమహామాత్యచతుష్టయ పరివృతుండు నై చతుస్సముద్రిపరివేష్టితం బగు భూలోకంబు వడువున నాలోక నీయుం డగుచు రంభాదులం దుల నచిరంభాదులం బొనరింపనోపు ప్రమదారత్నం బులు నూత్నపరిసాధనంబులు శోభిల్ల వాలవ్యజనంబులఁ దాల్చి యల్లనల్లన వీవ నలు వై వ వందిమాగధులు పొగడ వేత్రహస్తులు పరాకులం దెలుప యోధులు సాయుధు లై సేవింప సుధర్మసమానధర్మ యనం జాలు కొలువు కూటంబునం బేరోలగం బుండి యిందిరాసామ్రాజ్యవైభవంబు బహుతృణంబుఁ గావించుచుండ సమ్ముఖమ్ము వడసి యమ్మహామహుని లోకవిదారిణుని రావణునిఁగా నెఱింగి యసం గొల్లసితం బగు తన యుల్లంబున. ౧౯౦

తే॥ అరరె రూప మహహా ధైర్య ♦ మూర సత్వ
మబ్బురం బీమహాద్యుతి ♦ యతివిచిత్ర
మీన కా మానవాదేందు ♦ డైన వీని
యఖిలలక్షణలక్షిత ♦ త్వాతిశయము. ౧౯౧

క॥ వీఁడె యసీతిపథమునం, బోఁ డన నగునేని సకల♦పూజ్యుం డగుచుఁ
నేఁడే సురలోకేశుఁడ, కాఁడో యాతని భరింపఁ♦గలఁ డనఁ దగఁడో. ౧౯౨

తే॥ ధూర్తుఁ డీతని కర్మము♦ల్దూషితములు, ఘాతుకమ్ము లతికూర్ర♦గతులు కాన
వడఁకుచున్నారు మూఁడుభు♦వనములందు, నున్నవారుఁ బాలించుచు♦నున్నవారు.

తే॥ చేయఁడె యితండు కర్ద్దుఁ డై ♦ చెనయునేని
నఖిలలోకమ్ము లివుడ యే ♦ కార్ణవమ్ము
వీని నమితౌజసు జయించి ♦ విభుఁడు రాముఁ
డవనిజను గొనిపోవ నె ♦ ట్లనువుపడునొ? ౧౯౩

క॥ అని యిట్లు తనమనంబున, హనుమానుఁడు తలఁచుచుండ♦నభిమానఘనుం
డ నితరసామాన్యుం డగు, దనుజేందుర్ఁడు వానిఁ జూచి♦దర్పోద్ధతుఁ డై. ౧౯౪

—♦ రావణుఁడు హనుమంతునిఁజూచి యాశ్చర్యపడుట. ♦—

ఆ॥ తొడర నెంచి శిక్షి♦తునిఁ జేయ మఱియును, దలఁచె నెడఁదఁ జింత♦దారసిల్ల
నిమ్మహాత్ముఁ డజితుఁ♦డిత్థతేజుఁడు వీనిఁ, గోరితి యనెడు బుద్ధి♦కొఱఁత పడదె.

మ॥ మును కైలాసము నేఁ గనంజనిన మా ♦ ర్కొక్కఁ టి నందీశ్వరుం
డనఘుం డేలొకొ వానరాకృతిగఁ దా ♦ నై యుండ లక్ష్యోదరం

బున వీక్షింపక నవ్వు నన్నని శమం ♦ బుం దోఁచి యీరీతివా
రె నినుం గెల్లు రటంచుఁ దిట్టె నతఁడే ♦ యిబ్బంగి రానెంచెనో. ౧౯౬

తే॥ లేక బాణుండు నాచే ని ♦ రాకరింపఁ
బడుట నీయుక్తిఁ దొడరి రాఁ ♦ బడసెనొక్కొ
యింద్రిముఖు లజు వేఁడిరో ♦ యిట్టి సృష్టి
వానరులు లేరె వారి కీ ♦ వలను గలఁడె. ౧౯౭

క॥ అని చింతించి యతఁడు నె, మ్మున మొకగతి గట్టిసేసి♦మారొగము మహా
భినివేశం బెఱిఁగింపఁగఁ, దనసచివుఁ బ్రిహస్తుఁ గాంచి♦తద్దయుఁ బలికెన్. ౧౯౮

తే॥ ఈతఁ డెవ్వనివాఁ డెవ్వఁ ♦ డేకతమున, నపరిధృష్య యీ నాపురి ♦ నడుగువెట్టె
నేల పెఱికెను వన మిట్టు ♦ లేమిపనికి, రాక్షసస్త్రీల బెదరించె ♦ రణము సేసె.

ఆ॥ ఈమురాత్మ్ర నడుగు♦మింతవట్టు నటించుఁ, బ్రిధభావ మెప్పఁ♦బలుకుటయును
నతని మంత్రి వాన♦రాధీశు మంత్రితో, నిట్టు లనియె నేర్మి♦యేర్పడంగ. ౨౦౦

—♦ ప్రహస్తుఁడు హనుమంతునితోఁ బ్రసంగించుట. ♦—

ఉ॥ నీకు భయంబు లే దొకఁట ♦ నిక్కము నమ్ముము భద్రి మయ్యెడున్
దేకువఁ గొంచు నూఱడిలి ♦ తిన్నఁగఁ బల్కుము దేని నెంచి నీ
రాకయె యెవ్వఁ డంచెనొ ని ♦ రాకరణంబున కెద్ది హేతువో
యోకపివర్య! తెల్పు మట ♦ యుక్త మెఱింగి విముక్తుఁ జేసెదన్. ౨౦౧

తే॥ ఇంద్రిఁ డనిచెనొ యముఁ డిట్టు ♦ లెఱిఁగి పనిచె
నేమొ వరుణుండు దోలెనో ♦ యెద్ది దలఁచి
యేని ధనదుఁడు పురికొల్పె ♦ నేమొ దనుజ
వైరి పుత్తెంచెనో పల్కు ♦ వాస్తవముగ. ౨౦౨

క॥ కనఁ గపిరూపుఁడ వని కా, కనఁదగునే నిన్నుఁ గ్రోఁతి♦యని తెల్వియుఁ దే
జును గాంచి నిజము పలికిన, ఘనత్వమా కాంతు మోక్ష♦కలనయుఁ గలుగున్.

ఆ॥ నిజమె క్రోఁతి వైన♦నీ కిటరా నేమి, వనియె యది పలుకుము♦పలుక వేని
నిపుడె నిన్నుఁ జంపి♦యెల్లభూతములకు, బలి యొనర్తు మింత♦దలఁచికొనుము.

—♦ హనుమంతుఁడు ప్రహస్తుని వాక్యములకు సమాధానముఁ జెప్పుట. ♦—

చ॥ అనుచుఁ బ్రిహస్తుఁ డేర్పడఁగ ♦ నాడినఁ బల్కఁ బ్లవంగచంద్రిఁ డా
దనుజపతి న్గనుంగొనుచు ♦ ధాత సృజించిన సృష్టిలోన నే
నును నొకవానరుండ సుమ ♦ నోవిభుఁడేనియు నన్యుఁడేనియున్
బనుపఁగ మాఱురూప మిటు ♦ పన్నఁగలే దెదిరి న్మ్రొఱంగఁగన్. ౨౦౩

ఉ॥ దానవనాథు దర్శనము ♦ తద్దయు దుర్లభమం చెఱింగి యే
నేనెఱిఁగాంచువాఁడ నని ♦ యే పెకలించితి నవ్వనం బటు
ల్లా ననరాదు కోఁతి ననఁ ♦ గా నయి యెవ్వఁడయేని నేవగం
బూనియు స్వీయజాతికృతి ♦ బుద్ధులఁ దోఁచి మెలంగ నేర్చునే. ౨౦౬

ఉ॥ మీ రనుపంగ వచ్చి ననుఁ ♦ మీఱి బలంబు లలంపఁ జొచ్చినఁ
గారణ మున్న లేకునికి ♦ గల్గిన నూరకె యుంట దోఁప క
వ్వారి వధించి జీవిత మ ♦ వారణఁ గాచికొనంగ నైతిఁబో
యేరికినేనిఁ బ్రాణభయ ♦ మింతలు సేయక రిత్తవోవునే. ౨౦౭

శా॥ మీచే బద్ధుఁడ నైతి నంచుఁ దలఁప ♦ న్మే లెంత యిట్లేల యా
లోచింప న్ననుఁ గట్టువార లని ము ♦ ల్లోకంబుల న్లేరు నా
రాచంబు లొఁకఁబగావు తత్వరమున ♦ న్బ్రహ్మాస్త్ర మొం డొల్లకే
యీచాయం జన నేను మిమ్ముఁ గనఁగా ♦ నర్థించి యేతెంచితిఁ. ౨౦౮

ఆ॥ దాఁప నేల చెప్పఁ♦దలఁచి యోరావణ !, యేను రాము దూత♦నినఁ జఁడనుప
వచ్చినాఁడ సీత♦వల నెఱిఁగి నయ మెమ్మె, కింత నీకుఁ దెలుప♦నెంచినాఁడ. ౨౦౯

చ॥ విశదముగా నెఱుంగు మిల ♦ విశ్రుతుఁ డాథ్యుఁడు పుణ్యమూర్తి యా
దశరథదేవుఁ డాతనికి ♦ ధన్యులు పుత్త్రులు నల్వ రందు రా
మశిశిరధాముఁ డార్యజన ♦ మాన్యుఁడు తా జనకానుశాసితిఁ
శశిముఖి తమ్ముఁడుం గొలువఁ ♦ జాలి వసించెను దండకాటవిఁ. ౨౧౦

ఆ॥ వారు వనికిఁ బోయి♦వచ్చిన యంతలో, మోస మెద్ది యెట్లు♦మూఁడెనొక్కొ
యవనిజాత సీత♦యాతనిసతి లేమిఁ, బాడుపడియె నచటి♦పర్ణశాల. ౨౧౧

ఉ॥ వా రెదఁ జింత నొందుచు ను ♦ దారులు వా రట బుశ్యమూకముఁ
జేరిరి సీతజాడ యెటు ♦ చేకురు నన్న విచార మొప్పఁగా
వారని సఖ్య మేర్పడియె ♦ వారికి భానుకుమారుతోడ నా
తీరున వాలిఁ ద్రుంచి కపి ♦ జేవు నొనర్చెను రామఁ డాతనిఁ. ౨౧౨

తే॥ ఈ వెఱుంగుదుకద వాలి♦నిందితనయు, ననుఁ జు నినజుని సుగ్రీవు♦నతిబలాఢ్యు
వానరర్క్ష బలంబుల♦వలను లెల్ల, నింతగా నేను వివరించు♦నంత యేల. ౨౧౩

క॥ ఆకపినాయకు నాజ్ఞ న, నేకు లనేకపసదృక్షు ♦ లెల్లెడఁ దా రై
భూకన్య నరయుచున్నా, రేకాహంబిఁ గొండు ద్రి చెట్ట ♦ లెదురై రేనిఁ. ౨౧౪

ఆ॥ వినతతనయుఁ బోల ♦ ననిలదేవునిఁ బోలఁ, బరుగునందు కలిమిఁ ♦ బరఁగువార
లేకశూర లటుల ♦ నేకనాగాయుత, కోటిబలులు లెక్క ♦ గొనరు పరుల.

అ॥ వారిలో నొకండ♦వాయుదేవసుతుండ, నొడయఁ డనుప వచ్చి♦యుదధి దాఁటి
నెలయు నెలవు లెల్ల♦నెమకి నేఁ గనఁగంటి, దేవదేవుఁ డతని♦దేవి నిచట. ౨౧౬

మ॥ నినుఁ బోల న్మనువాని కిట్లుతగునే ♦ నీతిం దలంగంగ నొ
క్కని దార న్గొనితేరఁ గోరుఁ యయు క్తం ♦ బౌనకాదే విరిం
చను వంశంబునఁ బుట్టి విద్దెలు తప ♦ శ్శ్రిద్ధాదులుం గల్గి యే
మని యిన్నీచపుఁ గృత్య మెంచితి గరా ♦ సంచు న్బ్రిజ లిట్టశే. ౨౧౭

సీ॥ లోకమ్ము గతిని వీ ♦ లోకించి యెఱిఁగిన, నిట్టిరాక్షసి మతి ♦ యెడముపడదె
నైవి బుద్ధియ లేక ♦ తలఁగునే సంసృతి, ముక్తి కల్గునె యెంత ♦ మోసపడితి
దేహ మాత్మ యటన్న♦తెర గ్రిమ్మె దేహమ్ము,భూతధాతువికార♦పూరి తమ్ము
స్వాత్మ చిన్మాత్రి మ ♦ న్యయ మజ మక్షర, మాకాశవన్నిఖి ♦ లాంతరమ్ము
కానఁ బ్రికృతివికారసం ♦ కలిత మైన
లాఁతి దేహాది కాత్మ పిల ♦ క్షణంబ
యని యరసి తన్నుఁ దాఁ గను ♦ నతఁడె ముక్తుఁ
డాతఁ డిమ్మెయి బంధా ప్తి ♦ నలఁతిపడునె. ౨౧౮

తే॥ నీకు హిత మెనరించెద♦నమ్మి గనుము, కరుణమెయి నే విధేయతఁ♦గంటిఁగాన
విష్ణుభ క్తియ కాక యే♦వెరపు లేదు, దేహధారికి మోహమ్ము ♦ దెరలఁజేయ.

ఆ॥ అట్లు గాన రాము ♦ హరి రమానాథునిఁ, గా నెఱుంగు మతఁడు ♦ కలుషహారి
శత్రుభావ మెడలి ♦ శరణార్థి వై లక్ష్మి, సీత నొసఁగు మాత్మ ♦ సిద్ధిఁ గనుము.

క॥ ఆచిదూర్తిపుఁ డధీశుఁడు, నీచేసిన తప్పు దోఁచి♦నిర్మలబుద్ధిఁ
బ్రోచుఁ దలఁకకు మొకం డా, లోచించినఁ జెడుదు వీవు♦లుబ్ధుఁడ వగుచున్.

క॥ అని యమృతోపమముగఁ బలి, కిన తెఱఁగరయకయె వాఁడు♦గినిసి మిగుల నె
ఱిని గుర్తిల్లు నేసి మండుచు, ననెఁ బవనాత్మజునిఁ గాంచి♦యతిదర్పమునన్.

ఉ॥ నాయెదురం బ్రిలాపము ల ♦ నం జనునే భయ మింత లేక యే
మాయెను నిన్ను నీయధిపు ♦ నన్నరుల న్వధియింతు వానరా
పాయ మొనర్తు నాయలుక ♦ పాలొనరింతు నపేత సీత ని
ట్లీయహితప్రిసంగముల ♦ నెంచెదవోటు ప్లవంగమాధమా! ౨౨౩

క॥ అని తూలనాడిన న్వీని, యనిలతనూజుండు కలఁగి♦యనలాకృతి వైయె
మనుజాశనుతో నిటు లనెఁ, దనదు ప్రిభావంబు నెఱియుఁ♦దలకొని మెఱియన్.

క॥ నీకుం గాలము మూఁడినఁ, గా కిటు లాడుదువె నీచ!♦గదహతుఁ డెపుడున్
జేకొనునె పత్థ్య మగునది, లోకము తరబడియుఁ గావు♦లోలత్వమునన్. ౨౨౫

ఆ॥ కావు లెక్క నాకు♦రావణకీటస, హాస్యములును నైన♦నలుక మెయిని
నేఁ దలంతునేని♦నిన్ను నీవారి నీ, లంకతోడఁ గూల్తు♦లావు నెఱియ. —౨౬

క॥ రాముఁడు నేసెఁ బ్రితిన నెవఁ, డీమహిజకు నెడరు గూర్చె♦నే వాని బల
స్తోమయుతుఁ దుర్మంతు నని యూ, నేమ మెఱిఁగి యూరకుంటి♦నీ విట్టు లనఁగ.

ఆ॥ సీతఁ దెచ్చి నాఁడు♦చిఱుతలఁ జంపించి, నేఁడు దొంగ వై తి♦నీమగఁటిమి
నన్నుఁ జంపు నోటు♦నవ్వుదు రొరు లుట్టి, కెక్క నమ్మ స్వర్గ♦మెక్క నొళ్ళొక్క.

తే॥ వాలిసందిఁట నొక్కింత♦వగరుదక్కెఁ, గార్తవీర్యుని కొట్టునఁ♦గందువాఁ డె
నమ్మగఁటిమికిఁ దెలిదీవి♦యున్న లిడ్డ, పుండుపై నేఁడు పోలేరు♦బొబ్బ లొడమె.

క॥ దొంగతనము మాయలు నీ, కుం గుడిపెం దల్లి యుగ్గు♦గుతోఁ జము రిడి తే
ర్చెం గొఱవిని విధి లేకు, న్నం గెలుతువె యెదిరి నాక♦నాయకు నసురా!

క॥ రాముని సామాన్యునిఁగా, నేమెలఁకువఁ గంటి వోరి♦హీనమతీ! నీ
కాముహితుని సేవింపఁగఁ, గామహితుని కబ్బునే యు♦కామ్యమ కాదే. ౨౩౧

సీ॥ కదలింపఁగాఁ జాల♦వదె కాదె ముక్కంటి, వి ల్లెక్కు వెట్టు చో♦వితిచివైచె
నెన్నక నినుఁ జెఱఁ♦గొన్న హైహాయుఁ దుర్మించి, నట్టి భార్గవుఁ బట్టు♦పట్టి విడిచె
సందిఁట నిడి చతు♦స్సాగరంబుల నిన్ను, ముంచియె త్తిన వాలి♦మురు వడంచె
మునులపాలిఁటి మి త్తి♦యనఁ జను ఖరదూష, ణాది నంతకు నింటి♦కతిథిఁ జేసె

మఱచితే నీకు మఱచిన♦మఱిపురాని, వెన్నియో కల వాతని♦సన్న లింక
సిగ్గు మాలిన నీచెనఁ♦జేర్చి దైన, జెప్పవలె నన్న నాకేని♦సిగ్గు లేదె. —౩౩

తే॥ కాలపాశమ్ము నినుఁ జుట్టి ♦ కాక యేల
సీతఁ దెచ్చితి నినుఁ దుర్మింప ♦ సిద్ధపడిన
మి త్తి యూఁ జుమి యూయమ ♦ మేల్మి యెఱుఁగఁ
జాలవై తి విం కేమిట ♦ మేలు గలదు. —౩౩

ఆ॥ ఆమె జనకదుహిత♦యనఘు యయోనిజ, దేవయజనభూతఁ♦దెచ్చి తేని
నీకుఁ దక్కఁ ననెడు♦నెఱియు న్నె విషపృక్త, మన్న మెట్లు జీర్ణ మగు♦ననంగ.

మ॥ వరము ల్గొంటి నటంచుఁ బొంగెదవు నీ ♦ వ్యామోహమే యందున
న్నరుల న్వానరుల న్గణింపకునికి ♦ న్నాథుండు నిఁ గూల్వ భా
స్కరువంశంబునఁ దోఁచె మీమద మడం ♦ గంజేయఁగాఁ గోరితు లై
సుర లేతెంచిరి కాన వింత నెఱియఁ ♦ శోధించితి న్దుర్మతీ ! —౩౪

తే॥ కర్మవశమునఁ గాదె యే ♦ గతియుఁ గలుగు
నెవ్వరికినేని నేతల ♦ మెనయునేనిఁ
గంటి విందాకఁ బున్నెంపుఁ ♦ గలిమి ఫలముఁ
గానఁబోయెద వికఁ బాప ♦ కర్మఫలము. —౩౩

ఆ॥ రాముకోపమునను♦రామావతంసంబు, సీత తేజమునను♦జెలువుదక్కి—
నీవు గూలు దింక♦నీలంక కాలు నీ, బలఁగ మెనయుఁ గాలు♦పట్టణంబు. —౩౪

క॥ నామాట తప్పనేర్చునె, రాముని కింకరుఁడఁ జుమి తి♦ర మ్మగు మిఁక సం
గ్రామమున కతఁడె చాలఁడె, యీముల్లోకములుఁ గెడప♦నేర్పఁడఁ జేయ్‌. —౩౫

ఆ॥ ముజ్జగమ్ములందు ♦ మెనయు శూరులలోన
నమ్మహాత్ము నెదిరి ♦ యభయుఁ డగుచు
నిలుచువాఁడు లేఁడు ♦ నీ వెఱుంగుదుగాక
చెప్పనేల రాము ♦ శితశరముల. —౩౬

ఉ॥ నాలుగువేదము ల్గనిన ♦ నాలుగుమోముల పోఁడయేని ము
క్కాలుపు మాఁడుపీఁడులును ♦ గాల్చినకన్నులదంటయేని ది
క్పాలుర నేలఁజాలి నినుఁ ♦ బట్టిన గా మల యిందుఁడేనియున్‌
బోలరు రామవధ్యుఁ డగు ♦ పోటరిఁ బోరివఁగ నెట్టులేనియున్‌. —౩౭౦

క॥ అని యున్ననిజము పలికినఁ, దన కపియ మగుటఁ గనలి♦దశవదనుం డ
య్యనఘుని దూషింపుచు జం, పన యాజ్ఞాపించె దనుజ♦పాళికిఁ బెలుచన్‌.

శా॥ అక్కార్యంబున కీ లెఱింగి విదితుం ♦ డై యుంటఁ గర్జంబునన్‌
నిక్కంబే వచియించె దూత కదియు ♦ న్నేమంబపో యాతనిన్‌
జక్కాడంగఁ దలంప నొండు ఫలమా ♦ సందర్భమా లేదు తా
నిక్కాలం బిటు లెంచ నేల యని లో ♦ నెంతేనిఁ జింతింపుచున్‌. —౩౭౩

—♦ హనుమంతుని వధింపఁజూచు రావణునకు విభీషణుఁడు నీతి చెప్పుట. ♦—

తే॥ అసురయనుజన్మఁ డనఘుండు ♦ నరివిభీష
ణుండు నైన విభీషణుఁ ♦ డొండు దలఁచి
యగ్రజుని నీతిమెయిఁ గాంచి ♦ యతనితోడఁ
బలికె నర్థంబు ధర్మంబు ♦ దలఁగకుండ. —౩౭౩

ఆ॥ అన్న ! నీవు నీవర్ ♦ ♦సన్నభావమ్మున, కలిమి నన్నుఁ జూచి ♦ గారవించి
నాదు పలుకు వినుము♦నయ మెఱింగిన నీకుఁ,గోపనిహతిఁ దగదు♦కొఱఁతపడఁగ.

ఉ॥ మంచియుఁ జెడ్డయుం దెలుపు ♦ మాన్యులు త్వాదృశు లిట్టి కర్జ మూ
హించియ చేయఁజూచెదరు ♦ హేయతఁ గన్గొని దూతఁ జంపఁగా
నెంచరు న్యాయశాస్త్రమున ♦ నెన్నికఁ గాంచిన తారె యిట్లు వ
ర్తించినఁ దత్పరిశ్రమము ♦ తేఁకువ వ్యర్థమ నాఁగఁ బోలదే. —౨౪

ఆ॥ రాజధర్మమునకు ♦ రమణీయమగు లోక, వృత్తమునకు నింత ♦ వెగటు పుట్ట
కుండ నెదియుఁ జేయ♦నొప్పుఁ గావున దూత, దండ మాచరించి♦తగును బనుప.

క॥ అనిన విభీషణ ! యిట్లనఁ, జనునే పాపాత్ములను బొ ♦ సఁగదే కెడపఁ
దన తెఱువు దలఁప కితఁ డే, మనె నెట్టులు నేసె నొక్కఁ ♦ డనఁ దగ దింకఁ.

వ॥ అవశ్యముగ నిప్పాపజాతిం గోల్పోతి వధియించి కాని మాన నని యవివృష్టం
బుగాఁ బలికిన. —౨౮

ఆ॥ హేయ మత్యధర్మ♦మిహ్వాప్తియుక్తం బ, నార్యజుష్ట మయిన♦యతని పలుకు
విని విశిష్టతత్త్వ ♦ వేత్త విభీషణుం డనియెఁ దనదు నేర్మి ♦ యనువుపడఁగ.

సీ॥ అన్న ! యీతఁడు తన♦యర్థంబునకుఁగాఁగ, దొడరవచ్చెనె మన♦తోడి యలుక
నొడ్లు పంపఁగ వారి♦యుత్సాహమున భంగి, ననియె నీదెస తెఱం♦గచట నొడువుఁ
గాక దాత్యంబున♦కర్మ మింతియకాదె, యతిముఁతఁ జంపెఁబో♦యతిపు పొడువ
నందు మర్యాదవో♦నాడిన పలుకుల, నేరమ్ము లేకుండు♦నెఱియుఁ దోఁప

దట్లు గానఁ గశాభిఘా ♦ తాంగవిక్రియ
మాండ్యముద్రాకృతులలోన ♦ మలయు నొక్క—
దండ మెనరించి యనుపంగఁ ♦ దగును గాని
వధ్యుఁ జేయు టెవెంటను ♦ వలను పడదు. —౩౦

క॥ దూత యయి వచ్చి♦తా నవి, నీతస్థితిఁ బలికి నట్టి ♦ నెఱి గల యక్షుసం
పాతమున నితని పతి విని, పాతమ్మున కర్హుఁ జేయు ♦ పని యర్హ మగుఁ. —౩౧

ఉ॥ కోపము నల్ల వైరిపయిఁ ♦ గోవిదవర్య ! పరివర్తిలంగ నీ
వేపగిదిం బొనర్చినను ♦ నిట్టల మైన యశంబు గల్గు ని
ట్లీపనికిం దొడంగిన స ♦ మేధిత తేజుని నిన్ను దూఱఁగా
నోపరె యొడ్లు యుద్ధకృతి ♦ కొయ్యన నాయతి లోప మొందదే. —౩౨

క॥ లావున జవమున నిట్టిఁడు, భూవలయమునందు లేమిఁ ♦ బొసఁగదు పో రి
ట్లీవార్త యెఱుఁగఁబోలమిఁ, నావేళం బుడిగి పగతు ♦ రట్టిటు గాఁగఁ. —౩౩

ఉ॥ ఎల్లజగంబులం గెలువ ♦ నేలఁగ నేర్చితి వేకవీరుఁడు
బల్లిదుఁడుం బులస్త్యవిధి ♦ బాంధవుఁడే యనుచు న్నరాసురు

ల్లల్లడిలంగఁ జేసితివి ♦ తత్పరత న్బహుశాస్త్రవేత్త నా
నుల్లసిలంగఁ జాలి తిది ♦ యొప్పునె శౌర్యముఁ జా టొనర్పఁగఁ. ౨౫౪

ఉ॥ వైరులఁ బిల్వఁ బంచి యని ♦ వార్యబలోద్ధతి నాకర్ణించి య
వ్వారి నడంచి యెల్లెడల ♦ వాలుమగంటిమి పిక్కటిల్ల ని
ల్లేరికిఁ జేటిచూడ నగు ♦ నింకిట నాఁ దగు కీ ర్తిఁ గొన్న మే
లీరభసంబుఁ గన్న గణి ♦ యింపవు త్వద్విజితారివర్గముల్. ౨౫౫

క॥ యుద్ధప్రియుఁడవు నీ వి, యూర్ధ్వత్యము రిపులఁ దెసకెఁ♦యూ ననెడు మదిఁ
బద్ధుఁ డగు దూత శాస్త్రుని, బద్ధము దండమునఁ గూర్చి♦పనుపుము నేర్మిఁ. ౨౫౬

ఆ॥ అనుచు మహితధిషణుఁ♦డవ్విభీషణుఁ డన్న, మది గరంగు తెఱఁగు♦మలయ నన్న
యన్నుడులకు మెచ్చి♦యాతఁ డాతనిఁ♦ బాడఁ, బలికె నివ్విధమున♦భద్రమూర్తి! ౨౫౭

క॥ మే లెఱిఁగించితి దేశము, కాలము సమకూర్చి దూత♦గర్హ్యతుఁ డైనం
బోలదు వధింపఁ గావున, గీ లరసి యొకొండు శాస్తి♦గీలింపనగున్. ౨౫౮

వ॥ అని కొండొకతడవు విచారించి. ౨౫౯

ఉ॥ మేకొనుచుండుఁ గోర్కితులకు ♦ మే లగు ప్రీతి విభూతి నెట్టనం
దోకలయందె కాన నతి ♦ ధూర్తుఁ డనం జను పీని వాలముఁ
వీక వొసంగఁ గాల్చి పుర ♦ వీధుల నెల్లెడఁ ద్రిప్పి తోలుఁడీ
యీకృతి నెంచి యెన్నఁటికి ♦ నీదృశు లిట్టు లొనర్పకుండఁగన్. ౨౬౦

—♦ హనుమంతుని తోఁకను రావణాజ్ఞచే రక్కసులు కాల్చుట. ♦—

ఆ॥ అనుచు నాన సేయ♦నాహనూమంతుఁడు, దోఁకపీట పైని♦దొరను బోలఁ
గూరుచుండి తలఁపు♦గూర్చి నెమ్మి నింత, పెనిచెఁ దనదు పెనుపు♦ పేర్మి వెంయ.

తే॥ కోపకర్కశ మగుచు ర ♦ క్షోగణంబు
వెరసి యాతనితోఁకఁ బె ♦ న్వోఁక జుట్టె
నప్పురమ్మున జీర్ణాంబ ♦ రౌఘు మరసి
తెచ్చి చలమున నపుడు స ♦ తీవతంస! ౨౬౨

॥ వారలు చీరలు చుట్టఁగ, వారక వాయుజుని మేలి♦వాల మెదిగె న
వ్వారిగ వని శుష్కము లవు, దారువులం బెరుఁగు చిచ్చు♦తరబడి నబలా.

॥ వా రటు లింటింటం గల, చీరలు నారలును విసువుఁ♦జెంద కరయ న
వ్వారి తెఱఁ గెఱిఁగి కర్జము, తీరున కొడఁబడియె వాఁడు♦దివిజస్తుత్యా! ౨౬౨

తే॥ ఆప్లవనమొనరించి ర ♦ య్యసురసుభటు
లాప్లవంగోత్తముని వాల ♦ మపుడు స్నేహా
పాతమునఁ బాతకుల కెట్లు ♦ పాలుపడెనో
యదియు నతివేల మగు నట్లు ♦ లబ్జవదన! ౨౬౫

క॥ చిచ్చు దరికొలిపి రది యొక, ముచ్చట యని పొలసుఁదిండి♦ముచ్చులు దానం
గ్రి చ్చరయర తమకొలమునఁ, జిచ్చిడ నటు లేగు దెంచు♦సిలుగున నగజా!

ఆ॥ రోషకీల లట్లు♦రోమధిజ్వాలలు, మిన్నుఁ బ్రాఁక బాల♦మిహిరముఖుఁడు
వేలఁగింజ లనఁగఁ♦బ్రేలించెఁ గొందఱిఁ, దోఁక తాఁకు సూపి♦తోయజాక్షి!

తే॥ వీటిజన మప్పు డాబాల ♦ వృద్ధముగను
వానిఁ గనుఁగొనఁ దరలి ర ♦ వ్వారిగాఁగఁ
దోఁకచిచ్చే కదా వాఁడు ♦ తొడరు నింకఁ
జోద్యమగునోటు తమ కట్లు ♦ చూడ బాల. ౨౬౬

మ॥ తనలోన స్థపియించుచుండె నతఁ డో ♦ దాక్షాయణీ! వీరు నా
కెనయే బద్ధుఁడపోలె నుంటి నిఁక దా ♦ రి వ్వీటఁ ద్రిప్పంగ నా
దనుక స్థొన్కకయుందు రేఁ గనిన య ♦ త్తావు ల్పరీక్షించి కాం
చి నయం బెంచి పరాక్రమించెద విభు ♦ శ్రీ మీఱ నంచు నహిహ్ఖ. ౨౬౭

ఆ॥ మొఱుఁగు లతనివీఁక ♦ మొనయంగ నేరదు, గూఢవృత్తివాఁడు♦కోవిదుండు
సత్త్వయుతుఁడుఁగాన♦సంద్రంబుఁబెరవాఁక, లట్లు సొచ్చి యడఁగు♦నరుల నెఱుఁగు.

ఉ॥ ఆకపికుంజరమ్ము నటు ♦ లాలము సేయుచుఁ గొంచు రక్కసు
ల్మ్రోఁకలు గట్టి వాద్యములు ♦ మ్రోయ ఘనార్భటులుం జెలంగఁ బె
న్వీఁక నదల్పుచుఁ దొరకె ♦ నెట్టన ముచ్చితఁ డంచుఁ దెల్పుచుఁ
నాకవిరోధిపట్టణము ♦ న న్నలువీధులఁ ద్రిప్పచుండఁగఁ. ౨౬౮

ఉ॥ సంపులు గొందులుం బెరసి ♦ చాటగు చోటులు బాహిరంబులుఁ
గ్రిందుగ నందు నం దొనరు ♦ కందువలు న్బరికించి జంత్రిముల్
ముందుగ యుద్ధసాధనస ♦ మూహములుం గల తావులు న్రిమా
సుందరమందిరౌఘములుఁ ♦ జూచె నతం డమృతపర్ణశిక. ౨౬౯

క॥ పాతాళమందిరము లు, ద్భ్రోతవిమానములు సత్న ♦ దోగృహములు ర
థ్యాతతశృంగాటకములు, లోఁతుం బాఁతుఁ గని యెడఁద ♦ లో నతఁ డునిచెఁ.

ఆ॥ ఎఱుక లేని మొఱుఁగు♦లిల్లిల్లుఁ ద్రిప్పఁగా, నింటివారు నగుచు♦నెదురుకొనఁగ
నెఱిఁగి యెఱిఁగి తిరిగె♦నిత్థతేజుఁ డతండు, దీప్తవాలుఁ డగుచు♦దివిజవంద్య!.

శా॥ లాంగూలాగ్నిము కీల ల ల్లెగువ గో ♦ లాంగూలు వా ర్త న్వీరూ
పాంగు ల్దొల్లిటికాఁపుర క్కేసలు వి ♦ ద్యామూ ర్తి కద్దేవికిఁ
బొంగారం జని తెల్పి రిట్లు వినుమో ♦ భూపుత్రి! మీకోఁతిఁతోఁ
కం గాల్పించి పురమ్ము నల్దెసల వీఁ ♦ కం దిగ్గిప్పువా రం చూగిఁ. ౨౭౫

క॥ అవ్వార్త వినినయంతన, యవ్వసుధాసుత సుతా ర్తి ♦ కడలు జనని యై
నివ్వగమై నెమ్మనమున, నవ్వాయుసఖుం దలంచి ♦ యనె ని ట్లనుచుఁ. ౨౭౬

—♦ సీత యగ్నిదేవునిఁ బ్రార్థించుట ♦—

సీ॥ ఔదుగా దైవతం♦బగు నీవు హవ్యవా, హన! యుపాస్యుఁడవుమా♦కనవరతము
మన్నాథు దూత యి♦మ్మహితుండు నీప్రియ, హితునకు సుతుఁడు నా♦యెడరు వాప
నే తెంచి చిక్కె ని♦ట్లీరక్కసులచేత, నింత యెఱింగి నీ♦వితనితోఁకఁ
గాల్పకుండుము నన్నుఁ♦గా వీనిఁ గాపాడ, నెంచుము మ త్తపో♦హీతువృత్త
మెలయ నిరతముఁ బతిఁ గొల్తు♦నేని సాధ్వి, నేని నే నేకపత్నిన♦యేని రాముఁ
డేకపత్నీవ్రతస్థుడ యేని♦నింకఁ, జందనదగ్ధశిశిరతా♦శ్రయుఁడ వగుచు. ౨౭౭

తే॥ నెసరుగలవాఁడు ధీమంతుఁ♦డినకులుండు, కులము శీలము గల దిది♦గూర్చుఁ దనక
టంచు ననుఁ బ్రోవ నెంచు న♦ల్లన వీని, పాలిటికి నీవు చల్లని♦వాఁడ వగుము.

తే॥ ఎల్లవానరవీరులు ♦ నినసుతుండు,
బలసి కొలువంగఁ బరిపంథి ♦ పం క్తి నడఁప
రాముఁ డరుదెంచుకృతి యెల్ల ♦ రకును హితమ
యేనిఁ జంద్రుఁడ వగుము నీ ♦ వితని కిపుడు. ౨౭౮

క॥ అని యాయమ పార్థింపఁగ, ననలుఁడు తోడనె పరిదక్షి ♦ ణార్చులతో న
వ్వనితామణి కెఱుకపడఁ, హనుమ జయము చాటి చెప్పె♦ నన వెలుగొందెఁ.

తే॥ ఆజ్వాలను జ్వాలలం గొంచు ♦ నరుగుదెంచి
పవనుఁ డాసాధ్వి కెఱిఁగించె ♦ భద్రి మనుచు
సాంద్రితరచంద్రిచంద్రికా ♦ సంపరిసాద
కలితమలయోత్థనిజశైత్య ♦ కలన లొలయ. ౨౮౦

క॥ తనపుచ్ఛమునందున య, గ్ని నవోల్లాసమున దెసల♦నెఱయఁ గను విధం
బున కుత్సహించి హనుమయు, మనమున నిట్లనుచుఁ దలఁచె♦మహిలామణిరో.

ఆ॥ ఇటు పరిదీప్తుఁ డయ్యు♦నేలోకో దహనుండు, గాల్పకున్నవాఁడు♦కరుణ వెలయఁ
దండ్రి మైత్రి యెడఁదఁ♦దలఁచెనో కాకున్న, నివము లొలయఁజేయు♦శీలగలుగు.

మ॥ అనలుం డిమ్మొయిఁ జల్లనయ్యె ననిలుం ♦ డానాఁటికి న్నేఁటికిఁ
దనసాహ్యం బెఱిఁగించుచుండె నడిసం ♦ దగ్నిమ్మందు శైలేంద్ర పు
త్రి నెదురోఁ లటు లొప్పె నింత దలఁపం ♦ దోఁచెఁ జగత్త్రాత రా
ముని మాహాత్మ్యము సీత సచ్చరితము ♦ న్మున్నాడి న న్నోమటల్. అరా

మ॥ అని యొక్కించుక నేపు దైవబల మ ♦ ట్లవ్వాఁడు చర్చించి యిం
క నొనర్పందగు కర్జ మియ్యదియ యాఁ ♦ గా యంచు యోజించి తె
ప్పున శైకం బయి యెల్లబంధనములం ♦ బోఁదోఁచి శైలాకృతిఁ
గని గర్జిల్లి పురమ్ము గోపురముపైఁ ♦ గాలూది యామోది యై. అగా

ఆ॥ అల్ల పరిఘు మపుఁజ♦యందిపుచ్చుకొని ము, న్నాడి తన్న వేఁపఁ♦గూడియున్న
వారి మటియుఁ దొడరు♦వారి నంతకు మహా, నసముఁ జేర్చి యున్మ♦నస్తఁ బేర్చి.

శా॥ లంకం జూచుచుఁ జండవిక్రముఁడు వా♦లం బున్నతం బై నభో
లంకారం బగుచుండ నల్దెసల జ్వా ♦ ల ల్గిమ్మ లాఁతు ల్మహా
శంకం ద స్గని చిత్రిభానుయుగ మో ♦ జం బొల్చె నొక్కండుగా
నిం కేమంచుఁ జలింప నత్తటి నతం ♦ డిట్లంచు నెంచె న్మదిఁ. అరా

ఆ॥ మేలి రక్కసులను ♦ మెదిపి బలైకదే
శమ్ము చదిపి యుపవ ♦ నమ్ము మున్నె
పాడుసేసి పురము ♦ పట్టు లమ్మొయి నేయ
కూర కరుగు టరయ ♦ నుచిత మగునె. అరా

శా॥ మే లా దుర్గవినాశనమ్మున కృతి ♦ న్మేకొంచు నాపాలఁ దా
నై లాలించెడు హవ్యవాహనుఁడు బా ♦ గయ్యె న్బళీ యంచుఁ దా
లోలో నెంచఁగఁ బాలు చక్కఁబిలుఁ బం ♦ డ్లుం బెట్టి న ట్లమ్మహా
శాల లూనిపి పొనర్తు నవ్విభునకుఁ ♦ సంతర్పణం బొప్పఁగఁ. అర్

క॥ ఇది సుకరము ఫల మధికం, బిది యిమ్మొయిఁగాక యొంట♦నెనఁగదు కృతి యం
ట్లూదవిన పరిశ్రమమ్మున, కద నెటిఁగి చికిత్ససేయ♦నౌ లె మ్మనుచుఁ. అం

— ♦ హనుమ లంకాదహన మొనరించుట. ♦ —

ఆ॥ మెఱసె నంబరమున♦మిహిరకులో త్తంసు, తేజ మనఁగఁ గపి ప్ర♦దీప్తవాలుఁ
డగుచు నల్లకాల♦మందుఁ గడ ల్గిమ్మి, యడరు వైద్యుతాగ్ని ♦ యట్లువోలె.

క॥ ఇమ్ములు గనికని దొరఁకొని, యమ్మహితుఁడు దొలుత♦వేల్చు నాహుతిగ మహా
సమ్మతిఁ బ్రిహాస్తు శస్తగ్ని, హ మ్మర్పణసేసె వహ్ని♦కాతఁడు పొంగఁ. అఁ

వ॥ వెండియు నమ్మహోద్యముండు మహాపార్శ్వుని సదనంబునను వజ్రదంష్ట్రుని
మందిరంబునను శుకసారణుల మహాశరణంబులను మేఘునాదుని యసమానవిమా
నంబునను జంబుమాలి సుమాలిగృహమాలికలను రశ్మికేతుని నికేతనంబునను
సూర్యశత్రుని నిశాంతమ్మునను హస్తిస్వకర్ణుని వేశ్మంబునను దంష్ట్రుని ధిష్ణ్యంబు
నను రోమశుని సుధామధామంబునను యుద్ధోన్మత్తమత్తుల యుదవసితరత్నంబు
లను ధ్వజగ్రీవుని గేహంబునను విద్యుజ్జిహ్వుని స్థానపీశేషంబునను ఘూరుని
యగారంబునను హస్తిముఖుని వాస్తుముఖంబునను కరాళపిశాచుల వాసకూటం
బులను శోణితాక్షమకరాక్షుల యసదృక్షనిలయంబులను గుంభకర్ణుని యుదీర్ణ
నివేశగుంభనంబునను గుంభనికుంభుల విశాలశాలలను నరాంతకుని సద్మాంతరం
బునను నతికాయుని నికాయ్యంబునను యజ్ఞశత్రుబ్రహ్మశత్రుల చితాగ్నివసథం
బులను బురగోపురద్వారముఖ్యప్రదేశంబులను నగ్ని దరిగొల్పి ప్రజ్వలితంబు
గావించి మహాభీషణుండై యెవ్వారిని సరకుగొనక తిరుగుచు నవ్విభీషణుని
సంస్థానప్రకాండంబున కెట్టి కడగండ్లను బుట్టనీక పాడిమెయిం గాపాడి చిరకాలా
ర్జితసర్వసమృద్ధులతోడ లంకాపురమ్ము గాపురమ్మున నున్న మూడువుల పైని
జూడు గొనినట్లు లవ్వాని నెల్ల దహనజ్వాలాధీనంబులుగా నొనరించి సమంచిత
వీర్యుండగు నవ్వానరవర్యుండు మితిమీఱిన లక్ష్మీవికాసంబునం బొలుపారి
యారితేఱిన తేజోవిశేషంబున దురాసదుండగుచు మేరుమందరసంకాశంబును
వివిధచిత్రమణీరత్నవిభూషితంబును నిఖిలమంగళార్థసంశోభితంబును నగు నారా
యణసేందుని మహాభవనమ్ము వనమ్ము నలుదెసల రెమ్మి మున్మరించు కార్చిచ్చు
పోలికం గ్రమ్మి యేలిక యది యనక తేలికసేసి పావకునిపాలం బడవైచి యుగాం
తపర్జన్యుని వడువున గర్జిల్లుచుండె నంత. 143

ఆ॥ గుములు గట్టి గట్టి ♦ కూళలు కొంద అ
య్యగ్ని నెదురఁబోక ♦ హనుమ వీఁక
కెగచి యత్రువృష్టి ♦ నెడలింపఁ జూచి వి
ధ్వస్తు లైరి పరిఘ ♦ దండహతిని. 142

క॥ శ్వసనుని యోగమ్మున నటు, గసిమసఁగిన జ్వలనుఁ డెగచి♦కాల్పఁదొడరె న
ల్దెసలఁగలతావు లరసి ర, భసమున నవ్వాఁడు తన్నుఁ♦బట్టి నిగుడ్పన్. 141

తే॥ పూఁచియున్నట్టి మోదుగు ♦ ల్బారుగులును
గుంకుమపుఁబూలగుములు నై ♦ లంకమీఁద
మెఱసె నిర్ధూమధాముఁ డై ♦ మేలుకొనిన
యామహానలు జ్వాల లు ♦ ద్దామ లగజ. 140

సీ॥ కరఁగి తొరంగె సిం♦గారంపు మేలిబం, గారుమేడల శిల్ప♦కారి కళలు
చూర్ణ మై రాలెమె♦చ్చులగొప్పసుప్పాణి, ముత్తియమ్ములజాల♦ముల మురువు
మసిబొగ్గు లయ్యె ని♦ర్మలమహామాణిక్య, గుంభశుంభ త్కాం♦జృంభణములు
బూది యై పొలివో యెఁ♦బొలుపారు వెలతీరు, మీఱు మేల్కట్టుల♦మించు తళుకు
లమరెఁ దొల్లింటిరంగున ♦ యందయుండఁ
గాలి పవడంపుదూలము ♦ లక్కంబములును
నప్పురి సమృద్ధు లన్నియు ♦ నడరి తొడరి
యమ్మహాభూతము హరింప ♦ నలముకొనఁగ. —౨౯౭

తే॥ మున్నె తృణములు కాష్ఠము ♦ లెన్ని యైనఁ
దనివి నొందనివాఁ డగ్ని ♦ తనియఁ డయ్యె
నప్పురం బప్పళించి యొ ♦ య్యనఁ దొఱంగు
నసురశవరాసుల నతృప్త ♦ యయ్యె ధరయు. —౨౯౮

ఆ॥ పుణ్యసంక్షయమునఁ♦బొలుపేదు సిద్ధుల, యట్లు రక్కసుల మ♦హావిమాన
పంక్తు లోలిఁ గాలి♦పడ ధరాతలమున, నంబరముననుండి♦యబ్జవదన. —౨౯౯

ఆ॥ గాలివిందు గ్రిమ్మఁ♦గా నిల్వఁజాలక, జాలమార్గకముల♦జాఱువారు
మేడలెక్కి యొండు♦మెలఁకువ దుముకంగఁ, జూచువారు నై ర♦సురులు సాధ్వి!

—♦ లంకావాసు లయిన రాక్షసులు తల్లడిలుట. ♦—

సీ॥ కపిరూపు గొనివచ్చెఁ♦గాని యగ్నియ యీతఁ, డనుచు నిట్టలమున♦నఱచువారు
తోఁకచిచ్చఁట వీని♦తోఁక జిచ్చిడి వీడు, టిది యేమి వెరవంచు♦నేడ్చువారు
సీతఁ దెచ్చిననాఁడె♦చెడె లంక గా కేమి, శోకింప ఫల మంచు♦సొగియువారు
ఖరదూషణాదుల♦గడెలో నగల్చునా, తని దూత కిది యెంత♦యనెడువారు
నగుచుఁ జంటిబిడ్డ ♦ లక్కున గదియంగఁ
జిక్కఁ బట్టికొనుచుఁ ♦ జెలువ మెడల
నెఱులు జీరుకాడ ♦ నేలఁ గూలిరి కాక
కోర్వ కసురయువతు ♦ లువిద! వింటె. 30౧

॥ మొగిళ్ళులట్లు కురులు♦మొనసివేల్పులఁగ నభ్ర, తలమునందునుండి♦తరళ లగుచు
మెఱుఁగుఁదీఁగెలట్లు♦మేదినిపై వార, లట్లు వాల్పుల నబ్ధి♦మయ్యె బాల! 30౨

॥ ఒకని తప్పు మనికి♦నున్నవారలఁ గాల్చు, ననిన నసుఱుఁగొనఁగ♦నందు నున్న
యంద అట్టివారె♦యందరే యగచాట్లు, నాథుతోడఁగూడ♦నళినసేత్ర! 303

క॥ అటునిటుఁబరువు లిడుచుఁ జ, క్కటిఁ గపిఁ గని యులికిపడుచుఁ♦గాఁదెడునగ ర
చ్చటులులు గావఁజాలక, యటుకులు నిను కుట్టుగంటు♦లన నై రగజా. 30౪

క॥ త్రిపురాసురుల న్వేల్చిన, యపు డమ్మొయి నాదువా క్ర్త♦యనఁ దగె నిపు డీ
నిపుణుఁ డఖిలజుఁడు దశముఖు, ని పురిం గడతేర్చు కడఁక♦నెగడఁ బురంధ్రీ!

ఉ॥ పర్వతమందు ధూమమునఁ ♦ బట్టిన పక్షత యెట్టు లుండెనో
సర్వముఁ దాన యై పవను ♦ సంగడికాఁడు పురంబుఁ గాల్చు న
ప్పర్వమునందు రక్కసుల ♦ బొప్పతతు ల్గనన య్యె జ్వాలల
న్నిర్విషయత్వ మొందఁ బొగ ♦ నేఁ డిదె చోద్యము నీలకుంతలా! 30౬

శా॥ చూడామండల మెత్తి నల్దెసలు సం ♦ శోధించుచు న్గ్రాలె నా
నాఁ డాహాయసఖుండు కోఁతి యజమా ♦ నత్వంబు నైకొన్న యా
జాడ న్వేల్చిన తత్పు నేంథనపలా ♦ శక్రివ్యహవ్యాజ్యముల్
గూడ న్వీడఁగరాని యుల్లసనముం♦గొంచు న్మహోల్లాసినీ! 30౭

క॥ ము న్నెగసిన పొగ కర్మిమ్మిన, నన్నీలోత్పలననమ్ము♦లయ్యె న్ఘనముల్
వెన్నారసిక కీలలచే, సన్నుతసాంధ్యారుణప్ర♦చారము లయ్యెన్. 30౮

క॥ కాలోపహతయ కా కటు, లాలంకానగరి కూలు♦నది యఁట యనల
జ్వాలావృత యై తనగతిఁ, బాలించెడువాఁడు లేని♦పద్ధతి దోఁపన్. 30౯

క॥ వేయుంగోటులు సూర్యుల, చాయం దాయ యయి లంకఁ♦జమరె ననలుఁడ
వ్వాయుజుని వేర వజ్రి, స్థాయద్ధ్యానము లజాండ♦భాండ మగల్పన్. 310

సీ॥ త్రిభువనాధీశుండు♦త్రిదశేంద్రుఁ డిమ్మొయి, సాధింపవచ్చెనో♦జతన మరసి
దిక్పాలు రెల్లరుఁ♦దెలివిమ్మఁ దమ్మవేర, నిర్యాతన మొనర్పఁ♦నేర్చి రేమొ
సర్వలోకవిధాత♦చతురాననుఁడు తాత, తనకోప మనిచెనో♦తప్పు లెంచి
కాలపరీపాక♦గతిఁ గాంచి తనకుఁ దాఁ, గాలుండె యీరీతిఁ♦గదిసెనొకొ!

యజిత మవిచింత్య మవ్యక్త ♦ మజ మనంత
మద్వితీయంబు నగు వైష్ణ ♦ వాఖ్యధామ
మేమనసెనో మాయఁగొని లంక ♦ నెడలఁజేయ
ననిరి నైర్ఋతముఖ్యు లో ♦ యనఘమూర్తి! 311

శా॥ అయ్యో నాథ! కుమార! తండ్రి యనుచు ♦ న్హాహారవంబు ల్పురిఁ
నెయ్యార్లే వినయ్యె నెల్లెడల నే ♦ వెంటం జనంగాంచిరో

దయ్యా లందఱు నుక్కుడక్కి కనరో ♦ ధాత్రీజ ము న్నార్వఁగాఁ
గుయ్యాలింపని దోష మిట్టిఁ డనుచుం ♦ గూళ ల్యశశ్శాలిసీ! 3౧౨

మ॥ హతవీరాళి నిరస్తసన్నట విద ♦ ర్ధానేకపస్యందనా
శ్వతతాస్త్రాయుధభర్మహర్మ్యచయ న ♦ ష్టసాగ్ర్యజ్యయత్రౌఘు ని
రతనానారసమృద్ధి యయ్యెఁ బురి యాఁ ♦ గాకుండు నె ట్లారుమా
పతిమంత్రీంద్రుని మంత్రిజృంభణము వై ♦ వం బొక్కఁ డై కాలఁగ. 3౧3

॥ లసిసందరచిరి వేల్పు లాహనుమ కా ♦ ర్యాసక్తిఁ దా రెంచి య
డ్డనందీశ్వరుఁ డన్నమాట కిటుగా ♦ నౌ నంచుఁ జింతించె లో
లోనఁ దానవనాథుఁ డట్లు కృతి యై ♦ లోకేశు శ్రీరామునిఁ
ధ్యానించె న్గపిసత్తముండు మతి వి ♦ ద్యాయోగచింతామణీ! 3౧౪

—♦ బ్రహ్మాదిదేవతలు హనుమంతుని శక్తిని మెచ్చుట. ♦—

ఆ॥ చిత్రీ మా త్రీకూట♦శృంగాగ్రతలమున, నున్నవాని వానిఁ♦నుత్తమాధి
కారిఁ గాంచి దేవ♦గణములు బ్రీహ్మర్షు, లెలమి నిట్టు లెంచి♦రేణనయన! 3౧౫

ఉ॥ ఎక్కటి లంకఁ బొచ్చి నిశి ♦ నేమఱి పా టని లేక నల్లెస
ల్చక్కఁగఁ గాంచి సీతఁ గని ♦ సాంత్వనము ల్పచరించి తేర్చి పే
రుక్కున నవ్వనిం బెఱికి ♦ యోధులు నాథు లనాథు లై చన
న్నెక్కొకఁ ను శత్రీపాళి మిటు ♦ నేలకుఁ జెచ్చెఁ బ్లవంగమాత్రీఁడే. 3౧౬

క॥ ఈజనము పుణ్యె మిట్టిఁడు, నాఁజన దీయోజఁ బదియు♦నాలుగు జగముల్
పో జీవ మొండె నిమ్మొయి, తేజు చరాసదమ కాక♦తిరుగుపడునే. 3౧౭

క॥ ఈతఁడు పెనుపొందెడు నీక, నాతత మగు భూతి యాయు♦వసమును గన నె
మాతలఁపు లలరఁజేసెను, చేత కితని జనని వాయు♦సిద్ధిం గాంచెఁ. 3౧౮

క॥ అని కీర్తించిరి పరు లా, తనిఁ గని భయ మంది రంతఁ♦దపనద్యోతుం
డనితరసామాన్యం బ్ప పని దీర్చెను దోక ముంచేఁ♦బాథోనిధిలోఁ. 3౧౯

క॥ కృతకృత్యుఁ డైన యాతని, కతివిహ్వలభావ మప్పు♦డాసన్నం బై
మతిఁ జంచలగాఁ జేసెను, వితత కదా కార్యగతి వి♦వేకనిధానా. 3౨౦

—♦ హనుమంతుని విచారము. ♦—

ఆ॥ మండుచున్న పురము ♦ మలఁగి యనాథు లై
తిరుగుచున్న పరుల ♦ తీరు గాంచి
కాలకున్న చోటు ♦ కనరామి కలికి తాఁ
దలఁచె వాఁడు మదిని ♦ దత్త్వవేత్రీ! 3౨౧

క॥ కార్యాకార్యము లరయక, నార్యుం డై యార్యమార్గ♦మందితి నని దు
ష్కార్యమునఁ గాలునట్టి క, దర్యుఁడు తా నుత్తమపథ♦ం గనఁగలఁడే. 3-౨౨

సీ॥ ఇత్త మగ్నినిఁ బోలె♦నేవాఁడు క్రోధమ్ము, బుద్ధితో యోక్షితిఁ♦బొలియఁజేయుఁ
గోపనిరోధకంబు♦రూపింపఁ గని యెవ్వఁ, డురగరాజం బట్టు♦లురక విడుచు
నెవఁ డమర్షమునకో♦డెఁబోఁగి తా గరళాన్న, మని విసర్జించు మే♦లెనయుఁ గోరి
యెవ్వాఁడు విషవృక్ష♦మిది యంచు రోషమ్ము, నిర్మూల మొనరింప♦నేర్చినుండు
వాఁడె ధన్యుఁ డట్టి♦వాఁడె మహాత్ముండు, వాఁడె యోగివరుఁడు♦వాఁడె తపసి
వాఁడె పురుషుఁ డనఁగ♦వానిఁ జేరదు భవ, బంధ మతఁడె కాంచుఁ♦బరమపదము.

క॥ కుర్చిద్ధుఁ డొరుల నిందింపఁడె, కుర్చిద్ధుఁడు పాపముల కెల్ల ♦ గుఱి యగుఁ గాదే
కుర్చిద్ధుఁడు గురువులఁ జంపఁడె, కుర్చిద్ధునకు నకార్య మున్నె ♦ కుంభినిలోనన్.

ఆ॥ పాపజాతి నేను ♦ పరమమూర్ఖుండ న, త్రిపుఁడ నిర్దయుండఁ ♦ గృపణవృత్తి
నేమినేసినాడ ♦ నీలంకఁ గాల్చి న, న్నాల్పరాదె యగ్ని ♦ గడియలోన. 3-౨౫

క॥ స్వామిద్రోహ మొనర్చిన, నామే నతఁ డేర్పకుంట ♦ న్యాయమకాదే
నేమ మెడలి కాకాదులు, నే మని తుండములు సాచు ♦ నీమెయి పొలకున్.

తే॥ దేనికై యట్లు చేడ్పడి♦తెఱఁగు గంటి, నదియ చేచేఁతఁ బొడుసే♦యంగనైతి
మేలికర్జమ్మున మెలంగ♦మెయికొనంగ, గ్రోఁతిజాతికి చిత్తమ్ము♦కుదురుపడునె.

ఉ॥ ముందర వెన్క గన్గొనక ♦ మున్కొన నైపొరిగింటిచిచ్చు నా
కిందఱ చేటు గోరి దహి♦యించితి నిప్పుర మెల్ల సంబరం
బందితి భూతనూజ గతి ♦ యూరయ నైతి నిఁకే మనంగ నౌ
నిం దొక కీడు మూఁడిన మ ♦ హిం దలయెత్తి మనంగఁ గల్గునే. 3-౨౮

ఆ॥ తివిరి నాపొనర్చు ♦ దిమ్మరితనమున, దిటవుపడిన యగ్ని ♦ దెసలు గ్రిమ్మి
తా దహించుచుండెఁ ♦ దావులు వీడక, సీత కేమి గొడవ ♦ సేసెనొక్కొ.

క॥ ఇంచుక మే లెంచితి న, భ్యంచిత మగు కృత్య మెల్ల ♦ నడపొడ సెడఁ గా
వించితి నిటు గ్రోఁతికిఁ దగు, నంచుఁ బరులు నవ్వఁగాఁ జ్యు ♦ తార్థుడనఁగుచున్.

ఆ॥ దేవి రక్షణంబు ♦ భావింపఁబోని నా, చేతఁ బుణ్య శీల ♦ చిచ్చుపాలఁ
బడియె నమ్మహీజ ♦ పాపమ్ముపాలి కే, నైతిఁ జింతసేయ ♦ నగునె ఫలము,

క॥ కావునఁ బ్రాణత్యాగం, బేవెరవునఁ గలదొ దేహ ♦ మీయగ్నిఁ బడం
గా వైతునో తోయధిఁ బడి, జీవనసత్త్వ ములపాలు ♦ సేయఁ దలఁతునో. 33౨

ఆ॥ ఇంక నేనుఁ జూతు ♦ నే హార్శ్వరు మోము, నాథు పాదసేవ ♦ నంబుగలదె
పాడు రాజసమునఁ♦బడి యోపియును దేవిఁ, గూల్చి చేవిదిర్చు ♦ కొనుచుఁ జేరి.

ఉ॥ చెల్లరె యిట్టివార్త విని ♦ చేటునఁ గుందుచు రామలక్ష్మణుల్
చెల్లినయంతఁ దా మడఁగు ♦ సిద్ధము భానుజుఁ డట్లు సత్కపుల్
దెల్లదు రాయయోధ్యకడ ♦ తేఱిదె బంధులు భ్రాతృవత్సలం
బల్లయుగంబు దల్లులును ♦ హాయని హ్రీల నిమేషమాత్రలో॥ 33౪

ఆ॥ ఇట్లు పుణ్యశీల ♦ మీరాజవంశమ్ము, గూల ధర్మ మేదఁ♦గుజను లగుచు
మానవులు చరింప ♦ మంచివా రడలుదు, రింత పాప మెనసి ♦ యే నశింతు.

ఆ॥ కూలె నిట్టినేతఁ ♦ గూడిన కర్జమ్ము, ధర్మ మర్థ మొకఁటఁ ♦ దలఁగఁదోఁచి
నాయదృష్ట మెగిచి♦ననుఁ గాల్ప నొండెద్ది, సేయువాఁడ నెందుఁ ♦ జేరువాఁడ.

క॥ అని చింతిల్లుచుఁ దాప, మ్మునఁ బొరలెడు నతని కొదవె ♦ మునుపటిచంద
మ్మున మంచి నివిత్తమ్ములు, విను మని మే లెఱుకసేయు ♦ విధమున నవలా!.

క॥ ఆబుద్ధిబృహస్పతి మే, లా బోధముఁ గాంచి యిట్టు ♦ లాలోచించెన్
వే బాధ లెల్లఁ దీఱఁగ, శ్రీబహుళవిలాస మగుచుఁ♦జిత్తము దనరన్, 33౮

సీ॥ అగ్ని యగ్ని దహించు♦ననరాదు కల్యాణి, తేజ మ్మొడియఁజాలు♦దెసల నెల్ల
సన్నతాంగి స్పృశింప♦సాహసించునె వహ్ని, ధర్మదేవత రాము♦దయిత సాధ్వి
భరతాదులకుఁ దల్లి♦పరికింప నేరాజ్ఞి, దేఱిచూడఁగ లేరు♦దివిజు లైన
నాయమ్మ నశియింప♦దమ్మహాత్ముల యను, భావమ్ము లన కాదె♦పరిభవిల్లఁ
గంటిఁ జిచ్చు తోఁకఁ♦గాల్పకుండుట గిరి, రాజసుతుఁడు సింధు♦రాజు చెలిమిఁ
గోరి యెఱుకసేయఁ♦గొనకొంట రక్కసు, ల్నమయుటయు నిదర్శ♦నముల కాదె.

క॥ తనసత్యమహిమఁ బతిదెస, ననన్యభక్త యయి యుంట ♦ నాయమ నుడిచే
ననలునిఁ గాల్పం గల దని, యనఁబోలదె సంశయింప ♦ నగునే యింకన్. 3౮౦

క॥ అని దేవి మహిమ నెమ్మది, ననుమఁడు భావించుచుండ ♦ నంబర వీథిం
జను చారణు లత్తటి నను, గొను పలుకులు వినఁగనయ్యెఁ ♦ గువలయనయనా.

ఆ॥ తోఁకవాఁ డొనర్చె♦దుష్కర మ్మగు కర్మ, మింత సేయ జగతి♦నెవ్వఁ డోపు
నితఁడె సుకృతి ధీరుఁ♦డీవీరు నెఱి నేము, బ్రిదుకఁగంటి మరుల♦బలిమి తలఁగ.

ఉ॥ పట్టుకయింత లే దనుచు ♦ బాలురు వృద్ధులు మొట్టవెట్టఁగా
సాట్టవిమానతోరణచ ♦ యంబుగ నిప్పర మెల్ల వేల్చు నా

గొట్టున సీత కేనిఁ దన ♦ కు న్మతియేనియు నెట్టిమోసముఁ
బుట్టఁగనీఁడు విస్మయము ♦ పో తలపోయఁగ వీని చెల్దముల్. 383

క॥ అని నొడువువారి నుడువులు, మన మలరఁగఁ జేయ దృష్ట ♦ మహిమోదితళో
భనలక్షణముల జానకి, మనియుండు నెటేంగి లోక ♦ మాన్యుఁడు ప్రీతిఁ.

ఉ॥ కన్నులు చల్లగా జననిఁ ♦ గన్గొని కష్టము లెల్లఁ దీఱఁగా
సన్నుతిసేసి మ్రొక్కి జన ♦ సన్నుత వీడ్కొని రాము సన్నిధిం
దిన్నఁగఁ జేరఁ గందు నని ♦ ధీరుఁడు వాఁడు కృతార్థుఁ డై సుసం
పన్నత మీఱ నాభువన ♦ పావనిఁ గాంచి నమస్కరించినఁ. 384

క॥ భావిని వత్సల యగుచుఁ, దీవన లతిముదముతోడఁ♦ దేఁకువ నిడి సం
భావించిన వాఁ డలరుచుఁ, బావనవాక్కులన నిట్లు ♦ పలికెం దోడ్తోఁ. 385

ఆ॥ నాయదృష్టమునను ♦ నాతల్లి ! నినుఁ జూడఁ
గంటి వనట లేక ♦ యుంటివమ్మ
క్రోఁతి చెయిద మేమి ♦ గొడవ తెచ్చెనో యంచు
దిగులు గొంటినిపుడు ♦ దిటవుపడితి. 386

తే॥ పోయి వచ్చెద నమ్మరో ♦ పూర్వదుఃఖ
మెన్నఁబోకుము సుఖ మెంచి ♦ యెలమినుండు
మే నచటి కేగునంతన ♦ యిచట నున్న
వార మిట్లనుకొను మిదె ♦ వాస్తవంబు. 387

—♦ సీతామహాదేవి హనుమంతుని మెచ్చుట ♦—

ఆ॥ అనిన నుల్లసిల్లి ♦ యాతని పయనమ్ము
గర్జమునను దెఱఁగు ♦ గలుగుటయును
నెనసి ద్వంద్వ మగుచు ♦ నెడరు సంతసమును
బొడమఁజేయఁ బూవుఁ ♦ బోఁడి పలికె. 388

చ॥ తన వ్రితనిష్ఠ సత్తపము ♦ ధర్మము నమ్మొయి ధారవోసి యం
జన జనవంద్యు ని న్గని వ్రి ♦ శస్త మొనర్చెఁ గొలమ్ము నాఁటి కి
య్యనరున నాయఘుం బడఁప ♦ నై యరుదెంచితి వాగుణాఢ్య కా
న్పున ఫల మెల్ల నాయదిగఁ ♦ బోలఁ దలంపఁగఁ జేయఁ బుత్రికా ! 390

క॥ ఈకార్యము సాధింపఁగ, నీక తగుంగాక యొడ్లు♦నేర్తురె కీర్తిం
గైకొనుము నామనోహరు, శ్రీకరుఁ దొడితెచ్చి విజయ♦సిద్ధి నిడఁగ నై. 3౫౧

ఆ॥ నాదుబన్నములును♦నానాథు చందంబుఁ, బగఱి పల్లదంబుఁ♦బట్టి! నీక
యెఱుకపడినయవియ♦యే నింకఁ దెలుపంగ, నేర నేర్మి యెల్ల♦నీదె సుమ్ము.

ఆ॥ మఱువఁబోకుమన్న♦మాపాల నీవ వై, యునికిఁ జేసి యెడఁద♦నూఱడిల్లు
దాన నేను జీవ♦దశతోడ నుండ నా, యధిపుతోడఁ గూర్పు♦మన్నమాట. 3౫౩

క॥ అన్నియు మున్నే తెలిపితి, నన్నిఁట నీసాయ మొలయు♦టర్థించితి నీ
వన్నెటిఁ దొలి జయ మందితి,సన్నుతుఁడవు కమ్ము కడమ♦జతనమునందున్. 3౫౪

క॥ అభయము ప్రతిష్ఠ నీ కగు, శుభములు గాంచెదవు పుణ్య♦సూతి! యరిగి ర
మ్మిభవైరివిక్రమునిఁ రా, మభదుఁగొని తెమ్ము సకల♦మాన్యుఁడ వగుమీ.

ఆ॥ అనిన నుత్సహించి♦యట్లచేయుదుఁ దల్లి!, దైవ మేడుగడయుఁ♦దలఁపఁ దనకు
రాముఁడే యటన్న♦నేమమ్ముగా కొండు, గలదె యాత్మదృష్టి♦గానఁబడదె.

క॥ క్రియయే యుత్తర మగు నీఁక, దయయుంచుము జనని! యనుచుఁ♦దద్దయు నతుల
మ్మొయి నిడి తరలి యరిష్టా, హ్వయధరశృంగమున కెగసె♦నతిరభసమునన్.

—♦ హనుమానుఁడు లంకనుండి మరలి పర్వతమున కెగయుట. ♦—

సీ॥ పద్మకంబులతోడి♦బహునీలవనరాజి, కట్టుపుట్టంబున♦కలనఁ దనర
కంఠరస్థలి జీరు♦కాడు మొగిల్మించు, లుత్తరీయంబున♦యెఱుపు నెఱప
వైదూర్యకణికల♦వల నొప్పు తావులు, దీపకాంతుల మేల్మిఁ♦జూపుచుండఁ
గాంచనరత్నాఢ్య♦కటకస్థలంబులు, పార్శ్వాదమున కల్మిఁ♦బర్యస్తుతింపఁ
బొరి దివాకరకరములు♦బోధసేయఁ, గలితధాతురాగశ్రీలఁ♦గనులు తెఱచి
శిఖరగతమేఘగర్జిత♦జృంభణంబు, లొప్ప నొప్పెడు నగ్గిరి♦నొరసె నతఁడు.

క॥ సెలయేళ్ల పరివాహంబుల, యులివులు స్వాధ్యాయగోష్ఠి♦నొలయింపఁగ మం
చులు గప్పఁ గందరమ్ముల, నెలకొను నిలుకడనె యోగ♦నిష్ఠ తలిర్పన్. 3౫౯

*క॥ స్వేద మొప్ప మిటి ఱెక్కలు, పరిదీర్ఘములు సేసి చుట్టి♦వచ్చెడి పులుఁగుల్
విదితాతపవారణసం, పదకున్మదల యగు మేల్మి♦పదిల మొనర్పన్. 3౬౦

తే॥ తరులతాకుంజపుంజవి♦స్తారకుసుమ, గుచ్ఛశోభితమై తన♦కొమరు మిగుల
వల్గు శుకపికశారికా♦వాగ్విశేష, భృంగగీతిపరిసంగ ము♦ల్వెనుపు దెలుప. 3౬౧

ఆ॥ బాహువుల నిగిడ్చి♦పరికించి దివిఁ గన్ము, తీరునొడువు దేవ♦దారుతరువు
లట్లు గాలిపాట♦నన్యుల నులికించు, తెఱఁగు గీచకములు ♦ తేటపఱుప. 3౬౨

తే॥ వెల్లజల్లిమెకమ్ములవీవనలును, సింహశరభాది సైనిక♦శ్వేళలునుఁ బొ
సంగ నిష్యందవనశిలా♦స్థలసుదుర్గ, మార్గ మటు మయికొను గరి♦మంబు దనర.

క॥ వలనగు తావుల తపసు ల, బలలం గొని సిద్ధసాధ్య♦పన్నగయక్షా
దులుఁ గలుముల నెల విడె యని, నిలువ న్నలువకృతికలన♦నేరిమి వెలయ్క.

క॥ అతిరాజసమున మను ప, ర్వత మాతం డాఁగి యఱిచు ♦ వలనున నఱచెఁ
బ్రతినిస్వనములఁ ద న్నొక, యతులితవిక్రముఁడు కదిసి ♦ యఱిమెడు ననుచున్.

ఆ॥ అదిమె మెట్టు హనుమ ♦ యధిరామపాదాబ్జ, చిత్తవర్తనంబు ♦ చెలువు మీఱి
నదియు వడఁకె మోఁచె ♦ ననిలకంపితశర, ద్వనభృగుస్థలాంబు ♦ వల్గనముల.

మ॥ తనపాదంబుల మేఘపాదముల మో ♦ దం బేద నెంచేనిఁ బో
వ నుపక్రాంతికిఁ గూర్చి పన్నగరుషో ♦ చ్ఛ్వాసంబుల నోర్చుచున్
ఘనసత్త్వోఘవిరావ మెల్లెడలఁ బ్రాఁ ♦ క న్గూర్ణమానత్వము
న్నన నాఁ జేలము నాశనోన్ముఖశిలా ♦ ఖండదుర్గిఖండస్థితిన్. 342

తే॥ వానిచేఁ బీడితమ్ము ప ♦ ర్వతము వీడి
యుప్పరంబున కెగయంగ ♦ నుత్సహించు
భూతముల ఘోషణలకు నీ ♦ భూతధాత్రి
నిలుచునో పోవునో యన్న ♦ నెరియ తోఁచె. 347

క॥ ఉత్తరపుది క్కెనయ వా, ర్ధ్యుత్తరణా బెంచి సద్గు ♦ ణోత్తరుఁ డెదిగెన్
ముత్తలము లొక్కమొగిఁ బె, న్నుత్తలపాటున మునుంగ ♦ నుత్సుకుఁ డగుచున్.

ఆ॥ అతఁడు నిక్కి చూచె ♦ నందుండి యంబుధి, డంబరంబు దాని ♦ సంబరంబుఁ
ద్రొక్కి ధరము క్రుంగఁ ♦ దోడ్తోడ నెగయించి, యెగసె నంబరమున ♦ కేణనయన.

క॥ పదియామడలు నెరవు ము, ప్పదియామడ లట్లు పొడవు ♦ పర్వతమున క
య్యది నేలకు సరియగుటకుఁ, ద్రిదశులు విస్మయము నొంది ♦ తెరలిరి తరుణీ!.

ఆ॥ తలలు గదలె వజ్రి ♦ తాడితంబుల పోలెఁ
జెట్లు గూలె గండ ♦ శిలలు చూర్ణి
తంబు లయ్యె భూమి ♦ ధరము క్రిందును మీఁదు
నగుచుఁ బాదుకొనెడు ♦ నపుడు నగజ. 329

క॥ అంబరచరు లట్లయి కా, నంబడి రన్నగము వీడి ♦ నగలంబరముల్
డంబరపుగతిని జూఱఁ గ, దంబవనస్థలవిహార ♦ తత్పరహృదయా! 323

ఆ॥ ఆకసంబు వగులు ♦ ననన యెయ్యేఁ గందరాం, తరగకేసరిప్ర ♦ ధానసత్త్వ
సంభ్రమార్భటిప్ర ♦ సంగజృంభణముల, నమరయూవతార్చి ♦ తాంఘ్రియుగళ!

కll తొక్కలుగల కొండయొ నా, రిక్కల తెరు వొరసికొనుచు ♦ శ్రీమాతుఁ డుద
గ్దిక్కునకుఁ గవిసె సంద్రము, చక్కటిఁ గనుఁగొనుచు నుదిత♦సంభ్రమముఁ డగుచున్.

తేll అదియుఁ గల్లోలముల వేల ♦ నలముకొనుచు
నుత్సవంబున నొప్పారు ♦ నోజ మెఱిసె
నతఁడు దాని మహానౌక ♦ యట్లుపోలె
దాఁటుచుండె శ్రీతాభయ ♦ దాననిపుణ. 32౬

సీll కలువలవిందు చ ♦ క్కటికుముదాళిగా, సవిత కారండవ ♦ సంశ్రీయముగ
నలగురుహరిభము ♦ ల్క్కలహంసతతులుగా, జలదము శ్వైవాల ♦ శాద్వలములు
గాఁ బునర్వసుతార♦ఘనర్ఘుషంబుగ లోహి, తాంగగ్రహంబు గ్రా♦హంబుగాఁగ
దివిషద్ద్విపము మహా ♦ ద్వీపంబుగాఁ బవ, నర్తంబు రాజహం ♦ సర్థిగాఁగ
మారుతస్కంధజుషచంద్రి ♦ మఃకరౌఘు
ముచ్ఛ్రితోర్మిహిమాంబుపూ ♦ రోత్కరముగ
నొప్పు నాకస మటు సంద్రి ♦ మోజఁ గనుచు
వాఁడు నడితోర్వితల మించె ♦ వారిజాక్షి !. 322

చll అలసత లేదు శ్రాంతి యను ♦ టంతకుమున్నె యొకింత యేనియుం
గల దనరాదు దోషథము ♦ గాసి మొనర్చెడునో సుధాంశుమం
డలము సముల్లిఖించెడునో ♦ డంబున సోడుపదార్కబింబ మా
వలను హరించునో యన న ♦ వార్యత వాఁ డిటవచ్చు నయ్యెడఁ. 32౭

తేll మహిత పాండరారుణసీల ♦ మంజిమములు
చిత్రిమాంజిష్ఠములు ఘన ♦ శ్రేణు లతని
తోడఁ బఱతెంచుచుండెను ♦ దొడుగఱి లయు
వాని జవనత వర్ణింప ♦ వలనుపడునె. 32౮

కll త్వక్తుఁ డయి యభ్రిజాలాం, తరమునఁ జొరబాఱు వెడలుఁ♦దలకొను నాద
స్ఫురణల దెసలు దెరల్చును, గరుడాయితుఁ డై యతండు♦ఘననీలకచా.

తేll తనరవము వజ్రినిర్ఘోష ♦ మనుకరింప
మలయు మొయిళులలోఁ జొచ్చి ♦ మఱుఁగుపడుచు
దృశ్యత నిరమ్మదస్ఫూర్తి ♦ తెఱఁగు పఱిచి
యాతఁ డభ్రియితుం డయ్యె ♦ నభ్రికేశి! 32౯

ఆll అంబరమున నంబు♦దంబులం బఱి తెంచు, కలన ఛన్నుఁడునుఁ బ్ర♦కాశుఁడు నయి
నిర్మలాంబరుండు♦నెరసెఁ జందాభ్రియితుం, డగుచుఁ జందభ్రిదర్ప♦హారివదన. 33౦

మ॥ తనపేరుం బ్రికటించి రక్కసుల యూ ♦ ద్ధత్యంబు పోకార్చి లం
క నలంకారవియుక్తఁ జేసి బలవ ♦ ర్గం బెల్లఁ జక్కాడి య
ద్దనుజాధీశుని చిత్త ముత్తలపడ ♦ న్గర్జించి జ్యోపుతిర్ దీ
వెనల నైకొని యబ్ధి దాఁటు నతని ♦ స్వీక్షించి రిందార్దిదుల్గ. 3౮3

ఆ॥ నీదు సోదరుఁడు♦నెఱి దోఁప మఱిలఁ దాఁ, దోఁచి వేఁడవేడ్క♦తో స్పృశించి
వీఁడుకొలిపి వచ్చె♦వేవేఁగ జ్యాయుక్త, మైన శరమపోలె♦హానుమ నగజ. 3౮౪

చ॥ తనకు మహేంద్రశైల మటు ♦ దాఁపుపడ న్హరిపుంగవుండు నె
ట్టన గగనంబు సార్కము వ ♦ డంకఁగ డాంక్రతు లొప్ప నార్చు ని
స్వనములు దిక్కులం దఱుమ ♦ సాగె మహాత్ముఁడు వచ్చుచున్న వాఁ
డనిలజుఁ డంచు స్నిగ్ధతతి ♦ యద్దెసఁ జూడ్కి లిడం బ్రిహార్షిణీ. 3౮౫

—♦ హానుమంతుని రాకఁగని కపులుప్పొంగుట. ♦—

ఆ॥ తోఁక చాలనంబు♦తోడ వాఁ డరుదెంచు, తీరు గర్జ లెలమి♦తెలివి తేట
లనిలరయము నెంచి♦యూ లెమ్మటంచు నూ, హించి రతని రాక♦హితులు సుదతి!

తే॥ దీనమానసు లై యొండు♦తెఱఁగు గాన, కున్న కపుల ముఖమ్ములఁ♦గొప్పెఁ దెలివి
యతనిరాకఁ జర్జన్యుని♦యూగమమున, వాఁడు పైరుల కట్టు♦లో వనదవేణి! 3౮౭

ఉ॥ ఆకలనంబుఁ దా నరసి ♦ యూమతిమంతుఁడు జాంబవంతుఁ డో
హూ కపులార! వీని తెఱఁ ♦ గొప్పెడుఁ గంటిరె కృత్యవేత్త తా
నీకృతి కల్మి మీఱి ఘటి ♦ యింపనిచో నిటు రాఁదలంపఁ డీ
పార్శికటకీర్తిచే మనకుఁ ♦ బొల్పుడె గౌరవ మెల్లభంగులన్. 3౮౮

ఆ॥ అనిన సంతసించి♦యవ్వారు వాలమ్ము, లెగయ మార్చినికొమ్ము♦లెక్క యొడ్లె
రెమ్ము కొనుచుఁ జిన్న♦రెమ్ము లాడించిరి, సరగ రమ్మటన్న♦సన్న వెలయ. 3౮౯

క॥ కొందఱు చెట్లకుఁ బ్రాఁకిరి, కొందఱు నగశృంగములకుఁ♦గొనకొని రెగయన్
గ్రిందుకొను వేడ్క వారల, చందము వింత యన నయ్యెఁ♦జందనగంధీ! 3౯౦

ఉ॥ అంతట సందర్భిముం గడచి ♦ యూతఁడు మింటను సన్నిక్రుష్టుఁ డై
మంతనమందు సంతసము ♦ మాటఁగఁ బోలని యై బయల్పడన్
గంతులు వైచువారిఁ గని ♦ గర్జనముం బొనరించెఁ బర్వతం
బంతకు మిన్నగా మొరసె ♦ నాత్మగుహాస్యముల న్యశస్వినీ! 3౮౧

ఆ॥ హర్ష పూరితుండు ♦ హానుమ మహేంద్రాద్రి, శిఖరనిర్ఝరమ్ము ♦ చెట్లపొంత
వ్రిలె మాఱుకొండ ♦ వైఖరి మీఱంగ, మేను పొంగఁ జెలిమి ♦ మేకొనంగ.

ఉ॥ ప్రీతమనస్కభావమునఁ ♦ బెంచిన చెద్దయము లంచితాంజలి
వ్రాతముతోడి పొత్తునఁ బ్రి ♦ పన్నతఁ బేరిమి నొంటఁ దెల్ప నా
కోతులు వాని మే నొరయఁ ♦ గూడిరి పాడిరి పాట లీక్షణా
ద్యోతము లావరింప విజ ♦ యోక్తము లాడిరి పాటలాధరీ! 3-3

ఆ॥ ఎ గ్గొకింత గాన♦ కేతెంచె నని తృప్తిఁ, బొరయలేమిఁ గనుల♦పొలుపు దెలుప
నతనిఁ గాంచి వార♦లర్పించి రర్చించి, కందమూలఫలము♦లిందువదన!. 3-4

వ॥ అట్టి సుహృత్సమాగమము హృదాత్సనంబున మతిమంతుం డగు నాహాను
మంతుండు. 3-5

—♦ హనుమంతుం డుత్సాహముతో జాంబవదాదులకు సీతావృత్తాంత మెఱిఁగించుట ♦—

క॥ గురు లగు జాంబవదాదుల, కురుభక్తి న్మ్రొక్కి రాజ ♦ యోగ్యోచితి వా
నరపతిసుతున కెరఁగె న, క్కరణిం దక్కఁగలకపులఁ ♦ గొఁగిటఁ జేర్చెఁ.

క॥ వారలచేఁ బూజితుఁ డై, వారని కుతుకమునఁ బ్లవగ ♦ వరు లర్థింపఁ
ధీరుఁడు "దృష్టాసీతే" త్యారంభోక్తము సుధామ♦యం బొనఁగూర్చెఁ. 3-2

ఆ॥ వాలిసుతుని కేలుఁ♦ గేలఁ గీలించి వాఁ, డగుస మెసఁగ రమ్య ♦ మౌతలమునఁ
గూరుచుండి కపులు ♦ గొలువ నెల్లరు విన, నిట్లు లనియె యామి ♦నీంద్రవదన!.

ఉ॥ ఆమహిపుత్రి యాశరవ ♦ నాంతరశోకము భ్రాంత శోకవే
గామయపీడ్యమానయుఁ గృ ♦ శాంగియు ఖిన్నయు నేకవేణియుం
గా మహితాత్మ్ర రాము పద ♦ కంజముల న్మ్రొక్కియించుచు న్నుణో
ద్దామ యనింద్య యాగడుసు ♦ దయ్యము లెల్లెడ మూఁగ దీనయై. 3-6

ఆ॥ ఉన్నయదియ నాఁటి ♦ యొంటిచేలయ నేఁటి, కొప్పి యొప్పకుండి ♦ కప్పుపఱుప
మబ్బుపింజె నడుమ ♦ మాటువడ్డ సుధాంశు, రేఖఁబోలెఁ దనదు ♦ రీతి మలఁగ.

ఆ॥ అనుచుఁ బలుకఁ నమ్మ♦హార్హాంబు లౌ పలుకఁ, లమృత మాని నట్లు♦లంతరంగ
మలరఁ జేయ వార ♦ లట్టిట్టు లనఁ బాని, తృప్తిఁ గనిరి దివిజ ♦ దేవవంద్య!.

ఉ॥ కొందఱు సింహనాదములఁ ♦ గొందఱు గర్జలఁ గొంద ఱించితా
మందతరారవంబులఁ బ్రి ♦ మాణికకోటికి మీఱి యెట్టులే
నిం దలపెట్టి రార్భటి క ♦ నింద్యులు వార లు స్వామికార్య ని
ష్పాదితవృత్తిమైఁ బరవ ♦ శత్వము నొందుట యబ్రిమే సఖీ!. 3-0

క॥ కిలకిలలు వెలయఁ బ్రితిగ, ర్జలు నెఱయ ససంభ్రిమములు ♦ సరభసములు నౌ
తలఁపులఁ దోఁకల ధరణీ, తల మదుర్విఁగ మోదుదురు వి ♦ ధాతృసతీడ్యా!

క॥ కొనియాడుదు రాతనిఁ గనుఁ, గొని యాడుదు రెనసి తోఁక ♦ గొని ముద్దాడం
గని యానందముసంద్రిం, బని యాదృతి నీఁదులాడ ♦ నౌ దురు తరుణీ!. ౪౦౪

ఉ॥ అంగదశ స్తబాహుఁ డగు ♦ నంగదుఁ డత్తఱి జాంబవంతునిఁ
సంగడికాని నాహనుమ ♦ సంగతిమైఁ గదియంగఁ దార్చి యు
ప్పొంగుచు నమ్మహేంద్రగిరి ♦ పొంగున మీఱి మహేంద్రలీల సా
రంగనిభ ల్కపు ల్సురల ♦ రం గలరం గొలువంగఁ గొల్వ్వనఁ. ౪౦౫

ఆ॥ ఆసుధర్మ నట్లు లమరి ♦ యమ్మొయినుండి
హనుమఁ గాంచి యిట్లు ♦ లనియెఁ బ్రీతి
నింత స్వామిభ క్తి ♦ యీసత్త్వ మీధృతి
యిట్టివీర్యశ క్తి ♦ యెందుఁ గలదు. ౪౦౬

ఆ॥ ఎవఁడు దాఁటు సంద్రి♦మెవఁడు రక్కసుల వీ, డబ్ధి నట్లు ద్రచ్చి♦యమృత మట్టు
లరయు భూజ యున్న♦యచ్చోటు నెవ్వఁ డా, సాధ్వి దీవనలఁ బ్ర♦శ స్తిఁ గాంచు.

ఉ॥ మె చ్చొనగూఁడెనయ్య! యిఁక ♦ మేలిమి గాంచుఁగదయ్య రాఘవుం
డచ్చపలాక్షి యామహిజ ♦ యాపతిచేవత మేలివార్తకుం
బొచ్చెము లేని ని ర్గ్మతినిఁ ♦ బోల రొకొం డ్లలవేల్పుటాండు్రి నీ
సచ్చరితంబు గీతితతి ♦ సంగ్రహము నొ్బనరింపకుందురే. ౪౦౮

క॥ నీవొకఁడ పా్రణదాతవు, నీవే సచివ్రఁడవు మార్గ♦నిర్దేశవు మా
కీ వెరవున నేశుభముల, నీ వీ వన నంతమాత్రి♦మే పవనసుతా! ౪౦౯

వ॥ అని కొనియాడు నవసరంబున. ౪౧౦

క॥ అందఱి యాశయ మెఱిఁగి య, మందానందమునఁ దోఁగి♦మహితునిఁ గని సం
క్రిందనమంత్రిపతిభుఁ డ, నెం దా భల్లూకవాహి♦నీపతి పేర్మిఁ. ౪౧౧

ఉ॥ ఎమ్మొయిఁ గంటివో జనని ♦ యేవిధి నయ్యెడ నుండెనో శతుం
డమ్మనుజాశనుండు సుగు ♦ ణాఢ్య విదేహజ నేమి బూమెలం
గిమ్మ్నోదలంచునో తెలియఁ ♦ గా వివరింపుము తెల్ప నేది యూ
హెమ్మది డాఁప నేది యగు ♦ నిర్ణయముం బొనరింత మాదటఁ. ౪౧౨

—♦ హనుమంతుఁడు జాంబవదాదులకు లంకావృత్తాంతమును జెప్పుట ♦—

ఆ॥ కార్యనిశ్చయంబు♦గడకొని చేయంగ, వలయు ననినఁ బొంగి♦వల నెఱిఁగి
తెలుపఁ దొడరె వాఁడు♦దేవికి సాష్టాంగ, వినతిఁ గూర్చి భ క్తి♦వివశుఁ డగుచు.

క॥ వీ నిచట మిమ్ము వీడ్కొని, యానాకపథమ్ముఁ గదిసి♦యబ్ధిఁ గడచుచోఁ
గానఁబడెఁ బెక్కువిఘ్నము, లే నెఱికిం దవులుకొనక♦యెయిదితిఁ బెలుచఁ.

తృతీయాశ్వాసము.

సీ॥ తెరువుగ్రిమ్మి తెరల్పఁ♦దెలిగట్టుపట్టి వా, ర్నిధి పంపె ననిప్రీతి♦నఱిపి చనియె
నట సురసయు వేల్పు♦లనుప ఘోరాకృతి, యై పరీక్షించి నె♦య్యమున నరిగె
నాచాయ గ్రిసియించి♦నను క్రమింగి యే నొంప, సింహిక పరలోక♦సిద్ధిఁ గాంచెఁ
బార మ్మ్మినసి లంక♦పైఁ బోవఁగఁ దదాఖ్య, యూదొడ్డగక్కసి♦యడ్డుపడియె
దాని రజనీముఖమ్మున ♦ మేను వైచి
పోనడఁచి వీటఁ బెరయంగ ♦ రాని చోటు
లేనిఁ జొరఁబాఱి చూచి య ♦ మ్మ్మినవాదు
లోనగరఁ గాంచితిని సీతఁ ♦ గానరైతి. ౨౧౫

క॥ చింతాసాగరమునఁ బర, మంతముఁ గానక మునింగి♦యట వేల్పుల మ
ఱ్ఱాన్వంతమున వేఁడి పార్శ్వా, రాంతస్థ్న నశోకవనిక♦నందంగంటిక్ష. ౨౧౬

తే॥ కడఁగి నామేను మఱియు నూ ♦ ఱ్మ్మ మ్మినర్చి
కాంచనాశోక మొకఁ డెక్కి ♦ గాంచఁగంటి
రామనామామృతస్రుతి ♦ రజ్యమాన
మానసాంభోజ నొకపూజ్య ♦ మాన నచట. ౨౧౭

క॥ ఆశోభనాంగి సుందర, తాశేష మశేషయూవ♦తంబున కిది మీ
దేశము కా దని ద్యుతిసం, దేశముఁ బనుచుటయుఁ గనులఁ♦దెలిసి యలరితిక్ష.

సీ॥ ఉపవాసములఁ గ్రుస్సి♦యునుఁ బూర్ణచంద్రుని, ధిక్కరించెడు మోము♦తెలివి వెలయ
నగ్నిశిఖాకృతి ♦ కనురూపముగ రజ, స్కీర్ణ మై మేలి కై ♦ శికము నెఱయ
భర్త తేజం బెంచి♦భయ మేఁదఁ దద్దర్శ, నాకాంక్షి యగుస్వాంత♦మదనునరయఁ
జెడుగురాకాసుల♦చేఁ జిక్కి యిటు లుండ, వలసెఁగా యనువృత్తి♦జళుకువడయ
మిగులమాసిన యాచేల♦మేను డాఁప, నైనఁ గాంతిస్ఫురణలచే♦నన్ని పెసలుఁ
గప్ప నద్దేవతామూర్తి♦గాంచి యీమె, సీత యని తెల్పినాడ నా♦చిత్తమునకు.

ఆ॥ ఆఁడుపులుల నడిమి♦హరిణియ పోలె న, ప్పాలసుదిండిపొలఁతు♦లలుకఁ గదిసి
గదుమఁ జిక్కి దిక్కు♦గాంక్షించి కంటనీ, రొలుకఁ గాంచు నామె♦యోర్పుఁగంటి.

మ॥ అలఁతింబోక నిశాటుఁ డాఁకపడునో ♦ హో యంచుఁ బాణింబులక్ష
దలఁగింపం దలకొందుఁగా కనుచు నా ♦ తన్వంగి పెన్వేణిక్ష
గళము న్జుట్టి మహీరుహమ్మ్మినను శా ♦ ఖం గట్టి పాణిశు చా
యలసద్వల్లులఁ బంచు నమ్మహిత యో ♦ గ్యత్వమ్మ్ము గీర్తించితిక్ష. ౨౨౧

ఆ॥ మంచు పొదువ బిట్టు ♦ మాసిన పొందమ్మి, తీఁగవోలెఁ దెరలి ♦ దీన యగుచు
నక్కరాక కొదిఁగి ♦ యానేమమున నున్న, దేవిఁ గాంచి యెడఁద ♦ దిటవుపడితి.

క॥ అనియమమ్ములు తేజ, మ్మానెటియుం గాంచి నిశ్చ ♦ య మ్మనుకొని య
మ్మానిని నూఁఱూర్పంగా, లో నెంచుచు నుండునంత ♦ లో నం బెలుచక. ర౨౪

ఆ॥ ఆరవంబు వీనగ ♦ నైన నే నొదుగంగ, నైతి మాఁగిని రెమ్మ ♦ లందుఁ జేరి
యమ్మకన్న మున్న ♦ యాయమ భూగర్భ, మొలయురీతి నడఁగి ♦ యుండె నంత.

క॥ కష్టుఁడు పాలస్థ్యుఁడు తన, యిష్టసఖీజనము గొలువ ♦ నెల్ల విభవముల్
తుష్టికిఁ దగున ట్లైనయఁగ, శిష్టవినుత భూజ దరిని♦జేరి వినతుఁడై. ర౨౫

క॥ యాచించెను వాఁ డెడ సం, కోచింపక రాముపత్నిఁ ♦ గోవిదనుత న
ర్వాచీనుం డేచతురత, నాచతురాస్యుని కొలంబు♦నందుఁ బొడమెనో. ర౨౬

ఆ॥ తిట్టి నామె యోరి♦దేబె! నాపతి చెంత, లేనితటినిఁ దెచ్చి♦తేని బ్రీదుక
రాదు నీకు ధాత♦రామబాణాగ్నిలో, మిడుతగాఁగ వాగ్రిసె♦మేలి వాఁత. ర౨౭

వ॥ అనియు మఱియుం బెక్కు తెఱంగుల నయుక్కని ధిక్కరింపుచు. ర౨౮

ఆ॥ తృణము నడ్డు నేసి♦తృణముగాఁ జూచియు, సారిది సాధ్వి పలుకు♦చుఱు కెఱింగి
వలసపోవఁ డెట్లు♦వాచస్పతియు యేని, మోటువాని తలకు♦ముదల గలదె ర౨౯

ఉ॥ అమ్మెయిఁ దూలనాడిన న ♦ య మ్మొకయింతయు లేక కుగ్ధుఁ డై
యమ్మనుజాశి నిష్ఠురము ♦ లాడుచు లేచి కటారి దూసి యా
యమ్మ వధింపఁ బైకొనఁగ ♦ నాతని పత్ని మయాత్మజాత రా
రమ్మని బోధసేయఁగఁ ది ♦ ర మ్మయి పోవుచు నిర్దయాత్ముఁ డై. ర౩౦

క॥ రెండు నెలలలోఁ జన విడ, కుండిన దీని వధియించి♦యొడికముగాఁగఁ
వండుకొని తెండు పొద్దున, తిండికి నని చనియె వాఁడు♦దీప్తాగ్నికిర్యఁ. ర౩౧

శా॥ ఆధృష్టుం డటు లేఁగ రక్కసులు మ ♦ ర్యాదం దిగందోచి సం
బోధింప న్నమకట్టి వేవిధములఁ ♦ భూషించి దూషించియుఁ
బాధ ల్తర్జనభర్జన ల్నెఱపఁగా ♦ భావించియు న్గాన రై
రాధీమూర్తి మఱల్వఁ దెల్వఁగని ర ♦ య్యర్ధంబు దేవారికిఁ. ర౩౨

క॥ కొందఱు పన్నుండిరి మఱి, కొందఱు కొందలపడంగఁ♦గొనకొని రటు లా
సుందరి పడిపడి తనమే, నుం దొఱఁగఁదలంచి మఱల♦నూలొఁకునంతఁ. ర౩౩

చ॥ త్రిజట యనంగ నొక్క సతి ♦ తీ రగు స్వప్నముఁ గాంచి మేలుకాం
చి జయము రాముఁ డొందు నవ ♦ శీర్ణముఁ గాఁగల దింక లంక యా
యజుఁ డిటు వాగ్రిసె నంచు విది ♦ తాత్మ ధరాసుతఁ జేరి నెయ్యు మొ
ప్ప జరుపు నాపగ్రిసంగమున ♦ భంగిఁ గలంగి తలంగి పొంగఱిఁ. ర౩౪

(21) తృతీయాశ్వాసము.

క॥ అందఱు విసివి పరుండఁగఁ, గెందలిరుంబోఁడి లతకుఁ♦గే ల్సాఁచి విభుఁ
డెందమునం దిడుకొని పలు, కం దీఱని కొందలమ్మునఁ♦గను నవ్వేళఁ. ౪౩౫

ఆ॥ ఇఁక నుపేక్ష సేయ♦నింతయు వ్యర్థ మం, చరసి యేను రాము♦నన్వయంబు
గీర్తి గానము సొబగుఁ♦గీర్తింప నద్దేవి, విస్మయంబు గదుర♦వేడ్కఁపడుచు. ౪౩౬

క॥ అన్నా! రామునిఁ బొగడితి, వెన్నంగానేర నీమ♦హోచ్చత నిట కే
సన్నం జనుదెంచితి వని, కన్నీ రొలుకంగఁ బలుకఁ♦గా నమ్రుఁడనై. ౪౩౭

ఆ॥ తలి! రాము దూత ♦ దయితుఁ డి ట్లనుపంగ
వచ్చినాఁడ నేను ♦ వాయుజుండ
నినసుతుండు కపుల ♦ కినుఁడు సుగ్రీవుండుఁ
దాను మైత్రికలిమిఁ ♦ దనరుచుండుఁ. ౪౩౮

క॥ అని తెలుప నెల్లవృత్తం, బనుపమ యద్దేవి యడుగ♦నంతయు వివరం
బొనరించితిఁ గుశలం బడి, గెను గూరిమి మిగుల రామ♦కీర్తనపర యై. ౪౩౯

ఆ॥ ఒనరు గుఱుతు గాఁగ♦నొసఁగిన యుంగుళీ, యకము సేర్చ నింత♦యనఁగ రాని
మమతఁ బెనఁగె నామె♦మై వొంగ చాము మే, ల్దలఁచుకొనుచుఁ గష్ట♦దశ తలంగ.

క॥ అమ్మా! యిఫు డానతి యిడు, మమ్మానస్య న్నిన్నుఁ జేర్తు♦నన మత్సామ
ర్థ్య మ్మరసియుఁ దగ దనె నే, మమ్మునఁ గొనిరమ్మ రాకొ♦మారుల ననియెఁ.

తే॥ ఆజనని సాధుభావ మ ♦ ప్రాదరించి
యే నభిజ్ఞాన మడిగిన ♦ నిదె కొను మని
దివ్యమణి రత్న మొసఁగి తాఁ ♦ దెలిపెఁ గొన్ని
మంతనంబున నిడుకొన్న ♦ మాట లపుడు. ౪౪౨

క॥ ఏనుఁ బ్రియాణ మొనర్పఁ, నూఁబనందన మఱల దుఃఖ♦పూరిత యగుచుఁ
దా నెన్నఁడు శ్రీరామునిఁ, గానన్గల నని విభిన్న♦కంఠస్వర యై. ౪౪౩

క॥ అన్నా! యీవె ప్రమాణం, బన్నాళీకాస్తకులజ♦సభయతఁ గొనితే
ర న్నాపుడు మే లగు నని, యన్నారీమణికి మ్రొక్కి♦యటఁ జని మదిలోఁ.

ఆ॥ అమ్మకష్టదశల♦నరసియు నే రిత్త, యురుగనేల యనుచు♦నలుక వీడమ
నెదిరి యవ్వనంబు♦నెల్ల నొక్కఁడు మోఁక, ద్రిక్కకుండఁ జెలికి♦త్రెంపి యిడఁగ.

చ॥ చెడిపలు రక్కెస ల్సని య ♦ శేషముగా వివరింప రాక్షసేం
ద్రుఁడు దొనుకొడు నయ్యుడుకు ♦ తోఁ గను లెట్టిఁగఁ జేసి వేగ్చ తుం
దుడుకుఁదనంబున న్బనిచె ♦ దుష్టులఁ గింకరసంఘ్గల న్భరం
పడి పలువేవు ర ట్లడరి ♦ బంటుదనంబునఁ జేరఁబొమ్మఁగఁ.

సీ॥ తోడ్తోనె పరిఘమ్ముఁ ♦ దోరణస్థం బంది, కొని వారిఁ గెడపితిఁ ♦ గ్రోధ మడర
దాని స్తంభం బూడ్చి ♦ దైత్యులతోఁగూడఁ, జైత్యవిమానంబుఁ ♦ జక్కడచితి
శౌర్యధుర్యుఁ డతండు♦జంబుమాలి ససైన్యు, ననుపఁ బంచితి నంత♦కాలయమున
కట నేడుగురు సచి ♦ వాత్మజు లట్లు రా, వారిఁ గూర్చితిఁ దోడి ♦ వారి గతికిఁ
బంచసైన్యపతులు ♦ పంచత్వ మందిరి, మడిసె నక్షుఁ డను కు ♦ మారవరుఁడు
పర్బలబలచయంబు♦పాడ్వడె నెడనెడఁ, జొచ్చి చుఱుకుఁదనముఁ♦జూపి తెరలి.

క॥ తనపెద్దకొడుకుతోఁ దా, ఘనమంత్ర మొనర్చి శౌర్య ♦ ఘను నింద్రజిదా
ఖ్యు నతనిఁ గపిఁ గొనితె మ్మని, దను జాధిపుఁ డనుప వాఁడు ♦ తత్పరమతి యై.

వ॥ దురుద్ధరబలపరికరంబులతో సన్నద్ధుం డై వెడలివచ్చి నాపైఁ గవిసి గవిసెన వెడలించిన మహానాగంబులం బోని సునిశితాస్త్రంబులు గుప్పిసిన వివిధచిత్ర గతుల నయ్యవి యవిసిపోవం జేసి సైనికుల నుఱుమాడుచుఁ దనదు సన్నాహం బునకు లోబడకుండుటం గని యసాధారణత్వం బూహించి బ్రహ్మాస్త్రంబు సమంత్రికంబుగా నరివోసి యేసిన. ౨౯౯

క॥ అమ్మహనీయాస్త్రము దే, హ మ్మొనసినయంత మూర్ఛ ♦ నందితి వరయో
గమ్మున ముహూర్తమాత్రం, బమ్మొయిఁ జనఁ దెలివిఁ గాంచి ♦ యులరంగంటిన్.

ఉ॥ తోడనె రక్కసు ల్మదము ♦ తో ననుఁ గట్టిరి తాళ్ళ నుల్లస
ద్బాడిరి తిట్టి రిమ్ముకొని ♦ యవ్వారికిం జనుచుండి రప్పు డ
వ్వాఁ డొకఁ డెంచె వీఁ డని న ♦ వధ్యుఁ డటం చటు లేఁ దలంచితిన్
బోఁడిమిమించు జేనిఁ గనఁ ♦ బోవుట లెస్స యటంచు నెమ్మదిన్. ౯౯౧

ఆ॥ ఉన్న తాసనమున ♦ నుచితభంగిఁ దనర్చు, రాక్షసాధినాథు ♦ రాణఁ గంటి
నతఁడు నాదు రాక ♦ నడిగినఁ దెలిపితిఁ, గొసరకుండఁ బూస ♦ గుప్చినట్లు.

క॥ నీయట్టివాని కిది తగు, నా యని న్యాయవిధిఁ దెలుప ♦ నను విడె యని వాఁ
డాయతమదుఁ డాలింపమి, కాయదనునఁ గనలి తిట్ట ♦ నడరితిఁ బెలుచన్. ౯౯౩

ఆ॥ పౌరుషమున రాముఁ ♦ బాటించి తనహైన్య, ముగ్గడింప నగ్గి ♦ యోజ నడరి
నన్నుఁ జంపఁజూడ♦న్యాయంబు గా దనె, నతని తమ్ముఁ డనఘుఁ♦డాత్మవిదుఁడు.

ఆ॥ అవ్విభీషణాఖ్యుఁ ♦ డరిదూత వధసేత
కర్హుఁ డగునె యనుచు ♦ నానఁ దెలుపఁ
దోఁకఁ గాల్పు మనియెఁ ♦ దోడ్తోన యవ్వాని
యాన రక్కసులు మ ♦ దాంధు లగుచు. ౯౯౫

చ॥ పురిఁగల దుప్పటు ల్దిశలు ♦ బొంపిరివోవఁగ నేర్చి తెచ్చి చు
ట్టిరి కసిదీఱఁ వాలము వ ♦ డింగొనకేతగఁ బెంచుచుఁటిన
ప్పరుసున నాఁగ నూనియ ల ♦ పారముగా నెలకొల్పి ముంచి తే
ర్చిరి వెలిగించి రుద్దవిడిఁ♦దిప్పిరి నల్దెసల న్గ్రామమ్మునఁ. ౨౫౬

చ॥ పిడికిఁటిపోటులం బడితె ♦ వేగ్రిటుల నట్లు సహించి వీటి సాం
ద్రెడలఁగఁజేయ నెల్లెడల ♦ నీక్షితము ల్నిగుడించి కొంచె మా
నొడలున సర్వబంధముల ♦ నూడ్చి నిశాటుల సంహరించి య
వ్వీడువునఁ జిచ్చువెట్టి గృహా ♦ వగ్గము వేల్చితి వహ్ని మెచ్చఁగఁ. ౨౫౭

ఉ॥ అమ్మెయిఁ గాలి కూలెఁ బురి ♦ యమ్మ తెఱంగు మదిం దలంచుచోఁ
గ్రిమ్మెఱఁ గంటిఁ జింత నెటు ♦ గాంచిన దగ్ధము గానిచోటు లే
దిమ్మున స్వామిపక్షమున ♦ కే నపకారి ననంగ నైతి నీ
వమ్మున కింక నిష్కృతియు ♦ వారక గల్గునె యెన్నఁడేనియున్. ౨౫౮

ఆ॥ మేను బాయు టింక ♦మే లంచు నూహించు, చుండ మంగళాక్ష ♦కోచితమ్ము
సిద్ధభాషితమ్ము ♦''సీతా న దగ్ధేతి'', విస్మయోదితమ్ము ♦వింటి నపుడు. ౨౫౯

శా॥ లాంగూలం బొకయింత గాల్వఁ డిటు లే ♦ లా చల్ల నై యగ్ని వ్యా
సంగం బొప్ప హిమాంబుబిందుసురభి ♦ స్యందిత్వముం గాంచె గా
డ్పంగాంగిత్వమె యేతదీయము శుభ ♦ వ్యాహారిగాఁ దోడుతో
డం గాన్పించె మహీసుతారఘువరా ♦ ధ్యాగ్రిభవోన్మేషముల్. ౨౬౦

క॥ అని సంతసించి వాలం, బును మున్నీట నిడి కడిగి♦పూజిత సీతం
గని సెలవు వేఁడుకొని కొని, ఘనమార్గం బొరసికొనుచుఁ♦గడచితి నబ్ధిఁ.

—♦ హనుమంతుని రామకార్యాలోచనము. ♦—

ఆ॥ కానఁబడితి మిమ్ముఁ♦గంటిఁ గృతార్థుండ, నైతి నింకఁ గొఱఁత♦యునఁగరాదు
రాము మహిమఁ బ్లవగ♦రాజు తేజున భవ, త్సఖ్యమునఁ గొంకొండు♦చాయ నెఱియ..

క॥ ఇఁక జేయఁదగిన దెద్దియొ, పరికటింపుఁడు మీరు యోగ♦పరు లాయమ దా
సకరుణముగ నటుపలుకు ప, లుకులకు నుత్తరవిచార♦లుబ్ధుఁడ నైతిఁ. ౨౬౩

సీ॥ సర్వసంపన్నుండు♦సత్తపశ్శీలుండు, కుర్వీద్ధుఁ డై లోకము♦ల్మూల్పఁజాలు
రావణుం డటుగాక♦రాముపత్నినిఁ గొని, పోవ్రనే తోర్వనే♦పోలియకున్నె
యగ్నిశిఖాత్మిక♦యద్దేవి తాఁ గాల్చు, నట్లు గాల్పలేఁ♦డనలుఁ డైనఁ
గొమ్మ కోపమ్ము సం♦హరించఁగాఁజేసి, యడలుచున్నది రాము♦నందు భక్తి

నాత్మ నర్పణ సేసి య ♦ య్యనఘమూ ర్తిఁ
బొగడఁ దర మౌనె యమ్మేలి ♦ పూవుఁబోఁడి
యెంత గృశియించె నెట్లుండె ♦ నేమి పలికె
నంతయుఁ దలంచి కర్జమ్ము ♦ నరయువలయు. ౨౬౪

ఉ॥ రామునకుం బ్రతిష్ఠ నిడ ♦ రామ తలంచు టొకండు రాక్ష సా
రామమున న్గృశించుచు వి ♦ రక్తత నాయము యుండు టొక్కఁ డు
ద్దామబలుండు దైత్యపతి ♦ తా నడికింపఁగఁ బూని యుగట యెం
డీమలక ల్నిర్మరించి తగ ♦ వెంచి వచింపుఁడు మీర లిత్తఱిక్. ౨౬౫

ఆ॥ ఒంటిఁ బోయి చంప♦నొల్లమి నిట్లు రాఁ, గంటిఁ గాని మీరు♦గవిసిరేని
రావణునకె బ్రీదుక♦రాదు న న్నెదిరించి, యేమిగానివారి♦నెన్న నేల. ౨౬౬

తే॥ అమ్మ కష్టను ల్నాయెదఁ ♦ గ్రిమ్మ నలుక
విడువఁబడిన తులాచల ♦ వృష్టి తెఱపి
లేని దై సురలకునేని ♦ లేమిఁ దెచ్చు
నసుర లెంతటివార ల ♦ య్యుదనునందు. ౨౬౭

తే॥ బంద్రిముఖ్యాస్త్రవేత్త య ♦ య్యిందజిత్తు
లావుగలఁ డాతని నెదిర్చి ♦ లాఁతి బ్రీదుకఁ
డైన వరలాభశ క్తిచే ♦ వాని గెల్తు
నానరా దేందుఁ డట త్రొక్క ♦ లేని పులుఁగు ౨౬౮

తే॥ జాంబవంతుఁ డరులపాళి♦శమనుఁ డనఁగఁ, బాశదండంబు లనరా దె♦పనసనీలు
లలఁతి మైందద్వివిదుల వే♦ళ్లన సుధాశు, లదరుచున్నారు నేఁటి క♦య్యనిఁ దలంచి.

క॥ యువరా జింతటివాఁ డన, నెవరి కగుం దనకుఁ దానె ♦ యెన యగు బలిమిఁ
సవరించుఁ దండ్రి మగఁటిమి, గవిసినచోఁ జాలు నింద్రుఁ ♦ గద్దియ నెక్కన్.

ఉ॥ ఏనును మీరు నైనఁ బగ ♦ తెందఱయేనియు రాఁగడంగినఁ
బూనిక నుక్కడంచి పొలి ♦ వోయిన యప్పురి రూపుమాసి స
న్మానిత సీతఁ దోడుకొని ♦ నాథునిఁ జేర్చి నమస్కరింప నా
నీ నెటిఁ బోవు టల్ప మని ♦ యెంచెద మీమది కెట్లు దోఁచునో. ౨౭౧

ఆ॥ అనిన వాలికొమరుఁ డట్ల చేయుఁ మనె, నెల్లకపులు లెస్స ♦ యిదియ యనిరి
వారి సంభ్రమంబు♦వారించి ధీమంతుఁ, డనియె జాంబవంతుఁ♦డను వెఱంగి. ౨౭౨

తే॥ చూచి ర మ్మన్న పని కందుఁ♦జొచ్చి లంక, పాడువడఁ జేసియేవచ్చేఁ♦బవనజుండు
చెట్టగా దది యిపు డేమి♦చెడియె నాథు, నానఁ గైకొని కడమ నే♦యంగరాదె

క॥ ఇమ్మేలివార్త యొడయం, డిమ్ముగ విని సంతసిల్లి ♦ యిది కర్జ మనఁ
సమ్మతిమైఁ బొనరింపఁగ, సమ్మద మగు రండు రాము ♦ సందర్శింపన్. ౪౭౪

ఆ॥ అనిన లెస్స యనుచు♦నందఱు హర్షించి, యెగసి రొక్కమొగిన♦గగనమునకుఁ
గొండ లెగచినట్లు♦గొనకొని మి న్నను, మాట లేక ప్లవగ♦మయముకాఁగ.

క॥ మొగిళు లన నాకసంబున, నగపడి రగచరులు హానుమ ♦ నందలమున న
ల్లెగయించిరి దృఙ్గ్మండలి, సగర్జితోల్లాస మమర ♦ శైలేంద్రసుతా! ౪౭౫

చ॥ అదనున రాముఁ జేరి ముద ♦ మారఁగ మ్రొక్కఁద మందు రమ్మ వా
ర్త దయితుఁ డింత విన్న మధు ♦ రం బగు చూడ్కినిఁ జూచు నండు నే
మ్మదమున మన్నన ల్నెఱయ ♦ మా నగు నానతిఁ గొంచుఁ దక్కఁ న
య్యదియును దీర్ప మండు దివి ♦ నమ్మొయిఁ బోవుచు వానరోత్తముల్. ౪౭౬

—♦ వానరులు మధువనమును స్వేచ్ఛగా ననుభవించుట ♦—

క॥ అధిపతి మధువన మను నది, యధిగతనందనవిలాస ♦ మయ్యెడ నెదు రై
మధురముగఁ దోఁప నాకపు, లధ్వితము దానిఁ జేరి ♦ రమరీసేవ్యా! ౪౭౭

క॥ సుగ్రీవాజ్ఞకు వెఱచి వ, నాగ్రితలం బేనిఁ గానఁ ♦ డన్యుఁడు మును పా
దాగ్రములం బడి కపు లపు, డగ్రిసరుం జేసి వేఁడి ♦ రధిపతి సుతునిన్. ౪౭౮

ఆ॥ అతఁడు జాంబవంతు♦హానుమంతు లోఁగొని, వారు నమ్మతింప♦వనము చూఱ
విడుచుటయును దక్కి♦వేవేలు మా కంచు, నుబ్బి గంతు లిడుచు♦నుఱికి రబల.

ఉ॥ అవ్వనపాలకు ల్దొడర ♦ నాలము సేసి యదల్చి తోలి దా
దవ్వులనుండి వా రఱువ ♦ ధార్ష్ట్యము సూపుచు వెక్కిఱింపుచున్
గొవ్వునఁ బుట్ట తేనియలు ♦ గోలిరి పండులు నారగించి రా
మవ్వము చంచలస్థికి ♦ మార్వడి యేరడ్వఁ గోరితు లంగనా! ౪౭౯

క॥ ఆటలఁ బాటలఁ బలుస, య్యాటల మైమఱచి సుంత♦యలమట యన నౌ
మాటయు లేక వనాటులు, పాటిల్లరి వనవిహార♦పద్ధతి యువతీ! ౪౮౦

సీ॥ మధువులు గ్రోలుచు♦మ్రోఁకు లల్లార్చుచుఁ, గుప్పిగంతులు వై చి♦కూలఁబడుచు
నొండొరులను గెంట♦నుత్సహించుచు నొక్కఁ, డెక్కటిపై నెక్కి♦నెగసిపడుచుఁ
బలువు రొక్కనిఁ గొంచుఁ♦బరువెత్తఁ జూచుచు, నేలపై డొల్లుచు♦నింగిఁ గనుచుఁ
దోఁక లాడించుచు♦దోఁగాటలాడుచుఁ, బండెము ల్నఱిచుచుఁ♦బట్టుకొనుచు
బింకమున గిబ్బల మటంచు♦నుంకె లిడుచు, రామగీతులు పాడుచు♦రక్తి గనుచు
వార్ధులు మత్తు లగుచు న♦వ్వనముఁ గేళ్ళి, లోలత నొనర్చి రల్లక♦ల్లోలముగను.

తే॥ వెడఁగునవ్వులు నవ్వుచు ♦ వెట్టిమాట
లాడఁబోవుచుఁ దొడిఁబడి ♦ యలఁతిపడుచు
నొండొరులఁదవ్పు వట్టుచు ♦ నొక్క రొకరి
జాలిఁబడి వేఁడుచు మెలంగఁ ♦ జాలి రార్య! ౪౮౪

మ॥ ఒకచె ట్లెక్కి దుర్గమాంతరమ్ము మొనయ్ఁ ♦ హనుమ్మంచు లంఘింతు క్రిం
దికి నవ్వెళ్ళి దుముకంగఁ బై కెగయఁగాఁ ♦ దీ రంచు లే కెన్నిమా
ర్లకు నల్లే పొనరింతు రమ్మగుమద ♦ పార్శ్వ స్థను ల్గారె జా
తికి మం దున్న నతిపర్వతికినిఁ గ ♦ ద్దే నాఁటికి న్నేఁటికిఁ. ౪౮౫

ఆ॥ ఒకఁడు పాడుచుండ ♦ నొండొక్కఁడు హసించు
నొకఁడు నవ్వుచుండ ♦ నొక్కఁ డేఁచ్చు
వతనిఁ దోర్మియు నొక్కఁ ♦ డాతనిపైఁ బడి
యఱచు నొక్కఁ డిట్టు ♦ లైరి కపులు. ౪౮౬

క॥ ఈరీతి వా రొనర్పఁగ, నారవిజుని మేనమామ♦యగు దధిముఖుఁడుఁ
సారబలులు వనపాలుర, తో రా నెదిరించి రతని♦దోర్బల మొప్పఁ. ౪౮౭

ఆ॥ వారుఁ దొడరి శిలలు♦వర్షింప ధర్షించి, హనుమ యేను గలుగ♦నలఁతిఁ బోకుఁ
డనుచుఁ గీశయోధు♦లందఱఁ బురికొల్పి, యంగదునకుఁ దెలుప♦నాతఁ డడరి.

క॥ తాతం దొడిఁబడఁ గొట్టఁగ, వాతోద్ధతి నభ్ర మట్లు♦వాఁడు విరియఁగా
నాతఱి వనపాలుర నా, కోర్మితుల గుమి గిట్టి తఱిమి♦గొనకొని మఱలఁ. ౪౮౮

—♦ దధిముఖుఁడు సుగ్రీవునిఁజేఁ మధువనభంగము నెఱింగించుట. ♦—

ఆ॥ వనము పా డొనర్వ♦వా రేగి గిచ్చిరి, కిఱచి రింక నేమి♦గతి యటంచుఁ
దెలుప దధిముఖుండు♦దెలిసి యమ్మ్మాఁకథ్రో, నధిపుఁ డున్న యచటు♦నరసి కదిసి.

క॥ పాదములం బడి యడలఁగఁ, గా దిటు సేయంగ నేమి♦గతి గలిగె నటం
చాదయితుం డూరార్వఁగ, నాదధిముఖుఁ డనియె నిట్టు♦లల్లునితోడఁ. ౪౮౯

ఆ॥ తండ్రినాఁడ యేనిఁ♦దాతలనాఁడేని, నన్న వాలి పోర్చు♦నప్పుడేని
మధువనంబుజోలి♦మాలిరి కపు లింత, ఘాత సేయఁ గనిరి♦నీతరమున. ౪౯౦

చ॥ వన మటు పాడుసేయఁ జని ♦ వల్లన నమ్మొయి మానరైర హో
ఘను లయి మమ్ముఁ గిట్టి కడి ♦ కండలుగా నొనరింప నంత చు
ల్కన యగు కోల కల్లె నిది ♦ గా దని యీ వదలింపకున్న న
వ్వన మని పోర్చువార లని ♦ వాకొన లే దిఁక వానరేశ్వరా! ౪౯౧

ఆ॥ వారలేని దొడ్డ ♦ వార సీకొడు కంగ, దుండు పిన్నరాజు ♦ దండిమంత్రి
హానుమ వృద్ధుఁ డరయ♦నాజాంబవంతుండుఁ, గడమవార లైనఁ♦గానివారె.

క॥ దొంగలఁ బురికొల్పి కడు, న్వోంగలు లని యింటివారి ♦ వే మేల్కొనఁ జే
యం గలదె కార్య మే మని, నం గా దనుజీవి కెపుడు ♦ నాథునిమోల్కి.

—♦ సుగ్రీవుఁడు మధువనభంగమునకు సంతసిల్లుట ♦—

ఆ॥ అడవి చెడుట యొక్క♦డొడలు నజ్జగు టొండు, మదిఁ గలంప నెదిరి♦మాటలాడ
నేర్చినాడ నాదు♦నేర మెంచక వారిఁ, బిలిచి తగిన యూనఁ♦బెట్టు మనిన. ౪౯౬

ఉ॥ ఆకపినాయకుండు మది ♦ నంతయు నారసి యిట్లు సేయువా
రే కృతకృత్యు లౌ కతన ♦ నింత లొనర్చిరకాక శ్రీకరుల్
ప్రాకటసత్త్వ లంచితులు ♦ ప్రాజ్ఞులు వాయుజముఖ్యు లింక నా
యేఁకట దీర వారిఁ గని ♦ యిమ్మొయికర్జ మెఱుంగ మే లగున్. ౪౯౭

క॥ అనునెడ సౌమిత్రియు నే, మనియెద వీ వనుచుఁ జేర ♦ ననఘా! దేవిం
గనివచ్చిరి మనవారలు, హనుమానుఁడె యందు మేటి ♦ యనఁ దగు నింకన్.

ఆ॥ దక్షిణాశ కరిగి ♦ తద్దయు నెలమిమ్రొ, నరుగుదెంచినారు ♦ హనుమదాదు
లైన వార లిప్పు ♦ డస్మదీయవనమ్ము, బొడుసేసి రనుచుఁ♦బలికె నితఁడు. ౪౯౯

క॥ కర్జమున మేలు గని కా, కూర్జితు లక్ష్మీవరేణ్యు ♦ లొంట మధువనం
బార్జవ మెడలఁగఁ జొత్తురె, తర్జింతురె యధికృతుల న ♦ ధర్మం బనరే. ౫౦౦

ఆ॥ అంగదుండు హానుమ♦యులజాంబవంతుండు, నున్నచోట ధర్మ♦మొకఁడు దప్పి
నడువనేరఁ డనఁగ♦న్యాయకోవిదులు వా, రసదుపనుల కొంట♦నఱుమఁగలరె.

ఆ॥ అట్లు గాన వార ♦ లవనిజ నారసి, కాంచి మేలివార్త ♦ కలన నలరి
యంతరమున నిట్టి ♦ సంతర్పణముసేత. కాసపడుటకాని ♦ యలఁతిగాదు. ౫౦౨

క॥ ధన్యుల మైతిమి రాము వ, దాన్యుని సేవింపఁగలిగెఁ♦దన్మహిమము సా
మాన్యముగా దియ్యది యను, మాన్యం బనఁ జనదు శ్రుతిగ♦మం బగు నింకన్.

మ॥ అనుచు నార్తిమునిఁ జేరి మెల్లిక్క ధృతిమై ♦ నయ్యర్థముం దెల్పి యు
య్యనఘుఁ డప్పలు కెంచి చిత్కలనతో ♦ నానందసాంద్రుండు గా
ననియె న్మామను గాంచి నీ వరిగి నె ♦ య్యం బొప్పఁ బ్రార్థించి చ
య్యన మాయొద్దకు వారిఁ బంప నగు ని ♦ య్యర్థంబుఁ బాటింపుమీ. ౫౦౪

శా॥ సంతోషించితి వారిరాక కటు త ♦ త్సంతృప్తికి న్మెచ్చితిన్
బంతం బొప్పదు నేటికర్జమున స ♦ ర్వస్వంబుఁ దారే కొనన్

జింతింపంజుమి దీని కేమనవలె ♦ స్నీహుర్రింబె పొ మ్మింక మ
త్తాన్వాంతం బుల్లసిలె న్వదర్పితలస ♦ ద్వాక్యోపహారంబునక్. ౫౦౫

మ॥ అనిన న్నే లని తోడివా రెనసిరా ♦ నవ్వాఁడు దోఁతెంచి యా
ఘనులం గన్గొని దోసిలొగ్గి కడఁక ♦ న్గన్గానకే మి మ్మెద్ది
ర్చిన నేరమ్ము సహింపుఁడా విభుఁడు మీ ♦ స్నేహమ్మె పాటించి యె
య్యనఁ బుత్తేరఁగఁ బంచె ధన్యతములా♦రా! యేగుఁ డచ్చోటికిక్. ౫౦౬

ఆ॥ అంగదుండ కాఁడె♦యంతకు నధికారి, యతని యాన కేనె♦య డ్డిడంగ
ముదిమి గదిసినంత ♦ మూఁడు దా ర్లనుభంగి, జెనకినాడ సిగ్గు♦జెందినాడ. ౫౦౭

క॥ సన్మార్గము గొని వేగమె, సన్మాన్యులు మీర లింకఁ♦జనుఁ డవ్వారల్
తన్మయత మిమ్ముఁ గనుఁగొన, నున్మిషితవిలోకనముల♦నుండెద రనినన్. ౫౦౮

ఆ॥ అంద ఱొక్క రొకరి♦నలరుచుఁ గనుఁగొని, రంగదుండు వారి♦ననుమతింపఁ
జేసి తోడుకొనుచుఁ♦జెచ్చెర లంఘించె, గగనతలము చిత్రి♦కలనఁ దనర. ౫౦౯

చ॥ కిలకిల లొప్ప రామపద ♦ కీర్తనము ల్మానరించుచు న్మహా
జ్జ్వలతను లై పరిహర్షమునఁ ♦ జయ్యన వచ్చు స్లవంగవర్యుల్
గలయఁగఁ బర్వ వేడ్కమెయిఁ ♦ గన్నులు చల్లఁగఁ గాంచి యర్కజుం
డలరుచు రాముఁ జేరఁ జని ♦ యాఘనుఁ డూఅడిలంగ నిట్లనున్. ౫౧౦

ఆ॥ నిన్నుఁ గన్న తల్లి♦నియతి సుపర్జి రామ, జయముఁ గాంచి తింక♦సంశయింప
నేల కపివరేణ్య♦లే తెంచుచున్నారు, కార్యసిద్ధి తమ వి♦కాసముగను. ౫౧౧

ఆ॥ చూడఁబడియె దేవి♦చూచివచ్చినవాఁడు, హానుమ గాని యన్యుఁ♦డనఁగఁ బోల
దతని తలఁపు పెద్ద♦యలఁతిబో కవ్వాని, పౌరుషంబు పగఱఁ♦బ్రభవించు. ౫౧౨

క॥ అంగదుఁ డురుతేజస్స్ఫూరి, తాంగదుఁ డానందసాంద్రి♦డై యటు లే తే
రం గాంచు చూడ్కుల న్మన, యంగద గడచె నని నొడువ♦ననుమానంబే.

క॥ కాననచరవరు లవనిజఁ, గానంగని కానినాఁడు♦కాఁపునఁ గల మ
త్కాననము సొరరు ప్రీతులు, గా నిటరా రవధి గడువఁ♦గా మన రనఘా!

క॥ అని సుగ్రీవుఁడు దెలుపఁగ, ననుపమహర్షమునఁ బొదలి♦రన్నయు దమ్ముం
డును హరివీరు లనిలగతిఁ, జనుదెంచిరి సవిధమునకు♦సరసగుణాఢ్యా! ౫౧౫

ఆ॥ కార్యకర్తహానుమఁ♦గదిసియయ్యువరాజు, మున్ను గాఁగఁ గపులు♦మొనయ రాఁగఁ
దోఁక సాఁచి యెగిచి♦తొంగలిచూడ్కులఁ, జూచెఁ గీశవిభుఁడు♦శుద్ధచరిత.

క॥ సన్నిధికి డిగ్గి పర్వత, సన్నిభు లమ్మువ్వురకును♦సరగ నెఱిఁగి తా
రున్నయది కుశలముగ భువి, కన్నియ నియతిమెయి ననిరి♦కపు లణుమధ్యా.

ఆ॥ సంతసమున వారు♦సహాయు క్తిఁ దెలిపిన, హనుమ దెసకె ప్రాఁకె♦నధిపు దృష్టు
లంతరాత్మ తా ని♦యంత గాఁ దన నెట్టు, లమరయూవతస్తు♦తాత్మచరిత! శిగు

క॥ ఉప్పొంగెడు పరిమదాంబుధి, యుప్పరమున నదికి నెగయు♦నో యనఁ దలఁపు
ల్ముప్పిరిగొన రాముఁడు తెఱఁ, గొప్పఁ బలికె బోధ్యమాన♦యోగవిలాసా.

ఉ॥ ఏయెడ నెట్టు లున్నయది ♦ యేవిధి నే మని పల్కఁ సీత త
న్నాభయకఁ చుట్టుకొన్న వెత ♦ పా లయి యెమ్మెయిఁ గానన య్యె న
న్నేయనువృత్తి నెంచెఁ దెఱఁ ♦ గెయ్యది యింతయు నానఁ దెల్పి నా
యీయెద నాముకొన్న వ్యధ ♦ లెల్లఁ దలంగఁగఁ జేయుఁ డిత్తఱిఁ. శి–౨౦

—♦ శ్రీరామచంద్రునకు హనుమంతుఁడు సీతామహాదేవి వృత్తాంతముఁ దెలుపుట. ♦—

ఆ॥ అని వచించునంత♦నంతయు నెఱిఁగిన, వాని హనుమ నెల్ల♦వానరులునుఁ
బ్రేరణం బొనర్పఁ♦బృథివీతనూజ క, ద్దెసకు మ్రొక్కి పలికె♦ధీరుఁ డగుచు.

సీ॥ నేఁ దోడివారితో♦నీయానఁ గొని యేఁగి, దక్షిణదిశఁ బెద్ద♦తడవు దిరిగి
యందఱి వీడ్కొ–ని♦యబ్ధి దాఁటి సువేల, నగ మెక్కి లంక నా♦నాఁడె కంటి
నది త్రికూటాద్రి♦పైనమరి రావణుపాలి, సిరి నాఁగఁ జూపట్టఁ♦జెలువ మెంచి
తోఁడరి రాత్రిముఖమ్ము♦తోఁ జొచ్చి రే యెల్ల, కందువ లోఁధించి♦కానలేక
కలఁగి త్వత్పదధ్యానంబె ♦ కలఁకఁ దేర్పఁ
నచటువాసి యశోకవ ♦ నాంతరమున
మనము వా క్కర్థమును భవ ♦ న్మయమ కాఁగ
నున్న యొక్క సుశీల సం ♦ పన్నఁ గాంచి. శి–౨౧

క॥ లక్షణముల భూజగ నుప, లక్షించితిఁ బిదప వాక్క♦లన నరసితిఁ ద్వ
ద్దీక్షిత యున్నది మృగి వలె, రక్షస్త్రీవ్యాఘ్రి లొంట♦రక్షింపంగన్. శి–౨౩

క॥ వా రనిశము ధర్షింపఁగ, వారని శోకమున మునిఁగి♦వలనఱి గృశ యై
పేరునకుఁ గలదు మును దన, తీ రెఱిఁగియు నెఱుఁగరాదు♦తేజునఁదక్క.

తే॥ మంచు గ్రిమ్మిన నెఱి నెడి ♦ మలిన యైన
పద్మినియ యయ్యె నిప్పు డ ♦ ప్పద్మవదన
యెన్నఁడు నిశాటపీడనం ♦ బెడయఁగాంచి
యినుఁడ ! త్వత్కరలాలనం ♦ బెనయఁగలదొ. శి–౨౫

తే॥ ఆమె భవదేకచింతాప ♦ రాయణ యయి
నెఱులు జడఁగట్టి ముంగురు ♦ ల్లెఱసి నెమ్మో
గమ్మఁ బీడింప దీన యై ♦ కడకుఁ దోఁచి
వగచుచున్నది యిలఁ బడి ♦ వాసి సెడఁగ. ౫౭

క॥ ఆనాఁటికట్టుపుట్టమె, యీనాఁటికిఁగాఁగ నింక♦నేమనవలె న
మ్మానిని యవస్థ యీయయమ, నీనెఱిఁ గని కాక నిలుచు♦నే యెయ్యొంటన్.

తే॥ రక్కెస లొనర్చు రాయిడి ♦ రామ యోర్చు
బహుతృణంబుగ రావణ్ణి ♦ శ్వర్య మెంచుఁ
ద్వద్వియోగభరమ్మునఁ ♦ దాళలేక
మేను దొఱఁగంగ నున్నది ♦ మిహిరకులుఁడ! ౫౮

క॥ వర్తిత క్తియు నీదెస సం, తతభ క్తియు నొక్కఁ డై స్వ♦ధర్మంబున జీ
వితసుమము వ్రాలనీయని, తబంధమ కాఁగ నుండె♦దశరథతనయా! ౫౯

క॥ మును దపము ఫలమె తా న, య్యును నీవిరహమున వ్యధకు♦నోడి జనకనం
దిని తప ముగ్రి మొనర్చెను, దనభాగ్యమునందుఁ గొఱఁత♦దలఁగఁగ రామా.

తే॥ నిన్నుఁ గాంచిన కనుల న ♦ న్నెలఁతఁ గాంచి
రామరామాయనెడు నుడి ♦ రాణ నెంచి
విరహదశ నేకగతి నిడ్డ ♦ విధిఁ దలంచి
నీదు పరభాగ మామెగా ♦ నిర్ణయించి. ౬౦

క॥ కడఁగి భవద్వంశంబునఁ, బొడమిన ముత్తెముల మేలి ♦ పొలుపుఁ దెలుపఁగాఁ
దొడరితిఁ దావకగుణమణు, లెడనెడఁ గూర్చితి సుహార♦మిది యని యిడితిన్.

క॥ ఆయమ్మ నమ్మి యాదట, నీయర్థము లెల్ల నడుగ♦నే విఁచితి నా
ప్యాయన మొలసితలిర్చెను, న్యాయమనరె యమృతమున గొ♦నం బిది యనఁగన్.

తే॥ నీదు రూపు నిరూపించి ♦ నీమహత్త్వ, ముగ్గడించి హరిపు సఖ్య ♦ మోజ నెంచి
యూర్మిక నొసంగ నద్దేవి ♦ యుల్లసిల్లి, కలికికన్నుల నద్దానిఁ ♦ గప్పుకొనియె.

క॥ గద్గదిక యొడమ రోమాం, చోద్గమ మొప్పార నామె ♦ యొకవిధమున నై
హృద్గతుఁడ వైన నీదు ల, క్షణయోగమున పరవ ♦ సంబున నొప్పెన్.

తే॥ అంగుళీయక మని వ్రేళ్ల ♦నమరనేర, దనిన ముంజేతి కంకణం♦బనఁగ నయ్యె
నేమిచెప్పుదు నయ్యయో♦యినకులీన, తలిరుఁబోఁడి యవస్థ త♦ద్దైవ మెఱుఁగు.

వ॥ పదంపడి భవదీయంబు లగు మేలిపరిసంగంబులవలన నమ్మహనీయ పరిష్కృతి భావం బంది యొక్కింత విలసిల్లం గాంచి యమ్మ! నేఁ బోయివచ్చెద నెద్దియేని

యొక్కం డభిజ్ఞానం బొసంగు మనిన దెసలకుం జూడ్కులు నియోగించి యాలో
చించి యోజన నెఱింగి తనదు కొంగుముడిన యివిడియున్న శిరోరత్నంబు
నన్నారీరత్నంబు నాదోయిఁట నిడి మత్ప్రాణనాథునకు సమర్పింపు మని కనుకొల
కుల నీగు నించి యిద్దాని యనుభావంబునం జేసి యెట్టియనర్థంబులవలననను బడ
ల్పడకుంటి నియ్యదియు నడియాలం బైనాయకుని యోలంబున కాసపడి యరి
గెడు మీఁదట నాదగు నవస్థాంతరం బెట్లు సెల్లెడునో యేఱుంగఁజాల జాల్మిం
డారక్కసుం డిడిన గడుపు గడువఁ గడమపడినయది యొక్క మాసంబ యీ
సమయంబె మజ్జీవితాంతసమయం బగు నని నిర్ణయించినయదియే కద జీవితేశు
నకు నాయాస కలదేని నాయాస మనక యాలోనన యడ్డుపడి కాపాడుకొ మ్మని
సమ్మతిపడ నొడివి పున్నింబు గట్టుకొ మ్మని యమ్మానినీతిలకంబు పలువిధంబు
లగు దీనాలాపంబులు వలికిన. ౫32

ఆ॥ ఆమె యూఱడిల్ల ♦ నాయావిశేషము, లైలిపి వచ్చినాడ ♦ దీనిఁ గొ మ్మ
టంచు మణినొసంగె♦హరివరేణ్యుఁడు దాని, నందుకొనియె రాముఁ♦డాదరమున.

క॥ అద్దాని నెదకుఁ దారిచి. ముద్దియ వెత లెంచి మనసు ♦ మునుఁగ మునిఁగె సం
పద్దయితుఁ డతఁ డతనిఁ గని, తద్దయు ఘూర్ణిల్లె నతని ♦ తమ్ముఁడుఁ దరుణీ !

క॥ లోకానుసరణ మమ్మొయి, లోకము నట్లు లొనరింప ♦ లోలాత్ముల కిం
కేకరణిఁ గలదు గతి య, స్తోకపతిభానుభావ్య ♦ సుఖచిదూర్జి పా !. ౫౯౦

—♦ శ్రీరామచంద్రుని వివశత్వము ♦—

ఆ॥ శోకవివశుఁ డగుటఁ ♦ జూచెనో చూడనేఁ లేదో తత్ప్రసక్తి ♦ లేమఁ దలఁచి
కనుల నశ్రువితతి ♦ గ్రమ్మఁగా సుగ్రీవుఁ, గాంచి రాముఁ డనె ని ♦ కామసౌమ్య!.

ఆ॥ వత్స వత్సిమమున ♦ వఱలు గో వట్టు లి, మ్మణిని గాంచినంత ♦ మతి కరంగి
యవశతను ఘటించె ♦ నద్దేవి విడి యిట, వచ్చె దీని కింక ♦ వాసి గలదె.

ఆ॥ పెండ్లివేళఁ బ్రీతి♦పెనుపొందఁగా నిచ్చె, జనకుఁ డాత్మజకు వి♦శాలదృష్టి
దానిఁ దాల్చి సీత♦తద్దయు శోభిల్లె, మాఱు లేని దిదియొ♦మణియొ యనఁగ.

క॥ తనపుట్టువు వార్ధిని స, జ్జనపూజిత మిదియు దీని♦జనపతి కిందు
డనితరసులభం బని యొసఁ, గెను దత్కృతమఖవిశేష♦కీర్తనపరుఁ డై. ౫౯౯

క॥ ఆతతి మజ్జనకుఁడు ఘనుఁ, డాతతమతి సంతసిల్లె♦నటు లౌటను మ
చ్చేతోగతి కయ్యెరువురు, సీతయుఁ గనుపట్టి రిట్టి♦సిలుగునయందున్. ౫౯౩

క॥ ఎన్నఁడుఁ బాయక యయ్యెడ, నున్నది యున్నట్లు రాఁగ♦నుర్వీజఁ గనుం
గొన్నట్టు లయ్యె నయ్యది, యెన్నఁటి కగునో ప్లవంగ♦మేశ్వర యింక. ౫౯౬

ఆ॥ తృష్ణఁ గొనినహానిఁ♦దేర్పఁ జల్లని నీరు, చిలికి నట్టు లేమి♦పలికెఁ దెలుపు
మయ్య! హానుమ! మతియు♦నద్దానఁ బునరు క్తి, లేద యెదిరి తృ ప్తి♦లేమిఁ జేసి.

ఆ॥ ఇంతకన్నఁ గష్ట♦మేది లక్ష్మణ! సీత, రాక మణియ యెంటి♦రాఁగ దీనిఁ
గాంచుచున్నవాఁడఁ♦గలుషాత్ములకు సుఖ, మెట్లు దక్కఁ బున్నె♦మేమి గలుగు.

క॥ నెలమాత్రిము జీవించిన, గలకాల మ్ముందు ననుచుఁ♦గలికి పలికెఁబో
నెలగా దొక కలయేనియుఁ, గలదే నా కింక నబలఁ♦గానకయున్న. ౫౯౯

తే॥ భీరుభీరువు సతి యెట్లు ♦ పెనుపు దక్కఁ
రక్కసల రాయిడిం బడి ♦ రాణ సెడఁగ
నుండెనో వార్త వినినంత ♦ నొదవదు ధృతి
నన్నుఁ గొనిపొమ్ము తమ్ముఁడా ♦ నాతికడకు. ౫౯౦

తే॥ తమము వారింప నేర్చు న♦త్తరుణి మోము, శారదసుధాంశుమండల♦సహజనన
నేఁటిగతి రాక్షసీజన ♦ నీరదాళి, పొదువ నెమ్మొయి నమ్మేటి♦పొలుపు సెడెనొ.

తే॥ నన్నుఁ బాసి కృశించు న♦య్యన్నుమిన్న,మధురమధురాలపనము ల♦మర నొసంగి
నట్టి సందేశ మందింపు♦మయ్య రోగి, కౌషధం బట్లు దాన నా♦యూర్తి గెడయు.

క॥ అని రఘురాముఁడు నొడివిన, విని వాయుతనూజుఁ డనియె♦విదితాక్షులభా
వన! తనపలుకులుగా నా, జనని వచించె నవి నీకుఁ♦జను నరయంగ. ౫౯౩

—♦ హనుమంతుఁడు శ్రీరామచంద్రునితో సీతాసందేశ మెఱిఁగించుట ♦—

ఉ॥ ముం దొకనాఁడు ముంగురులు ♦ మోముల నాడఁగ స్వేదబిందువు
ల్చెందఁ గరంగి చుక్క పెడఁ ♦ జేరఁగఁ గన్గొని సూటి యూ నెడఁ
బొందిన బొమ్మరాతిపయిఁ ♦ బోలఁగ బొట్టిడి నాదు నెమ్మొగం
బం దది దోఁప నవ్వి నను ♦ నట్లు నగించితి ప్రాణనాయకా! ౫౯౪

సీ॥ మును జిత్రికూటంబు♦నను నీవు నేనును, వనవిహారము పేర్మి♦మొనయఁ గాంచి
విశ్రమించితి మొక్క♦విరిపూవుపొద పొంత, సుఖసుప్తిఁ గంటిమి♦చొక్కియుంట
ముందు నే మేలొక్క♦మొనకొనునంతలోఁ, జెట్ట కాక మొకండు♦నేరి మాంస
కాంక్ష నక్కనఁ జీఱఁ♦గా రక్తబిందువు, ల్చిందిన నెమ్మేను♦చెమ్మగిల్ల
నీవు నిద్దుర చాలించి ♦ నియతివై ని
షీకమునను బ్రిహ్మాస్త్రమ్ము ♦ సేర్చి పనుపఁ
దిరిగి ముల్లోకములఁ గాచు ♦ తెఱఁగు గాన
కభయ మి మ్మంచు వారిలెఁ ద్వ ♦ దంఘ్రులందు. ౫౯౫

క॥ అది శకార్చిపత్య మ్మని, మదమున నిటులయ్యె ననియు ♦ మానితగుణ! త్వ
త్పాదరమునకుఁ గన్నిడు మున, బ్రిదికితి ననియ ట్లొనర్చి♦ ప్రణుతించి చనెన్.

ఆ॥ నాఁటిదానఁ గానొ♦నాకాల మిది కాదొ, యేల యిప్ప డింత♦యెరవు సేయ
నీవు దలఁచి నంత♦నిఖిలలోకమ్ములు, వడఁకవొక్కొ నాయ♦వస్థ చనదొ. ౫౫౭

క॥ తమ్ముఁడు నీవు నిలిచి విం, డ్లమ్ములుఁ గొన నెదిరి బ్రిదుకు ♦ నట్టిఁడు సృష్టి
న్నమ్మ బొనరించెనే యెద, డిమ్మరపో వాలిఁబోరె ♦ దివిజులయేనిన్. ౫౫౮

క॥ నాకలుషము ఫల మిది యని, నాకనినఁ కాక నాక ♦ నాయకనుత! యెం
డేకొఱత గలదు నీయెడఁ, జేకొని మోక్షంబు నొందఁ ♦ జేయుము కరుణన్.

ఆ॥ అనుచు నశ్రిపూరి ♦ తాస్యయు బొప్పసం
దిగ్ధభాషిణియను ♦ దీనయు నయి
నాదు ప్రాణనాథుఁ ♦ నకుఁ దెల్పు మన నేను
నిట్టులంటినయ్య ♦ యినకు లేందశ్రి!. ౫౬౦

ఆ॥ అమ్మ రామునిఁడేని ♦ ననఘుఁడు లక్ష్మణుం
డేని నొండు భావ ♦ మెనయఁబోరు
తా వెఱింగి నంతఁ ♦ దడయక దహియింతు
రిప్పరమ్ము రాక్ష ♦ సేందుశ్రి బలము. ౫౬౧

తే॥ వారి పరితాప మిట్లని ♦ వలనుపడదు
తెలుపఁగఁ బ్రిమాణ యుక్తి నేఁ ♦ దెలుపువాఁడ
రావణు వధించి వే నిన్ను ♦ రాముఁ డెలమిఁ
గీర్తితోఁ గొనిపోవు సా ♦ కేతమునకు. ౫౬౨

క॥ తప్పదు నాపలు కని నే, నప్పతిదేవతకుఁ దెలిపి ♦ యంబరొ యిఁక నా
కొప్ప దిచట నిలువఁగ నని, యప్పగిదిఁ బ్రియాణ మైన ♦ నా ర్తి నెలకొనన్.

ఆ॥ పలికె నామె దూర ♦ బంధువు నగు నాకు
నీదు పలుకు లమృత ♦ నిర్ణయంబు
సేయఁ జాలె నిట్లు ♦ శ్రీరాము కథలచే
నొక్కపొ్రద్దు గడపు ♦ మోపి వత్స!. ౫౬౪

క॥ నినుఁ గాంచి నీదు నొడువులు, విను నది మొద లింతవఱకు♦ వెత తలఁగెను నీ
చనినయది యరసి రక్కెస, లనువు సెడఁగ నెట్టి బాధ♦లందించెదరో. ౫౬౫

సీ॥ అని నొగిలినఁ గాంచి♦యమ్మ! నే నిను రాముఁ, జేర్తు నిప్పుడె యాజ్ఞసేయు మంటి
నది యనౌచితియొంటి♦నంట నెఱింగి దా, నవ్రఁగూల్చి ననుఁ గొంచు♦నాథుఁడరుగ
నగు నన్న మే లని♦యందఱిఁ గొనివత్తు, ననిన నీ కగుఁగాక♦యన్యు లెట్లు
రానోపుదు రటంచు♦మానిని వలుకంగ, ననుఁ మించువారె యు♦న్నా రటంటి

నెట్లు నేర్చెదో రాముఁనా♦యెడరుఁ బాపు, చెట్లొ యంతకు నీభార♦మింకవత్న!
పోయిర మ్మమరులు నిన్నుఁ♦బ్రోచుచుండ్రు,గావుత మటంచు సెలవిడఁ♦గాఁదలంగి.

—♦ హనుమ రామచంద్రునితో లంకలోఁ దా నొనర్చినవి చెప్పుట. ♦—

క॥ ఊరకపో నే మగు నని, సారతమం బసుధవనము♦సమయించి సుదు
ష్పారబలులఁ గాఁపరులను, మారిమసఁగి యచటఁ గల వి♦మాన మగల్చన్.

ఆ॥ ఆతఁ డరసి కింక ♦ రాఖ్యుల వేలకొ, లంది కనుప వారి ♦ లావుమెయి మ
డంచినాడ మించు♦సంచుతోఁ బంచసై, న్యపుల మంత్రిసుతుల ♦ నడఁచినాడ.

క॥ అక్షుఁ డను కొడుకు ననిచిన, నక్షయు నాతనిఁ దెరల్ప♦నతిబలుఁడు మహా
దక్షుం డింద్రజిదాఖ్యుఁ, డక్షముఁ డై నన్నఁ జేర♦నరుదెంచుటయున్. ౫౬౭

ఆ॥ వాని సైన్యరాజి ♦ వసుధ పా లొనరింప, వాఁ డెఱింగి యొంట ♦ వలనుపడమిఁ
బట్టు పట్టి నన్ను♦బ్రహ్మాస్త్రమునఁ గట్టి, యసురసభకుఁ గొంచు♦నరుగుటయును.

ఉ॥ వేగమె యస్త్రశక్తి ననుఁ ♦ వీడి చనె న్విధియాజ్ఞఁ దోడుతో
నేగితి దైత్యనాథుఁ గన ♦ నింత యెఱింగి యతం డదల్చినఁ
నీగరిమంబు వాని కృతి ♦ నీచత నే వివరింపఁ జంప నై
సాగెను గూడ దిప్పని య ♦ సంగత మంచు వచించెఁ దమ్ముఁడున్. ౫౬౮

తే॥ ఆవిభీషణుఁ డటు దెల్ప♦నదరిపడుచుఁ, గాలవశమున నాతోఁకఁ♦గాల్పు మనియె
వా రటు లొనర్ప నయ్యగ్ని♦వలన లంక, నిరవశేష మొనర్చితి♦నిష్క్రియముగ.

ఆ॥ అగ్ని తోఁక గాల్పఁ♦డటుగాక చందన, శిశిరుఁ డయ్యె ననుచుఁ♦జెప్పనేల
నింక నెవఁడు నీదు♦కింకరుం డగు వాని, నాకృతాంతుఁడేని♦నరయఁగలఁడొ. ౫౬౯

క॥ దేవిని మరలఁ గనుంగొని, దీవన గొని తెరువుఁగొంచు♦దేవర పదరా
జీవముల దరికిఁ జేరితి, నేవినిచిన తెఱఁగఁ గరసిన♦నేర మొ వలనో. ౫౭౦

ఆ॥ మదినిఁ జక్కఁగా వి ♦ మర్శించి యింకిటఁ
జేయు కర్జ మాజ్ఞ ♦ సేయుమయ్యా

కింకరుండఁ గరుణ ♦ గీల్కొన దృక్పాసా
రముల నెఱిపుమయ్య ♦ రామ! యనిన. ౫౭౫

ఉ॥ శ్రీమహితమ్ము నెమ్మొగము ♦ శీతమయూఖుని గ్రేణినేయు గీ
ర్వాభవిని చిద్విలాసము ద ♦ రస్మితవిస్ఫురణంబు దెల్ప హృ
ద్భూమి సహర్షవర్ష యయి ♦ దోహదసస్యముఁ దేర్ప సద్గుణో
ద్దాముఁడు రాముఁ డిట్టు లనెఁ ♦ దత్పరు లై రవిజానుజు ల్వినఁ. ౫౭౬

—♦ శ్రీరామచంద్రుఁడు హనుమంతుని సన్మానించుట ♦—

ఆ॥ ఇతఁ డొనర్చినట్టి ♦ యీకృతి దుష్కర, దివిజులకును బ్రహ్మ ♦ దేవునకును
నింత సేయువాఁడె ♦ యెక్కటి చని యొండు, మనిచె పీఁడు జగము ♦ మనుకులమ్ము.

క॥ అన్నా ! యిటురార మ్మను, సన్నాహము సాంద్రితరర ♦ సపర్యృతము గా
నన్నేత హనుమ! నీకృతి, గన్న ఫలం బనుచు గుర్చి ♦ కౌఁగిటఁ జేర్చెఁ.

ఆ॥ ఎవని దృక్పసార ♦ మీరేడుజగముల, వారు గోరి నంత ♦ వలచు ముక్తి
కాంచె నట్టిదేవు ♦ గాఢపరీరంభ, మనిలజుండె ధన్యుఁ ♦ డచలతనయ!. ౫౭౯

క॥ ఆనందసాంద్రుఁ డై పవ, మానాత్మజుఁ డొప్పెఁ బ్లవగ ♦ మండలి పొగడ్తఁ
దా నినజసహితుఁ డై సీ, తానయనకృతిపర్యస్తి ♦ నధిపతి యుండెఁ. ౫౮౦

ఆ॥ సురుచిరపర్యవత్తి ♦ సుందరకాండమ్మునఁ, జదివి విని నరుండు ♦ జయముతోడ
నెల్ల శుభము లందు ♦ నిలఁ గలకాల మ, య్యమృతపదము తక్క ♦ రామలకను.

వ॥ అని విశ్వాత్మకుఁ డగు చందార్యవతంసుండు శ్రీరామచంద్రు చరితం బపూర్వా
మృతస్రుతిభరితంబుగా వినిచిన నాచంద్రవదన యానందపారావారంబునం దోఁగి
యవ్వలని వృత్తాంతం బెఱిఁగింపవే యని వల్లభునిం బ్రార్థించుటయు. ౫౮౨

—♦ మందాకాంత ♦—

సాహంకారో ద్యతకరణదు ♦ ర్వ్యాప్తివిధ్వంసిదేశా
నేహాస్పంధానియతివిలస ♦ న్నిత్యలీలామహత్త్వా
ఊహాపోహా భ్యుదయకలనా ♦ యుక్తసంపద్విధాయి
స్వాహాకార పరిచయరచనా ♦ చారదత్తావధానా !. ౫౮౩

క॥ వైదికమార్గనిరోధకృ, దాదిమసురహననరతమ ♦ హాబలసంభూ
తోదారభావచారణ, మోదావహసర్వబంధ ♦ ముక్తిపర్యసితా !. ౫౮౪

స్రగ్విణి॥ అక్షసంసాదసా ♦ ధ్యక్ష దేవేంద్రజి
త్పక్ష సంధుక్షి తా ♦ పార సేనావలీ
కక్ష దావానలా ♦ కాంతిమల్లక్ష్మ్ల తా
లక్షి తాత్మీయ హే ♦ లాపురారిపక్షా !. ౫౮౫

గద్య॥ ఇది శ్రీమదుమామహేశ్వరచరణనలిననిత్య సేవాసమాసాది తానవద్య
కవితా యోగహృద్యమహి తాత్రేయగోత్రపవిత్రహనుమత్సుధీతనయ
విదితనయ లక్ష్మ్యంబా గర్భశు క్తిముక్తాఫలాయమాన
వేంకటప్ప కవీంద్రాభిధాన ప్రణీతంబైన
శ్రీరామకథాఽమృతంబను మహాప్రబంధంబునందు
సుందరకాండంబునందు సర్వంబును దృతీయాశ్వాసము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

STATE CENTRAL LIBRARY ... A. P.

—.♦.—

శుద్ధాశుద్ధపత్రిక.

—o—

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
26	20	జ్ఞా	జ్ఞాన	106	15	అంగి	ఆంగి
36	16	భూ	భూప	121	19	పయ	వయవ
52	22	లల్ప	ల్ప	124	15	పిం	పింపం
56	15	లలీ	లీల	132	15	ల్పాల్క	ల్కాల్ప
60	28	తర	తల	151	21	ర్మ్ల	ర్మ
63	7	దద	డద	156	16	కడజ	కడబ
105	4	డమ్మను	మ్మను	165	22	రడ్ప	ర్పడ